




# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక








ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక:68:- ఆదివారం 26 అక్టోబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు26:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్


'మొంథా' తుఫాన్ వస్తోంది

## అప్రమత్తంగాఉండండి

ఎక్కడా ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకూడదు

ముందస్తు జాగ్రత్త చర్యలతో తక్షణం సన్నద్ధమవ్వండి

అత్యవసర సేవలకు ఆటంకం లేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలి

జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం

వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్‌తో సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్



**అమరావతి, అక్టోబర్ 25(మనసులో మాట ) :** రాష్ట్రానికి 'మొంథా' తుఫాను పొంచివున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో శనివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 'మొంథా' తుపాన్ రాష్ట్రంపై ఈనెల 26, 27, 28, 29 తేదీల్లో తీవ్ర ప్రభావం చూపించనుందని వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేయడంతో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సీఎం సూచించారు. ప్రధానంగా ఈ నెల 28న సాయంత్రం కాకినాడ సమీపంలో 'మొంథా' తీవ్ర తుపానుగా మారి తీరం దాటుతుందని, ఆ సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. శ్రీకాకుళం జిల్లా నుంచి తిరుపతి వరకూ దీని ప్రభావం ఉంటుందని... 80 నుంచి 100 మి.మీ. మేర భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, వరదల నుంచి ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా ఇప్పటి నుంచే సన్నాహక చర్యలు సమగ్రంగా చేపట్టాలని ఆదేశించారు. ప్రతీ జిల్లా కలెక్టర్ తుఫాన్ రక్షణ చర్యలకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని... తగిన వనరులతో సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. తీరప్రాంత ప్రజలకు తుఫానుపై అవగాహన కల్పించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. అవసరమైతే విద్యా సంస్థలకు సెలవు ప్రకటించాలని చెప్పారు. అన్ని ప్రధాన, మధ్య తరహా రిజర్వాయర్లలో నీటిమట్టాలను పర్యవేక్షించి నీటి విడుదల శాస్త్రీయంగా జరపాలన్నారు. రియల్ టైమ్‌లో వచ్చే సమాచారాన్ని తక్షణం ప్రభుత్వ యంత్రాంగంలోని కింది స్థాయి వరకు తీసుకువెళ్లాలని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు. కాకినాడలో హాస్పిటల్ ఆన్ వీల్స్ సేవలను ప్రారంభించాలని

మిగతా 2

## అవినీతి తిమింగలాలపై ఏసిబి గురి..!



దాడులకు సిద్ధమవుతోన్న ఏసిబి..!-రెవిన్యూ, రిజిస్టార్ కార్యాలయాలలో దొరకని తిమింగళాలపైనే ప్రధాన దృష్టి-ఇప్పటికే రెడీ అయిన కొత్త టీములు..!

**అవినీతి అధికారుల భరతం పట్టేందుకు ఏసిబి రంగంలోకి దిగబోతుంది..వ్యవస్థలో పాతుకుపోయిన అవినీతి-చీడను అంతమొందిస్తేకాని వ్యవస్థలో పూర్తిగా మార్పు రాదన్న భావనతో కొత్త వ్యవస్థను తీసుకురావాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా ఏసిబి పనిచేయాలని ఆ మేరకు కొత్త టీములను నిర్ణయించినట్లుగా సమాచారం అందుతోంది.ఈ కమ్రంలో గత ఏడాదిన్నరగా అడపాదడపా దాడులు చేస్తున్నప్పటికీ ఏసిబి అధికారులకు చిన్న చేపలే పడుతున్నాయి. మరి తిమింగలాలు ఏసిబి వలలో పడవా..?లేక వారివైపు వీరు చూడరా..? అన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది.ఈ నేపధ్యంలో గత రెండు రోజుల నుంచి రాష్ట్రంలో ఏసిబి అధికారులు దాడులకు సిద్ధమవుతున్నట్లు సమాచారం అందుతోంది.దీంతో అధికార యంత్రాంగం హడలిపోతోంది. ముఖ్యంగా రాష్ట్ర రెవిన్యూలో మూల స్థంబాల్కెన రిజిస్ట్రేషన్, రెవిన్యూ కార్యాలయాలపైనే ప్రధానంగా దృష్టి పెట్టనున్నట్లు తెలుస్తోంది.**

అమరావతి, అక్టోబర్ 25, ( మనసులో మాట):ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఏటా రూ.2 వేల కోట్లు అవినీతి జరుగు తుందని ఇటీవల ఒక స్వచ్ఛంద సంస్థ చేసిన సర్వేలో తేలింది. రెవిన్యూ వ్యవస్థలోనే అధికంగా ఈ అవినీతి జాఢ్యం ఉందని పలు రిపోర్టులు వెల్లడిస్తున్నాయి. ఈక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అవినీతి నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఎక్కడా అవినీతి తగ్గినట్లు కనిపించడం లేదు. ప్రభుత్వం ఏ పథకం ప్రవేశ పెట్టిన అందులో అవినీతి రాయుళ్లు ఉంటారన్న భావనతో నేరుగా లబ్దిదారుల ఎకౌంట్లలోనే నిధులు జమ చేస్తున్నారు. అందుకు సంబంధించిన వివరాలు ముఖ్యంగా ప్రజా సంబంధాలు రెవిన్యూశా ఖపైనే ఆధార పడి ఉంటుంది. ఈ తరుణంలో ప్రజలకు మేల్కెన పాలన అందించాలంటే అవినీతి జాఢ్యాన్ని తొలగించాలని ముఖ్యమంత్రి నిర్ణయించి అవినీతి నిరోధక శాఖ ను అప్రమత్తం చేశారని తెలుస్తోంది. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా అనేక అవినీతి తిమింగళాలను పట్టుకున్న అనీశా గత కొంత కాలంగా స్తబ్దుగా ఉందన్న ఆరోపణలు వినిపించాయి.అయితే రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ శాఖలపై అనీశా దాడులు నిర్వహించాలన్న లక్ష్యంలో ప్రత్యేక టీములను ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది వివరాలను ఇప్పటికే సేకరించినట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారులు అనుమతులు తీసుకుని వారిపైదాడులు చేసే అవకాశం ఉంది. ఎక్కడ ఏ అవినీతి అధికారి కార్యాలయాలను తమ సొంత సొత్తుగా భావించి అనేక మంది వద్ద లక్షలాది

మిగతా 2

వచ్చే వారంలో

## ట్రంప్, జిన్‌పింగ్ భేటీ?

కౌలాలంపూర్‌లో ఇరు దేశాల ఆర్థికశాఖ అధికారుల సమావేశం

వాణిజ్య యుద్ధం నివారించేందుకు చర్చలు



2

12 వేల ప్రత్యేక రైళ్లు

## ఎక్కడున్నాయి: రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ అక్టోబర్ 25(మనసులో మాట ) :** బీహార్, పాటు పలు ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు ఛట్ పండుగను బాగా జరుపుకుంటారు. ఈ పండుగ సందర్భంగా ఎక్కడకెక్కడికో వలస వెళ్లిన బీహార్ ప్రజలు స్వరాష్ట్రానికి చేరుకుంటారు. అయితే ప్రయాణీకులకు సరిపడనన్ని రైళు లేకపోవడంతో రైల్వే స్టేషన్లలో ప్రయాణీకులు తోసుకుంటునారు. రైళ్లన్నీ కిక్కిరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రైళ్ల రద్దీపై ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ మోడీ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఎన్‌డిఎ ప్రభుత్వం పండుగల సందర్భంగా ప్రయాణీకుల కోసం 12 వేల ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేస్తామని హామీనిచ్చింది. ప్రజలకిచ్చిన ఆ హామీని నెరవేర్చరా? ఆ 12 వేల ప్రత్యేక రైళ్లు ఎక్కడున్నాయి అని మోడీ ప్రభుత్వాన్ని రాహుల్ ఈ సందర్భంగా ప్రశ్నించారు.ఇది పండుగల నెల. ఈ నెలలో దీపావళి, భారు దూజ్, ఛట్ పండుగలున్నాయి. బీహార్‌లో జరుపుకునే ఈ పండుగలు విశ్వాసం కంటే ఎక్కువ. వారి మట్టి పరిమళం కోసం, కుటుంబ సభ్యుల ప్రేమ కోసం, గ్రామం కోసం బీహారీలు తమ స్వరాష్ట్రానికి వస్తారు. ఇప్పుడు వారు స్వరాష్ట్రానికి రావాలనే కోరిక.. ఒక పోరాటంగా మారింది. బీహార్‌కి వెళ్లే రైళ్లు కిక్కిరిసిపోయాయి. టిక్కెట్లు పొందడం అసాధ్యం. ఇక ప్రయాణం అమానవీయంగా మారింది. చాలా రైళ్లు వాటి సామర్థ్యానికి మించి మోసుకెళుతున్నాయి. దాదాపు 200 శాతం పైగా

మిగతా 2

యానాంలో

## చెలరేగిన మంటలు

డ్రెయినేజీ నుంచి వ్యాపించిన వైనం

మందుగుండు సామాగ్రి కాల్చి పడవేయడంతో చెలరేగిన మంటలు

300 మీటర్లకు పైగా వ్యాపించిన మంటలు

దట్టమైన పొగతో ఉక్కిరి... బిక్కిరి..

అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది

తప్పిన పెను ప్రమాదం



**యానాం అక్టోబర్ 25(మనసులో మాట ) :** కేంద్ర పాలిత ప్రాంతమైన యానాంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో గ్రామస్తులు భయభ్రాంతులకు గురయ్యారు. స్థానికంగా ఉన్న ఒక పెట్రోల్ బంక్ నుంచి డీజిల్ వ్యర్థాలు పక్కనే ఉన్న డ్రెయినేజీలోకి రావడంతో ప్రమాదం సంభవించింది. బాణసంచా సామాన్లు కాల్చుకుంటూ ఒక బాలుడు కాలిన

మిగతా 2

## రాష్ట్ర రాజకీయాలపై చర్చ

కేసి వేణుగోపాల్ తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ



2

## దూసుకొస్తున్న మొంథా

ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం

పశ్చిమ వాయువ్య దిశగా ఏపీ తీరం వైపు ప్రయాణం

మంగళవారం నాటికి తీవ్ర తుపానుగా బలపడే అవకాశం

మచిలీపట్నం-కళింగపట్నం మధ్య తీరం దాటే సూచన

తీరం దాటే సమయంలో గంటకు 110 కి.మీ వేగంతో గాలులు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల సంస్థ హెచ్చరిక



2

## పాక్‌కు నదీ జలాల చిక్కులు?

కునార్ నదిపై ఆనకట్ట నిర్మించాలని ఆఫ్ఘనిస్థాన్ నిర్ణయం

ఆదేశాలు జారీ చేసిన దేశ సుప్రీమ్ లీడర్ మౌలావి హిబతుల్లా అఖుంద్జాదా

కాబూల్, సింధూ నదుల ప్రవాహంపై ప్రభావం

పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తూనా?వ,

పంజాబ్ ప్రాంతాల్లో దెబ్బతిననున్న నీటి పారుదల వ్యవస్థ



కాబూల్ అక్టోబర్ 25(మనసులో మాట ) : పాకిస్థాన్‌కు జలా ల సరఫరాపై అడ్డుకట్ట వేయాలని తాలిబాన్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కునార్ నదిపై వీలైనంత త్వరగా ఆనకట్ట (డ్యామ్) నిర్మించాలని ఆఫ్ఘనిస్థాన్ అత్యున్నత నాయకుడు(సుప్రీమ్ లీడర్)

మిగతా 2

## కర్నూలు బస్సు ప్రమాదం: మద్యం మత్తులో బైకర్



2




# అవినీతి తిమింగలాలపై ఏసిబి గురి..!

**మొదటి పేజీ తరువాయి**

రూపాయలు దండుకుంటున్నట్లు సమాచారం అందుకున్న సంభంధిత అధికారులు త్వరలోనే వారిపై దాడులు చేసే అవకాశం ఉంది, రెవిన్యూ వ్యవస్థలో ఏ చిన్న పని కావాలన్న పైసలు లేనిదే ఫైల్ కదులటం లేదన్న ఫిర్యాదులు అధికమవుతున్నాయి. ఫైలు కదలాలంటే ఎంఆర్‌వో దగ్గరనుంచి విఆర్‌వో వరకు బ్రోకర్లను నియమించుకుని డబబులాగు తున్నారు. ఈ విధంగా చేయటంతో ప్రభుత్వఆనికి చెడ్డ పేరు వస్తోంది. పేదల భూములను పెద్దలకు కట్టబెడుతూ పేదలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పరిస్థితి ఏ విధంగా ఉందంటే ఎమ్మార్వో కార్యాలయాలకు వెళ్ళాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. అదే విధంగా రిజిస్ట్రేషన్ కార్యఆయలయాలలో కూడా ఇదే తంతు నడుస్తోంది. దీంతో ప్రభుత్వానికి ప్రజల్లో చెడ్డపేరు వస్తుందన్న ఇంటిలెజెన్సు నివేదికల ఆదారంగా ప్రభుత్వం అప్రమత్తమయింది. దీంతో

**ఏసిబీని రంగంలోకి దించింది.**

రెవిన్యూ కార్యాలయాలపై అనీశా రెస్క్యూ ఆపరేషన్

దాడులకు ముందు రెవిన్యూ కార్యాలయాలపై రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించనట్లు సమాచారం అందుతోంది. దాని ప్రకారంగానే ఏసిబి అధికారులు దాడులు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలావుండగా, రెవిన్యూ, రిజిస్ట్రేషన్ కార్యాలయాలపై దాడులు నిర్వహిస్తున్నారనగానే ఆయా శాఖలకు చెందిన విఆర్‌వోలు, ఆర్ఐ,విఏవోలు, కొందరు రిజిస్ట్రార్లు సెలవు పెట్టినట్లుగా సమాచారం అందుతోంది. కొందరు కార్యాలయాలకు వచ్చినప్పటికీ ఒకరికొరు అంటీ అంటనట్లుగా ఉంటున్నారు.

**లంచగొండులపై ఉక్కుపాదం:**

అనీశా దూకుడు మీద ఉందని తెలియగానే లంచగొండులు మదిలో గుబులు రేగుతోంది. ముఖ్యంగా రెవిన్యూ లంచగొండుల చర్యలు ఎక్కువగా ఉన్న నేపధ్యంలో ఆయా ప్రాంత అధికారులు అప్రమత్తమయ్యారు. ఇప్పటికే వేగుల ద్వార సమాచారం తెప్పించుకున్న అనీశా ఆయా లంచగొండులపై ఉక్కుపాదంమోపాలని ఎదురు చూస్తుంది. ఇప్పటికే అనేక మంది అవినీతి అధికారుల చిట్టాను సేకరించినట్లు తెలుస్తోంది.

**చిన్న చేపలకే పరిమితమైన అనీశా..?**

ఏసిబీ దాడులు చిన్న చేపలకే పరిమితమవుతుందన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది. ముఖ్యంగా రెవిన్యూలో పని చేస్తున్న చిరు ఉద్యోగులు మాత్రమే వారి బారిన పడుతున్నారు. కార్యాలయాల్లో ఉన్న పెద్దచేపలు మాత్రం వారికి దొరగడం లేదు. అధికారి కింద పనిచేసే ఉద్యోగులే అనీశాకు చిక్కుతున్నారు. పెద్ద చేపలు దొరకడం చాలా కష్టంగా ఉన్నట్లు తెలుస్తోంది. కోట్లు దిగమింగే అయ్యవార్లు దొరకుండా రూ2 వేలు,రూ.500 లాంటి చిన్న మొత్తం తీసుకునే ఉద్యోగులే దొరుకుతున్నారు.

**ఏసిబి చట్టం ప్రకారం...**

ఏసిబి చట్టం ప్రకారం ప్రభుత్వ అధికారులు, స్థానిక సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు, అధికారులు,కార్పోరేషన్లో పనిచేసే ఉద్యోగులు, అధికారులపై మాత్రమే ఏసిబి పట్టుకునే అధికారం ఉన్నట్లుగా తెలుస్తోంది

# 'మొంథా' తుఫాన్ వస్తోంది అప్రమత్తంగా ఉండండి

**మొదటి పేజీ తరువాయి**

సూచించారు. ఆర్ అండ్ బీ, విద్యుత్, నీటిపారుదల, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలు అన్నీ అప్రమత్తంగా ఉండాలన్నారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, మొబైల్ టవర్స్, సివిల్ సప్లైస్ వంటి అత్యవసర సేవలు నిరంతరం కొనసాగేలా చూడాలని నిర్దేశించారు. తుఫాన్ ప్రభావిత జిల్లాలకు ఇన్‌ఛార్జి అధికారులను నియమించి, తుఫాను నష్ట నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# వచ్చే వారంలో ట్రంప్, జిన్‌పింగ్ భేటీ?

కౌలాలంపూర్అక్టోబర్ 24,(మనసులోమాట): వచ్చే వారంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సమావేశం జరగవచ్చని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం కౌలాలంపూర్‌లో ఇరు దేశాల ఆర్థిక శాఖాధికారులు సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య యుద్ధం పెచ్చరిల్లకుండా నివారించేందుకు గానూ చర్యలు తీసుకోవడానికే ఈ సమావేశం జరుగుతోంది. వచ్చే గురువారం దక్షిణ కొరియాలో జరగనున్న ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార సదస్సు సందర్భంగా ట్రంప్, జిన్‌పింగ్‌లు భేటీ కావడానికి మార్గం సుగమం చేయాలని ప్రయత్నిస్తున్నారు. అరుదైన ఎర్త్ మాగెట్స్, ఖనిజాలపై చైనా ఎగుమతుల అంక్షలు విస్తరించడంతో అందుకు ప్రతిగా నవంబరు 1 నుండి చైనా ఉత్పత్తులపై కొత్తగా వంద శాతం టారిఫ్‌లు, ఇతర వాణిజ్య ఆంక్షలు విధించనున్నట్లు ట్రంప్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఈ చర్చలు జరుగుతున్నాయి. టారిఫ్‌లపై, వాణిజ్యంపై తాత్కాలికంగానైనా ఒక ఒప్పందం కుదరాలన్నది లక్ష్యంగా వుంది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు అలాగే కొనసాగుతున్నాయి.

**ఆసియా దేశాల్లో ట్రంప్ టూర్**

మలేషియా, జపాన్, దక్షిణ కొరియా దేశాల్లో ఐదు రోజుల పాటు ట్రంప్ పర్యటించనున్నారు. ఇందుకోసం శుక్రవారం రాత్రి వాషింగ్టన్ నుండి బయలుదేరి వెళ్లారు. ఈ పర్యటనను వైట్‌హౌస్ ప్రకటించినప్పటికీ, ట్రంప్, జిన్‌పింగ్‌ల సమావేశంతో సహా పలు అంశాలపై స్పష్టత లేదు. తాత్కాలిక ఒప్పందమన్నా ఎర్త్ మాగెట్‌ల విషయంలో

# 12 వేల ప్రత్యేక రైళ్లు ఎక్కడున్నాయి రాహుల్‌గాంధీ

**మొదటి పేజీ తరువాయి**

సామర్థ్యంతో మోసుకెళుతున్నాయి. ప్రజలు తలుపుల్ని, పైకప్పుల్ని పట్టుకుని వేలాడుతూ ప్రయాణీస్తున్నారు అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ప్రయాణీకుల ఇబ్బందులపై రాహుల్ ఎన్‌డిఎ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ ప్రజలు నిస్సహాయ ప్రయాణీకులు కాదని, ఎన్‌డిఎ మోసపూరిత విధానాలకు, ఉద్దేశాలకు సజీవ సాక్ష్యమని అన్నారు. పండుగల సందర్భంగా ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పాటు చేస్తామన్న 12 వేల ప్రత్యేక రైళ్లు ఎక్కడ ఉన్నాయి? ప్రతి సంవత్సరం పరిస్థితులెందుకు దిగజారిపోతున్నాయి? బీహార్ ప్రజలు ప్రతి సంవత్సరం ఇలాంటి అవమానకరమైన పరిస్థితుల్లో ఇంటికి తిరిగి వచ్చేలా ఎందుకు నెట్టబడుతున్నారు? రాష్ట్రంలోనే ఉద్యోగం, గౌరవప్రదమైన జీవితం ఉంటే.. వారు వేల కిలోమీటర్ల దూరం తిరగాల్సిన అవసరం ఉండేది కాదు కదా. సురక్షితమై, గౌరవప్రదమైన ప్రయాణం ఒక హక్కు, అదేదో ఉపకారం కాదు అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.కాగా, ఛట్ పండుగ సందర్భంగా ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేస్తామని చెప్పిన ఎన్‌డిఎ ప్రభుత్వ హామీపై ఆర్‌జెడి సుప్రీం లాలూ ప్రసాద్ యాదవ్ ఎన్‌డిఎ ప్రభుత్వంపై మండిపడ్డారు. అసలు దేశంలో నడుస్తున్నదే 13,198 రైళ్లు. వీటిలో ఛట్ పండగు సందర్భంగా బీహార్‌కే 12 వేల రైళ్లు నడిపిస్తామని ఎన్‌డిఎ చెప్పిన హామీ.. అబద్ధపు హామీ అని లాలూ మండిపడ్డారు.

# పాక్‌కు నదీ జలాల చిక్కులు?

**మొదటి పేజీ తరువాయి**

మౌలావి హిబతుల్లా అఖుంద్జాదా ఆదేశాలు జారీ చేశారు. పాకిస్థాన్‌తో జలాల పంపకంపై ఆఫ్గనిస్థాన్‌కు ఎటువంటి అధికారిక ద్వైపాక్షిక ఒప్పందం లేని నేపథ్యంలో ఈ నిర్ణయం వెలువడడ గమనార్హంసరిహద్దులలో కొనసాగుతున్న ఘర్షణలు, ఆఫ్గనిస్థాన్ నీటి సార్వభౌమాధికారాన్ని నిలబెట్టుకోవాలన్న పట్టుదలే ఈ నిర్ణయానికి ప్రధాన కారణాలని తెలుస్తోంది. అయితే, ఆఫ్గనిస్తాన్ ఏకపక్ష చర్య ప్రాంతీ య జల సంక్షోభాన్ని పెంచుతుందని పాకిస్తాన్ ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేసింది.పొరుగు దేశాలపై ఆధారపడొద్దని2021లో అధికారంలోకి వచ్చిన తర్వాత, తాలిబాన్ విద్యుత్ ఉత్పత్తి, నీటిపారుదల విషయంలో పొరుగు దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించడం కోసం ఆనకట్టల నిర్మాణాన్ని వేగవంతం చేస్తోంది. ఇందులో భాగంగానే కునార్ నదిపై డ్యామ్ నిర్మించాలని నిర్ణయించింది. కునార్ నది హిందూ కుష్ పర్వతాల్లో ఉద్భవించి, ఆఫ్గనిస్థాన్ నుంచి పాకిస్థాన్‌లోకి ప్రవహించి అక్కడ అది కాబూల్ నదిలో కలుస్తుందికాబూల్ నది పాకిస్థాన్‌లో ప్రవహించే ముఖ్యమైన సరిహద్దు నది. కునార్ నది ప్రవాహం తగ్గితే, కాబూల్ నది, ఆ తరువాత సింధూ నది ప్రవాహంపై ప్రభావం చూపుతుంది. ఇది పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తూనా?్వ, పంజాబ్ ప్రావిన్సుల నీటి అవసరాలను, ముఖ్యంగా నీటిపారుదల వ్యవస్థను దెబ్బతీస్తుంది.

# దూసుకొస్తున్న మొంథా

పూసపాటిరేగ, భోగాపురం, విజయనగరంకోట, అక్టోబర్ 24,(మనసులోమాట):బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడి తీవ్ర తుపాను 'మొంథా' మారినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ తుపాను ప్రస్తుతం పశ్చిమ-ఉత్తర దిశగా కదులుతూ, విశాఖపట్నం -ఒడిశా మధ్య తీరంలో రాబోయే రెండు రోజుల్లో తీరం దాటే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ నేపథ్యంలో విజయనగరం జిల్లా తీర ప్రాంత మండలాల్లో ఆందోళన వాతావరణం నెలకొంది. తీరం దాటే సమయంలో గంటకు 90 నుండి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తుపాను ప్రభావంతో ఆదివారం నుంచి నాలుగు రోజులు పాటు బలమైన గాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ముఖ్యంగా పూసపాటిరేగ, భోగాపురం మండలాల్లో అధికారులు హైఅలెర్ట్ ప్రకటించినట్లు తహశీల్దార్ ఎన్‌వి రమణ తెలిపారు. తుపాను నేపథ్యంలో జిల్లా పరిపాలన యంత్రాంగం అప్రమత్తమైంది. మొంథా తుపాను కాకినాడ, విశాఖపట్నం మధ్య తీరం దాటే సందర్భంలో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు అప్రమత్తతతో వ్యవహరించాలని కలెక్టర్ రామసుందర్‌రెడ్డి ఆదేశించారు. గ్రామస్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించాలని, ఎలాంటి ప్రమాద పరిస్థితులు తలెత్తినా వెంటనే పై అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆదేశాలు జారీచేశారు. మత్స్యకారులెవరూ సముంద్రంలోకి వేటకు వెళ్లవద్దని సూచించారు. ఈమేరకు అధికారులకు సూచనలు చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్, నీటి సరఫరా, అత్యవసర సేవలు, రక్షణ సిబ్బంది సిద్ధంగా ఉంచాలని తెలిపారు. శనివారం రెండు విడతలుగా నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపాలిటీ శాఖలు ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాల అంచనాలను బట్టి రిజర్వాయర్ల నిల్వ స్థాయిలను పర్యవేక్షించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ రైతులకు పంట పరిరక్షణ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పౌర సరఫరాల శాఖ అవసరమైన బియ్యం, నిత్యావసరాలు, పెట్రోల్, డీజిల్ నిల్వలను తగిన చోట్ల సిద్ధంగా ఉంచాలని, ఆర్‌డబ్ల్యుఎస్, మున్సిపాలిటీ శాఖలు తాగునీటి ప్రత్యామ్నాయ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్తు శాఖ విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా హై అలర్ట్‌లో ఉండాలన్నారు. కలెక్టర్ కార్యాలయం, ఆర్డిఓ, మున్సిపాలిటీలు, తహసీల్దార్ కార్యాలయాలు, విద్యుత్, అగ్నిమాపక శాఖల్లో 24/7 కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని సూచించారు. మున్సిపాలిటీలు, మండలాలులో లోతట్టు ప్రాంతాలను గుర్తించి అక్కడ అవసరమైన పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో తగిన ఆహారం, తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు కల్పించాలని సూచించారు. వరదలు సంభవించే అవకాశం ఉన్న చెరువులు, నదులు వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలెవ్వరు ప్రవాహ ప్రాంతాలలో సంచరించరాదని తెలిపారు. తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు కంట్రోల్ రూమ్ లు సిద్ధం చేసుకుని పవర్ కట్ ఏర్పడితే వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని సూచించారు. సెలవుల్లో ఉన్న అధికారుల సెలవులు రద్దు రద్దు చేసినట్లు కలెక్టర్ ప్రకటించారు.

తుపాను కంట్రోల్ రూముల వివరాలు

కలెక్టర్ ఆఫీస్ : 08922-236947, 8523876706 విజయనగరం ఆర్‌డిఒ కార్యాలయం : 8885893515చీపురుపల్లి ఆర్‌డిఒ కార్యాలయం : 9704995807బొబ్బిలి ఆర్‌డిఒ కార్యాలయం : 9989369511విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ : 9849906486ఎపిఇపిడిసిఎల్: 9490610102, టోల్ ఫ్రీ నెంబర్:1912

# కర్నూలు బస్సు ప్రమాదం: మద్యం మత్తులో బైకర్

కర్నూలుఅక్టోబర్ 24,(మనసులోమాట): కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదానిక సంబంధించి కీలక వివరాలు వెలుగులోకి వచ్చాయి. ప్రమాదానికి ముందు ఒక బైకర్ పెట్రోల్ బంక్‌లోకి ప్రవేశిం చినట్లు ఆన్‌లైన్‌లో వెలుగులోకి వచ్చిన సీసీటీవీ ఫుటేజ్ వైరల్ అవుతోంది. శివశంకర్‌గా గుర్తించబడిన బైకర్ తన వాహనానికి పెట్రోల్ నింపడానికి మరో యువకుడితో కలిసి అర్ధరాత్రి 2.20గంటలకు పెట్రోల్ బంక్ లో కనిపించారు. పెట్రోల్ బంక్ లో ఎవరూ కనిపించకపోవ దంతో ఓ భయ్యా.. భయ్యా అంటూ అరిచాడు. అనంతరం వెంట వచ్చిన యువకుడితో కలిసి కాస్త ముందుకెళ్లి చూసాడు. ఆ తర్వాత వచ్చి బండిని ర్యాష్ తిప్పడం, బండి స్కిడ్ అవ్వడం, ర్యాష్ డ్రైవ్ చేయడం వీడియోలో కనిపిస్తోంది. ఆ సమయంలో శివశంకర్ మద్యం మత్తులో ఉన్నాడని ప్రాథమిక నివేదికలు సూచిస్తున్నాయి. ఇక్కడి నుంచి వెళ్లిన కాసే పటికే ప్రమాదం జరిగింది. శుక్రవారం కర్నూలు శివార్లలో జరిగిన విషాదకరమైన బస్సు ప్రమాదంలో మరణించిన వారిలో అతను కూడా ఉన్నారు. శుక్రవారం తెల్లవారుజామున ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు సమీపంలోని జాతీయ రహదారి 44పై హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్‌కు చెందిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో మంటలు చెలరేగడంతో ఇద్దరు పిల్లలు సహా 20 మంది ప్రయాణికులు మరణించారు. బాధితుల్లో ఎక్కువ మంది టెక్నీషియన్లు, దీపావళి వేడుకలు, వ్యక్తిగత కార్యక్రమాల నుండి తిరిగి వస్తున్న కుటుంబాలే ఉన్నాయి. బస్సు డ్రైవర్ ఎం. లక్ష్మయ్యతో సహా బస్సులోని ఇద్దరు డ్రైవర్లను అరెస్టు చేశారు. మరో 27 మంది ప్రయాణికులు స్వల్ప గాయాలతో తప్పించుకున్నారు. వారిలో ఎక్కువ మంది బస్సు వెనుక కిటికీల నుండి దూకారు. ప్రమాదం జరిగిన తర్వాత ప్రధాన తలుపు తెరవకపోవడంతో, తప్పించుకోవడానికి పక్క కిటికీలను పగలగొట్టాల్సి వచ్చిందని కర్నూలు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లోని ప్రాణాలతో బయటపడిన వారు మీడియాతో చెప్పారు.

# యానాంలో అకస్మాత్తుగా మంటలు...

**మొదటి పేజీ తరువాయి**

క్రాకర్స్ ను డ్రెయినేజీలో పడవేయడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. డ్రెయినేజీ మొత్తం మంటలు వ్యాపించడంతో స్థానిక ప్రజలు బెంబేలెత్తిపోయారు. స్థానికులు హుటాహుటిన అగ్నిమాపక కేంద్రానికి సమా చారం ఇవ్వడంతో సిబ్బంది సకాలంలో వచ్చి మంటలను అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది. ఈ ఘటన పట్ల స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. పట్టణ నడిబొడ్డున వరుసగా పెట్రోల్ బంకులు ఉన్నాయని, ఈ మంటలు ఏదైనా బంకుకు వ్యాపించి ఉంటే పెను ప్రమాదం సంభవించి ఉండేదని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్రోల్ బంకు యజమానులు కనీస నిబంధనలు కూడా పాటించడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్క పక్కనే ఇన్ని పెట్రోల్ బంకులకు అనుమతులు ఎవరిచ్చారు అంటూ ప్రశ్నించారు. పట్టణ మధ్యలో ఉన్న ఈ బంకులను శివారు ప్రాంతాలకు తరలించాలని స్థానికులు కోరుతున్నారు. ఏ బంకులోనైనా అగ్ని ప్రమాదం జరిగితే ఆ సమీపంలోని నివాస గృహాలన్నీ భస్మీపటలం అయిపోతాయని, పెను ప్రమా దం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనకు బాధ్యులైన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. అదే విధంగా ఇటువంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఇంత ప్రమాదం సంభవిస్తే ఆ ప్రాంతంలో పోలీసులు కనబడకపోవడం గమనార్హం.

ఉన్నతాధికారులకు నివేదిస్తాం..

డ్రెయినేజీల్లో పెట్రోలియం వ్యర్థాలను వేసిన వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని యానాం ఫైర్ స్టేషన్ ఇన్చార్జ్ మీరా సాహెబ్ తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు హుటాహుటిన వెళ్లి మంటలను అదుపు చేశామన్నారు. ఇకపై ఎవరైనా డ్రెయినేజీల్లో వ్యర్థాలను వేస్తే కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు.

# యుపిలో పెన్షన్ నిధుల కుంభకోణం!



లక్నో అక్టోబర్ 24,(మనసులోమాట): అవినీతి రహిత పాలన అని గొప్పలు చెప్పుకుంటున్న ఉత్తర ప్రదేశ్‌లోని బిజెపి ఏలుబడిలో చాపకింద నీరులా సాగిపోయిన రూ.43 కోట్ల పెన్షన్ నిధుల కుంభకోణం తాజాగా వెలుగుచూసింది. చిత్రకూట్ జిల్లాలో చనిపోయిన దాదాపు 90మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పేర్లతో ఈ కుంభకోణానికి పాల్పడ్డారు. దీనిపై జరిగిన దర్యాప్తులో విస్తుపోయే విషయాలు బయటపడ్డాయి. చనిపోయిన పెన్షనర్ల ఖాతాలను రీయాక్టివేట్ చేసి వాటి ద్వారా కోట్లాది రూపాయల ప్రభుత్వ నిధులను కొల్లగొట్టారని తేలింది. ఒక్కో ఖాతాలో రూ.2 కోట్ల నుండి రూ.4 కోట్లు పడ్డాయి. పదేళ్లకు పైగా ఈ కుంభకోణం చాప కింద నీరులా సాగింది. దర్యాప్తు జరిపిన అనంతరం ఇందుకు సంబంధించిన 97మందిపై రాష్ట్ర ప్రభుత్వం కేసులు దాఖలు చేసింది. వీరిలో జిల్లా ట్రెజరీ డిపార్ట్‌మెంట్‌కు చెందిన అధికారులు కొందరు వున్నారు. ఈ దర్యాప్తు అంతా కూడా చాలా రహస్యంగా సాగింది. కుంభకోణ సూత్రధారుల్లో ఒకరుగా భావిస్తున్న అసిస్టెంట్ ట్రెజరర్ సందీప్ కుమార్ శ్రీవాస్తవ ఈ నెల 19న చనిపోవడంతో, ఈ వివరాలు బయటకు వచ్చాయి.

శ్రీవాస్తవను ప్రత్యేక దర్యాప్తు బృందం పిలిచి విచారించింది. దర్యాప్తు సమయంలో ఆయన ఆరోగ్యం క్షీణించడంతో వెంటనే అలహాబాద్‌లోని అస్పత్రికి తీసుకెళ్ళారు. అక్కడ అదే రోజున గుండెపోటుతో ఆయన మరణించారు. ఈ నిధుల స్వాహా 2014లోనే ప్రారంభించారని, 2018 తర్వాతనే గరిష్ట మొత్తాలు విత్‌డ్రా చేశారని పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ అధికారి తెలిపారు.

కుంభకోణం జరిగిందిలా%శా

%ట్రెజరీ అధికారులే 90 కొత్త బ్యాంక్ ఖాతాలు తెరిచారు. కొన్నిసార్లు చనిపోయిన పెన్షనర్ల కుటుంబ సభ్యులతో వారు కుమ్మక్కయ్యారు. నకిలీ లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించి మరీ ఈ కుంభకోణానికి పాల్పడ్డారు. పెన్షన్ మొత్తాలను ఆన్‌లైన్‌లో ట్రెజరీ నుండి ఆయా ఖాతాలకు బదిలీ చేసేవారు. ఒకోసారి అసలు పెన్షన్ మొత్తాలకన్నా కూడా ఇది ఎక్కువుండేవి. ఆ తర్వాత కుంభకోణ సూత్రధారులు ఆ డబ్బును విత్‌డ్రా చేసుకునేవారు. వాటితో ఇల్లు కట్టుకోవడం, కార్లు కొనుక్కోవడం చేశారని ఆ అధికారి వెల్లడించారు. ఈ వివరాలు బయటకు పొక్కగానే చనిపోయిన పెన్షన్‌దారుల కుటుంబ సభ్యులు కొందరు ఇళ్లకు తాళాలు వేసుకుని పారిపోయారని చెప్పారు.

2018లో తమ కుటుంబ సభ్యులు మరణించిన మూడు మాసాల తర్వాత నలుగురు పెన్షనర్ల ఖాతాలు తిరిగి ప్రారంభించారు. వాటిల్లోకి పెద్ద మొత్తంలో డబ్బులు పడినట్లు ఆడిట్ నివేదికల్లో కనుగొన్నారని దైనిక్ జాగరణ్ నివేదిక పేర్కొంది. అంతర్గత ఆడిట్‌లో అవకతవకలను కనుగొన్న అనంతరం సీనియర్ ట్రెజరీ అధికారి రమేష్ సింగ్‌పై ఈ నెల 17న ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు. నలుగురు ట్రెజరీ సిబ్బంది 93మంది ఖాతాదారుల పేర్లను ఈ ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

అప్పుడే తెలిసినా..

2015లో మొదటిసారిగా కుంభకోణం గురించి కనుగొన్నారు. చిత్రకూట్‌లోని ట్రెజరీ డిపార్ట్‌మెంట్‌లో ఇద్దరు అకౌంటెంట్లను సస్పెండ్ చేశారు. అంతకుమించి తదుపరి విచారణ జరపలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

దర్యాప్తు చేస్తున్నాం : సిట్

సిట్‌కు నాయకత్వం వహించిన సర్కిల్ అధికారి సందీప్ కుమార్ వర్మ మాట్లాడుతూ, చాలామందికి తమ పేర్లతో బ్యాంక్ ఖాతాలు తెరిచినట్లు, వాటిని ట్రెజరీ అధికారులు ఉపయోగిస్తున్నట్లు తెలియదన్నారు. ఎంతమంది ఖాతాదారులు తమ అకౌంట్లను తామే ఆపరేట్ చేసుకుంటున్నారో ప్రస్తుతం విచారిస్తున్నామని చెప్పారు. వాస్తవ పెన్షన్ మొత్తాల కన్నా ఎక్కువ మొత్తం ఆ ఖాతాల్లో ఎలా పడిందనే అంశంపై ప్రధానంగా దర్యాప్తు సాగిస్తున్నామన్నారు. నకిలీ లైఫ్ సర్టిఫికెట్లు ఎలా సేకరించారు, వాటిని ఆమోదించింది ఎవరో తెలుసుకుంటున్నామని చెప్పారు.

# అదానీ కంపెనీల్లో ఎల్ఐసి పెట్టుబడులు నిరాధారం

న్యూఢిల్లీ అక్టోబర్ 24,(మనసులోమాట): లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) నుంచి 30 కోట్ల రూపాయల పాలసీదారుల పొదుపు మొత్తాన్ని అదానీ గ్రూప్‌కు మళ్లించడానికి ఈ ఏడాది మే నెలలో భారత అధికారులు ప్రయత్నించారని, ఆ విధమైన ప్రయత్నాలు చేశారని ది వాషింగ్టన్ పోస్ట్ చేసిన నివేదిక సంచలనంగా మారింది. అయితే ఈ నివేదికను ఎల్ఐసి తోసిపుచ్చింది. ఇవి తప్పుడు ఆరోపణలుగా ఎల్ఐసి స్పష్టం చేసింది. ఈ మేరకు శనివారం ఎల్ఐసి ఓ ప్రకటనను విడుదల చేసింది. ఎల్ఐసి స్థిరత్వంతో తీసుకునే నిర్ణయ ప్రక్రియను హానిచేసే ఉద్దేశంతోనే, ఎల్ఐసికున్న కీర్తి ప్రతిష్టలను దెబ్బతీయడానికే ఇలాంటి ప్రకటన చేస్తున్నట్లు కనిపిస్తున్నాయని ప్రకటనలో ఎల్ఐసి సంస్థ తెలిపింది. ఎల్ఐసి అనేది భారతదేశంలో




బలమైన ఆర్థికరంగ పునాది. ఎల్ఐసి పెట్టుబడి నిర్ణయాలు బాహ్యకారకాలచే ప్రభావితమవుతాయని వాషింగ్టన్ పోస్ట్ చేసిన ఆరోపణలు అబద్ధం. నిరాధారమైనవి. సత్యానికి దూరంగా ఉన్నాయి. ఎల్ఐసి ద్వారా అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీలలోకి నిధులను చొప్పించడానికి ఎల్ఐసి ప్రయత్నించిందని వాషింగ్టన్ పోస్ట్ వ్యాసం పేర్కొంది. అయితే వాషింగ్టన్ పోస్ట్ వ్యాసంలో ఆరోపించినట్టుగా అదానీ కంపెనీల్లో పెట్టుబడుల కోసం ఎటువంటి పత్రాన్ని కానీ, ప్రణాళికను కానీ ఎప్పుడూ సిద్ధం చేయలేదని ఎల్ఐసి పేర్కొంది. బోర్డు ఆమోదించిన విధానాల ప్రకారం.. వివరణాత్మక పరిశీలన తర్వాత పెట్టుబడి నిర్ణయాలను ఎల్ఐసి స్వతంత్రంగా తీసుకుంటుంది. ఆర్థిక సేవల విభాగం లేదా మరే ఇతర సంస్థకు అలాంటి నిర్ణయాలలో ఎటువంటి పాత్ర లేదు. ఎల్ఐసి అత్యున్నత ప్రమాణాలను నిర్ధారించింది. పెట్టుబడి నిర్ణయాలన్నీ ప్రస్తుత విధానాలు, చట్టాలలోని నిబంధనలు, నియంత్రణ మార్గదర్శకాలకు అనుగుణంగా, దాని వాటాదారుల ప్రయోజనాల దృష్ట్యా తీసుకోబడతాయి అని ఎల్ఐసి ప్రకటన పేర్కొంది.

# రాష్ట్ర రాజకీయాలపై చర్చ

ఢిల్లీ (మనసులో మాట) :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. శనివారం ఏఐసీసీ కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుల నియామకంపై నేషనల్ అబ్జర్వర్లతో వన్ టు వన్ మీటింగ్ నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ నెలాఖరులోగా తెలంగాణలో కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షుల నియామకాలు చేపట్టనున్న విషయం తెలిసిందే. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఏఐసీసీ నేత కేసీ వేణుగోపాల్ తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్



కుమార్ గౌడ్, వంశీచంద్ రెడ్డి, ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్ పాల్గొన్నారు. రాష్ట్ర రాజకీయ పరిణామాలపై ఈ భేటీలో చర్చ జరిగినట్లు సమాచారం.

# అందరి ఫోన్లపై నిఘా ఉంది.. మహారాష్ట్ర మంత్రి కీలక వ్యాఖ్యలు



మహారాష్ట్ర,అక్టోబర్ 24,(మనసులోమాట): మహా రాష్ట్రలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన ఓ కార్యక్ర మంలో మహారాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి చంద్రశేఖర్ బవంకులే చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. అందరి ఫోన్లు, వాట్సప్ ఖాతాలపై నిఘా ఉంచామని వ్యాఖ్యానించారు. దీనిపై పలువురు నేతలు విమర్శలు వ్యక్తం చేయడంతో మంత్రి నాలుక్కరుచుకున్నారు. తాను భాజపా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడానని.. ప్రజలను ఉద్దేశించి కాదని స్పష్టతనిచ్చారు. అసలేమ య్యిందంటేఇటీవల జరిగిన ఓ భాజపా కార్యక్రమంలో మహారాష్ట్ర రెవెన్యూ మంత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. అందరి ఫోన్లపై తాము నిఘా ఉంచామని.. ఇకనైనా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దీనిపై శివసేన ఎంపీ సంజయ్‌రౌత్ స్పందిస్తూ తీవ్ర విమర్శలు చేశారు. తమ పార్టీ ప్రజల ఫోన్‌లను నిఘాలో ఉంచినట్లు పేర్కొన్న చంద్రశేఖర్‌ను అరెస్టు చేసి.. ఈ విషయంలో దర్యాప్తు చేపట్టాలని అధికారులను కోరారు. దీనిపై మంత్రి తాజాగా స్పష్టతని చ్చారు. తాను ప్రజలందరినీ ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేయ లేదని.. తమ పార్టీ కార్యకర్తల గురించి మాట్లాడానన్నారు. భాజపా బూత్ చీఫ్‌ల లక్ష వాట్సాప్ గ్రూపులు పార్టీ వార్ రూమ్‌కు అనుసంధానించి ఉంటాయని.. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఈ విషయంపై వారికి హెచ్చరికలు చేశానని తెలిపారపార్టీ కార్యకర్తలు చేసే పనులు, వ్యాఖ్యలు, వాట్సాప్‌లో వచ్చే ప్రతిచర్యలను తమ వార్ రూమ్ సమీక్షిస్తుందనే ఉద్దేశంతో అందరి ఫోన్లు నిఘాలో ఉంటాయని వ్యాఖ్యానించినట్లు వెల్లడించారు. వాటి ఆధారంగానే పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తుందన్నారు. ఈ విషయంపై తమ నేతలు స్పష్టతతోనే ఉన్నారని.. ఇతర పార్టీ నేతలు తమ అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకొని.. తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

# బాలేశ్వర్ గురుద్వారాలో బ్రాహ్మణుల నిత్య పూజలు




ఒడిశా,అక్టోబర్ 24,(మనసులోమాట): బాలేశ్వర్ జిల్లా బిరాంచిపుర్ గ్రామంలో వందేళ్ల నాటి గురుద్వారా ఉంది. గ్రామమంతా హిందువులు నివసిస్తున్న చోట ఈ గురుద్వారా ఏర్పాటుకు గ్రామ భూస్వామి దీనబంధు సాహు ఎకరం నేలను విరాళంగా ఇవ్వడంతో 1919లో దీనిని నిర్మించారు. ఈ గ్రామస్థులు గురునానక్‌ను 'గడీ ఠాకుర్' అని పిలుస్తారు. ఇళ్లలో హిందూ దేవతలను పూజించే తాము ప్రతిరోజు ఉదయం, సాయం త్రం గురుద్వారాలో ప్రార్థనలు చేస్తామని కైలాశ్ పాణిగ్రాహి తెలిపారు. బెల్లం, నెయ్యితో నైవేద్యం పెట్టి.. తులసితో బ్రా హ్మణులు నిత్య పూజలు చేస్తారు. అంతేకాదు.. ఏ కార్యక్ర మం మొదలుపెట్టాలన్నా గ్రామస్థులు ముందుగా ఇక్కడికి వచ్చి ప్రార్థిస్తారు. ఏటా నిర్వహించే గురునానక్ జయంతికి భారీసంఖ్యలో జనం వస్తారు. ఆ సందర్భంగా ప్రత్యేక 'లంగ ర్' (అన్నదానం) ఉంటుంది. పంజాబ్ వంటి ఇతర ప్రాంతాల నుంచి కూడా సిక్కులు బిరాంచిపుర్‌కు వస్తారు.

# 30 కోట్ల మంది ఎల్ఐసీ పాలసీదారుల సేవింగ్స్ దుర్వినియోగం: కాంగ్రెస్ ఆరోపణలు

**దిల్లీ,అక్టోబర్ 24,(మనసులోమాట):** కేంద్ర ప్రభుత్వం 30 కోట్ల మంది లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ పాలసీదారుల సేవింగ్స్‌ను దుర్వినియోగం చేసిందని కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్‌నకు ప్రయోజనం చేకూర్చేందుకు సామాన్య పౌరుల జీవితకాల సేవింగ్స్‌ను కేంద్రం దుర్వినియోగం చేసిందని మండిపడింది. ఎల్ఐసీతో అదానీ గ్రూప్‌లో బలవంతంగా పెట్టుబడులు పెట్టించారని ఆరోపిస్తూ.. దీనిపై పార్లమెంట్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీతో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేసింది. అయితే ఈ ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం లేదా అదానీ గ్రూప్ నుంచి ఎటువంటి స్పందన రాలేదు."30 కోట్ల మంది ఎల్ఐసీ పాలసీదారుల పొదుపు మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం అదానీ గ్రూప్‌లో పెట్టుబడులుగా పెట్టించి.. ఎలా దుర్వినియోగం చేసిందనే విషయానికి సంబంధించిన పలు విషయాలు ఇప్పుడే వెలుగులోకి వచ్చాయి. 2025 మేలో వివిధ అదానీ గ్రూప్ కంపెనీలలో సుమారు రూ.33 వేలకోట్ల ఎల్ఐసీ నిధులను పెట్టుబడి పెట్టడానికి భారత అధికారులు ప్రతిపాదనను రూపొందించి, ముందుకు తీసుకెళ్లారని అంతర్గత పత్రాలు వెల్లడిస్తున్నాయి" అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఓ ప్రైవేటు సంస్థను సమస్యల నుంచి బయట పడేసేందుకు ఎల్ఐసీ నిధులను వినియోగించడానికి ఆర్థిక మంత్రిత్వశాఖ, నీతి ఆయోగ్‌లకు ఏ అధికారం ఉందని ఆయన ప్రశ్నించారు.2024 సెప్టెంబర్‌లో అమెరికాలో గౌతమ్ అదానీ, అతడి సహచరులు అధికారులకు లంచాలు ఇవ్వజూపడమే గాక.. ఆ కంపెనీ గురించి ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి వారి నుంచి నిధుల సేకరణకు పాల్పడినట్లు అభియోగం మోపడంతో అమెరికాలో వారిపై కేసు నమోదైన విషయాన్ని జైరాం రమేశ్ గుర్తు చేశారు. ఆ సమయంలో కేవలం నాలుగు గంటల ట్రేడింగ్‌లో ఎల్ఐసీ (%ూ×జ%) రూ.7,850 కోట్ల నష్టాన్ని చవిచూసిందని జైరాం రమేశ్ పేర్కొన్నారు. ప్రధాని మోదీ ప్రజాధనాన్ని వారి మిత్రులకు పంచడం వల్లే అప్పట్లో ఈ సమస్య తలెత్తిందన్నారు. అదానీ గ్రూప్ ప్రయోజనం కోసమే



విమానాశ్రయాలు ఓడరేవులు వంటి కీలకమైన మౌలిక సదుపాయాల ఆస్తులను కేంద్రం ప్రైవేటీకరించిందని ఆరోపించారు. అంతేకాకుండా విదేశాల్లో అదానీ గ్రూప్‌నకు కాంట్రాక్టులు ఇప్పించడానికి దౌత్య వనరులను కూడా దుర్వినియోగం చేశారని ఆరోపించారు.

# ఇంటి పేరు లేదని.. విమానం ఎక్కించుకోలేదు..



**దిల్లీ,అక్టోబర్ 24,(మనసులోమాట):**పాస్‌పోర్ట్‌లో ఇంట పేరు లేకపోవడంతో ఒక ప్రయాణికుడిని విమానంలోకి అనుమ తించలేదు తాను సమావేశానికి హాజరుకావాల్సి ఉందన్నా.. అంతకుముందు ఆ పేరుతో తనకేం సమస్య కాలేదన్నా వినలేదు. దాంతో అతడు న్యాయపోరాటం చేసి విజయం సాధించారు. అసలు ఏం జరిగిందంటే.చెన్నైలోని వినియోగ దారుల కమిషన్ వద్ద మాజీ ఎమ్మెల్యే, న్యాయవాది అయిన నిజాముద్దీన్ చేసిన ఫిర్యాదు ప్రకారం.. ఫిబ్రవరి 9, 2023లో ఒక సమావేశం నిమిత్తం గల్ఫ్ ఎయిర్‌ఫ్లైట్‌లో మాస్కో నుంచి దుబాయ్ వెళ్లేందుకు తాను ఏర్పాట్లు చేసుకు న్నట్లు వెల్లడించారు. అయితే తన పాస్‌పోర్ట్‌లో ఇంటిపేరు

### ఎయిర్‌లైన్ సంస్థకు జరిమానా

లేకుండా సింగిల్ నేమ్ ఉందని మాస్కో ఎయిర్‌పోర్టులో గల్ఫ్ ఎయిర్‌ఫ్లైట్ సిబ్బంది బోర్డింగ్ నిరాకరించారని పేర్కొన్నారు. దుబాయ్‌లో సమావేశం గురించి తాను వెల్లడించినా వారు పట్టించుకోలేదని, గంటన్నర పాటు వేచిచూసేలా చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ జాప్యం వల్ల గమ్యస్థానం చేరుకోవడానికి తీవ్ర ఇబ్బందులకు గురయ్యానని తన ఫిర్యాదులో పేర్కొన్నాంఅదేపేరుతో భారత్ నుంచి మాస్కో ప్రయాణానికి తనకు అనుమతి లభించిందని, మాస్కో ఎయిర్‌పోర్ట్‌లో మాత్రం అందుకు విరుద్ధమైన పరిస్థితి ఎదురైందని వెల్లడించింది. ఈ కేసులో ఎయిర్‌లైన్స్ సిబ్బంది నిబంధనలను పాటించలేదని వినియోగదారుల కమిషన్ గుర్తించింది. నిజాముద్దీన్‌కు పరిహారం చెల్లించాలని గల్ఫ్ ఎయిర్‌లైన్స్ ను తాజాగా ఆదేశించింది. టికెట్ ఖర్చు, సేవల్లో లోపం, ఆర్థికనష్టంతోపాటు ఆయన అనుభవించిన మానసిక వేదనకు పరిహారంగా రూ.1.4 లక్షలు చెల్లించాలని ఆదేశాలు జారీచేసింది. ప్రయాణ తేదీ నుంచి 9 శాతం వడ్డీతో ఆ మొత్తాన్ని చెల్లించాలని పేర్కొంది.

# హార్వర్డ్ యూనివర్సిటీలో కాల్పుల కలకలం



**అమెరికా,అక్టోబర్ 24,(మనసులోమాట):** అమెరి కాలో కాల్పుల ఘటన మరోసారి కలకలం సృష్టించింది. ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ని క్యాంపస్‌లో గుర్తు తెలియని దుండగుడు కాల్పులకు పాల్పడ్డాడు. ఈ ఘటనలో ఎవరికీ ఏం కాలేదని పోలీసులు తెలిపారు.శుక్రవారం సాయంత్రం షెర్మాన్ స్ట్రీట్‌లో, డానేహ్ పార్క్, హార్వర్డ్‌లోని రాడ్‌క్లిఫ్ క్వాడ్‌కు సమీపంలో ఈ ఘటన జరిగింది. సైకిల్‌పై వచ్చిన ఓ దుండగుడు మరో వ్యక్తిని లక్ష్యంగా చేసుకొని ఈ కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకు న్నారు. కాల్పుల సమయంలో విశ్వవిద్యాలయం హెచ్చరికలు జారీ చేసింది. ఎవరూ బయటకు రావొద్దని సూచించింది. అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు జరుగుతు న్నట్లు గుర్తిస్తే వెంటనే తెలియజేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దుండగుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# పార్టీలకు వలస కార్మికుల గుబులు



**దిల్లీ,అక్టోబర్ 24,(మనసులోమాట):**ప్రజాస్వామ్య వ్యవ స్థలో ఎన్నికలు అత్యంత కీలకమైనవి. ప్రతి ఓటూ జయాపజయాల నిర్ధారణలో అత్యంత ముఖ్యమైనదే. అటువంటిది ఏకంగా 45 లక్షల ఓట్లు... ఎంతమంది అభ్యర్థుల తలరాతలు మార్చేస్తాయో కదా! ఇప్పుడు అదే భయం.. ఆందోళన.. బిహార్‌లోని రాజకీయ పక్షాలను వెంటాడుతోంది. దీపావళి, ఛత్‌పూజ పండగల కోసం విదేశాలతో పాటు దేశం నలుమూలల నుంచి స్వస్థలాలకు చేరుకున్న లక్షల మంది వలస కార్మికులను అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ వరకూ తిరిగి వెళ్లకుండా ఆపేదెలా అనే విషయమై అవి మల్లగుల్లాలు పడుతున్నాయి. ఎన్నికల బరిలోకి దిగిన అభ్యర్థులు ఇంటింటికీ వెళ్లి వలస కార్మికులను కలిసి పోలింగ్ వరకూ ఉండి ఓటు వేసి వెళ్లాలని అభ్యర్థిస్తున్నారు. వారి యత్నాలు ఎంతవరకు సఫలమవుతాయన్న దానిపైనే కొన్ని ప్రాంతాల్లో ఎన్నికల ఫలితాలు ఆధారపడి ఉంటాయిబిహార్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ను ఈ సారి రెండు విడతల్లో నవంబరు 6, 11 తేదీల్లో నిర్వహిస్తున్నారు. ఉపాధి కోసం దేశ విదేశాలకు వెళ్లిన బిహార్ వలస కార్మికులు దీపావళి, ఛత్ పండగల కోసం స్వస్థలాలకు విచ్చేశారు. దీపావళి ఈ నెల 20న ముగిసింది. ఛత్ పండగను శనివారం నుంచి 28 వరకు జరుపుకొంటారు. ఆ తర్వాత తొలివిడత పోలింగ్‌కు 9 రోజులు, రెండో విడత పోలింగ్‌కు 14 రోజుల వ్యవధి ఉంటుంది. విదేశాల నుంచి వచ్చే వలస కార్మికులైతే నెల రోజుల పాటు ఇళ్లలో ఉంటారు. మన దేశంలోని వివిధ రాష్ట్రాల్లో పనిచేసే వలస కార్మికుల్లో అత్యధికులు ప్రైవేటు ఉద్యోగులే కనుక వారికి అన్ని రోజుల పాటు సెలవులు దొరకడం కష్టం. అందుకుని పండగ ముగిసిన ఒకటి రెండు రోజుల్లోనే తిరుగు ప్రయాణానికి సిద్ధమవుతారుపోలింగ్ 7శాతం తగ్గిపోతుందా2020లో జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 57 శాతం పోలింగ్ జరిగింది. ఈ సారి తొలివిడత పోలింగ్ రోజున బిహారీ వలస కార్మికులు అందుబాటులో లేకుంటే పోలింగ్ 5-7 శాతం వరకు తగ్గుతుందని భావిస్తున్నారు. దీపావళి, ఛత్ పండగల కోసం సెలవుపై స్వరాష్ట్రానికి వచ్చిన వలస కార్మికుల్లో 60 శాతం మంది తొలి విడత పోలింగ్ కన్నా ముందే వెళ్లిపోవచ్చని, రెండో విడత పోలింగ్ సమయానికి మరో 20 శాతం మంది వెళ్లిపోయే అవకాశం ఉందని అంటున్నారువలస కార్మికుల సంఖ్య ఎంతబిహార్ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే వలస కార్మికులు దాదాపు 48 లక్షల మంది ఉంటారని కేంద్ర ప్రభుత్వ అంచనా. వీరిలో 45 లక్షల మంది మన దేశంలోని వివిధ రాష్ట్రాల్లో, మిగతా 3 లక్షల మంది విదేశాల్లో ఉపాధి పొందుతున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) గణాంకాలు ఇందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయి. ఓటు హక్కు కలిగిన బిహారీ వలస కార్మికుల సంఖ్య 21.30 లక్షలని ఈసీ చెబుతోంది. అయితే, ఎన్నికల సంఘం చెబుతున్న దాని కంటే పెద్ద సంఖ్యలోనే రాష్ట్రంలో వలస కార్మిక ఓటర్లు ఉంటారని రాజకీయ పక్షాలు భావిస్తున్నాయిఈ జిల్లాల్లో అత్యధిక ప్రభావబిహార్‌లోని పశ్చిమ చంపారన్, పూర్ణియా, కతిహార్, అరారియా వంటి సరిహద్దు జిల్లాల నుంచే ఎక్కువ మంది వలస కార్మికులుగా పనిచేస్తున్నారు. ఎన్నికల సంఘం సమాచారం కూడా దీనిని నిర్ధారిస్తోంది. ఈ జిల్లాల్లోని ఒక్కో అసెంబ్లీ స్థానం పరిధిలో వీరి సంఖ్య 10వేల నుంచి 17వేల వరకూ ఉంటుంది. తొలి విడత పోలింగ్ జరిగే నవంబరు 6వ తేదీ కన్నా ముందే వీరు తిరిగి వెళితే ఆయా అసెంబ్లీ స్థానాల్లో ఎన్నికల ఫలితాలు మారిపోతాయి. పోలింగ్ శాతం సైతం తగ్గిపోతుంది.

# ట్రంప్ విజ్ఞప్తిని మన్నించిన భారత్: వైట్‌హౌస్



వాషింగ్టన్,అక్టోబర్ 24,(మనసులోమాట): అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విజ్ఞప్తి మేరకు రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ తగ్గించడం ప్రారంభించిందని వైట్‌హౌస్ పేర్కొంది. "చైనా తగ్గించు కుంటోందని అంతర్జాతీయ వార్తాకథనాలు చూశాను. అధ్యక్షుడు విజ్ఞప్తి మేరకు భారత్ కూడా అదే చేసిందని మాకు తెలుసు" అని వైట్‌హౌస్ ప్రెస్ కార్యదర్శి కరోలిన్ లివిట్ తెలిపారు. ఎలాంటి ఒత్తిళ్లకు తలవంచనని తాజా చమురు ఆంక్షల గురించి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ చేసిన వ్యాఖ్యలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. దీని గురించి ఆరు నెలల తర్వాత చూస్తామని, ఇది ఎలా పనిచేస్తుందో అప్పుడే తెలుస్తుందని వ్యాఖ్యానించారు. రష్యాలోని రెండు అతిపెద్ద చమురు కంపెనీలపై అమెరికా ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. దక్షిణ కొరియాలో జరగనున్న ఆసియా పసిఫిక్ ఆర్థిక సహకార సదస్సు.. ఏపీఈసీకి చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ హాజరుకానున్నారు. ఈ విషయాన్ని ఆ దేశం శు క్రవారం ధ్రువీకరించింది. ఈ నెల 30న దక్షిణ కొరియాలో జిన్‌పింగ్‌తో ట్రంప్ భేటీ కానున్నారని వైట్‌హౌస్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సమావేశంలో రెండు దేశాల మధ్య పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తతలే ప్రధానంగా చర్చకు రానున్నాయి.

### కారును ఢీకొట్టిన కంటైనర్..
## మంత్రికి తప్పిన ప్రమాదం

**లక్నో అక్టోబర్ 24,(మనసులోమాట):** ఉత్తరప్రదేశ్ మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి బేబి రాణి మౌర్యకు పెను ప్రమాదం తప్పింది. ఆ గ్రా-లక్నో ఎక్స్‌ప్రెస్ వేపై ఆమె ప్రయాణిస్తున్న కారును ఓ కంటైనర్ ఢీకొట్టింది. అయితే కారు డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో ఎలాంటి గాయాలు లేకుండా ఆమె క్షేమంగా బయటపడ్డారు. హత్రాస్ జిల్లాలో పలు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి.. శు క్రవారం రాత్రి లక్నోకు పయనమయ్యారు. ఈ క్రమంలో ఫిరోజాబాద్ జిల్లాలో జాతీ య రహదారిపై నిర్మాణ పనులు జరుగుతున్నాయి. దీంతో రెండు దీంతో ఆమె కారు ముందు వెళ్తున్న కంటైనర్ టైర్ ఒక్కసారిగా పేలిపోయింది. వాహనంపై డ్రైవర్ పట్టు కోల్పోవడంతో అది అదుపుతప్పి మంత్రి కారుపైకి దూసుకొచ్చింది. అప్రమత్తమైన డ్రైవర్ కారు పక్కకు తీసుకెళ్లాడు. దీంతో కారు కుడివైపు స్వల్పంగా ధ్వంసమైంది. మంత్రికి ఎలాంటి ముప్పు వాటిల్లకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు హుటాహుటిన ఘటనా స్థలానికి

# ఎంట్రీ, ఎగ్జిట్‌లో ఫొటోలు.. అమెరికా మరో కొత్త రూల్

**అమెరికా,అక్టోబర్ 24,(మనసులోమాట):** వలసల నియంత్రణ దిశగా ట్రంప్ యంత్రాంగం మరో నిర్ణయం తీసుకుంది. అమెరికాయేతర పౌరులు దేశం వీడే లేక దేశం లోకి అడుగుపెట్టే సమయంలో అధికారులు వారి ఫొటోలు తీయనున్నారు. గ్రీన్‌కార్డుదారులతో పాటు వలసదారులం దరికీ ఈ కొత్త నిబంధన వర్తించనుందిఫెడరల్ రిజిస్టర్‌లో తాజాగా ఈ నిబంధనలను ప్రచురించారు. వాటి ఆధారంగా ఏ మార్గంలో అయినా దేశాన్ని వీడే, దేశంలోకి అడుగుపెట్టే వారి ఫొటోలు, డేటా సేకరణను యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ పెంచనుంది. ఫేక్ ట్రావెల్ పేపర్లను గుర్తించేందుకు, జాతీయ భద్రతను బలోపేతం చేసేందుకు డిసెంబర్ 26 నుంచి ఈ నిబంధనలను అమలు చేయనుంది. వివిధ మార్గాల్లో ఇమ్మిగ్రేషన్ చట్టాల నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించేవారిని, వీసా గడువు ముగిసిన తర్వాత కూడా దేశంలోనే ఉంటున్నవారిని గుర్తించేందుకు వీలవుతుందని ట్రంప్ యంత్రాంగం భావిస్తోంది. ఇక, 2021లోనే ఈ కొత్త నియంత్రణలు ప్రతిపాదించగా.. ఇప్పుడు పూర్తిస్థాయిలో సాంకేతికత ఉప



యోగించి అక్రమవలసదారులకు చెక్ పెట్టనున్నారు.కాగా.. 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' అంటూ జాతీయవాదాన్ని బలం గా వినిపిస్తోన్న ట్రంప్ హెచ్-1బీ వీసాలకు సంబంధించి నిబంధనలు విధించారు. వాటి వార్షిక రుసుమును ఒకేసారి లక్ష డాలర్లకు పెంచేసి సంచలనం సృష్టించారు. అనంతరం పలు సవరణలు చేశారు. ఈ వీసా వ్యవస్థను సరిదిద్దడానికి, అమెరికన్లకు ప్రాధాన్యం ఇవ్వడానికి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లక్ష డాలర్ల ఫీజు నిర్ణయం తీసుకున్నారని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లివిట్ వెల్లడించిన సంగతి తెలిసిందే.

# త్రిశూల్ విన్యాసాలకు భారత్ సిద్ధం.. అప్రమత్తమైన పాక్



పాకిస్థాన్,అక్టోబర్ 24,(మనసులోమాట):భారత త్రివిధ దళాలు ఉమ్మడిగా 'త్రిశూల్' విన్యాసాలు చేసేందుకు సిద్ధమయ్యాయి. ఈ క్రమంలో పాకి స్థాన్ అప్రమత్తమైంది. తమ గగనతలంలో ఆంక్షలు విధిస్తూ విమానయాన సంస్థలకు నోటమ్ జారీ చేసింది.అక్టోబరు 30 నుంచి నవంబరు 10 వరకు పాక్ సరిహద్దులోని సర్‌క్రీక్ ప్రాంతంలో భారత త్రివిధ దళాలు పెద్దఎత్తున విన్యాసాలు చేపట్టేందుకు సిద్ధమయ్యాయి. ఈ క్రమంలో పాక్ తన కేంద్ర, దక్షిణ ప్రాంతంలో ఉన్న గగనతలంలోని వైమానిక మార్గాలను పరిమితం చేసింది. విశ్లేషకుడు డామియన్ సైమన్ దీనికి సంబంధించి ఒక ఉపగ్రహ చిత్రాన్ని పంచు కున్నారు. 28వేల అడుగుల ఎత్తు వరకు విన్యాసాలు చేసేందుకు గగనతలాన్ని రిజర్వ్ చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత త్రివిధ దళాలు కలిసి ఉమ్మడిగా.. ఇంత పెద్ద కసరత్తు నిర్వహించడం గమనార్హం. ఉమ్మడి కార్యాచరణ సామర్థ్యాలు, స్వావలంబనను ప్రదర్శించడమే లక్ష్యంగా దీన్ని ఏర్పాటుచేసినట్లు రక్షణ మంత్రిత్వశాఖ పేర్కొంది. ఇలాంటి విన్యాసాలు సాధారణ సన్నద్ధత చర్యలే అయినప్పటికీ.. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత సరిహద్దును నిశితంగా గమనిస్తున్నామని చెప్పేందుకే పాక్ తాజాగా నోటమ్ జారీ చేసినట్లు తెలుస్తోందిఇక, సర్‌క్రీక్ ప్రాంతంలో దాయాది దేశం ఏదైనా వక్రబుద్ధి చూపిస్తే.. దాని ఫలితం తీవ్రంగా ఉంటుందని ఇటీవల రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. సర్‌క్రీక్.. అనేది గుజరాత్ తీరం వెంబడి ఉన్న సున్నితమైన వ్యూహాత్మక ప్రాంతం. ఇది రెండు దేశాల మధ్య వివాదాస్పదమైన ప్రాంతం కూడా. ఈ ప్రాంతంలో పాక్ తన సైనిక మౌలిక సదుపాయాలను ముమ్మరం చేసిందనే నిఘా నివేదికలు వెలువడిన తర్వాత రాజ్‌నాథ్ నుంచి హెచ్చరికలు వచ్చాయి. పాక్ సరిహద్దుకు దగ్గరగా ఉన్న ఈ ప్రాంతంలో భారత్ భారీ విన్యాసాలు చేయాలనుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# ఢిల్లీలో స్వల్పంగా మెరుగైన గాలి నాణ్యతలు

**న్యూఢిల్లీ అక్టోబర్ 24,(మనసులోమాట):** దేశ రాజధాని ఢిల్లీలో శనివారం గాలి నాణ్యతలు కొంతమేర మెరుగయ్యాయి. అయినప్పటికీ గాలి నాణ్యతలు పేలవంగానే నమోదైనట్లు కేంద్ర కా లుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) తెలిపింది. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (గ్రాప్) ఇప్పటికే ఢిల్లీ దేశ రాజ ధానిలో అమలులో ఉంది. ఇందులో భాగంగానే కృత్రిమ వర్షం కురిపిం చడంతో.. పొగమంచు కొంతమేర తగ్గి.. గాలినాణ్యతలు మెరుగుప డ్డాయి. శనివారం ఉదయం దేశ రాజధాని ఢిల్లీలో ఎక్యూఐ 259, నైరుతి ఢిల్లీ ఆర్‌కె పురం : 265, పట్పర్‌గంజ్ : 263 ఎక్యూఐ స్థాయిలు నమోదయ్యాయి. ఈ ఎక్యూఐ స్థాయిలను కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి పూర్ కేటగిరీలో వర్గీకరించింది. ఇక తూర్పు ఢిల్లీ ఆనంద్ విహార్ వద్ద అత్యధికంగా 412 ఎక్యూఐ నమోదైంది. దీన్ని తీవ్ర ప్రమాద కేటగిరీగా సిపిసిబి వర్గీకరించింది. ఢిల్లీలో మరికొన్ని ప్రాంతాల్లో 'వెరీ పూర్' కేటగిరీలో గాలి నాణ్యతలు నమోదయ్యాయని సిపిసిబి వెల్లడించింది.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

## మరి పేదరికం మాటేమిటీ?

భారత్‌లో కేంద్ర ప్రభుత్వం అవలంబించిన వ్యవసాయ, ఆర్థిక ప్రణాళిక, పారిశ్రామిక పెట్టుబడి, ఉత్పత్తి, మార్కెటింగ్, సమాచారం, విదేశీ వర్తకం, సాంకేతిక పరిజ్ఞాన విధానాల వల్ల ధనికులు మరింత ధనవంతులవుతుంటే.. పేదరికంలో ఉన్నవారు మరింత పేదరికంలోకి కూరుకుపోతున్నారు. ప్రస్తుతం ప్ర పంచంలో జీడీపీ పరంగా నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ 2030 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థకు చేరుకుంటుందని 'ఎస్ అండ్ పీ గ్లోబల్ రేటింగ్' సంస్థ తాజాగా ప్రకటన విడుదల చేసిం4.19 ట్రిలియన్ లక్షల కోట్ల డాలర్ల స్థాయిలో ఉన్న భారత దేశ ఆర్థిక వ్యవస్థ పరిమాణం 2046 నాటికి 8 రెట్ల కు పెరుగుతుందని చెప్పడం గొప్ప విషయమే. అయితే దేశంలో ఇప్పటికీ అట్ట డుగు స్థాయిలో జీవిస్తున్న పేదల సంఖ్య తగ్గకపోవడమనేది ఆలోచించాల్సిన అం శం. ఇటీవలే ఐక్యరాజ్యసమితి పేదరికం ఎక్కువగా ఉన్న దేశాల జాబితాను విడుదల చేసింఅయితే ఈ జాబితాలో భారత్ స్థానం మెరుగ్గా ఉన్నప్పటికీ దేశం లో పేదల జనాభా తగ్గుదలలో మాత్రం పెద్దగా మార్పు కనపడలేదు. ఐక్యరాజ్యసమితి ప్రకారం భారత్‌లో ఇప్పటికీ 23.4 కోట్ల మంది పేదరికంలో మగ్గుతున్నారని తమ అధ్యయనంలో తేలిందని పేర్కొంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారత్ అగ్రభాగంలో ఉన్నప్పటికీ పేదరికం అనే అం శం దానికి అడుగడుగునా అడ్డుపడుతుందనేది కాదనలేని వాస్తప్రజల ఆదా యాలు, జీవన ప్రమాణాలే మెరుగుదల అభివృద్ధికి సరైన కొలమాణాలు. జీడీపీలో ఉన్నత స్థాయికి చేరుకుంటున్న భా రత్ తలసరి ఆదాయం పరంగా మాత్రం 140 దేశాల కన్నా దిగువన ఉంది. ఆక్స్‌ఫా మ్ నివేదిక ప్రకారం దేశ జనాభాలో ఒక శాతం వర్గం చేతుల్లోనే 40 శాతం దేశ సం పద కేంద్రీకృతమై ఉందని, ఆర్థిక ప్రగతితో ప్రజ్వరిల్లుతున్నప్పటికీ, ఆర్థిక అసమానతలు పేదరికాన్ని రూపుమపడంలో విఫల మవుతున్నాయిసంపదంతా ఒక్క శాతం వదసమాజంలో ఉన్నత వర్గాల సంపద ఆదాయం పెరుగుతూ ఉంటే దిగువ శ్రేణి లో వున్న వారి పరిస్థితి నానాటికి దిగజారిపోతుంది. మన దేశంలో రోజుకు 70 మంది కొత్తగా మిలియనీర్లు పుట్టుకొస్తున్నారు. దేశంలో ఉత్పత్తి చేయబడిన 73 శాతం వస్తువుల్లో ఒక్క శాతం ఉన్న అత్యం త ధనవంతుల వద్దకే ఇది ఎక్కువగా చేరుతున్నట్లు ఆర్థిక నిపుణులు అభిప్రాయప డుతున్నారఅయితే దేశంలో 670 మిలియన్ పేదల సంపదలో కేవలం ఒక్క శా తం మాత్రమే పెరుగుదలను సూచించడం గమనార్హం. జీడీపీ పరంగా అమెరికా, చైనా, జర్మనీ తర్వాత నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నప్పటికీ ప్ర జల ఆదాయాల సంపద, ఆర్థిక వ్యత్యాసా లు పెరుగుతూనే వస్తున్నాయి. ఇటీవల హురూన్ ఇండియా రిచ్‌లిస్ట్ సంస్థ దేశం లో అత్యంత సంపన్నుల జాబితాను విడుదల చేసిందిజూలై 31 నాటికి దేశంలో కుబేరుల సంఖ్య 1539కి పెరిగింది. వీరి వద్ద పోగైన సంపద విలువ దాదాపు రూ. 159 లక్షల కోట్లుగా ఉంది. అంతేకాదు వీరి ఆస్తులు ఈ ఏడాది 46 శాతం వృద్ధి చెం దాయి. మరి జీడీపీ పరంగా వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశంలో పేదరికం అలాగే ఉండడానికి ఒక్క శాతం బిలీయనర్ల సంపదే కారణమా అనే అనుమానం రాక మానదఎందుకంటే దేశంలో ఒక్క శాతమున్న అత్యంత ధనవంతుల వద్దే 40.01 శాతం సంపద కేంద్రీకృతమై ఉండడమే ఇందుకు నిదర్శనం. దీనికి కారణం కేంద్ర ప్రభుత్వం అనుసరించిన 1991 ఆర్థి క సంస్కరణలే అని చెప్పొచ్చు. 1991కి ముందు మన దేశ జీడీపీ 3 శాతం వృద్ధితోనే ఆగిపోయింది. సంస్కరణల తర్వాత మన దేశ జీడీపీలో 68 శాతం వృద్ధి రేటు పెరగడం కనిపించింది. అయితే ఇదే సమయంలో అతి తక్కువ శాతం ఉన్న జనాభా వద్ద మాత్రమే సంపద గరిష్ఠంగా పెరుగు తూ వచ్చింది. ఆర్థిక అంతరాలు తగ్గించే చర్యలను ప్రభుత్వం తీసుకోలేదఆర్థిక వ్యవస్థలో ఉపాధి రహిత ఉత్పత్తి ఉత్పాదకత పెరిగి ఆర్థిక, ఆదాయ అసమానతలను తీవ్రతరం చేశాయి. అయితే దేశంలో గణనీయమైన అభివృద్ధి వల్ల సుమారు 25 కోట్ల మంది కఠిన పేదరికం నుంచి విముక్తి పొందారని నీతి ఆయోగ్ ప్రకటించింది. కేవలం ఐదు శాతం కంటే తక్కువ మంది భారతీయులు మాత్రమే పేదరికంలో ఉన్నారని నీతి ఆయోగ్ సీఈవో పేర్కొన్నారు. మరోవైపు 81 కోట్ల మంది ప్రజలకు ప్రభుత్వమే ఉచితంగా ఆహార ధాన్యాలను పంపిణీ చేస్తుంది. అయితే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం, రాబడి లెక్కల మీద ఆధారపడి పేదరికాన్ని లెక్కిం చడం సరైన పద్ధతి కాదుపెరుగుతున్న ఆర్థిక భాంపేద వర్గాల ప్రజలు ప్రభుత్వ ఆసు పత్రుల్లో కనీస వైద్య సేవలు అందుబాటు లో లేకపోవడంతో ప్రైవేటు కార్పొరేట్ ఆ సుపత్రులను ఆశ్రయిస్తున్నారు. అక్కడ ఖ రీదైన ఖర్చులు భరించలేక అప్పులపాలై ఆర్థిక భారాన్ని మోయలేక ఉన్న ఆస్తులను అమ్ముకొని వారంతా మరింత పేదరికానికి నెట్టివేయబడుతున్నారు. అధికారంలో ఉ న్న ప్రభుత్వాలు ప్రైవేటు పరమైన అభివృద్ధిని పక్కనబెట్టి ముందు ప్రభుత్వ ఆసు పత్రుల్లో సరైన మౌలిక వసతులు ఏర్పా టు చేసి పేదలకు వైద్యం అందిస్తేనే పేదరికాన్ని జయించినట్లవుతుందేశంలో 15 నుంచి 49 ఏళ్ల వయసు ఉన్న స్త్రీలలో 57 శాతం, పురుషుల్లో 25 శాతం రక్త హీనత తో బాధపడుతున్నారని జాతీయ కు టుంబ ఆరోగ్య సర్వే పేర్కొంది. ఐదేళ్ల లో పు పిల్లల్లో పౌష్టికాహార లోపంతో ఎదుగుదల లోపించింది. మానవ వనరుల అభి వృద్ధిలో ఆశించిన మేర ప్రగతి కనిపించ డం లేదు. ఐక్యరాజ్యసమితి జన సంక్షేమానికి 17 సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను నిర్దే శించిందిఆ లక్ష్యాల సాధనలో భారత్ ఇప్పటికీ వెనుకబడి ఉంది. పెరుగుతున్న వినియోగ వ్య యానికి తగినట్లుగా ఆదాయాలు పెరగడం లేదు. అనేక కుటుంబా లు అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నా యి. వ్యవసాయ రంగంలో పెట్టుబడికి తగిన గిట్టుబాటు లేక రైతులు వ్యవసాయ రంగం నుంచి నిష్క్రమించి పట్టణాలకు వలసలు పోతున్నారు. కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక, మధ్యవర్తుల దళారీల మోసాలకు బలై ఆర్థికంగా చితికిపోతున్నారు.గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టికి ఆర్థిక స్వాలంభనకు ఆయువు పట్టుగా నిలిచే చేతి వృత్తుల ఉత్పత్తులకు గిరాకీ తగ్గడం వల్ల కునారిల్లుతున్నాయి. ప్రభుత్వం చేతివృత్తుల ఆర్థిక వెలుగులు చూసే అవకాశముంటుందియవతలో నైపుణ్యలేవిదేశ జనాభాలో 60 శాతం ఉన్న యువతలో చదువుకు తగిన నైపుణ్యాలు లేవు. ఉపాధి పొందే స్థితిలో విద్యార్థులకు 'ఎర్న్ వైల్ లెర్న్' విద్యా విధానాన్ని అమలు చెయ్యాల్సిన అవసరముంది. చ దువుకునే రోజుల్లో విద్యార్థుల్లో పని పట్ల శ్రద్ధాసక్తులు పెంచి స్వశక్తితో స్వయం ఉపా ధి అవకాశాలు కల్పించుకునే పరిస్థితులు కల్పించాలిదేశంలో లభించే సహజ వనరుల అభిలాషణీయ వినియోగానికి ప్రభు త్వాలు పెద్ద పీట వేయాలి. పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు, లింగ వివక్ష, అసమానతల కట్టడికి కృషి చే యాలి. విద్య, వైద్య, పోషకాహార సౌకర్యా ల కల్పన పరంగా బడ్జెట్‌లో ఎక్కువ ని ధులు కేటాయించాలి.



డాక్టర్ కంచర్ల అచ్యుతరావు
ఎడిటర్, మనసులో మాట దిన పత్రిక

# చెక్‌పోస్టుల ఎత్తివేత భద్రతకు ముప్పే!



ఏఎన్‌పీఆర్ విధానం ఎంత అడ్వాన్స్‌డ్ కెమెరా సిస్టం అయినప్పటికీ, ఇది కేవలం నంబర్ ప్లేట్లను మాత్రమే గుర్తించగలుగుతుంది, కానీ అక్రమ రవాణా కార్యకలాపాలను, మానవ తప్పిదాలను గుర్తించలేదు. ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాష్ట్ర భద్రతకు తీవ్ర ముప్పు తెచ్చిపెట్టే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారతెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని అంతర్రాష్ట్ర ఆర్టీఏ చెక్ పోస్టులన్నింటినీ హుటాహుటిన ఎత్తివేస్తూ, వాటి స్థానంలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషేషన్ (ఏఎన్‌పీఆర్) అనే అత్యాధునిక సాంకేతిక విధానాన్ని ప్రవేశపెట్టాలని తీసుకున్న నిర్ణయం రాష్ట్ర రవాణా వ్యవస్థలో తీవ్ర చర్చకు దారితీసిందిరవాణా శాఖ కమిషనర్ అక్టోబర్ 22న జారీ చేసిన ఈ ఉత్తర్వులు, ఒకవైపు రవాణాలో పారదర్శకతను పెంచే ప్రయత్నంగా కనిపిస్తున్నా, మరోవైపు వందలాది మంది సిబ్బంది భవిష్యత్తు, రాష్ట్ర భద్రతపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఈ నిర్ణయం కేవలం 'సాంకేతిక సంస్కరణ' కాదని, పాత ఉద్యోగుల భవిష్యత్తును బలి తీసుకుంటూ, భద్రతా వ్యవస్థను బలహీనం చేసే ఆందోళనకరమైన ప్రయోగంగా విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. చెక్‌పోస్టుల ఎత్తివేతతో అక్రమ రవాణా కార్యకలాపాలు విచ్చలవిడిగా పెరిగిపోయి రాష్ట్ర భద్రతకు ముప్పు గా పరిగణించవచ్చుప్రమాదంలో ఉద్యోగులప్రభుత్వం అధికారికంగా అంతర్రాష్ట్ర చెక్ పోస్టుల వద్ద పనిచేస్తున్న సుమారు 70 మంది ఎంవీఐలు, ఏఎంవీఐలు, ఇతర రెగ్యులర్ సిబ్బందిని రవాణా శాఖలోని ఖాళీ పోస్టుల్లో నియమిస్తామని ప్రక టించింది. ఈ ప్రకటన వినడానికి ఊరట నిచ్చినా, ఇది కేవలం కంటితుడుపు చర్య మాత్రమేనని ఉద్యోగ సంఘాలు ధ్వజమెత్తుతున్నాయి. ఈ 70 మంది కాకుండా, ఈ చెక్ పోస్టుల మీద ఆధారపడి జీవనం సాగించే కాంట్రాక్ట్ సిబ్బంది, దినసరి కార్మికులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు వంటి వం దలాది మంది కార్మికుల ఉపాధి పూర్తిగా ప్రమాదంలో పడినటేవీరికి కొత్త ఉద్యోగాల గురించి ప్రభుత్వం ఎక్కడా స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో, ఆయా కుటుంబాలు ఇప్పుడు రోడ్డున పడే పరిస్థితి కనిపి స్తుంది. ఏళ్ల తరబడి సరిహద్దు ప్రాంతాలలో పనిచేసి, అక్కడే స్థిరపడిన ప్రభుత్వ ఉద్యోగులను, సరైన ప్రత్యామ్నాయ శిక్షణ లేకుండా కొత్త టెక్నాలజీ ఆధారిత పాత్రల్లోకి బలవంతంగా నెట్టడం అనేది మాన వతా దృక్పథాన్ని పూర్తిగా విస్మరించడమే అవుతుఒక ఉద్యోగికి తన ప్రాం తంలో, తనకు అలవాటైన పనిలో భద్రత లేకుండా, కొత్త బాధ్యతల పేరుతో దూర ప్రాంతాలకు బదిలీ చేయబడటం ఉద్యోగ భద్రతను ప్రశ్నార్థకం చేస్తోంది. రవాణాలో పారదర్శకత అనేది ముఖ్యం అయినప్పటికీ, పారదర్శకత పేరుతో వందలాది కుటుంబాల జీవితాలను బలి చేయడం ఎంతవరకు సమంజసమనే తీవ్రమైన ప్రశ్న వినిపిస్తోఅక్రమాలను అడ్డుకోగదాఅంతరాష్ట్ర సరిహద్దుల్లో చెక్ పోస్టుల ఎత్తివేతతో లాభాలు ఎన్ని ఉన్నాయో నష్టాలు కూడా అన్నే ఉంటాయి. రవాణాశాఖ మొత్తం ఆదాయంలో చెక్‌పోస్టుల నుంచి వచ్చేది 0.83 శాతం. అయితే శాఖ ఉద్యోగుల్లో ఏకంగా 17 శాతం మంది చెక్‌పోస్టుల్లోనే పనిచేస్తున్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రాల నుంచి వచ్చే సరుకు రవాణా, టూరిస్టు వాహనాలకు అనుమతులు సులభంగా, పారదర్శకంగా లభిస్తాయి. అక్కడి సిబ్బందిని రహదారి నియంత్రణకు, మోటారు వాహనాల చట్టం నిబంధనల అమలుకు ఉపయోగించుకోవచుఆర్టీఏ అధికారుల అక్రమ వసూళ్లు ఆగిపోతాయి. ఇక చెక్‌పోస్టులు తొలగించిన చోట ఏఎన్‌పీఆర్ కెమెరాలతో నిఘా పెడతారు. అనుమతులు తీసు కోకుండా వచ్చే వాహనాలు గుర్తించేలా ఏఎన్‌పీఆర్ ఉపయోగపడనుంది. అయితే ఏఎన్‌పీఆర్ విధానం ఎంత అడ్వాన్స్‌డ్ కెమెరా సిస్టం అయినప్పటికీ, ఇది కేవలం నంబర్ ప్లేట్లను మాత్రమే గుర్తించగలుగుతుంది, కానీ అక్రమ రవాణా కార్యకలా పాలను, మానవ తప్పిదాలను గుర్తించలేదుఈ విషయంలో ప్రభుత్వం తీసుకు న్న నిర్ణయం రాష్ట్ర భద్రతకు తీవ్ర ముప్పు తెచ్చిపెట్టే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. సరిహద్దుల్లో పనిచేసే అధికారులు కేవలం పర్మిట్లను మాత్రమే కాకుండా, వాహనంలోని వ్యక్తులను, సరుకును కళ్లారా చూసి అనుమా నం వస్తే తనిఖీ చేస్తారు. అంతర్రాష్ట్ర చెక్ పోస్టులు లేకపోవడంతో, అంతరాష్ట్ర దొంగతనాలు, అక్రమ చొరబాట్లు యథేచ్ఛగా సాగే ప్రమాదం ఉంది.ఒకవేళ దొంగిలించిన వాహనాలకు నకిలీ నంబర్ ప్లేట్లు వాడినా, లేదా కెమెరా కండ్లు కప్పి ఇతర మార్గాల ద్వారా రాష్ట్రంలోకి ప్రవేశిస్తే, ఈ టెక్నాలజీ ఏ మాత్రం పనిచేయదు. అంతర్జాతీయ చెక్ పోస్టుల వద్దే డ్రగ్స్, దొం గతనాలు, అక్రమ చొరబాట్లు జరుగుతుండగా, అంతర్రాష్ట్ర సరి హద్దుల్లో మానవ నిఘా తగ్గితే సమస్యలు మరింత పెరిగే అవకాశం ఉంది. అక్రమ సరుకు సరఫరా విషయం లో కూడా ఏఎన్‌పీఆర్ నిస్సహాయంగానే ఉంటుంది.పునరాలోచన అవసరఏన్‌పీఆర్ వ్యవస్థలో భద్రతా లోపాలను కప్పిపుచ్చేందుకు ప్రభుత్వం మొబైల్ స్క్వాడ్‌లను రంగంలోకి దించుతామని చెబుతోంది. అయితే రాష్ట్ర సరిహద్దులు దాదాపు వేలాది కిలోమీటర్లు ఉండగా, కేవలం కొద్ది సంఖ్యలో ఉండే మొబైల్ స్క్వాడ్‌లు, ఇతర మార్గాల ద్వారా రాష్ట్రంలోకి వచ్చే వేలాది వాహనాలను అడ్డుకో వడం అనేది సాధ్యం కాని పని. అడ్వాన్స్‌డ్ కెమెరా సిస్టం ద్వారా సమస్యలు గుర్తించినప్పటికీ, దానిని క్షేత్ర స్థాయిలో పరి ష్కరించేందుకు మానవ వనరులు సరిపడా లేకపోతే, ఎంత టెక్నాలజీ వాడినా ఉపయోగం మాత్రం శూన్యం'ఎన్ని టెక్నాలజీలు వచ్చినా అడ్డదారులను అడ్డుకోగ లమా?' అనే ప్రశ్న ఇప్పుడు అందరి మదిలో మెదులుతుంది. కొత్త టెక్నాలజీ ఏది వచ్చినా దానిని అధిగమించేందుకు అక్రమార్కులు ఎప్పుడూ కొత్త దారులను వెతుకుతూనే ఉంటారు. పారదర్శకత కోసమని చెక్ పోస్టులను తొలగించడం.. వాస్త వానికి నిఘా, భద్రతా వ్యవస్థను బలహీనం చేయడమన్నట్లేప్రభుత్వం ఈ నిర్ణయంపై పునరాలోచించి, ఉద్యోగుల జీవితాలు, రాష్ట్ర భద్రతకు సంబంధించిన అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని ఉద్యోగ సంఘాలు, భద్రతా విశ్లేష కులు డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో ఈ నిర్ణయం రవాణా సౌలభ్యం కంటే, సమస్యల సంక్లిష్టతనే పెంచుతుందనేది నిస్సందేహంగా చెప్పవచ్చు.

# పట్టుదల ఉంటే అద్భుతాలు సృష్టించవచ్చు!



ఆశ, ఆశయం రెండు ఉంటే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగొచ్చని చెప్తున్నారు నిజామాబాద్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్మన్ జడ్జి సునీత కుంచాల. జడ్జిగా బాధ్యతలు నిర్వహిస్తూనే తన వంతు బాధ్యతగా అమ్మాయిలకు అవసరమయ్యే కార్యక్రమాలను చేపట్టి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా అమ్మాయిలకు పలు సూచనలు చేస్తూ.. ఆమె చేపట్టిన కార్యక్రమాల గురించి విజయక్రాంతితో పంచుకున్నారిలా.జడ్జి కావాలన్న పట్టుదలతో ఇంటర్మీడియట్ తర్వాత డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌లో డిగ్రీ పూర్తి చేశా.. అప్పటికి నాకు పెళ్లి అయింది. అనంతరం కుటుంబం, పిల్లల బాధ్యత నాపై పడ్డది. ఆ బాధ్యతలు నిర్వహిస్తూనే.. నా ఆశయాన్ని నెరవేర్చుకున్నా. అలా జూనియర్ జడ్జి నుంచి జిల్లా జడ్జి స్థాయికి ఎదగడానికి నాకు దాదాపు 20 సంవత్సరాల సమయం పట్టింమొదటిసారి నాకు ఆదిలాబాద్ జిల్లా జడ్జిగా.. తర్వాత రంగారెడ్డి జిల్లా, నాంపల్లి కోర్టు సంగారెడ్డి తర్వాత ప్రమోషన్ పై నిజామాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్‌గా జిల్లా జడ్జిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నా. పలుమార్లు నోటిఫికేషన్ అటెండ్‌లో విఫలమైనప్పటికీ ఏమాత్రం నిరుత్సాహపడలేదు. సాధన చేశా.. కాబట్టి ఇవాళ ఫలితాన్ని అనుభవిస్తుఅమ్మాయిలకు చెప్పేది ఒక్కటేసమాజంలో అమ్మాయిలపై పెరుగుతున్న అఘాయిత్యాలు తగ్గాలంటే అమ్మాయిలు ధైర్యంగా ఉండాలి. నిజామాబాద్ జిల్లాలో 99 పోక్సో కేసులు నమోదు కాగా ఇప్పుడు ఆ సంఖ్య రెట్టింపు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టపరంగా నిందితులను శిక్షించగలం కానీ కొత్తగా మరెవరూ బాధితులుగా మారకుండా ఉండాలంటే అమ్మాయిలు ప్రతిఘటించే విధంగా తయారు కావాలి.స్వీయ రక్షణ కోసం చిన్నప్పటినుంచే అమ్మాయిలకు తల్లిదండ్రులు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ ఇప్పించాల్సిన అవసరం ఉంది. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 14 వేల మంది మహిళలు విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ ఇప్పిస్తున్నాం. ఇలా నేర్పించడం ద్వారా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కిందిక్యాన్సర్ బారినపడకుండా..సర్వైకల్ క్యాన్సర్ బారిన పడుతున్న ఆడపిల్లలకు సానిటరీ నాప్కిన్స్ అందుబాటులోకి తెచ్చాం. 11 ప్రభుత్వ పాఠశాలలకు సానిటరీ నాప్కిన్స్ అందించే వెండింగ్ మిషన్లను ఏర్పాటు చేశాం. ప్రతి విషయాన్ని అమ్మాయిలతో చర్చించి తగిన వైద్య ఇతర సదుపాయాలను వారికి కల్పించాలి. కుటుంబ సభ్యులు అమ్మాయిలతో స్నేహంగా ఉన్నప్పుడే వారి సమస్యలు చెబుతారు. లేదంటే మానసికంగా కృంగిపోయే ప్రమాదం ఉంటుంది. ప్రోత్సహించాలి..పెళ్లి తర్వాత ఆడపిల్లలు కొద్ది రోజుల్లోనే తిరిగి పుట్టింటికి వచ్చేస్తున్నారు. ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొని నిలబడి బతికే శక్తి వారికి కల్పించాలి. ఆడపిల్లలను గౌరవించే పద్ధతి ముందుగా మన ఇంటి నుంచే మొదలవ్వాలి. ఇంట్లో ఉండే సభ్యులందరూ అక్క, చెల్లి, తల్లినే కాకుండా సమాజంలో ప్రతి మహిళను గౌరవించేలా ప్రోత్సహించాలి. అప్పుడే సమాజంలో ప్రతి స్త్రీ ధైర్యంగా నిలబడుతుంది. అమ్మాయిలకు తగిన సపోర్టు కుటుంబం, స్నేహితుల నుంచి లభిస్తే.. వాళ్లు ఉన్నతస్థాయికి చేరుకుంటారు. ప్రతి పురుషుడి విజయం వెనుక ఒక స్త్రీ ఉన్నట్టుగానే ప్రతి స్త్రీ వెనుక తండ్రి, అన్న, తమ్ముడు, స్నేహితులు తప్పకుండా ఉంటుంది.బాధకరమైన విషయం..తల్లిదండ్రులు ఉద్యోగాల్లో, ఇతర పనుల్లో పడి పిల్లలపై దృష్టి సారించలేకపోతున్నారు. స్కూల్‌కు వెళ్లిన పిల్లలు సాయంకాలం నాలుగింటికి ఇంటికి చేరగానే వారికి ఏం చేయాలో తోచడం లేదు. చేతికందిన సాధనలతో తెలిసీ తెలియని వయసులో తప్పటడుగులు వేస్తున్నారు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉన్నప్పుడు ఆడపిల్లలకు రక్షణగా ఉండేది. ఇంట్లో తాత, అమ్మమ్మ, నానమ్మ, పెద్దవాళ్లు ఉన్నంతకాలం స్కూల్ నుంచి రాగానే వారి సంరక్షణలో పిల్లలు ఉండేవారు. బాధాకరమైన విషయం ఏంటంటే.. పెద్దవాళ్లని వృద్ధాశ్రమాలకు పంపుతున్నారుపాతరోజులు వస్తే బాగుండు..ఇప్పటి పిల్లలకు రామాయణం, మహాభారతం గురించి తెలియకుండా పోయింది. ఇంట్లో పెద్దవారు ఉంటే నీతి కథలు చెప్పి వారి బుద్ధికి పదును పెట్టేవారు. ఈ ప్రక్రియలో పిల్లలు చెడు మార్గాలకు పోకుండా జాగ్రత్తగా ఉంటారు. మళ్లీ పాత రోజులు

# ఆయన పాటలే సినిమా హిట్టుకు బాటలు..!

సంగీత దర్శకుడు
టివి రాజు జయంతి
జయ కృష్ణా
ముకుందా మురారి..
జయ గోవింద
బృందా విహారీ..
ఈ పాట తెలుగింట జేగంట..
ఆడవే జలకమ్ములాడవే..
కలహంసలాగ..
జలకన్యలాగ..
ఆడవే..ఆడవే..
ఈ పాట తెలుగు
సంస్కృతీ వైభోగం..
స్వాగతం..స్వాగతం
కురుసార్వభౌమా స్వాగతం..
ఈ పాట రసరమ్యం..
చెప్పాలని ఉంది..
దేవతయే దిగివచ్చి మనుషులలో కలసిన
కథ చెప్పాలని ఉంది..
ఈ పాట మెలోడీకి
పెట్టింది పేరు..

ఎంతవారు గాని
వేదాంతులైన గాని
వాలుచూపు సోకగానే
తేలిపోదురోయ్..
కైపులో..కైపులో..

ఈ పాట మాంచి ఊపులో..
మహ్మద్ రఫీ గొంతులో..
ఇలాంటి ఎన్నో
సుమధుర గీతాలు..
మన మధురగతాలు..
తెరచిన రసరాజు
టి వి రాజు..

ఎన్టీఆర్ సొంత చిత్రానికి
క్లాప్ కొడితే
టివి రాజు
తబలా భలే భలే
మోగినట్టే..

వినవయ్యా రామయ్యా..
ఏమయ్యా భీమయ్య..
మన మాటే గెలిచిందయ్య..
మన మంచే నిలిచిందయ్యా..
మరునాటి నందమూరి విజయాన్ని ఒకనాడే
ఊహించి కొట్టిన డప్పు..
అదిరిపోయిన
టివి రాజు సెటప్పు..
దానికి తగిన రామారావు
స్టెప్పు..జయలలిత గెటప్పు..
సాంఘికం కథానాయకుడు..!
నీలాల నింగి మెరిసిపడే
నిండు చందురుడా..
నిరుపేదకలువ
వేచెనని మరచిపోదువా..
జానపదం ఆయన
హిట్టు పథం..
ఎన్నాళ్ళు వేచేను ఓ రామా
నీకు ఇకనైన
దయరాద శ్రీరామ..
పౌరాణికం ఆయన తొలిమెట్టు..
ప్రతి పాటా ఒక కనికట్టు..!



ఎన్నో పాటల విందు..
టివి రాజు కొడితేనే హిట్టు..
గోపాల బాల నిన్నే కోరి
నీ సన్నిధి చేరి
నీ చుట్టూ తిరుగుతు ఉంటానే...
ప్రతి అభిమాని
ఆయన పాట చుట్టూ..
గోపస్త్రీ పరివేష్టితో
విజయతే గోపాల చూడామణి..
రాజు వెళ్ళినా
అలా వెంటాడుతూనే ఉంది
ఆయన బాణీ..!

సురేష్..9948546286
799566628

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం




# కుల ధృవీకరణ పత్రాలను రద్దు చేసి,బాధ్యులపై చర్యలు తీసుకోండి



**(మనసులో మాట) గూడెం/సీలేరు అక్టోబర్ 25:**ఎస్టీ వాల్మీకి ఉపజాతి పేరుతో గిరిజనేతరులకు జారీ చేసిన కుల ధృవీకరణ పత్రాలను రద్దు చేసి,బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీ పూజని కోరారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం గొందిపాకల పంచాయితీలో గల గొందిపాకలు,సమగిరి గ్రామాల నుండి చింతపల్లి జ్యోత్స్న ప్రియ,చింతపల్లి రాంబాబు,దుమ్ముల అనిత కుమారి,దుమ్ముల మధుబాబు అనే వారు గిరిజన జాతికి చెందిన వాల్మీకి ఉపజాతి పేరుతో గిరిజన కుల ధృవీకరణ పత్రాలు పొందారు.సదరు చింతపల్లి మండలం,గొందిపాకలు పంచాయతీ పరిధిలోని ఒక్క గ్రామంలో తప్పా మిగత ఏ గ్రామంలో కూడా గిరిజన వాల్మీకి ఉపజాతి లేదు మరియు చింతపల్లి, దుమ్ముల అనే ఇంటి పేర్లు వాల్మీకి ఉపజాతిలోనే కాకుండా ఇతర ఆదివాసి,గిరిజన ఉపజాతులలో కూడా లేవు.వీరు ఎవరో కూడా ఆ గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రజలకు తెలియదు.ఆఖరికి గొందిపాకల పంచాయతీ విఆర్వోకు కూడా తెలియకుండా కుల ధృవీకరణ పత్రాలు జారీ అయ్యాయని,ఈ విషయాన్ని చింతపల్లి తహాశీల్దార్ వారికి 26 ఆగస్టు 2025 న అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం వారు పిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు విచారణ జరపలేదని,ప్రభుత్వం తక్షణమే విచారణ జరిపించి,ఆ కుల ధృవీకరణ పత్రాలను రద్దు చేసి,ఆ కుల ధృవీకరణ పత్రాలు తీసుకున్నవారిపైన,జారీ చేసిన అధికారులపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గొందుపాకల పంచాయతీ సర్పంచ్ సాగిన వరలక్ష్మి, చింతపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు గెమ్మెల అబ్బాయి నాయుడు,మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ రొబ్బ యశ్వంత్,గొందిపాకల గ్రామస్తులు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లా దారకొండలో ఘనంగా నాగుల చవితి వేడుకలు

### భక్తి శ్రద్ధలతో పూజించిన గిరిజనులు



**(మనసు లో మాట) గూడెం/సీలేరు అక్టోబర్ 25:**అల్లూరి సీతారామరాజు జిల్లా, జీకే వీధి మండలం పరిధిలోని దారకొండ పంచాయతీ స్థానిక గిరిజన ప్రజలు శనివారం నాగుల చవితి పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసంలో వచ్చే ఈ పర్వదినం సందర్భంగా, గిరిజనులు తమ సంప్రదాయాలకు అనుగుణంగా నాగదేవతను పూజించారు.తెల్లవారుజాము నుంచే దారకొండ గ్రామస్తులు, ముఖ్యంగా మహిళలు, పిల్లలు కొత్త దుస్తులు ధరించి సమీపంలోని పుట్టల వద్దకు చేరుకున్నారు. గ్రామంలోని ప్రధాన పుట్టల వద్ద పసుపు, కుంకుమ, పూలతో అలంకరించి, భక్తి పారవశ్యంతో ప్రత్యేక పూజలు చేశారు.స్థానిక ఆచారం ప్రకారం, గిరిజనులు పుట్టలలో ఆవు పాలు పోసి, కోడిగుడ్లు సమర్పించారు. చలిమిడి, వడపప్పు, అరటి పండ్లు, తేగలు వంటి సాంప్రదాయ నైవేద్యాలను నాగదేవతకు సమర్పించారు. ముఖ్యంగా తమకు, తమ పంటలకు, పశువులకు ఎటువంటి కీడు కలగకుండా చూడాలని, సుఖసంతోషాలతో ఉండేలా ఆశీర్వదించాలని వేడుకున్నారు. గిరిజన ప్రాంతాల్లో పాములను భూసారాన్ని కాపాడే దేవతలుగా, పంటలకు రక్షణ కల్పించేవిగా భావిస్తారు.ఈ సందర్భంగా, మహిళలు పాటలు పాడుతూ, మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రద్దీతో దారకొండ ప్రాంతంలోని పుట్టల వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ పండుగను పురస్కరించుకుని గ్రామమంతా సందడి వాతావరణం కనిపించింది. స్థానిక పెద్దలు, యువకులు పూజ ఏర్పాట్లలో చురుకుగా పాల్గొన్నారు.



# మరమ్మతులకు గురైన గోవాడ గడ్డ వృధాగా పోతున్న సాగునీరు



**కోటవురట్ల(మనసులో మాట) అక్టోబర్ 25:**కోటవురట్ల మండలం కైలాసపట్నం గ్రామ పరిధిలో 800 ఎకరాలకు సాగునీరు అందించే గోవాడ గెడ్డ మరమత్తులకు గురైంది. దీంతో 400 ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతుంది.టి. జగ్గంపేట కోతుల్లోవ గెడ్డ నుంచి వచ్చే నీరు కైలాసపట్నం గోవాడ గెడ్డలో కలుస్తుంది. ఈ గెడ్డకు గ్రామ సమీపంలో చాలాకాలం కిందట ఆనకట్ట నిర్మించి కుడి ఎడమ కాలువలను ఏర్పాటు చేశారు. అయితే గత 15 ఏళ్ల నుంచి దీని నిర్వహణ పట్టించుకోకపోవడంతో మరమ్మతులకు గురైంది. కాలువలు పూడిక వేయడంతో పాటు ఇరువైపులా తుప్పలు పెరిగాయి. అలాగే గేట్లు మొత్తం పోయాయి. దీనివల్ల సాగునీరు పూర్తిస్థాయిలో అందడం లేదు. గేట్లు పోవడంతో పొలాలకు అందాల్సిన నీరు వృధాగా పోతుంది. దీంతో ఆయకట్టుదారులు సాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు.గెడ్డ కాలువ చైర్మన్ ఏ.వేణు వెంకటేశ్వరరావు శనివారం మాట్లాడుతూ ఉపాధి పథకం కింద కాలువకు ఇరు వైపులా పెరిగిన తుప్పలు తొలగించి పూడిక తీయించాలని కోరారు. అలాగే గేట్లు మరమ్మతులు చేయించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇరిగేషన్ శాఖ అధికారులు ఇటీవల వచ్చి కొలతలు తీసుకుని మరమ్మతులకు అంచనా వేసి వెళ్లారని తెలిపారు.

# అత్యున్నత విద్యాభోధనే ప్రభుత్వ లక్ష్యం

**విజయనగరం::(మనసులో మాట)అక్టోబర్ 25:**రాష్ట్రంలోని విద్యార్థులందరికీ అత్యున్నత విద్యాబోధనను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్నారై సాధికారత శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని వేణుగోపాలపురం ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థలో రూ.745.68 లక్షలతో నిర్మించనున్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ భవన సముదాయానికి మంత్రి శ్రీనివాస్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. దీనిలో అత్యున్నత విద్యాశిక్షణను అందించేందుకు గాను భారీ ఆడిటోరియం, సెమినార్ హాల్, లైబ్రరీ, అదనపు తరగతి గదులు, హాస్టల్ భవనాలను నిర్మించనున్నారు. అదేవిధంగా ఇక్కడ రూ.65.25 లక్షలతో నిర్మించిన నాలుగు తరగతి గదులను, రూ.61.10 లక్షలతో నిర్మించిన ప్రహరీగోడను మంత్రి ప్రారంభించారు. మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యారంగంలో ఎన్నో విప్లవాత్మక సంస్కరణలకు తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని చెప్పారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే గురువులకు అత్యున్నత శిక్షణ ఇవ్వడానికి, ఆధునిక బోధనా పద్దతులను నేర్పించడానికి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని



పేర్కొన్నారు. ఏడాది కాలంలోనే ఈ భవనాలను పూర్తి చేస్తామని చెప్పారు. ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయుల కంటే మిన్నగా ప్రభుత్వ ఉపాధ్యాయులను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్‌సి గాదె శ్రీనివాసులనాయుడు, విజయనగరం శాసన సభ్యులు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, ఏఎంసి ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు, డిఈఓ యు.మాణిక్యంనాయుడు, సమగ్రశిక్ష ఏపిసి డాక్టర్ ఏ.రామారావు, డైట్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామక ృషా?రావు, పలువురు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# పోలీయో నిర్మూలనకు అవగాహన ర్యాలీ




**విజయనగరం(మనసులో మాట)అక్టోబర్25:** ప్రపంచ పోలియో దినోత్సవం రోటరీ క్లబ్ ల ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్ సిఎస్ థియేటర్ దరి గాంధీవిగ్రహంనుండి రైల్వే స్టేషన్ రోడ్ మీదుగా మయూరి కూడలివరకు రీజనల్ పోలియో చైర్మన్ టిఎల్ఎన్ .మూర్తి నిర్వహించిన పోలియో అవగాహన ర్యాలీని రోటరి పూర్వ గవర్నర్ ఎం.రామారావు, ప్రస్తుతగవర్నర్ డాక్టర్ .ఎంవెంకటేశ్వరరావులు ప్రారంభించారు. క్లబ్ ల ప్రతినిధులు ప్ల కార్డ్ లతో పాల్గొన్నారు. విజయనగరం రోటరీ మెయిన్ క్లబ్, సెంట్రల్ , ఫోర్ట్, రోటరాక్ట్, ఇంటరాక్ట్, ఇన్నర్ వీల్ క్లబ్ ల ప్రతినిధులు సంయుక్తంగా నిర్వహించిన ఈ ర్యాలీ లో రోటరీ ప్రతినిధులు 'ఎండ్ పోలియో 'ప్రదర్శన నిర్వహించారు. రీజనల్ పోలియో చైర్మన్ టి.ఎల్.ఎన్.మూర్తి నిర్వహణలో జరిగిన ఈ ర్యాలీ ని రోటరీ పూర్వపు గవర్నర్ లు ఎం.రామారావు, డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రోటరీ మెయిన్ క్లబ్ అధ్యక్షుడు బి.వి.శ్రీనివాసరావు, సెంట్రల్ క్లబ్ అధ్యక్షుడు విజయ్ కుమార్ అగర్వాల్, కార్యదర్శి ఉదయ్ కుమార్, ఫోర్ట్ క్లబ్ అధ్యక్షుడు విజయ్, కార్యదర్శి లక్ష్మి నారాయణ, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు ఆర్.మంజు, కార్యదర్శి క ృష? వేణి ,పోలియో చైర్ ఎ.శ్రీనివాసరావు లతోపాటు రోటరీ క్లబ్ ల సభ్యులు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ఎన్సిసి క్యాడేట్లు పాల్గొన్నారు.నర్తన శాల డాన్స్ అకాడమీ విద్యార్థినిలు పోలియో అవగాహన న ృత్యాలు నిర్వహించారు.

## ఈనెల 30న జడ్పీటీసీ పెద్ద కర్మ - మండల పార్టీ అధ్యక్షుడు బిడిజన అప్పారావు

కొయ్యూరు, అక్టోబర్ 25 (మనసులో మాట): కొయ్యూరు జడ్పీటీసీ వారా నూకరాజు ఈనెల 20న భూ తగాదాల కారణంగా హత్యకు గురై స్వర్గస్తులైన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో ఈ నెల 30వ తేదీన పెద్దకర్మ చేసేందుకు కుటుంబ సభ్యులు నిర్ణయించినట్లు కొయ్యూరు వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు బిడిజన అప్పారావు తెలిపారు.అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం లోని జడ్పీటీసీ స్వగ్రామమైన చిట్టెంపాడు గ్రామంలో పెద్దకర్మ చేయడం జరుగుతుంది కనుక ఈ విషయాన్ని కొయ్యూరు మండల వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన అభిమానులందరికీ తెలియజేయడం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు బిడిజన అప్పారావు తెలిపారు.

# ఘనంగా నాగుల చవితి పూజలు



**నాతవరం మండలం అక్టోబర్25, (మనసులో మాట ):**నాతవరం మండలం గన్నవరంలో నాగుల చవితి సందర్భంగా మాజీ ఎంఎంపీపీ మరియు గన్నవరం అధ్యక్షులు సింగంపల్లి సన్యాసి దేముడు తన కుటుంబ సభ్యులతో కలిసి పూజలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ నాగుల చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. నాగేంద్ర స్వామి వారి ఆశీస్సులతో తెలుగువారందరి కుటుంబాలు సుఖసంతోషాలతో, ఆనందంగా ఉండాలని, సర్వతోముఖాభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.అంతేకాకుండా, నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధిలో తెలుగు ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించేలా నాగేంద్ర స్వామి ఆశీస్సులు అందించాలని కోరుకున్నాను అన్నారు

# ఘనంగా నాగుల చవితి పూజలు



మాడుగుల అక్టోబర్ 25 (మనసులో మాట):మాడుగుల మండలంలో శనివారం హిందువులు సంప్రదాయబద్ధంగా నిర్వహించుకునే నాగుల చవితి పూజలను ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు కుటుంబాలతో సహా తరలి వెళ్లి తమ పంట పొలాలలో ఉన్న నాగేంద్రుడు పుట్టలో పాలు గుడ్లు నువ్వులతో తయారుచేసిన ప్రత్యేక తీపి పదార్థాలను పుట్టలో వేసి నాగరాజుకు సమర్పించారు. మండలంలోని అన్ని గ్రామాలలో పండుగ సందడి నెలకొంది. 9 నాగుపాముల మంత్రాలు ఉచ్చరణ చేస్తూ ప్రదర్శనను నిర్వహించారు ,అలాగే నాగేంద్ర స్వామి వారి ఆశీస్సులతో తెలుగు వారందరూ కుటుంబాలు సుఖశాంతులతో ఆనందంగా ఉండాలని కోరుకుంటూ రైతులు తెల్లవారి నుండి సాయంత్రం వరకు తన పొలాల్లో పొలం పనులు చేస్తున్నప్పుడు నాగేంద్రుడు ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ ఉంటారు

### నాగులచవితి పూజల్లో పాల్గొన్న జనసేన నర్సీపట్నం

# నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర



**నాతవరం, అక్టోబర్25,( మనసులో మాట):**నాగులచవితి పర్వదినం పురస్కరించుకొని శనివారం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ ఛార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర తన స్వగ్రామం నాతవరం మండలం చెర్లోపాలెంలోని కుటుంబ సభ్యులతో కలిసి నాగేంద్రునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్టలో పాలు పోసి, ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ సంధర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి పూర్వీకులు ఆచరించిన, ఆచారాలు, సంప్రదాయాలు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవడం అందరి బాధ్యత అని చెప్పారు. కుటుంబ సమేతంగా జరుపుకునే విశిష్టమైన పండుగ నాగులచవితి అని, ప్రజలందరూ ఆరోగ్యవంతంగా, సంతోషంగా, శ్రేయస్సును కలిగి ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

### పేదరిక నిర్మూలనలో

# సుస్థిరిత సాధించాలి

### జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి



**విజయనగరం::(మనసులో మాట) అక్టోబర్ 25:** జిల్లాలో పేదరిక నిర్మూలన దిశగా డిఆర్డిఎ చేస్తున్న కార్యక్రమాలు సుస్థిరత సాధించే దిశగా చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి సూచించారు.కలెక్టరేట్ సమావేశమందిరం లో జరిగిన డిఆర్డిఎ, మెప్మా సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్ హెచ్ జి లకు అవసరమైన శిక్షనలు ఇవ్వడం ద్వారా వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు, ప్రస్తుతం ఆర్. సెటి, సీడాప్, డిడియు- జికెవై ద్వారా ఇస్తున్న శిక్షనలతో పాటు జిల్లా సమైఖ్యల ద్వారా కూడా శిక్షణలు ఇవ్వాలని సూచించారు. సుమారు 82 వేల బంగారు కుటుంబాలు గుర్తించడం జరిగిందని, సెర్ప్ కార్యకలాపాలు కూడా పి 4 కు అనుసంధానం చేసి మార్గదర్శిలుగా చేయాలని కలెక్టర్ సూచించారు. మెప్మా కార్యక్రమాలు విస్త ృత పరచాలని, బ్యాంక్ రుణాలతో పాటు స్వయం ఉపాధి కల్పించాలని ఆదేశించారు. స్వయం ఉపాధిలో కొత్త యూనిట్లను స్థాపించడంతో పాటు, ఉన్నవాటిని బలోపేతం చేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో భాగంగా స్త్రీ నిధి పలీలీణం నెలవారీ చెల్లించ వలసిన రుణ వాయిదాల వివరాలతో కూడిన స్త్రీ నిధి గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో సిపిఒ బాలాజీ, డిఆర్డిఎ పిడి శ్రీనివాస్ ఫణి, మెప్మా పిడి చిట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

### తిక్కవాని పాలెం తీరంలో సముద్రంలో

# చేపలు వేటకు వెళ్లి మత్స్యకారుడు గల్లంతు



తిక్కవాని పాలెం(మనసులో మాట, అక్టోబర్ 25 పరవాడ):అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పెందుర్తి నియోజకవర్గంలో గల మత్స్యకార గ్రామమైన తిక్కవాని పాలెం గ్రామంలో ఈరోజు ఉదయం సముద్రంలోకి చేపల వేటకు వెళ్లి చేపల మసేను 45 సంవత్సరాలు చేపల వేట సాగిస్తుండగా రాకాసి అలలు అకస్మాత్తుగా ఫైబర్ తెప్ప మీద ఎగిసి పడడం వల్ల గల్లంతై న మత్స్యకారుడు .వేటకు వెళ్లిన మిగతా మత్స్యకారులు సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు గల్లంతైన మత్స్యకారుడు చేపల మసేను కోసం మత్స్యకారులు పడవల మీద వెతుకుతున్నారు. అలాగే వలలు వేసి ఒడ్డుకు చేర్చే ప్రయత్నం చేస్తున్నారు . గల్లంతయిన మచ్చ కారుని కుటుంబ సభ్యులను పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సోదరుడు పరవాడ మండలం జనసేన పార్టీ ఇంచార్జ్ పంచకర్ల ప్రసాద్ మరియు ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకార కులాల సంక్షేమ సంఘాల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల ముత్యాలు మరియు తిక్కవాని పాలెం గ్రామ సర్పంచ్ చాపలమసేను, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి బుగిడి రామ గోవిందరావు, ముత్యాలమ్మ పాలెం , ఎంపిటిసి బంగారు రాజు, మత్స్యకార నాయకులు సూరాడు ఎర్రయ్య సూ రాడ ముత్యాలరావు, సూ రాడ చంద్రయ్య గ్రామ పెద్దలు గల్లంతయిన మత్స్యకారుని విషయాలు సంబంధిత పోలీస్ శాఖ రెవెన్యూ శాఖ అధికారులకు తెలియజేయడమైనది

# చలి సీజన్ తో సల్లి దుస్తుల విక్రయాలకు ఊపు

**అక్టోబర్ 25 హుకుంపేట మనసులో మాట 25:-** మండల కేంద్రంలోని శనివారం వారసంతలో సల్లి దుస్తుల విక్రయాలు జోరుగా సాగాయి. అక్టోబర్ నెలతోనే ఏజెన్సీ ప్రాంతాల్లో చలి సీజన్ ప్రారంభమవడంతో గిరిజన ప్రాంతాల్లో చలి ప్రభావం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో గిరిజనులు వారపు సంతకు వచ్చి తమ ఆటవి ఉత్పత్తులను అమ్మకాలు జరిపి, చలినుంచి రక్షణ కోసం సల్లి దుస్తులు, షాల్లు, స్వెటర్లు కొనుగోలు చేస్తున్నారు.సరసమైన ధరల్లో కొత్త మోడళ్ల దుస్తులను విక్రయించడంతో రైతులు, కూలీలు, స్థానికులు ఆసక్తిగా కొనుగోలు చేస్తున్నారు. హుకుంపేట వారసంతలో ప్రతి శనివారం వివిధ రకాల వస్తువులు విక్రయించబడుతుంటాయి. అయితే ఈ సారి చలి ప్రభావం కారణంగా సల్లి దుస్తుల స్టాళ్లు ప్రధాన ఆకర్షణగా మారాయి.వ్యాపారులు చలి సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని కొత్త డిజైన్‌ల దుస్తులను అందుబాటులో ఉంచారు. చలి



తీవ్రత మరికొన్ని వారాలు కొనసాగుతుందని అంచనా వేస్తూ ప్రజలు ముందుగానే సిద్ధమవుతున్నారు. చలి మొదలైనప్పటి నుంచి దుస్తుల విక్రయాలు గణనీయంగా పెరిగాయని వ్యాపారులు తెలిపారు. ముఖ్యంగా గిరిజన కుటుంబాలు చలికాలానికి ముందుగానే దుస్తులు కొనుగోలు చేయడం గమనార్హమని తెలిపారు.

# తారు రోడ్డు గ్రాంట్ చేయాలని మోకాళ్లపై నిరసన




**హుకుంపేట మనుసులో మాట అక్టోబర్ 25:** మండలం లోని గన్నేరు పుట్టు పంచాయతీ పరిధిలోని కంగారు మామిడి, గెడ్డ వలస గ్రామాలకు పీ.ఎం.జీ.ఎస్.వై పథకం కింద మంజూరైన తారు రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలని కోరుతూ హుకుంపేట మండల పరిషత్ వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు, జంగిడి వెంకటరావు నేతృత్వంలో ఐటీడీఏ గ్రీవెన్స్ వద్ద మోకాళ్లపై నిలబడి నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు మాట్లాడుతూ, "గ్రామస్థాయిలో సమస్యలు పరిష్కారం కాని పరిస్థితి నెలకొంది. అధికార యంత్రాంగం కార్యాలయాలకు పరిమితమైపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. మారుమూల గ్రామాలకు అధికారులు పర్యటించి విద్య, వైద్యం, రవాణా వంటి మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేయాలి" అని అన్నారు.కంగారు మామిడి, గెడ్డ వలస గ్రామాలకు తారు రోడ్డు మంజూరై, పీ ఐ యూ ఇంజినీరింగ్ అధికారులు కొలతలు, సర్వే పూర్తి చేసినా, నెలలు గడిచినా పనులు ప్రారంభం కానందుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామపెద్ద జంగిడి వెంకటరావు మాట్లాడుతూ, "వర్షాకాలంలో మట్టి రోడ్డు బురదమయమై ప్రజలు రాకపోకలు సాగించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ రాకపోవడంతో డోలీలపై రోగులను తరలించాల్సి వస్తోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం నిరసనకారులు ఐటీడీఏ పీఓ తిరుమణి శ్రీ పూజకు వినతిపత్రం అందజేశారు. పీఓ స్పందిస్తూ, పీ ఐ యూ ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడి పనులు త్వరలో ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీనితో ఆందోళనకారులు నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో గన్నేరు పుట్టు వైస్ సర్పంచ్ మజ్జి మత్స్యరాజు, పీసా నాయకులు బోయిని వెంకటరావు, వార్డు సభ్యులు జంగిడి అప్పారావు, మజ్జి సోమన్న, మజ్జి కొండలరావు, బోయిని కొండలరావు, మజ్జి బాలకృష్ణ, జంగిడి చిన్నయ్య, జంగిడి సుబ్బారావు, వెంకటస్వామి, జంగిడి మత్స్యరాజు తదితరులు పాల్గొన్నారు.

# నాగులచవితి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పంచకర్ల

**పెందుర్తి (మనసులోమాట) అక్టోబరు 25 :** జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు నియోజకవర్గం ప్రజలకు నాగుల చవితి శుభాకాంక్షలు తెలియచేసారు. శనివారం నాగుల చవితిని పురస్కరించుకొని జీవీఎంసీ 97వ వార్డు శ్రీ లక్ష్మీ నగర్ (కిషోర్ లేఔట్) లో కుటుంబ సమేతంగా పుట్టలో పాలు పోసి మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పండుగలు కుటుంబాల కలయికలకు, అనుబంధాలు ఆత్మీయతల ౹కొనసాగడానికి ఉపయోగపడతాయని అన్నారు. ప్రతి హిందూ పండుగలోనూ ఒక పరమార్థం దాగి ఉంటుందని, వాటిని తూచా తప్పకుండా ఆచరించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. చెట్లను, పక్షులను, జంతువులను కూడా దేవుళ్ళుగా భావించి పూజించడం హిందూ సాంప్రదాయంలో ఒక భాగం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రమేశ్ బాబు సోదరుడు పంచకర్ల వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సేనాపతి శంకర్రావు, ముదునూరి



రాజా సుధాకర్, కరణం కనకారావు, ఏఎంసీ డైరెక్టర్స్ ఆర్ఎస్ నాయుడు,ముమ్మన సతీష్, గొంతున హైమావతి,వార్డు అధ్యక్షులు పిన్నింటి పార్వతి, కంచిపాటి మధు, డి బి ఎల్ నాయుడు, తమరాడ ఆది బాబు, సీనియర్ నాయకులు పిల్లా జగన్మోహన్ పాత్రుడు, గొర్లి అప్పారావు, నీటిపల్లి మహేష్, రాపర్తి కిషోర్, తలారి శ్రీనివాసరావు,త్రిబుల్ ఎస్ రమేష్ చిన్నముసిడివాడ గ్రామ పెద్దలు శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ పెద్దలు, ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

**నక్కపల్లి అక్టోబర్ 25 మనసులో మాట:**మండలంలోని వాడవాడలా ప్రతి గ్రామంలోని భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు నిర్వహించారు. కార్తీక మాసంలో దీపావళి అమావాస్య తరువాత వచ్చేది చవితి రోజున ఈ నాగుల చవితి వేడుకలను నిర్వహిస్తూ ఉంటారు. అందులో భాగంగా శనివారం రోజున ప్రతి గ్రామంలోనూ వాడవాడలా వారి వారి వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి పుట్టల వద్ద చేరి పాలు చిమ్మిలి చలివిడి పండ్లు కొబ్బరికాయలు నైవేద్యంగా సమర్పించి నాగేంద్రుని మొక్కుకున్నారు. ఉదయం నుంచి పొలాల్లోకి వెళ్లి పొట్టలు చుట్టూ ప్రదక్షిణ చేసి పూజలు నిర్వహించారు. పిల్లలు కేరింతలు కొడుతూ బాణాసంచా పేల్చారు. అనంతరం కొంతమంది వ్యవసాయ క్షేత్రంలోనే భోజనాలు స్వీకరించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సమ న్యాయం అందరి హక్కు జిల్లా ప్రధాన న్యాయమూర్తి బబిత పిలుపు

**టోల్‌ఫ్రీ నెం 15100 ద్వారా ఉచిత న్యాయ సహాయం**



**విజయనగరం (మనసులో మాట)అక్టోబర్ 25:**సమ న్యాయం పొందడం అందరికీ మన రాజ్యాంగం కల్పించిన హక్కు అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత పేర్కొన్నారు. పేదరికం లేదా ఇతరత్రా కారణాలవల్ల ఏ ఒక్కరు కూడా న్యాయం పొందకుండా ఉండలేరని ఆమె స్పష్టం చేశారు. ఎస్‌సి, ఎస్‌టిలు, నిరుపేదలు, మహిళలు, వ ృద్దులు, దివ్యాంగులు తదితర వర్గాలకు చెందిన వారికి ఉచిత న్యాయ సహాయం లేదా సలహాలు పొందే అవకాశాన్ని జిల్లా న్యాయసేవాధికార సంస్థ అందిస్తోందని చెప్పారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా అధికార యంత్రాంగం సంయుక్తంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ వర్గాలకోసం అందిస్తున్న ఉచిత న్యాయ సహాయం, పథకాలు, వాటిని పొందే విధానం, సంబంధిత చట్టాలను వివరించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉచితంగా అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఆదాయం రూ.3లక్షలు కంటే తక్కువ ఉన్న పేదలు, మహిళలు, వ ృద్దులు, విభిన్న ప్రతిభావంతులు తదితర బలహీన వర్గాలకు చెందినవారు డిఎల్ఎస్ఏని సంప్రదించవచ్చునని చెప్పారు. 1987 లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం ప్రకారం డిఎల్ఎస్ఏ ఏర్పాటు అయ్యిందని తెలిపారు. ఆర్థిక లేదా ఇతర వైకల్యాల కారణంగా ఏ ఒక్కరూ న్యాయం పొందే అవకాశాన్ని కోల్పోకూడదన్నదే ఈ చట్టం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఉచిత న్యాయ సహాయాన్ని అందించడం, లోక్ అదాలత్‌లు నిర్వహించడం, న్యాయ అవగాహనా శిబిరాలను ఏర్పాటు చేయడం, బాధితులకు అండగా నిలవడం దీని లక్ష్యాలని వివరించారు. పేనల్ న్యాయవాదులను నియమించడం, లీగల్ డిఫెన్స్ కౌన్సిల్, పారా లీగల్ వలంటీర్ల ద్వారా న్యాయాన్ని, న్యాయ సలహాలను అందేలా చూస్తుందని చెప్పారు. వివక్షత లేకుండా ప్రభుత్వ పథకాలను పొందేందుకు కూడా సహకారం అందిస్తుందన్నారు. అదేవిధంగా బాధితులకు న్యాయం అందించడంతోపాటు, పరిహారాన్ని ఇప్పించడం, త్వరగా వారు ఆ సంఘట నుంచి కోలుకొనే విధంగా కౌన్సిలింగ్‌ను ఇప్పించే ప్రక్రియలను కూడా నిర్వహిస్తారని తెలిపారు. ప్రతీ ఒక్కరికీ చట్టాలపై సమగ్ర అవగాహన కల్పించడం ద్వారా, వాటిని ఉల్లంఘించకుండా చూడవచ్చునని జిల్లా న్యాయమూర్తి సూచించారు.టోల్‌ఫ్రీ నెంబరు 15100 జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ, డిఎల్ఎస్ఏను నేరుగా సంప్రదించడం ద్వారా లేదా టోల్‌ఫ్రీ నెంబరు 15100కు ఫోన్ చేయడం ద్వారా కూడా న్యాయ సహాయాన్ని పొందే అవకాశం ఉందని చెప్పారు. ఈ అవకాశాన్ని బాధితులు వినియోగించుకోవాలని సూచించారు. మండల, గ్రామ స్థాయిల్లో కూడా న్యాయ సేవాధికార సంస్థ సేవలపై అవగాహన కల్పించాలని కోరారు. ఏ వర్గాలకు న్యాయ సహాయం అవసరమో, వారందరికీ డిఎల్ఎస్ఏ ద్వారా న్యాయ సేవలను అందించేందుకు వివిధ ప్రభుత్వ సంక్షేమ శాఖలు, యంత్రాంగం క ృషి చేయాలని సూచించారు. విస్త ృతంగా అవగాహన కల్పించడం ద్వారా తమకు అండగా డిఎల్ఎస్ఏ ఉంటుందన్న భరోసాను బాధితుల్లో కల్పించాలని కలెక్టర్ కోరారు.మహిళల రక్షణకు శక్తి యాప్ ఎస్‌పి ఏఆర్ దామోదర్ మాట్లాడుతూ, ప్రతీవ్యక్తికీ రాజ్యాంగం కొన్ని హక్కులను కల్పించిందని, వాటికి ఉల్లంఘన కలిగినప్పుడు, పరిరక్షించడానికి వివిధ చట్టాలు ఉన్నాయని చెప్పారు. ఎదుటివారి హక్కులను, చట్టాలను ఉల్లంఘించే వ్యక్తులను న్యాయవ్యవస్థ ముందు నిలబెట్టడం తమ శాఖ విధి అని పేర్కొన్నారు. విస్త ృతంగా పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం, సోషల్ మీడియా వల్ల మంచితోపాటు కొంత చెడు కూడా ఉందన్నారు. డిజిటల్ అరెస్టు పేరుతో ఇటీవల కొన్ని మోసాలు జరుగుతున్నాయని, ఇలాంటివి ఎవరికైనా ఎదురైనప్పుడు ధైర్యంగా ఉండాలని, భయపడవద్దని ఎస్‌పి సూచించారు. బాలికలు, మహిళలకు రక్షణ కల్పించే శక్తి యాప్ గురించి విస్త ృతంగా ప్రచారం చేస్తున్నామన్నారు. పోక్సో చట్టం ద్వారా రాష్ట్రంలోనే అత్యధికంగా మన జిల్లాలోనే సుమారు 20 మంది దోషులకు శిక్ష పడిరదని తెలిపారు.సోషల్ మీడియా ద్వారా అవగాహన జాయింట్ కలెక్టర్ ఎస్.సేథు మాధవన్ మాట్లాడుతూ, పేదలు, బలహీన వర్గాలకు డిఎల్ఎస్ఏ ద్వారా అందించేందుకు క ృషి జరుగుతోందని చెప్పారు. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఆన్‌లైన్ ద్వారా కూడా కౌన్సిలింగ్ ఇప్పుడు అందుబాటులో ఉందన్నారు. సోషల్ మీడియా ద్వారా కూడా న్యాయ సేవాధికార సంస్థ సేవలపై విస్త ృతంగా అవగాహన పెంచే అవకాశం ఉందని సూచించారు. మండల స్థాయిలో ఉచిత న్యాయ సేవలు డిఎల్ఎస్ఏ కార్యదర్శి ఎ.క ృష్?ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందిస్తున్న సేవలు, న్యాయ సహాయాన్ని పొందే మార్గాలను వివరించారు. సమ న్యాయం పొందడం రాజ్యాంగం ప్రసాదించిన హక్కు అని, ఉచితంగా న్యాయం పొందడానికి అణగారిన వర్గాలు, పేదలకు డిఎల్ఎస్ఏ ఒక మార్గమని పేర్కొన్నారు. ఎస్.కోట, చీపురుపల్లి, గజపతినగరం, బొబ్బిలి, పార్వతీపురం, సాలూరు, కురుపాం న్యాయసేవాధికార సంస్థల ద్వారా మండల స్థాయిలో కూడా ఉచిత న్యాయ సహాయాన్ని పొందవచ్చునని సూచించారు.ఐసిడిఎస్ పిడి టి.విమలారాణి, డిఆర్‌డిఏ డిపిఎం ఎం.రవికుమార్, విభిన్న ప్రతిభావంతులు వయోవ ృద్దులు సంక్షేమశాఖ ఎడి ఆశయ్య, సైకాలజిస్ట్ డాక్టర్ రాజు, డిఈఓ యు.మాణిక్యంనాయుడు, మెప్మా నుంచి జి.రాము మాట్లాడుతూ తమ శాఖాపరమైన కార్యక్రమాలు, పథకాలు, అందించే సహాయ సహకారాలు తదితర అంశాలను వివరించారు. మిషన్ వాత్సల్య పథకంపై మహిళాభివ ృద్ధి శిశు సంక్షేమశాఖ ప్రచురించిన బ్రోచర్లను ఆవిష్కరించారు. పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ (మెప్మా) ద్వారా డ్వాక్రా మహిళలకు రూ.30లక్షలు విలువైన చెక్కును అందజేశారు. ఐసిడిఎస్, సాంఘిక సంక్షేమశాఖ, డిఆర్‌డిఏ, మెప్మా, నాల్సా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, పారా లీగల్ వలంటీర్స్, బాధితుల నష్టపరిహార పథకం, డిఎంహెచ్‌పిఏ అండ్ బి సెంటర్, విభిన్న ప్రతిభావంతులు, వయోవ ృద్దుల సంక్షేమశాఖ, నేచర్, యూత్‌క్లబ్ తదితర స్వఛ్ఛంద సంస్థలు స్టాల్స్‌ను ఏర్పాటు చేసి, తమ కార్యకలాపాలను వివరించాయి. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ ఎస్.శ్రీనివాసమూర్తి, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.రవిబాబు, పలువురు న్యాయమూర్తులు, న్యాయాధికారులు, న్యాయవాదులు, వివిధ శాఖల అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.



# 1998లో సాగులో ఉన్న 51 మంది రైతులకు పట్టాలుమంజూరు చేశారు

**రిజర్ ఫారెస్ట్ భూములను రెవెన్యూ అధికారులు జిరాయితి పట్టాలు 1998లో సాగులో ఉన్న 51మంది రైతులకు పట్టాలుమంజూరు చేశారు**



**అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి.(మనసులో మాట) అక్టోబర్ 25:**సమగ్ర విచారణ జరిపించి సాగులో ఉన్న ఆదివాసి గిరిజనులకు న్యాయం చేయాలని గ్రీవెన్స్ లో ఆర్డీవో గారికి వినతి పత్రం ఇస్తున్నఆదివాసి గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి. రిజర్వ్ ఫారెస్ట్ భూములను జురాయితి పట్టాలు ఇవ్వడం తప్పని అంటున్న ఆర్డీవో.ఆదివాసి గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి మాట్లాడుతూ. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం చౌడు పల్లి పంచాయతీ వాము గడ్డ గ్రామంలో రిజర్ ఫారెస్ట్ భూములు ఉన్నందున గత 50 సంవత్సరాల క్రితం నుండి గిరిజనులు పోడు వ్యవసాయం సాగు చేస్తున్నారు సాగులో ఉన్న గిరిజనులకు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు అటవీ హక్కులచట్టం ప్రకారం 2006 కు ముందు గిరిజనులు వ్యవసాయం చేస్తున్న ఫారెస్ట్ భూములకు ఆర్వో ఎఫ్ ర్ పట్టాలు మంజూరు చేసి ఉండాలి కానీ 1998 సంవత్సరం 51 మంది ఆదివాసి గిరిజన రైతులు సాగు చేస్తున్న వ్యవసాయ భూములను రిజర్ ఫారెస్ట్ భూములను రెవెన్యూ భూమిగా గుర్తించి జురాయితి పట్టాలు 19 98 సంవత్సరంలో చింతపల్లి మండల రెవెన్యూ అధికారి సంతకాలు పెట్టి 51 మంది ఆదివాసి గిరిజన రైతులకు జిరాయితి పట్టాలు ఇచ్చి ఉన్నారు అని అన్నారు ఈ మధ్యకాలంలో రైతు భరోసా అన్న దాత సుఖీభవ పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న డబ్బులు రాకపోవడంతో కొంతమంది రైతులు పాడేరు జిల్లా కలెక్టర్ వారికి గత గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయగా బండారం బయటపడిందని అని అన్నారు రిజర్వే ఫారెస్ట్ భూములను జిరాయితి పట్టాలు ఇచ్చిన అధికారులపై చర్య తీసుకుని ఇప్పటికైనా రిజర్వే ఫారెస్ట్ భూములను సర్వే చేసి ఆర్వో ఎఫ్ఆర్ పట్టాలు ఇవ్వాలని ఆదివాసి గిరిజన సంఘం ఆర్డీవో గారికివినతి పత్రం ఇచ్చారు ఆర్డీవో గారు సానుకూలంగా స్పందించి ఆర్వో ఎఫ్ ఫర్ పట్టాలు ఇస్తామని కొంత టైం పడుతుందని అని అన్నారు ఈ కార్యక్రమంలో . వంతల సత్తిబాబు. కిల్లో సైతాన్య. వంతల దామోదర్. కీల్లో త్రినాధ్. వంతల సీతారాం తదితరులు పాల్గొన్నారు

# ఉత్సాహంగా ముగిసిన స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాం

**అరకులోయ : అక్టోబర్ 25 (మనసులో మాట)** :అరకులోయలో గల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు ఆదేశాల మేరకు ఉత్సాహంగాస్టూడెంట్స్ ఇండక్షన్ కార్యక్రమం చివరి రోజు శనివారం విద్యార్థులకు అరకులోయ మండల విద్యాశాఖాదికారి (1) వి.త్రినాధరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లప్పుడూ విలువలుతో కూడిన విద్యను అభ్యసించాలనిఇది వారి భవిష్యత్తుకే కాకుండా నైతికపరమైన సమాజ నిర్మాణానికీ తోర్పడుతుందని ప్రిన్సిపాల్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాశాఖాధికారి వి.త్రినాధరావు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని వారి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరును తీసుకురావాలని, అలాగే విద్యార్థులు ఎటువంటి చెడు మార్గాల వైపు వెళ్లరాదని, విద్యార్థులు వారి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని ఎంఈఓ తిరునాధరావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అరకులోయ రిటైర్డ్ పి.డి బి.ఆనందరావు మాట్లాడుతూ మీరు చదివే



చదువు మీ భవిష్యత్తుకు, మీ తల్లిదండ్రులకు, మీ భావితరాలకు ఉపయోగపడే విధంగా ఉండాలనిమొక్కై వంగనిదే మానై వంగునా అనే సూక్తిని విద్యార్థులకు పిడి తెలియజేయశారు. అలాగే ఎల్.ఎఫ్.ఎల్.హెచ్.ఎం పి.హుస్సేన్, ఆంధ్రజ్యోతి ప్రెస్ రిపోర్టర్ రవి విద్యార్థులను ఉద్దేశించి వారి వారి ప్రసంగాలను విద్యార్థులకు తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్.సుభాన్ బొడ్నానాయక్ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా జరిపించారు.ఈ కార్యక్రమంలో కె.బాలరాజు, డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ మురళీకృష్ణ, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నాగులచవితి పూజలో పాల్గొన్న హెూంమంత్రి అనిత



**ఎస్.రాయవరంఅక్టోబర్25(మనసులో మాట):**మండలంలోని పలుగ్రామాల్లో నాగుల చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామాల్లో అత్యంత భక్తిశ్రద్దలుతో పుట్టలుకు పూజలుచేసారు. స్థానిక శాసన సభ్యురాలు, రాష్ట్రహెూంశాఖమంత్రి వంగలపూడిఅనిత విజయవాడ లోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో పుట్టలోపాలు పోసి నాగులుచవితి పూజలో పాల్గొన్నట్లు ఆమెతెలిపారు. శనివారం ఉదయం నుండిపలుగ్రామాల్లో భక్తులు పుట్టలను ఆలకరించి కుటుంబ సమేతంగావెళ్ళిపుట్టలుకు పూజలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతంలో నాగుల చవితి వేడుకలను కుటంబమంతా ఒకేచోట కలిసిచేసుకోవటం ఆచారంగా మారింది.

# మంచినీటి ట్యాంక్ ఉన్నా వినియోగం సున్నా

**మూడు ఏళ్లుగా ట్యాంక్ ఉన్నా...నీరు రాని దుస్థితి**
**అంతర్ల గ్రామస్తుల వినతితో స్పందించిన డీఈఈ కరుణ త్వరలో ఇంటింటికీ కొళాయిల ఏర్పాటుకు భరోసా**



**అల్లూరి సీతారామ జిల్లా.( చింతపల్లి) (మనసులో మాట)అక్టోబర్ 25:**త్రాగునీటి ట్యాంక్ నిర్మించారు పైపులైన్ల నిర్మాణం మరిచారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం అంతర్ల గ్రామ ప్రజలు త్రాగునీటి కోసం తీవ్రంగా సతమతమవుతున్నారు. మూడు సంవత్సరాల క్రితం గ్రామ కొండపై త్రాగునీటి ట్యాంక్ నిర్మించబడినా పైపులు, ఇంటింటి కొళాయిలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామస్తులు కవడం సోమరాజు, కవడం శివ సంతోష్, కవడం ఈశ్వరరావు, కవడం కృష్ణ, కవడం రాంప్రసాద్ తదితరులు గురువారం నీటిపారుదల శాఖ డీఈఈ కరుణను కార్యాలయంలో కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నీటి కొరత వల్ల మహిళలు ప్రతిరోజూ ఊటగడ్డల దగ్గరికి వెళ్లి నీరు తెచ్చుకోవాల్సి వస్తోంది. పిల్లలు, వృద్ధులు కష్టాల పాలవుతున్నారు. ప్రభుత్వం నిర్మించిన ట్యాంక్ వినియోగంలోకి రావడం లేదు. వెంటనే పైపులు వేసి ఇంటింటికీ కొళాయిలు ఏర్పాటు చేయాలని కోరారు. డీఈఈ కరుణ ప్రజల సమస్యపై స్పందిస్తూ వీలైనంత త్వరగా పైపులైన్ పనులు ప్రారంభించి గ్రామ ప్రజలకు త్రాగునీరు అందించే చర్యలు తీసుకుంటాం. దీనికి ప్రజలు కూడా సహకరించాలని కోరుకుంటున్నాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# వైద్య విద్యను కాపాడుకుందాం

**వైద్య విద్యను కాపాడుకుందాం:**
**ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం చేపడుదాం**



అరకులోయ **(మనసులో మాట):అక్టోబర్ 25:**క్రోటి సంతకాల సేకరణలో పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వాభి రామ్మూర్తి, పార్టీ నాయకులు, కార్యకర్తలు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాన్ని కొనసాగించాలని అరకులోయ వైఎస్ఆర్‌సీపీ మండల అధ్యక్షుడు స్వాభి రామ్మూర్తి,పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని లోతేరు, గన్నెల పంచాయితీలో కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ కార్యక్రమాన్ని అరకులోయ శాసన సభ్యులు రేగం మత్స్యలింగం ఆదేశాల మేరకు పార్టీ మండల అధ్యక్షుడు స్వాభి రామ్మూర్తి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా స్వాభి రామ్మూర్తి మాట్లాడుతూ.. వైఎస్ఆర్‌సీపీ హయాంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు వైద్య విద్య పట్ల విప్లవం తీసుకువచ్చి రాష్ట్ర ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశ్యంతో 17 మెడికల్ కాలేజీలను మంజూరు చేశారన్నారు. దీనిలో భాగంగా గిరిజన ప్రాంతమైన అల్లూరి జిల్లా కేంద్రంలోను మెరుగైన వైద్య సేవల కోసం ఒక మెడికల్ కళాశాలను మంజూరు చేసి ప్రారంభించారని గుర్తు చేశారు. జిల్లా కేంద్రంలో కళాశాల ఉండడంతో సుదూర ప్రాంతమైన విశాఖపట్నం కేజీహెచ్ కు రోగులను తరలించే సమస్యకు పరిస్కారం లభించింది అని అన్నారు. అటువంటి కళాశాలలను కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రైవేటు పరం చేయాలని చూడడం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. కోటి సంతకాల సేకరణలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైసిపి ఉపాధ్యక్షులు పల్టాసింగి విజయ్ కుమార్, సూపర్ ఎంపీపీ జన్ని నరసింహారావు, ఎంపిటిసి సమర్ధి శత్రుగుణ, స్వాబి రామచందర్, కోర్రా అర్జున్, నాగేశ్వరరావు, లోతేరు గన్నెల పంచాయతీ సీనియర్ నాయకులు సూపర్ సర్పంచ్ కిల్లో శ్రీరాములు, సూపర్ ఎంపిటిసి కిల్లో నోబో, వార్డు మెంబర్ గుబాయి జగన్నాథం, ఎంపిటిసి ఎం లలిత కుమారి, మండల ప్రధాన కార్యదర్శి సోనియా, పంచాయతీ అధ్యక్షులు మోహన్, కాపు గంటి అర్జున్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మత్స్య కారులు అవేదనను గుర్తించి బల్క్ డ్రగ్స్ రద్దు చేయాలి

**ఎస్. రాయవరం, అక్టోబర్ 25,(మనసులో మాట):**బల్క్ డ్రగ్స్ పార్కు పై మత్స్య కారులు తో జిల్లాకలెక్టరుజరిపిన ముఖాముఖి కార్యక్రమం లోరాజయ్యపేట మత్స్య కారులు తెలిపిన ఆంశాలను, వారిఅవేదనను పరగణలోకితీసుకొని బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు రద్దు చేయాలని సి పీఎం జిల్లాకార్యెదర్శి వర్గ సభ్యుదు ఎం అప్పలరాజు డిమాండ్ చేసారు.ఎస్.రాయవరం మండలం, ధర్మవరం అగ్రహారం లో శనివారం రాజయ్య పేట మత్స్యకారుల నాయకులు తో జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు మాట్లాడుతూ హెటిరో డ్రగ్స్ కంపెనీ వలన జరిగిన నష్టాన్ని, బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో జరిగే నష్టాన్ని పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం వెంటనే బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేయవద్దని మత్స్యకారులు ఆవేదనను దృష్టిలో పెట్టుకొని వెంటనే రద్దు చేయాలని కోరారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ గాజువాక పెదగంట్యాడ ప్రాంతంలో అదానీ అంబుజా సిమెంట్ కంపెనీని ప్రజలు



వ్యతిరేకిస్తున్నందున తాను కూడా సిమెంట్ కంపెనీ ఏర్పాటు కు వ్యతిరేకం అని ప్రకటించారని అన్నారుఅదేవిధంగా రాజయ్య పేట గ్రామంలో మత్స్యకారులు చేస్తున్న పోరాటాన్ని రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత పరిగణనలోకి తీసుకుని సమస్యను ముఖ్యమంత్రి దృష్టి తీసుకుని వెళ్లి బల్క్ డ్రగ్స్ పార్క్ రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.మహేష్ బాబు,జి.సోమేశ్వరరావు, సోమేష్, మాధవరావు, నానాజీ,సత్తియ్య, వెంకటేష్,గురయ్య, కాశీ రావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ కు ఎంపికైన నర్సీపట్నం క్రీడాకారినులు



**నర్సీపట్నం ,అక్టోబర్ 25 (మనసులో మాట ):**జమ్మూ కాశ్మీర్ లో జరుగనున్న 69 వ జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఉషూ ఛాంపియన్షిప్ పోటీలకు నర్సీపట్నం లో ముగ్గురు క్రీడాకారినులు ఎంపికయ్యారు. అండర్ 17 బాలికల ఉషూ స్టేట్ టోర్నమెంట్ లో 3 స్వర్ణ పతకాలు సాధించిన అమ్మాయిలు శనివారం ఆంధ్రప్రదేశ్ అండర్ 17 బాలికల టీమ్ తో జమ్మూ కాశ్మీర్ లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించు జాతీయ స్తాయి ఉషు టోర్నమెంట్ లో పాల్గొనడానికి విజయవాడ బయలుదేరి వెళ్లారు. అక్కడ నుండి స్టేట్ స్కూల్ గేమ్స్ వారు ఆధ్వర్యం లో నిర్వహించే జెడ్ పి హెచ్ గర్ల్స్ హై స్కూల్ 9 వతరగతి చదువుతున్న బాక్సర్ 70 కేజీ లు లో సకిరెడ్డి హరిణి బి.ఆర్ అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ లోకి చదువుతున్న ఇద్దరు క్రీడాకారిణులు 65 కేజీలు విభాగం లో లండ ఐశ్వర్య మరియు 60 కేజీల విభాగం లో బొమ్మల ప్రేమ జ్యోతి పాల్గొంటున్నారు. టీమ్ కోచ్ గా ఎన్ ఎస్ ఉషు కోచ్ వేపాడ ప్రియాంక వ్యవహరించనున్నారు. నింజాస్ అకాడమీ బోర్డ్ మెంబెర్స్ సుతాపల్లి శ్రావణ్, వెలగా జగన్నాద్,సుతాపల్లి శ్రీకాంత్, వెలగా నారాయణరావు, విజేతలను అభినందించి నేషనల్ లో మెడల్స్ తీసుకు రావాలని టీమ్ కోచ్ గా వెళుతున్న ప్రియాంకా కు జమ్మూ కాశ్మీర్ కు అయ్యే ట్రాన్స్ పోర్ట్ సదుపాయలు తొ పాటు బాక్సర్స్ కు టీ షర్ట్స్ అందజేశారు. ఉషూ సీనియర్ కోచ్ శేఖర్‌శాప్ కోచ్ అబ్బు మాట్లాడుతూ నేషనల్ లో పాల్గొనె వారికి మెడల్స్ సాధించే వారికి కాష్ అవార్డ్స్ తొ పాటు ఉద్యోగ అవకాశాలు అత్యున్నత చదువులకు స్పోర్ట్స్ కోటా కింద ఇస్తున్నారని దీనిని అందరూ సద్వినియోగం చేసుకొని మెడల్స్ సాదించాలని అన్నారు.

# పుట్టలో పాలు పోయడానికి వెళుతున్న భక్తులు



మునగపాక, మనసులో మాట, అక్టోబర్ 25: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ శనివారం నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. భక్తులంతా ఉదయమే స్నానం ఆచరించి సాంప్రదాయ దుస్తులు ధరించి గుంపులు గుంపులుగా రైతు కమతాలలో గల పంట పొలాల్లోని పుట్టల్లో పాలు పోయడానికి బయలుదేరి వెళ్లారు. నాగేంద్రునికి అత్యంత ఇష్టమైన పిండి వంటలు తయారు చేసి నైవేద్యంగా సమర్పించడానికి మహిళ అంతా గుంపులుగా వెళ్లి నాగేంద్రునికి ప్రత్యేకమైన పూజలు చేశారు. అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం సమన్వయకర్త బొడ్డేడప్రసాద్ కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లే పాలు పోసి నాగేంద్రునికి పూజ చేశారు. ప్రజా రాష్ట్ర గవర్నర్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు తిమ్మరాజుపేటలో తమకుట్టమొ సభ్యులతో వెళ్లి పాలు పోశారు. ఇంటి పేరు కలవాలంతా ఈ పండగ రోజున నాగుల చవితికి ప్రత్యేకంగా సుధూర్ ప్రాంతాల నుంచి వచ్చి తమ పంట పొలాల్లో ఉన్న నాగేంద్రునికి పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకుంటారు.

# ప్రవాస మేధావులను భారత్ కు ఆహ్వానించాలి

**బిజెపి బిసీ నేత మూల వెంకటరావు**



**విశాఖపట్నం( మనసులోమాట) అక్టోబరు 25:** శాస్త్ర సాంకేతిక రంగాలలో సంపన్న రాజ్యాలకు అవసరమైన నిపుణ మానవ వనరులను సరఫరా చేసే దేశంగా మిగిలిపోతుండటం భారతావనిఆర్థిక ప్రగతికి, స్వాలంబనకు చేటు చేస్తుందని బిజెపి బీసీ నేత మూల వెంకటరావు ఆవేదన వెలిబుచ్చారు. ప్రజ్ఞావంతులైన వృత్తినిపుణులు విదేశాలకు వెళ్ళి పోయి అక్కడ స్థిర పడుతుండటం వలన వివిద రూపాల్లో ఇండియా కోల్పోతున్న సంపద విలువ ఏడాదికి సుమారు 16 వేల కోట్ల డాలర్లు ఉంటుందని అంచనా. ఆర్థికంగా ఇంతటి తీవ్ర నష్టానికి కారణమవుతున్న మేధో వలసల మూలంగా స్థానికంగా విద్యభోధన, పరిశోధనల్లో ఆగణిత ప్రతిభావంతుల సంఖ్య బాగా తగ్గి పోతుందని పేర్కొన్నారు. దీని వలన విస్తృత స్థాయిలో నవతరానికి మేలిమి నైపుణ్యాలను నేర్పడంలో ఇండియా.వెనుకబడుతుందని, రక్షణ, ఎలక్ట్రానిక్స్, రైట్స్ ఉపకరణాలు, పునరుఛ్ఛిదక ఇంధన వనరులు తదితరరంగాల్లో కీలక పరిజ్ఞానం కోసం ఇతరదేశాలపై ఆదారపడాల్సి వస్తుందన్నారు. ప్రవాసభారతీయ నిపుణులు స్వదేశానికి మరలి వచ్చి ఇక్కడి ఉన్నత విద్యా సంస్థలతో చేతులు కలిపితే మన ప్రమాణాలు ఖచ్చితంగా మెరుగుపడతాయన్నారు. స్థానిక విద్యార్థులు, యువ శాస్త్రవేత్తల ఆలోచనాదృక్పధాలు విశాలం, నిశితం అవుతాయని పేర్కొన్నారు. వారి విజ్ఞాన సాగర మధనంలోంచి కొత్తగా కన్ను తెరిచే సాంకేతికతలు, స్టార్టప్ లు వంటివి దేశార్థికాభివృద్ధిని వేగవంతం
చేస్తాయని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రత్యేక ప్రత్యేక పథకాన్ని ప్రవేశ పెడుతోందని, ప్రవాస భారతీయ వృత్తి నిపుణులను విశేషంగా ఆకర్షించడమే, ప్రతిపాదిత నూతన పథకం లక్ష్యం కావాలన్నారు. తమ విజ్ఞాన కౌశలాన్ని మాతృ భూమికి వినియోగించడానికి సిద్దపడి వచ్చే వారికి తగిన జీతభత్యాలు, ప్రపంచస్థాయి పరిశోధన సదుపాయాలు సమకూర్చాలన్నారు. సంపద సృష్టి కర్తలుగా, ఉపాధి అవకాశాల ప్రదాతలుగా ప్రవాసభారతీయులు అనేక దేశాల్లో విశేష గుర్తింపు పొందుతున్నారని, చేజారిపోయిన కోహినూర్ ను తిరిగితెచ్చుకోవాలని ఆశిస్తున్నట్లే, భారాతావణిని ప్రగతి వెలుగుల బాట పట్టించగలిగే వజ్రాల్లాంటి నైపుణ్యవంతుల్లో వీలైనంత ఎక్కువ మందిని స్వదేశానికి రప్పించగలగాలని విజ్ఞప్తి చేసారు. దానికి కావల్సిన ప్రేరణ, వసతులూ. అవకాశాలను వారికిఅందించాలన్నారు. అందులో ప్రభుత్వాలు విజయవంతమైతేనే వికసిత భారత్ స్వప్నం త్వరగా సాకారం అవుతుందని బిజెపి నేత పేర్కొన్నారు. ఈ ప్రయత్నం మోదీ వల్లనే సాధ్యం అవుతుందని ఆశిస్తున్నట్లు మూల వెంకటరావు ఓ ప్రకటనలో వెల్లడించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
ఆదివారం 26 అక్టోబర్ 2025 

# నాగేంద్రా.. కరుణించవయ్యా!



నాగుల చవితి సందర్భంగా రాజమహేంద్రవరం నగరంలో పుట్టల వద్ద నాగేంద్రుడికి పూజలు చేస్తున్న భక్తులు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగేంద్రుడి, నాగమ్మ తల్లి ఆలయాలు భక్తులతో క్రిక్కిరిశాయి.



కుటుంబ సభ్యులతో సహా వచ్చి రాజమండ్రి తూర్పు రైల్వే స్టేషను సమీపంలో గల పుట్టల వద్ద పూజలు చేస్తున్న దృశ్యాలు..
**– రాజమహేంద్రవరం (మనసులో మాట)..**

# 'మొంథా' తుఫాన్ వస్తోంది



## అప్రమత్తంగా ఉండండి

- ఎక్కడా ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకూడదు
- ముందస్తు జాగ్రత్త చర్యలతో తక్షణం సన్నద్ధమవ్వండి
- కోనసీమ పై తీవ్ర ప్రభావం ఉంటుంది
- జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
- వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్‌తో సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్

**అమలాపురం (మనసులో మాట), అక్టోబరు 25:** రాష్ట్రానికి 'మొంథా' తుఫాను పొంచివున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో శనివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 'మొంథా' తుపాన్ రాష్ట్రంపై ఈనెల 26, 27, 28, 29 తేదీల్లో తీవ్ర ప్రభావం చూపించనుందని వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేయడంతో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సీఎం సూచించారు. ప్రధానంగా ఈ నెల 28న సాయంత్రం కాకినాడ సమీపంలో 'మొంథా' తీవ్ర తుపానుగా మారి తీరం దాటుతుందని, ఆ సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. శ్రీకాకుళం జిల్లా నుంచి తిరుపతి వరకూ దీని ప్రభావం ఉంటుందని... 80 నుంచి 100 మి.మీ. మేర భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, వరదల నుంచి ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా ఇప్పటి నుంచే సన్నాహక చర్యలు సమగ్రంగా చేపట్టాలని ఆదేశించారు. కోనసీమ జిల్లాపై తీవ్ర ప్రభావం ఉంటుందన్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కు ముఖ్యమంత్రి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు .ప్రతీ జిల్లా కలెక్టర్ తుఫాన్ రక్షణ చర్యలకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని... తగిన వనరులతో సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. తీరప్రాంత ప్రజలకు తుఫానుపై అవగాహన కల్పించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. అవసరమైతే విద్యా సంస్థలకు సెలవు ప్రకటించాలని చెప్పారు. అన్ని ప్రధాన, మధ్య తరహా రిజర్వాయర్లలో నీటిమట్టాలను పర్యవేక్షించి నీటి విడుదల శాస్త్రీయంగా జరపాలన్నారు. రియల్ టైమ్‌లో వచ్చే సమాచారాన్ని తక్షణం ప్రభుత్వ యంత్రాంగంలోని కింది స్థాయి వరకు తీసుకువెళ్లాలని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు. కాకినాడలో హాస్పిటల్ ఆన్ వీల్స్ సేవలను ప్రారంభించాలని సూచించారు. ఆర్ అండ్ బీ, విద్యుత్, నీటిపారుదల, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలు అన్నీ అప్రమత్తంగా ఉండాలన్నారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, మొబైల్ టవర్స్, సివిల్ సప్లైస్ వంటి అత్యవసర సేవలు నిరంతరం కొనసాగేలా చూడాలని నిర్దేశించారు. తుఫాన్ ప్రభావిత జిల్లాలకు ఇన్‌ఛార్జి అధికారులను నియమించి, తుఫాను నష్ట నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## మొంథా తుపాను పట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

- తుపాన్ కాకినాడ పరిసరాల్లో తీరం తాకే అవకాశం ఉంది
- ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం తెలియజేస్తూ అప్రమత్తం చేయండి
- ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టు రైతులకి ముందస్తు సమాచారం ఇవ్వండి
- తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో కాకినాడ జిల్లా కలెక్టర్ కు దిశానిర్దేశం చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 25:** బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుపాను కాకినాడ పరిసరాల్లో తీరాన్ని తాకే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలని తెలిపారు. శనివారం కాకినాడ జిల్లా కలెక్టర్ తో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాకినాడ జిల్లాలో సముద్ర తీరం ఉన్న తుని, పిఠాపురం, కాకినాడ రూరల్, కాకినాడ అర్బన్ నియోజక వర్గాలతోపాటు తాళ్ళరేవు మండలంపైనా తుపాన్ ప్రభావం ఎక్కువగా ఉండబోతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ విషయంపై చర్చించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "తుపానుపై ప్రజలను అప్రమత్తం చేయండి. జిల్లావ్యాప్తంగా తీరం వెంబడి ఉన్న గ్రామాల ప్రజలను సురక్షితంగా ఉంచేందుకు తగిన చర్యలు తీసుకోండి. తుపాను షెల్టర్లలో ఆహారం, ఔషధాలు, పాలు లాంటివన్నీ సమకూర్చి ఉంచండి. వాతావరణ శాఖ హెచ్చరికలకు అనుగుణంగా అన్ని విభాగాలను సిద్ధం చేయాలని సూచించారు. రెవెన్యూ, వ్యవసాయ, నీటిపారుదల, పోలీస్, అగ్నిమాపక శాఖలతోపాటు డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలను సిద్ధంగా ఉంచుకోవాలి. ఉప్పాడ సమీపంలో తీరం కోతకు గురయ్యే ప్రాంతంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. మత్స్యకారులను అప్రమత్తం చేయండి" అని స్పష్టం చేశారు. ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపై ఆరా తీశారు. రిజర్వాయర్ పూర్తి సామర్థ్యానికి చేరువగా నీటి నిల్వలు పెరుగుతున్నాయని, నీటిని వదిలేటప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తామని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ తెలిపారు. వరద ముంపు పరిస్థితి వస్తే నీటిపారుదల శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని, పిఠాపురం, పెద్దాపురం నియోజక వర్గాల రైతులు, ప్రజలకి సమాచారం ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించారు. మొంథా తుపాను ప్రభావం కాకినాడ జిల్లాపై ఉంటుందని తెలిసిన క్రమంలో కాకినాడ వెళ్ళేందుకు ఉప ముఖ్యమంత్రివర్యులు సిద్ధంకాగా, ఈ పరిస్థితుల్లో వద్దని సహాయక చర్యల సన్నద్ధతలో యంత్రాంగం నిమగ్నమై ఉంటుందని, ఇప్పుడు జిల్లా పర్యటన వద్దని జిల్లా కలెక్టర్ సున్నితంగా సూచించారు.

## ప్రాథమిక రంగానికి అనుబంధ పరిశ్రమలకు ప్రోత్సాహం



- క్లస్టర్ అభివృద్ధి, పారిశ్రామిక రాయితీలపై దృష్టి
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచనలు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 25:** జిల్లాలో ప్రాథమిక రంగానికి అనుబంధ పరిశ్రమలను స్థాపించే దిశగా అధికా రులు ఔత్సాహికులను చురుకుగా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖలు పోస్ట్ హార్వెస్టింగ్ యూనిట్లు, పశుసంవర్ధక శాఖ డైరీ, పాల ఉత్పత్తుల పరిశ్రమలు, మత్స్య శాఖ చేపల సీడ్స్, ఫీడ్ ఉత్పత్తి యూనిట్ల స్థాపనకు ప్రోత్సాహక చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. శనివారం ఉదయం బొమ్మూరు కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమల -ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం కింద రంగంపేట మండలం వడిశలేరు గ్రామంలో రూ.15 కోట్ల అంచనాతో ఫర్నీచర్ క్లస్టర్ ఏర్పాటు చేయడానికి అనుమతులు మంజూరు చేసి ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. అలాగే రాజానగరం మండలం కలవచర్లలోని ఎంఎస్ఎంఈ పార్కులో గ్రాఫైట్, బంకమట్టితో క్రూసిబుల్స్ తయారీ పరిశ్రమతో పాటు సిరామిక్ క్లస్టర్ ఏర్పాటు కోసం అవసరమైన భూమిని ఏపీఐఐసీ ద్వారా కేటాయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పీఎంఈజీపీ) కింద 2024-25 సంవత్సరంలో రూ.15.67 కోట్ల మార్జిన్ మనీతో 372 యూనిట్లు, 2025-26 సంవత్సరంలో రూ.13.60 కోట్ల మార్జిన్ మనీతో 287 యూనిట్లు గ్రౌండ్ అయ్యాయని కలెక్టర్ తెలిపారు. బ్యాంకర్ల వద్ద పెండింగులో ఉన్న లోన్ దరఖాస్తులను త్వరితగతిన మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.గత ఆగస్టు నెల నుంచి జిల్లాలో వివిధ పారిశ్రామిక విధానాల కింద వచ్చిన 16 క్లైములకు సంబంధించిన రూ.16.53 కోట్ల రాయితీలను స్క్రూటినీ, వెరిఫికేషన్ కమిటీ ఆమోదించిందని తెలిపారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా గత జూలై నుండి అక్టోబరు వరకు వివిధ శాఖల పరిధిలో 3,246 దరఖాస్తులు రాగా, వాటిలో 3,174 దరఖాస్తులు ఆమోదించగా, 71 దరఖాస్తులు పెండింగ్‌లో, ఒక దరఖాస్తు తిరస్కరించబడినట్టు తెలిపారు. పెండింగులో ఉన్న దరఖాస్తులను నిర్ణీత స్లా కాల వ్యవధిలోనే పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. రాజమహేంద్రవరం అల్యూమినియం వర్కర్స్ కాలనీలో అల్యూమినియం సర్కిల్స్, పాత్రల తయారీ కోసం గోదావరి రోలింగ్స్ అసోసియేషన్ క్లస్టర్ ఏర్పాటు చేసుకోవటానికి కమిటీ అనుమతి మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి వీ రామన్, ఏపీ ఈఈసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ బీ పద్మజాదేవి, డీఆర్డీఏ పీడీ ఎన్వీఎస్ఎస్ మూర్తి, జిల్లా పంచాయతీ అధికారి శాంతామణి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.




## 1513 చెరువుల పటిష్టతపై క్షేత్రస్థాయిలో పరిశీలించండి



**ఏలూరు, అక్టోబరు 25 (మనసులో మాట)..** జిల్లా కలెక్టరేటు జిల్లా కలెక్టరు ఛాంబర్లో శనివారం జిల్లా నీటిపారుదల శాఖ అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. జిల్లాలో రూ 258 కోట్ల రూపాయలతో 350 మైనర్ ఇరిగేషన్ చెరువులు మరమ్మత్తులు, పునరుద్దరణ , పునర్నిమాణం (ఆర్ ఆర్ ఆర్) పనులకు సంబంధించి ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వం నుండి అనుమతులు రాగానే యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టటంపై సంబంధిత అధికారులతో సుదీర్ఘంగా జిల్లా కలెక్టరు సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 350 చెరువులకు మరమ్మత్తులు, పునరుద్ధరణ, పునర్నిర్మాణాలు పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన ప్రతిపాదనలకు అనుమతులు రాగానే యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టుటకు ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. కురుస్తున్న అధిక వర్షాలను దృష్టిలో పెట్టుకుని జిల్లాలో 1513 చెరువులు పటిష్టతపై క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తిస్థాయిలో నివేదికను సమర్పించాలని ఆదేశించారు. పరిస్థితిని ఏప్పటికప్పుడు పరిస్థితిని గమనిస్తూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిస్థితిని అధ్యయనం చేసుకోవాలన్నారు. చెరువుగట్లు పరిస్థితిని ఒకటికి నాలుగు సార్లు పరిశీలించి, పటిష్టతకు అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ముందస్తుగా అవసరం అనుకున్న చోట ఇసుక బస్తాలు తగ్గినన్ని నిల్వలు పెట్టుకోవాలని, ఇటువంటి విషయాల్లో అలసత్వం, నిర్లక్ష్యం వహించకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టరు సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ డిప్యూటీ సూపర్డెంటు ధనంజయ, డిఇలు పి.గనిరాజు, ధర్మజ్యోతి, అర్జునరావు, సహాయక ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి దిశగా మరో అడుగు

- బుర్రిలంకలో సిమెంట్ రోడ్డు ప్రారంభం
- రైతులకు, స్థానిక ప్రజలకు ఉపయోగకరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి
- ప్రభుత్వ ప్రాధాన్యం గ్రామీణ రహదారుల మెరుగుదల
- మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే గోరంట్ల



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 25:** కడియం మండలం బుర్రిలంక గ్రామంలో రూ.205 లక్షల వ్యయంతో ఎంజీఎన్ఆర్ఈజీఎస్, మండల పరిషత్ నిధుల ద్వారా మంజూరు చేయించిన బుర్రిలంక కాలువ గట్టు నుండి ఏటి గట్టు వరకు సిమెంటు రోడ్డును రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్, రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ఈ రహదారి నిర్మాణం గ్రామీణ ప్రజలకు, ముఖ్యంగా నర్సరీ రైతులకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి చొరవతో పాటు సంబంధిత అధికారుల కృషి వల్ల ఈ పనులు విజయవంతమయ్యాయని తెలిపారు.

**గత జిల్లా కలెక్టర్ ప్రశాంతి ప్రోత్సాహానికి మంత్రి ప్రశంస..**

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ "నాటి జిల్లా కలెక్టర్ పీ ప్రశాంతి కృషి, సమన్వయ దృక్పథం, అభివృద్ధి పట్ల చూపిన చొరవ వల్లనే ఈ రహదారి పనులు వేగవంతమయ్యాయి" అని ప్రశంసించారు. ఆమె పాలనలో గ్రామీణ రహదారి అభివృద్ధి, ఉపాధి హామీ పథకాలు సమర్థవంతంగా అమలయ్యాయని తెలిపారు. గ్రామాల అభివృద్ధి పట్ల ఆమె చూపిన కట్టుబాటు ఈ రోజు కూడా స్ఫూర్తిదాయకమన్నారు. జిల్లా పరిపాలనలో పారదర్శకత, ప్రజాప్రయోజనాలు ప్రాధాన్యం కల్పించిన ప్రశాంతి సేవలను మంత్రి కొనియాడారు. రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ ఈ రహదారి నిర్మాణం స్థానిక ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. గోదావరి పుష్కరాలు నాటికి కడియం మండలాన్ని పూర్తిస్థాయి "నో వర్క్ మండలం"గా తీర్చిదిద్దే లక్ష్యంతో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నామని అన్నారు. అభివృద్ధి పనులు కొనసాగుతూనే ఉండేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని రహదారులు, కాలువలు, డ్రెయినేజ్ తదితర మౌలిక వసతుల పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మారిశెట్టి పద్మ, ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, ఏఎంసీ వైస్ చైర్మన్ బోడపాటి గోపి, ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ, టీడీపీ రాష్ట్ర వైద్య విభాగ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవి రామ్ కిరణ్, సొసైటీ అధ్యక్షుడు గట్టి నరసయ్య, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చెల్లబోయిన శ్రీనివాస్, ఉప సర్పంచ్ పాఠంశెట్టి రాంజీ, మండల కూటమి ప్రజా ప్రతినిధులు, పార్టీల అధ్యక్షులు వెలుగుబంటి నాని, ముద్రగడ జమ్మి, బొరుసు సుబ్రమణ్యం, కూటమి నాయకులు గట్టి సుబ్బారావు, నాగిరెడ్డి రామకృష్ణ, పంతం గణపతి, మార్గాని ఏడుకొండలు, ఆదిమూలం సాయిబాబా, మల్లు శివ, బండి నాగమణి, ఎంపీడీవో రమేష్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జొన్నాడ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### గుత్తేదారులను ఆదేశించిన కలెక్టర్



**అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 25:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జొన్నాడ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి వాహనదారులకు అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ జాతీయ రహదారుల అధికారులు మరియు గుత్తేదారులను ఆదేశిం చారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు జాతీయ రహదారుల అధికారులు సృష్టి గుత్తేదారులతో ఫ్లై ఓవర్ సర్వీస్ రోడ్లు నిర్మాణ పనులపై సమీక్షిం చారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఇప్పటికే వంతెన నిర్మాణ పనులు చేపట్టి ఏడాది న్నర కాలం గడిచిపోయిందని ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్న దృష్ట్యా త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఫ్లైఓవర్ ఫిల్లింగ్ కొరకు సరైన మట్టి లభించక తీవ్ర జాప్యాలు ఎదురై నట్లు కాంట్రాక్టర్ జిల్లా కలెక్టర్ దృష్టి తెచ్చారు. ప్రస్తుతం విశాఖ పట్నం ఎన్టిపిసి నుండి అన్ని విధాల అనువైన ఫ్లై యాస్ లక్ష మెట్రిక్ టన్నులు సేకరించేందుకు ఒప్పందం కుదిరిందని త్వరలో మట్టి ఫిల్లింగ్ పనులతో పాటు సమాంతరంగా గడ్డలు ఏర్పాటు వంటి పనులను చేపట్టనున్నట్లు గుత్తేదారులు తెలిపారు. ఈ పనులను వేగవంతం చేస్తూ త్వరితగతిన అన్ని నాణ్యత ప్రమాణాలు పాటి స్తూ చర్యలు తీసుకోవడంతో పాటు త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేయాల న్నారు. అన్ని స్ట్రక్చర్స్ సర్వీస్ రోడ్లు, గడ్డర్ల ఏర్పాటు, రిటైనింగ్ వాల్ పనులకు నిర్దేశిత గడువులను విధించారు. ఫ్లై ఓవర్ వద్ద మడికి వద్ద సర్వీస్ రోడ్లను లైటింగ్ తో ఏర్పాటు చేసేలా వేగ వంతంగా పూర్తి చేయా లన్నారు. అదేవిధంగా రహదారులు భవనాల శాఖ అధికారులు రావులపాలెం జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ నిర్మా ణానికి ప్రతిపాదనలు భూసే కరణతోపాటుగా రూపొం దించాలని ఆదేశించారు. జాతీయ రహదారులు వెంబడి వంతెనలకు ఇరువైపులా రాత్రి వేళల్లో వాహనదా రులకు ఎటువంటి ఇబ్బం దులు లేకుండా సౌర శక్తితో లైటింగ్ ఏర్పాట్లు చేపట్టా లన్నారు. జంక్షన్లో వద్ద సీసీ కెమెరాలు ప్రత్యేక నిఘా కొరకై ఏర్పాటు చేయాల న్నారు. మానవ వనరులను మిషనరీని పెంచుకొని ఫ్లైఓ వర్ నిర్మాణ పనులను సమర్థవంతంగా నిర్దేశిత కాల వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో డిఆర్ఓలు కె మాధవి పి శ్రీకర్, జాతీయ రహదారులు పీడీ బి కృష్ణమూర్తి సృష్టి దారులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## ఐసర్ వ్యాన్ ను ఢీకొట్టిన లారీబీ డ్రైవర్ కు గాయాలు

**పెద్దాపురం, (మనసులో మాట) అక్టోబర్ 25:** పెద్దాపురం సామర్లకోట ఏడిబి రహదారిలో శనివారం ఉదయం ఐసర్ వ్యాన్ ను వెనుక నుండి లారీ ఢీకొట్టింది. లారీ డ్రైవర్ లారీ క్యాబిన్లో ఇరుక్కుపోయి తీవ్ర గాయాలకు గురయ్యారు. ఏడిబి రహదారిలో కోడిగుడ్ల లోడుతో వెళ్తున్న ఐసర్ వ్యాన్ ను వెనుక నుండి లారీ ఢీకొట్టడంతో ప్రమాదం సంభవించింది. పెద్దాపురం ఎస్ఐ మౌనిక ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.లారీ డ్రైవర్ను పెద్దాపురం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, వైద్య చికిత్సలు అందిస్తున్నారు. లారీ అతి వేగం వల్లే ప్రమాదం సంభవించినట్లు పోలీసులు తెలిపారు.

## అభినందన

### కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 25:** రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో నగర పాలక సంస్థ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన రాహుల్ మీనాని స్టేట్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. అలాగే సీనియర్ సిటిజన్స్ ముంగండి సూర్యనారాయణ మాస్టర్, పిచ్చికి రాంబాబు తదితరులు కమిషనర్ ను కలుసిన వారిలో ఉన్నారు. రాజమహేంద్రవరం చారిత్రక నగర అభివృద్ధికి ప్రత్యేక సేవలు అందించాలని ఈ సందర్భంగా కోరారు.

## ద్రాక్షారామ భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం లో దుర్ఘటన



**రామచంద్రపురం (మనసులో మాట) అక్టోబర్ 25 :** దక్షిణ కాశీగా పేరొందిన ద్రాక్షారామం మాణిక్యంబ సమేత భీమేశ్వర స్వామి ఆలయంలో శనివారం అపశృతి చోటు చేసుకుంది. కార్తీక మాసం పురస్కరించుకుని సెంట్రల్ ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఆలయంలో పనిచేసే ద్రాక్షారామ కు చెందిన దొంగ భీమన్న(46) గడ్డి మిషన్ తో గడ్డిని కోస్తున్న క్రమంలో విద్యుత్ ప్రమాదానికి లోనై మృతి చెందాడు. గుర్తించిన ఆలయ సిబ్బంది ద్రాక్షారామ పోలీసులకు సమాచారం ఇవ్వగా పోస్టుమార్టం నిమిత్తం రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ద్రాక్షారామ ఎస్ఐ ఎం లక్ష్మణ్ ప్రాథమిక అంచనా కోసం సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**ఆలయం లో మహా సంప్రోక్షణ:** కాగా ఆలయం ప్రాంగణం లో మృతి చెందటం తో ఆలయ ఈ వో అల్లు వెంకట దుర్గ భవానీ ఆధ్వర్యం లో ఆలయ అర్చకులు ఆలయం లో మహా సంప్రోక్షణ నిర్వహించారు. అనంతరం స్వామి వారికి మహా నివేదన సమర్పించారు. అనంతరం భక్తులకు దర్శనం భాగ్యం కల్పించారు.

## అనపర్తి లో అత్యంత భక్తి శ్రద్ధలతో నాగుల చవితి





**అనపర్తి (మనసులో మాట) అక్టోబరు 25..** అనపర్తి వీర్రాజు మామిడి ఆలయం వద్ద భక్తులు స్వామివారిని దర్శించుకుని, ఆలయం వద్ద ఉన్న పుట్టకు పూజలు చేశారు. నాగుల చవితికి పురస్కరించుకుని భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా స్వామి చెంతనే ఉన్న పుట్ట వద్ద పాలు, నువ్వులు, పండ్లు వంటివి ఉంచి ప్రత్యేక పూజలు గావించి నాగదేవతను దర్శించుకున్నారు. సర్ప దోషాలు నివారణ కోసం, సంతాన భాగ్యం, సంపదలు, సుఖ సంతోషాల కోసం నాగుల చవితిని జరుపుకుంటారని, నాగదేవతలను పూజించడం వల్ల కుండలినీ శక్తి జాగృతమై, సర్వ దోషాలు తొలగిపోతాయని ఆలయ అర్చకులు తెలిపారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ జరిగినది.

## వేణుగోపాలస్వామి వార్షిక కల్యాణ మహోత్సవాలు











**పిఠాపురం (మనసులో మాట), అక్టోబరు 25:** పిఠాపురం పట్టణంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవస్థానం నందు అక్టోబర్ 31 తేదీ శుక్రవారం నుండి నవంబర్ 6 వ తేదీ గురువారం వరకు వార్షిక కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించునున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి నున్న శ్రీరాములు వేణుగోపాలస్వామి ఆలయ అభివృద్ధి సేవా సమితి అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాసు తెలియజేశారు,

వేణుగోపాలస్వామి వార్షిక కళ్యాణ మహోత్సవాలలో భాగంగా అక్టోబరు 31న ధ్వజారోహణం అదే రోజు పంచామృత అభిషేకం సహస్రనామార్చన, డిసెంబర్ 1 తేదీ శనివారం ఉదయం 8 గంటలకు మహిళా భక్త సమాజం వారిచే కళ్యాణ అలంకరణ అనంతరం గజ వాహనంపై గ్రామోత్సవం అదే రోజు రాత్రి 8 గంటలకు శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారికి దివ్య కళ్యాణం జరుగుతుందన్నారు, మూడవ తేదీ సోమవారం సాయంత్రం సదస్యం నాలుగో తేదీ మంగళవారం రాత్రి 8 గంటలకు రథోత్సవం ఐదో తేదీ ఉదయం 6 గంటలకు శ్రీ చక్ర స్నానం అనంతరం గరుడ వాహనంపై బ్రహ్మోత్సవం ఆరో తేదీ రాత్రి 8 గంటలకు శ్రీ పుష్పయోగంతో వేడుకలు ముగుస్తాయని అధిక సంఖ్యలో విచ్చేసే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు, ఆలయ అర్చకులు విజయ జనార్ధనాచార్యులు మాట్లాడుతూ ఈ కళ్యాణ వేడుకల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

## న్యాయవాదుల హక్కులు హరించే కుట్రపై
# వాజ్యం దాఖిలు చేసిన 'అలా'

**- అలా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవీ రాజారామ్, మేడా శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 25:** బార్ కౌన్సిల్ ఎన్నికల్లో సామాన్యులు పోటీ చేయకుండా ఖరీదైన ఎన్నికలుగా మార్చే కుట్రను ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ (అలా) అధ్యక్షుడు ఎంవీ రాజారామ్, ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్ సంయుక్తంగా ఎదుర్కొంటున్నారు. వారు శనివారం మీడియాతో మాట్లాడుతూ..బార్ కౌన్సిల్ సభ్యులుగా పోటీచేయాలనుకునే అభ్యర్థి రుసుమును రూ. 1.25 లక్షలకు పెంచేశారని, పైగా నాన్ రిటర్న్ బుల్ అమౌంట్ గా మార్చేశారన్నారు. ఒక కార్పొరేట్ వ్యాపార లాభదాయక పరిశ్రమగా బార్ కౌన్సిల్ ఎన్నికలను కలుషితం చేయటం బాధాకారమని, ఈ కుట్ర చర్య న్యాయవాదుల భద్రత, సంక్షేమం, భవిష్యత్తుపై కాల కూట విషం చిమ్మటం వంటిదని వారు వ్యాఖ్యానించారు. అభ్యర్థి రుసుమును రూ. 2 వేలకు కుదించాలని, అమాంతం పెంచిన రూ. 1.25 లక్షల రుసుమును రద్దు చేయాలని కోరుతూ 'అలా' ఆధ్వర్యంలో హైకోర్టులో వాజ్యం దాఖలు చేసినట్టు ఎంవీ రాజారామ్, మేడా శ్రీనివాస్ తెలిపారు. ఈ వాజ్యంలో ఎంవీ రాజారామ్ ప్రత్యేక వాదనలు వినిపించనున్నారు. రోజుల వ్యవధిలోనే వాజ్యం విచారణకు వస్తుందని తెలిపారు. అంత పెద్ద మొత్తంలో లక్షల్లో పెట్టుబడి పెట్టి పోటీ చేయదలిచిన అభ్యర్థి న్యాయవాదుల సమస్యలకు అండగా నిలిచి వారికి న్యాయం చేయగలరా?.., పెట్టిన పెట్టుబడికి అవినీతి చర్యలకు మార్గం చేసుకుంటారా?..అనే ఘటనపై విజ్ఞులైన సహచర న్యాయవాదులు ఆలోచించి 'అలా' పోరాటానికి అండగా నిలవాలని వారు కోరారు. అడ్వకేట్స్ భద్రత, సంక్షేమం, భవిష్యత్తు ప్రధాన లక్ష్యంగా 'అలా' పని చేస్తుందని, అడ్వకేట్స్ సమస్యలు, వారికి అవసరమయ్యే చట్టపరమైన సహాయ సహకారాలు, కొన్ని ఇతర ముఖ్య సమస్యలపై త్వరలో అలా అధ్యక్షుడు రాజారామ్ సారథ్యం ఒక ముఖ్య సమావేశం నిర్వహించుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. న్యాయవాదులు తమ ప్రయత్నానికి వెన్ను దన్నుగా నిలిచి న్యాయవాదుల భద్రతకు, సంక్షేమానికి సహకరించాలని కోరారు. త్వరలో నిర్వహించనున్న బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గవద్దని న్యాయవాదులను ఈ సందర్భంగా వారు కోరారు. ఇప్పటికే న్యాయవాదులకు ప్రత్యేక చట్టం అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ సర్వోన్నత న్యాయ స్థానంలో 'అలా' అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది ఎంవీ రాజారామ్ ప్రత్యేక వాజ్యాన్ని దాఖలు చేసి ఉద్యమ పాదయాత్ర పోరాట బాటకు న్యాయ స్థానం ద్వారా అనుకూలమైన ఆదేశాలు సాధించటం కూడా న్యాయవాదుల విజయంగా భావించాలన్నారు. కచ్చితంగా 'అలా' కృషితో రాజారామ్ న్యాయవాదుల భద్రతకు అవసరమయ్యే ప్రత్యేక భద్రతా చట్టం సాధిస్తారని ఈ సందర్భంగా మేడా శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు.

## కాకినాడ జిల్లా లో పవిత్ర కార్తిక శుద్ధ చవితి

**- నాగుల చవితి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో పూజలు -**





**కాకినాడ (మనసులో మాట ) అక్టోబర్ 25 :** కార్తీకమాసం లో వచ్చే చతుర్థి తిథిని నాగులచవితి అంటారు. ఆ రోజు నాగులను పూజ చేస్తారు. పాములను ఇంటికి తెచ్చుకోవడము అన్న విషయము సాధ్యము కాదు కనక ఆ రోజున పాములు ఉన్న చోటుకే వెళ్ళి పూజ చేస్తారు. సాధారణముగా నాగులచవితి చెయ్యని వారు ఉండరు. అన్ని వర్ణముల వారు చేస్తారు. అందరు చక్కగా తలస్నానము చేసి పుట్టకు వెళ్ళి పాము తినే పదార్థములను పుట్టలో ఆవుపాలు, చిమ్మిలి, చలిమిడి వేస్తారు. కొంతమంది గుడ్డులను కూడా వేస్తారు. పుట్టచుట్టూ తిరిగి పిల్లా పాపలతో ప్రదక్షిణముగా నమస్కారము చేసి ఇంటికి వచ్చేస్తారు. పాముని పూజ చేసేటప్పుడు నాగమును దేవతగా భావన చేసి పుట్ట దగ్గర నిలబడి సంస్కృత భాషలో చెయ్యవలసిన శ్లోకములు కాకుండా చాలా తేలిక భాషలో ఒక మాట అడుగుతారు. నాగుల చవితి విశేషము దానికి సంస్కృతిక పూజా విధానము ఉండదు. పుట్టలో పాలు పోసేసి నిలబడి నన్నేలు నాగన్న నా కులము నేలు. నా ఇంటి నేలు. నను కన్న వారి నేలు నా అప్పుల నేలు. పడగ తొక్కితే పగవాడనుకోకు. నడుము తొక్కితే నా వాడనుకో. తోక తొక్కితే తొలగి వెళ్ళిపో. ఈ నూకలని పుచ్చుకో పిల్లమూకలను ఇయ్యి. మాట అడుగుతారు. నాగదేవత సంతాన కారకుడు అయిన సుబ్రహ్మణ్యుడు. అందుకే పురుష వీర్యములో ఉండే సంతానోత్పత్తి కారక కణములు సర్పరూపములో తిరుగుతూ ఉంటాయని పెద్దలు చెపుతారు. సుబ్రహ్మణ్యుని యొక్క నామము లలో 'వంశవృద్ధి కారకాయ నమః' అని ఒక నామము. ఆయన సంతాన కారకుడై వంశమును నిలపెడతాడు. ఆ కారణము చేత పాముని సుబ్రహ్మణ్యునిగా భావనతో పుట్ట దగ్గరకు వెళ్ళి పాలు పోస్తారు.

## రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో
# కూటమి ప్రభుత్వం ముందుంటుంది

**అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి**



**అనపర్తి, ( మనసులో మాట), అక్టోబర్ 25:** గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కోతకు వచ్చే వరిచేలు ముంపుకు గురయ్యాయి, వేలాది ఎకరాల పంట నేలను తాకింది. వర్షాలతో తడిచిన పంట పొలాలను, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బిక్కవోలు గ్రామంలో పర్యటించి, నీట మునిగిన పంటను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గత పది రోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షాల వల్ల, వరి పంట పూర్తిగా ధ్వంసం అయిందని స్థానిక రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవడం జరిగిందని, రాబోయే రోజుల్లో కూడా తుఫాను హెచ్చరికలు ఉన్నాయని, ఈ నేపథ్యంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు ఆయన సూచించారు. పది రోజుల్లో కోతకు వచ్చే పంట నీటి ముంపుకు గురైందని, ఇప్పటికే అధికారులను నష్టం జరిగిన పంటను క్షేత్రస్థాయిలో అంచనా వేయమన్నామని, అంచనా వేసిన తర్వాత ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి తగిన నష్టపరిహారం అందజేస్తామని, కూటమి ప్రభుత్వం రైతులకు ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో
# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- నగర పాలక సంస్థ పరిధిలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ 9494060060 ఏర్పాటు**

**-కమిషనర్ రాహుల్ మీనా**



**రాజమహేద్రవరం (మనసులో మాట), అక్టోబరు 25:** మంతా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో నేటి (ఆదివారం) నుండి 29వ తేదీ వరకు అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ప్రజల భద్రతార్థం నగరవపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడినట్లు కమిషనర్ రాహుల్ మీనా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలు అప్రమత్తంగా ఉండి, అవసరం లేని సందర్భంలో ఇళ్ల బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వర్షాల కారణంగా చెట్లు పడిపోవడం, ఏదైనా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే కంట్రోల్ రూమ్ నెంబర్ 9494060060 కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో నదిలో కార్తీక స్నానాలు చేయడం సురక్షితం కాదని.. నది పొంగి పొర్లడం, ప్రవాహం ఎక్కువగా ఉండటం వంటి ప్రమాదాలు ఉంటాయన్నారు. ఈ పరిస్థితుల్లో నదిలో స్నానాలు చేయడం ప్రమాదకరం కావున భక్తులు సురక్షితమైన ప్రత్యామ్నాయాల కోసం చూడటం మంచిదని కమిషనర్ సూచించారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి



**పి ఠా పు ర ం (మ న స ు లో మాట), అక్టోబరు 25:** శనివారం నాగుల చవితిని పురస్కరించుకుని పిఠాపురంలో పెద్ద ఎత్తున భక్తులు పుట్టలలో పాలు గుడ్లను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు, హిందువులు అనాదిగా ఆచరిస్తున్న అత్యంత ప్రాముఖ్యత గల పండుగ నాగుల చవితి, కార్తీకమాసంలో చవితి తిది రోజున ఈ నాగుల చవితిని జరుపుకుంటారు, భక్తిశ్రద్ధలతో తమ ప్రాంతాలలో గల పుట్టల వద్దకు చేరుకుని గుడ్లు మరియు పాలను నైవేద్యంగా సమర్పించడం ఈ పండుగ లో అనాదిగా ఆచరిస్తున్న సాంప్రదాయం, నాగుల చవితి పండుగకు పురాణాలలో ప్రకృతి ఆరాధనలో లోతైన మూలాలు ఉన్నాయి, ప్రతినిత్యం మానవ మనుగడకు ఆసరాగా నిలుస్తున్న ప్రకృతిని మట్టిని పూజించడం మరియు నాగదేవతలను పాములును పూజించడం ద్వారా సర్ప దోషాల నివారణ,సంతాన దోషాలు తొలగుతాయని హిందువుల ప్రగాఢ విశ్వాసం.

## నవంబరు 9న కాపునాడు
# కార్తీక వన సమారాధన

**- ఆహ్వాన పత్రిక ఆవిష్కరించిన కార్యవర్గం**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 25:** స్థానిక దేవీచౌక్ కాపునాడు కార్యాలయంలో కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాజమండ్రి పార్లమెంటు కాపునాడు ప్రధాన కార్యదర్శిగా దేశినీడి రాంబాబు, రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కాపునాడు అధ్యక్షుడిగా పిల్లా దుర్గా ప్రసాద్ లకు నియామక పత్రాలు అందజేశారు. ఈ నియామక పత్రాలతో పాటు నవంబరు 9 వ తేదీన జరిగే కాపునాడు కార్తీక వన సమారాధన ఆహ్వాన పత్రికను కార్యవర్గం ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉభయ గోదావరి జిల్లాల కాపునాడు అధ్యక్షుడు గుదే రఘు నరేష్ మాట్లాడుతూ గడచిన కొన్ని సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా సామాజిక వర్గీయులు అందరూ ఒకేచోట కలిసేలా వన సమారాధన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలియజేశారు. గత నెలలో జరిగిన ఉభయ గోదావరి జిల్లాల కార్యవర్గ సమావేశం విజయవంతం చేసినందుకు కమిటీకి అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ముమ్మిడి వీరబాబు, రుద్ర దుర్గాప్రసాద్, కాళ్ల చక్రరావు, బొమ్మల సత్యనారాయణ, ర్యాలీ రామకృష్ణ, సింహద్రి ప్రసాద్, రావిపాటి మణికంఠ, దేనేడి మణికంఠ మణికంఠ, ఇంటి జయరాజ్, కోరుమిల్లి నాయుడు, బచ్చు నాగార్జున, కుంపట్ల రామకృష్ణ, మీసాల గణేష్, సింహాద్రి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## 8న కాపవరంలో బౌద్ధ మహోత్సవం

**- ఉత్సవానికి హాజరు కానున్న అంబేడ్కర్ ముని మనుమడు రాజారత్న అశోక్**

**- బౌద్ధ మహోత్సవం కరపత్రం ఆవిష్కరించిన ఓఎన్జీసీ రిటైర్డ్ ఎస్టేట్ మేనేజరు డీఎంఆర్ శేఖర్**



**రాజమహేద్రవరం (మనసులో మాట), అక్టోబరు25:** రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ముని మనుమడు రాజారత్న అశోక్ నవంబరు 8న కాపవరం బౌద్ధ క్షేత్రంలో జరగనున్న బౌద్ధ మహోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని ఓఎన్జీసీ రాజమండ్రి ఎస్టేట్ విశ్రాంత మేనేజరు డీఎంఆర్ శేఖర్ తెలిపారు. శనివారం నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట ఉన్న అంబేడ్కర్ భవన్ లో బౌద్ధ మహోత్సవం కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎంఆర్ శేఖర్ మాట్లాడుతూ నవంబరు 8న కాపవరం బౌద్ధ క్షేత్రం వద్ద జరిగే బౌద్ధ మహోత్సవానికి అంబేడ్కర్ ముని మనుమడు రాజారత్న అశోక్ అంబేడ్కర్ వస్తున్నందున జిల్లాలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని అంబేడ్కర్ ముని మనుమడిని చూడాలని, ఆయన సందేశాన్ని వినాలని కోరారు. ప్రభుద్ధ భారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన కోరారు. ఉత్సవ నిర్వహణ అధ్యక్షుడు సీహెచ్ సుబ్బారావు మాట్లాడుతూ ఈ సమావేశానికి రాష్ట్రంలో ఉన్న అన్ని బౌద్ధ సంఘాల ప్రముఖులను ఆహ్వానించామని, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు గౌరవ అతిథులుగా విచ్చేస్తున్నారని చెప్పారు. బౌద్ధ ఉత్సవాల కన్వీనర్ మర్రి బాబ్జి మాట్లాడుతూ కోరుకొండ, సీతానగరం, గోకవరం, రాజానగరం, రాజమండ్రి మండలాల నుండి అనేక మంది అంబేడ్కరీయులు పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాశీ నవీన్ కుమార్, దాసి వెంకటరావు, బారుకుల రత్నం, తాళ్లూరి బాబురాజేంద్రప్రసాద్, కొల్లాటి అబ్బులు, కోరుకొండ చిరంజీవి, నక్క వెంకటరత్నం కొంకి రమేష్, పంతగడ పండరీరాం, కొమ్మర్తి బాబ్జి, చింతా అనిల్ కుమార్, డాక్టర్ కుంచె వెంకటరమణ, గుడిసె వనరాజు, చిలుకోటి కూర్మయ్య, అనుసూరి ఆదినారాయణ, పట్నాల విజయ కుమార్, ఎద్దు కాటం స్వామి, జీవన్ సురేష్ కుమార్, ఇసకపట్ల రాంబాబు, బాపి రాజు, బందిల దుర్గాప్రసాద్, గొంతి కేశవ తదితరులు పాల్గొన్నారు.



## భక్తులు భక్తి శ్రద్ధలతో నాగులచవితి వేడుకలు

**గోకవరం (మనసులో మాట), అక్టోబరు 25 :** భక్తులు భక్తి శ్రద్ధలతో నాగులచవితి పండుగను జరుపుకున్నారు. ఉదయం నుంచి గోకవరం మండలం లో నాగుల చవితి పండుగ సందడి కనిపించింది. మండలంలోని పలు గ్రామాలో ప్రజలు నాగులచవితి పండుగను జరుపుకున్నారు. ప్రతి ఏడాది దీపావళి తర్వాత ఐదవ రోజున వచ్చేది నాగుల చవితి. ఈ నాగుల చవితిని పండగను భక్తులు, వారి బంధువులు, అందరూ ఆలయల వద్దకు, తమ పంట పొలాల్లోకి వెళ్లి పుట్ట దగ్గరికి వెళ్లి నాగేంద్రుడికి పూజలు చేశారు. తొలుత పుట్ట వద్ద ముగ్గులు పెట్టి పూలదండలు వేసి ఆవు పాలు పుట్టలో పోసి నాగపూజ చేశారు. చలిమిడి, చిమ్మిలి (నువ్వులతో చేస్తారు), అరటిపళ్ళు, తాటి బుర్రగుంజు , తేగలు నాగ దేవత కు నివేదన చేశారు. తమ కుటుంబాలను నాగేంద్రుడు కాపాడాలని పూజలు చేశారు. భక్తులు పుట్ట దగ్గర దీపావళి తరహాలో భారీగా బాణాసంచా కాల్చి సందడి చేశారు. అక్కడే తమ బంధువులతో భక్తులు భోజనాలు తయారు చేసుకుని తమ పొలాల్లో ఆనందంగా, ఉల్లాసంగా గడిపారు

### ఏలేశ్వరం సాయి శంకర్ నేత్రాలయంలో

## నేడే ఉచిత కంటి వైద్య శిబిరం



**ఏలేశ్వరం (మనసులో మాట) అక్టోబర్ 25..** ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో ఉన్న లింగంపర్తి రోడ్లో అమ్మ ఆస్పటల్ పక్కన సాయి శంకర్ నేత్రాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం ఏర్పాటు చేయనున్నట్లు వైద్యులు అనసూరి నాగేశ్వరరావు శనివారం తెలిపారు. ఈ మేరకు కాకినాడ శ్రీ సూర్య హాస్పిటల్ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచితంగా కంటి పరీక్షలు చేస్తారని, ఏలేశ్వరం పట్టణ మండల ప్రజలు ఏజెన్సీ ప్రాంతవాసులు కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కంటి వైద్యులు లైన్స్ క్లబ్ అధ్యక్షులు నాగేశ్వరరావు తెలిపారు.

### అంగరంగ వైభవంగా ఆలయ వార్షికోత్సవ, నాగుల చవితి వేడుకలు



**రౌతులపూడి (మనసులో మాట) 25 :** మండలం లో శృంగవరం నందనవనం లో వేంచేసి ఉన్న శ్రీ స్వయంభూ ఉమా వర్ధిని నాగ లింగేశ్వర స్వామి దేవస్థానం లో నాగుల చవితి మరియు ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఇందులో భాగంగా శ్రీ వల్లి దేవసేన సుబ్రమణ్య స్వామి వారికి రౌతులపూడి శ్రీ వల్లి బట్టల షాపు యజమానులు నానిబాబు దివ్య దంపతులు స్వామి వారు అమ్మవార్లకు నూతన వస్త్రాలు సమర్పించి అనంతరం ఆలయ అర్చకులు సత్యనారాయణ మూర్తి శ్రీ ఉమా వర్ధిని నాగ లింగేశ్వర స్వామి ఆలయ అర్చకులు ఆకొండి మూర్తి శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి

**ఆత్రేయపురం (మనసులో మాట) అక్టోబర్ 25..** మండలంలోని నాగుల చవితి భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆత్రేయపురం సంతాన సుబ్రమణ్య స్వామి, పేరవరం సుబ్రమణ్య స్వామి, ర్యాలీ సుబ్రమణ్య,ఆలయంలో వేకువ జాము నుండి భక్తులు తమ మొక్కలు తీర్చుకున్నారు. పుట్టల వద్ద పండ్లు, గుడ్లు,ఆవుపాలతో పూజలు చేశారు, సంతానాల, సర్ప దోషాలు కు వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయించుకున్నారు. ఆలయ కమిటీలు భక్తులకు ఏర్పాటు చేశారు.

# ప్రజా కవి కాలేకూరికి ఘన నివాళి

### - ధవళేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జయంతి సభ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 25:** రాజమహేంద్ర వరం రూరల్ ధవళేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఉదయం కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ వీఎస్ శేఖర్ బాబు అధ్యక్షతన ప్రజా కవి కలేకూరి ప్రసాద్ జయంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి ప్రిన్సిపాల్ వీఎస్ శేఖర్ బాబు మాట్లాడుతూ సమస్త ప్రగతికి ప్రాణ భూతమైన దళిత ఔన్నత్యాన్ని, తాత్వికతను దశ దిశలా రాసి పోసిన అసాధారణ ప్రజా కవి కలేకూరి ప్రసాద్ అన్నారు. తన కవితా జీవదాతువులతో రచనా సిరులతో సమకాలీన సాహితీ క్షేత్రాన్ని సస్యశ్యామలం చేసిన అక్షర కృషీవలుడని నివాళులర్పించారు. వెలి వాడల గుండెల నిండా నిప్పుల నినాదాన్ని వెలిగించి, అంటారని బతుకుల్లో పిడికెడు ఆత్మ గౌరవాన్ని ప్రసరింపజేసిన ప్రత్యామ్నాయ సాంస్కృతిక సమరయోధుడు కలేకూరి ప్రసాద్ అని కొనియాడారు. యువ, శబరి, సంఘమిత్ర, నవత కలం పేర్లతో రాసిన దళిత సాహిత్యం, పిడికెడు ఆత్మ గౌరవం కోసం, అంటారని ప్రేమ.. వంటివి కలేకూరి ప్రసాద్ కలం నుండి జాలువారిన ప్రసిద్ధ రచనలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కే పెద్దబ్బులు, వై శివ కుమారి, సీ శాంతి సుధ, కే వెంకట రావు, డీ భాస్కర రావు, ఎన్ కళ్యాణి దేవి, కే గంగాధర్, బీ ఏసురత్నం, వై రాజేష్ బాబు, పీ సూర్య, తెలుగు అధ్యాపకుడు పీ భాస్కర రావు, రాజ్యలక్ష్మి , రామాంజనేయరావు, ఉమాశంకర్, జీ అక్షయ జ్యోతి, టీ సుహాసిని, ఏ జ్యోతి, ఆఫీసు సిబ్బంది మేఘన, తులసి, పుణ్యవతి, లక్ష్మి, అమ్మాజీ, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు



**కాజులూరు (మనసులో మాట), అక్టోబరు 25:** కాజులూరు మండలంలోని పలు గ్రామాలలో శనివారం నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తిశ్రద్ధలతో భక్తులు అధిక సంఖ్యలో నాగుల చవితి వేడుకలను జరుపుకున్నారు. వేకువజామునుండే కుటుంబ సమేతంగా పుట్టల వద్దకు చేరుకున్న భక్తులు పాలు, గుడ్లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. స్త్రీ, పురుషులు, చిన్నా పెద్దా కుటుంబ సమేతంగా సామూహికంగా పుట్టల వద్దకు చేరుకుని పూజలు చేశారు.హిందువులు అనాదిగా ఆచరిస్తున్న అత్యంత పవిత్రమైన పండుగలలో నాగుల చవితి ఒకటనీ కార్తీకమాసంలోని చవితి తిథిన జరుపుకునే ఈ పండుగకు పురాణ ప్రాచుర్యం ఉందన్నారు. నాగదేవతలను ఆరాధించడం ద్వారా సర్పదోషాలు తొలగిపోతాయని, సంతానసాఫల్యం లభిస్తుందని హిందువుల ప్రగాఢ విశ్వాసం.ప్రకృతిని, మట్టిని పూజించే సాంప్రదాయం ఈ నాగుల చవితి పండుగలో ప్రతిఫలిస్తుందని , మానవ మనుగడకు ఆధారమైన ప్రకృతిని ఆరాధించే ఈ పండుగను మండల గ్రామాలలో అత్యంత శ్రద్ధాసక్తులతో జరుపుకున్నారు .

### అంతర్జాతీయ రోటరీ ఫౌండేషన్ కి

# గోల్డెన్ జూబ్లీ క్లబ్ పి ఎస్ టి ల విరాళం

### రోటరీ క్లబ్బుల మ్యాచింగ్ గ్రాండ్ సహకారంతో శాశ్వత సేవలు - డాక్టర్ ఎస్ వి ఎస్ రావు



**కాకినాడ (మనసులో మాట )అక్టోబర్ 25...** అంతర్జాతీయ రోటరీ ఫౌండేషన్ కి గోల్డెన్ జూబ్లీ కాకినాడ క్లబ్ ప్రెసిడెంట్ సెక్రటరీ ట్రెజరర్ లు విరాళాన్ని ప్రకటించారు అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ కార్యదర్శి డాక్టర్ సానా ప్రవీణ్ కోశాధికారి ఉదయ్ చక్రవర్తి లు 300 డాలర్లు విరాళాతాలకు చెక్కును ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ ఎస్ వి ఎస్ రావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా గోపీనాథ్ మాట్లాడుతూ ఆదివారం( 26) విజయనగరంలో జరుగునున్న రోటరీ డిస్ట్రిక్ట్ ఫౌండేషన్ సెమినార్ కు తమ క్లబ్ నుండి అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొంటున్నార ని ఇప్పటివరకు 2300 డాలర్లు విరాళాన్ని సమకూర్చామని ఇంకా తమ సభ్యులు అందజేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. డాక్టర్ ఎస్ వి ఎస్ రావు మాట్లాడుతూ రోటరీ ఫౌండేషన్ ద్వారా సమకూరే విరాళాలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న రోటరీ క్లబ్బుల మ్యాచింగ్ గ్రాంట్ సహకారంతో శాశ్వత సేవ కార్యక్రమాలను నిర్వహించేందుకు వినియోగిస్తారని చెప్పారు .ఆరోగ్య కార్యక్రమాలకు వెచ్చించడం ద్వారా ఇప్పటివరకు వైద్య సేవలు పొందని దేశాలలో సైతం అత్యధిక హాస్పటల్ లనిర్మాణం చేయడం దాని ద్వారా వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం ఫౌండేషన్ ప్రధాన ఆశయమని డాక్టర్ రావు చెప్పారు. తాను రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా ఉన్న సమయంలో నైజీరియా దేశంలో వైద్య సేవ నిమిత్తం వైద్య బృందాన్ని పంపి అక్కడ అనేక వైద్య పరీక్షలతో పాటు శస్త్ర చికిత్సలను ఉచితంగా నిర్వహించిన విషయాన్ని డాక్టర్ రావు గుర్తు చేశారు. నేడు ఆ ప్రాంతంలో అత్యాధునిక హాస్పటల్ ను అంతర్జాతీయ రోటరీ ఏర్పాటు చేసిందని ప్రస్తావించారు. ఆ వైద్య బృందంలో ప్రస్తుత రోటరీ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ,రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ పూర్వపు అధ్యక్షులు డాక్టర్ రామకృష్ణలు కూడా వెళ్లి వచ్చారని ,నేటికీ నైజీరియా ప్రజలు రోటరీ అందించిన వైద్య సేవలను గుర్తు చేసుకుంటూ ఫోను చేస్తూ పలకరిస్తూ ఉంటారని తనకు ఎంతో ఆనందాన్ని కలగజేస్తుందని డాక్టర్ రావు అన్నారు. రోటరీ సేవలు చిరస్థాయిగా ఉండిపోతాయని చెప్పారు. రోటరీ ఫౌండేషన్ కి ఇచ్చే విరాళాలు రోటరీ సభ్యులతో పాటు ఇతరులు కూడా ఇవ్వచ్చని దాని ద్వారా రోటరీ మానవ సంబంధాలు పెరగడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రోటరీలో ఫెలోషిప్ మరియు ఫ్రెండ్షిప్ కి ప్రాధాన్యత ఎల్లప్పుడూ ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ అప్పసాని కృష్ణకుమారి తోపాటు డాక్టర్ టీవీ బాలకృష్ణ ,డాక్టర్ నయన శ్రీరామ్ రావుల ,జీకే శ్రీనివాస్ ,నల్లమిల్లి మాచారెడ్డి, నరహరిశెట్టి రవికృష్ణ, బదిరెడ్డి వెంకన్న ,లంక సాయిబాబు ,చోడిశెట్టి పద్దరాజు, దుర్గాప్రసాద్ ,సత్తి రవి రెడ్డి, టేకుమూడు సూర్యనారాయణ, పరశు రామ్ ,ఉదయభాను తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఏలేరు ప్రాజెక్టు నుండి ప్రస్తుతం మూడువేల క్యూసెక్కుల మించి వాటర్ రిలీజ్ చేసే అవకాశం

- ఇరిగేషన్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహాశీల్దార్లు మరింత అప్రమత్తంగా ఉండాలి..
- ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ఎలాంటి పరిస్థితులైన ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలి.
- టెలికాన్ఫరెన్స్ లో అధికారులతో కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి



**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 25** జిల్లాలో ఈ నెల 26 నుంచి 29వ తేదీ వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఏలేరు జలాశయానికి ఇన్ ఫ్లో పెరిగితే ఏలేరు ప్రాజెక్టు నుండి మూడు వేల క్యూసెక్కుల నుంచి పదివేల క్యూసెక్కుల నీటిని విడుదల చేసే అవకాశం ఉన్నందున ఏ విధమైన ఆస్తి, ప్రాణ నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఇరిగేషన్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహాశీల్దార్లు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. శనివారం మండల ప్రత్యేక అధికారులు, ఇరిగేషన్ అధికారులు, జిల్లా అధికారులు, తహసీల్దార్లు తదితరులతో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి అధికారులను అప్రమత్తం చేశారు.

ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఏలేరు ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల నుంచి ఎక్కువ మొత్తంలో నీరు చేరుతుండడంతో ప్రాజెక్టు నుంచి ఐదువేల క్యూసెక్కుల నుంచి పది వేల క్యూసెక్కుల నీరు విడుదల చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో ముఖ్యంగా ఏలేరు, సుద్దవాగు ప్రభావిత మండలాల్లో తాహసిల్దార్లు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. పిఠాపురం, యూ.కొత్త పల్లి, మండలాల్లో తహసిల్దార్లు వీఆర్వోలు తమ హెడ్ క్వార్టర్ లోని ఉండి ఎటువంటి సంఘటన జరిగిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు . ఎక్కడా ఏ చిన్న ఇబ్బంది జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. ముంపు ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను పునరావస కేంద్రాలకు తరలించాలన్నారు. అవసరమైన చోట రిలీఫ్ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. కూలిపోయేందుకు అవకాశం ఉన్న ఇండ్లలో ఉంటున్న ప్రజలను తక్షణం ఖాళీ చేయించాలని వారికి ఇబ్బందులు రాకుండా ఉండేలా పునరావాసా కేంద్రాన్ని తక్షణం అందుబాటులోకి తేవాలనన్నారు. బోట్లు అవసరమైనట్లయితే ముందస్తుగా ఏర్పాటు చేయాలని మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. రానున్న నాలుగు రోజులు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. చెరువులు కాలువలు పొంగి పొర్లే అవకాశాలున్న చోట మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. బలహీనంగా ఉన్న గట్లను ముందే గుర్తించి అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. బలహీనంగా ఉన్న గట్లు తెగిపోయేందుకు అవకాశం ఉన్న చెరువులు, కుంటలకు తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముంపు ప్రాంత పరిధిలో గర్భిణీలు, బాలింతలు, వృద్ధులు, పిల్లలను ముందుగానే ఆసుపత్రులకు తరలించడం తోపాటు ముంపు గ్రామాల ప్రజలను రిలీఫ్ కేంద్రాలకు తరలించాలని ఆయన ఆదేశించారు. ముంపు ప్రభావిత ప్రాంతాల్లో తాగునీటికి ఇబ్బంది లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా వర్షాల నేపథ్యంలో ఇళ్లలోకి నీరు వచ్చే ప్రాంతాలను గుర్తించడంతో పాటు విద్యుత్ సరఫరా విషయంలో తగు జాగ్రత్తలు తీసకోవాలన్నారు.

ఇవే కాకుండా గ్రామాలు, పట్టణాలలోని మంచి నీటి ట్యాంకులు కలుషితం కాకుండా తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడైనా కాలువలు అడ్డంకులు ఏర్పడినట్లయితే వెంటనే వాటిని తీసివేసి శుభ్రం చేయాలని ఆయన ఆదేశించారు. గ్రామాలలోకి నీరు ప్రవహించకుండా ముందుగానే పొలాల్లోకి నీటిని మళ్లించే విధంగా గండ్లు కొట్టాలని ఆయన సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



## ఆర్ అండ్ ఆర్ కాలనీ లో చెత్తను సొంత సొమ్ముతో తొలగించిన విష్ణుమూర్తి

**గోకవరం (మనసులో మాట), అక్టోబరు 25 :** గోకవరం మండలం కృష్ణుని పాలెం పంచాయతీ ఆర్ అండ్ ఆర్ కాలనీ రహదారిలో చెత్త పెరిగిపోయి ప్రజలు రాకపోకలు సాగించేందుకు దురవాసనతో మారింది. రోడ్డుపైకి మురికి చెత్త వ్యాపించడంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. చెత్త రోడ్డుపైకి వ్యాపించడంతో వాహనదారులకు, నడిచి వచ్చే భాటసారులకు దారి కనిపించక ఇటు వాహనదారులు, అటు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్య పై కూటమి నాయకులు, టిడిపి పార్టీ కరీబండి విష్ణుమూర్తి సొంత సొమ్ములు సమకూర్చి జేసీబీ ఏర్పాటు చేసి రోడ్డుకు ఇరువైపులా రహదారి పై వ్యాపించి ఉన్న చెత్తను తొలగించడం జరిగింది. దీంతో రహదారి ఎప్పటిలాగా విశాలంగా మారడంతో పాటు రోడ్డుపై ఉన్న చెత్త తొలగించడంతో వాహనదారులు, పాదాచారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్టీఆర్ మానస పుత్రిక తెలుగు విశ్వవిద్యాలయం

- పూర్వ వైభవం సంతరించుకోవాలి
- తెలుగు విశ్వ విద్యాలయం ఉప కులపతి మునిరత్నం నాయుడికి అభినందనలు తెలిపిన సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 25 :** పొట్టి శ్రీరాములు విశ్వ విద్యాలయం స్వర్గీయ ఎన్టీఆర్ మానస పుత్రికని, ఆయన కలలలోని తెలుగు తల్లి గౌరవం పెంచే ఆవిష్కరణలలో ఒకటని, తెలుగు భాషా పరిరక్షణకు అంకిత భావంతో కృషి చేయలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. పొట్టి శ్రీరాములు విశ్వ విద్యాలయం ఉప కులపతిగా బాధ్యతలు స్వీకరించిన డీ మునిరత్నం నాయుడిని శనివారం విశ్వ విద్యాలయంలో ఎమ్మెల్యే వాసు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత ఇప్పుడు రాజమహేంద్రవరం కేంద్రంగా విశ్వవిద్యాలయం ఏర్పడటం ఆనందదాయకమన్నారు. పూర్వ వైభవం సంతరించుకోవాలని అన్నారు. తమిళనాడులో తమిళ విశ్వ విద్యాలయం స్థాపనకు స్ఫూర్తిగా, అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ మొదట మహిళా విశ్వ విద్యాలయం, అనంతరం తెలుగు విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా కొత్త కోర్సులు ప్రవేశపెడుతున్నారని, రాజమహేంద్రవరం కేంద్రంలో తెలుగు ఎంఏ, శ్రీశైలంలో సంస్కృతి, చరిత్ర విభాగాల్లో ఎంఏ, పీహెచ్డీ, అలాగే కూచిపూడి సిద్ధేంద్ర కళాక్షేత్రంలో నృత్యానికి సంబంధించిన సర్టిఫికెట్, డిప్లొమా కోర్సులు ప్రారంభించడం సంతోషమన్నారు. సాంకేతిక పరమైన అడ్డంకులు అధిగమించి మిగిలిన కోర్సులు కూడా త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని, అందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. రాజమహేంద్రవరం ప్రధాన కేంద్రంగా తెలుగు విశ్వ విద్యాలయం ఇక్కడి నుంచే పనిచేసేందుకు సహకారం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మరీ ముఖ్యంగా ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ లకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే విశ్వ విద్యాలయం అభివృద్ధికి ఇతర విషయాల్లో సహకరించిన తనతోటి ప్రజా ప్రతినిధులందరికీ కూడా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు.

### సామర్లకోట ట్రైన్లో ఆకస్మిక తనిఖీలు

## భారీగా గంజాయి సీజ్




**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 25 :** సామర్లకోట రైల్వే స్టేషన్లో ఆగి ఉన్న ట్రైన్లో ఆర్పీఎఫ్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ జిఆర్పి ఎస్ఐ వాసు ఆధ్వర్యంలో రైల్వే పోలీసులు శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా భారీగా గంజాయి పట్టుబడింది. సామర్లకోట రైల్వే స్టేషన్లో ట్రైన్ నెంబర 18111 టాటా నగర్ యశ్వంత్ పూర్ ఎక్స్ప్రెస్లో తనిఖీలు నిర్వహించగా సుమారు రూ. 7 లక్షల విలువ కలిగిన 140 కేజీల గంజాయి పట్టుబడిందని అధికారులు తెలిపారు. ట్రైన్లో ఎస్ 1 నుంచి ఎస్6 వరకు తనిఖీలు చేశారు. 15 బ్యాగుల్లో గంజాయి పట్టుబడినట్లు రైల్వే పోలీసులు తెలియజేశారు ఈ సందర్భంగా జి ఆర్పి ఎస్సై వాసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

## తొలి తిరుపతికి పోటెత్తిన భక్తులు





**పెద్దాపురం, (మనసులో మాట) అక్టోబర్ 25బీ** పెద్దాపురం మండలం తొలి తిరుపతి క్షేత్రానికి శనివారం భక్తులు పోటెత్తారు. కార్తీక మాసం మహోత్సవాలను పురస్కరించుకొని తొలి తిరుపతి క్షేత్రంలో శృంగారం వల్లభ స్వామి దర్శనానికి భక్తులు తరలివచ్చారు. తొలి తిరుపతి క్షేత్రంలో స్వామిని దర్శిస్తే సర్వ శుభాలు చేకూర్తాయని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు పెద్దింటి నారాయణ ఆచార్యులు శ్రీ భూ సమేత శ్రీశృంగార వల్లభ స్వామికి విశేష పూజలు అభిషేకాలు నిర్వహించారు. వేలాదిగా స్వామి దర్శనాలకు తరలివచ్చిన భక్తుల ద్వారా స్వామివారికి శనివారం ఒక్కరోజే రికార్డు స్థాయిలో రెండు లక్షల 34వేల 833 రూపాయల ఆదాయం లభించినట్లు ఈవో వడ్డీ శ్రీనివాసరావు తెలిపారు. స్వామి వారి దర్శనాలకు వచ్చిన భక్తులకు ఉదయం పులిహోర ప్రసాదాన్ని, మధ్యాహ్నం సుమారు 4000 మందికి అన్నప్రసాదాన్ని అందించారు. గ్రామస్తులు స్థానికులు కూడా శృంగారం వల్లభ స్వామి వారి సేవలో పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



# అవినీతి నాయకులారా! సిగ్గు తెచ్చుకోండి..

**పల్నాడు (మనసులో మాట) అక్టోబర్ 25:** నారా చంద్రబాబు నాయుడు.. ఒక అసమాన దార్శనికుడు 75 ఏళ్ళ వయసులో, రాష్ట్రం కోసం, యువత భవిత కోసం, పెట్టుబడుల కోసం అహర్నిశలు, కఠోర దీక్షతో శ్రమిస్తున్న పార్టీలో కనీసం ప్రజాస్వామ్యం, నిజాయితీ, క్రమశిక్షణ అనే పదాలకు కనీస అర్థం తెలియని వారు కూడా తెల్ల చొక్కా లేసుకొని నాయకుల్లా చెలామణి అవుతూ అవినీతిని వ్యవస్థీకృతం చేసి తిలా పాపం తలా పిడికెడు అన్న చందాన కొందరు మాత్రం సామాన్య ప్రజలకు, పనిచేసిన కార్యకర్తల కష్టానికి, పార్టీ భవిష్యత్తుకు తూట్లు పొడుస్తున్నారు.. గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలకు పంచాయితీ తీర్మానాలు జరుగుతున్నాయా? నిధుల వివరాలు గ్రామ ప్రజలకు తెలియజేస్తున్నారా? పనుల నాణ్యత ప్రమాణాలు సంగతేమిటి? పార్టీ నాయకుడైతే అవినీతికి లైసెన్స్ అందినట్లా? ప్రభుత్వ అధికారులను గ్రామస్థాయి అవినీతిపరులు బెదిరించే స్థాయికి వ్యవస్థలు దిగజారితే.. ఇది దగ్గరగా గమనిస్తున్న ప్రజలు, సామాన్య కార్యకర్తలు మళ్ళీ పార్టీ ని నమ్మి గెలిపిస్తారా? ఇదా మనం, మన పిల్లల భవిష్యత్తు కోసం మన కలలుకంటున్న రేపటి సమాజం.. నేడు తటస్థ ప్రత్యర్థి పార్టీ నాయకులు సైతం జయహో చంద్రబాబు, జై అమరావతి అంటున్న వేళ చంద్రబాబు, లోకేష్ సమర్థత కళ్ళ ముందు కనిపిస్తున్నవేళ, అధికార పార్టీలో తప్పులను, కఠిన నిర్ణయాలతో సమీక్షించుకోవాలి. పార్టీలను నడిపించేది కేవలం ప్రజాభిమానమే.. అది కళ్ళముందున్న గ్రామ, మండల నాయకుల నిజాయితీ, క్రమశిక్షణ,కలుపుగోలుతనంతో కూడిన నాయకత్వంతోనే సాధ్యం. చరిత్రలో తెలుగుదేశం ఓడిన ప్రతిసారీ కారణం క్రింది స్థాయి అసమర్థ, అవినీతి నాయకత్వం.. మళ్ళీ తిరిగి గెలిచిన ప్రతీసారి కారణం తెగించి పోరాడే నిస్వార్ధ కార్యకర్తల కష్టం, శ్రమ అని ఆలోచించండని మాగులూరి భాను ప్రకాష్ ఓ ప్రకటనలో తెలిపారు.

### ఆవ భూముల పైలు
# రెడీ చేసి పెట్టుకో
### నీ పోరాటం వృథా కాదు
### ఆవ భూముల పోరాట యోధుడు అడపా కు జ్యోతుల హామీ



**గోకవరం (మనసులో మాట), అక్టోబరు 25 :** ఆవ భూముల ఫైలు రెడీ చేసి పెట్టుకో... త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో కలిసే ఏర్పాట్లు చేస్తానని శనివారం మధురపూడి ఎయిర్పోర్ట్ కీ శ్రీనివాసుని పిలిపించుకుని జ్యోతుల నెహ్రూ హామీ ఇచ్చారు. నువ్వు చేసిన పోరాటం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన.. నీ పోరాటం వృథా కాదు... త్వరలో బాబు ని కలసి ఆవ భూముల పై జరిగిన అవినీతి గురించి సిబిసి ఐ డి విచారణ జరిపే విధంగా చంద్రబాబు ని కోరదామన్నారు. దీనికి సంబంధించిన కోర్టు ఆధారాల కాపీలను రెడీ చేసి పెట్టుకో అని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ హామీ ఇచ్చారు. పుట్టిన రోజు తదనంతరం హైదరాబాద్ బయలుదేరి వెళు న్న జగ్గంపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఫ్యామిలీని ఎయిర్పోర్ట్ విఐపి లాంజ్ లో మర్యాదపూర్వకంగా కలిసి ఆవ భూములు విషయం పై కొద్దిసేపు చర్చించుకోవడం జరిగిందని అవ భూముల పోరాట యోధుడు అడపా శ్రీనివాస్ తెలిపారు

### మండపేట లో నాగుల చవితి వేడుకలు

**మండపేట (మనసులో మాట) అక్టోబర్ 25:** మండపేట లో నాగులచవితి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. మండపేట ఏడిదరోడ్డులో వేంచేసియున్న పాపన పేరంటాలమ్మ ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పుట్టలో పాలు చలివిడి సిమిలి బురగుంజు గుడ్లు వేసి పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. బిజెపి సీనియర్ నాయకులు కోన సత్యనారాయణ ఉషాకుమారి దంపతులు తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. విశేష పూజలు నిర్వహించారు,



# కూరగాయాలు కార్తీకంలో ధరల మంట
## తగ్గిన కూరగాయల సాగు



**రామచంద్రపురం(మనసులో మాట) అక్టోబర్ 25 :** పవిత్రమైన కార్తీక మాసం రావటంతో కూరగాయలు ధరలు కొండెక్కాయి. దీనికి తోడు ఈ ఏడాది గోదావరికి వరదలు కారణంగా లంక గ్రామాల్లో రోజుల తరబడి వరదనీరు ఉండిపోవటంతో కూరగాయల సాగు తగ్గి ధరలు మంటెక్కుతున్నాయి. దీంతో కార్తీకం ప్రారంభంలోనే కూరగాయలు ధరలు ఇలా ఉంటే ముందు ముందు ఎలా ఉంటాయోనని సామాన్యులు బెంబేలెత్తిపోతున్నారు. కార్తీక మాసం ప్రారంభం నుంచే కూరగాయలు ధరలు భారీగా పెరిగాయి. గడచిన వారం పదిరోజుల నుంచి పోలిస్తే కూరగాయలు ధరలు 60 నుంచి 80శాతం వరకు పెరిగాయి. కాగా అల్లం, బీన్స్ కొత్తిమీర వంటి ్యధరలు రెండు మూడు రెట్లు పెరిగాయని వినియోగదారులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. కార్తీక మాసంలో అధిక శాతం శాఖాహారమే తీసుకోవటం, దీనికి తోడు అయ్యప్ప, శివ, అంజేయ, వెంకటేశ్వరస్వామి వారి మాలలు ధరించే వారు పెద్ద ఎత్తున ఉండటంతో కూరగాయలు వినియోగం అధికంగా పెరుగుతుంది. దీనివల్ల డిమాండ్ అధికమై ధరలు పెరుగుదలకు కారణమవుతోంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఆలమూరు మండలం మడికిలోకూరగాయల హెూల్సేల్ మార్కెట్ నుంచి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు కూరగాయలు హెూల్సేల్గా సరఫరా అవుతుంటాయి. మడికి మార్కెట్కు సాధారణ రోజులు ప్రతీ రోజు 300 టన్నులు కూరగాయలు వస్తుంటాయని హెూల్ సేల్ వ్యాపారస్తులు చెబుతున్నారు. అయితే ప్రస్తుతం 400 టన్నుల వరకు డిమాండ్ పెరిగినట్లు చెబుతున్నారు. రెండు జిల్లాకు కావాల్సిన స్థాయిలో కూరగాయలు సరఫరా లేకపోవటంతో ధరలు పెరిగినట్లు తెలుస్తుంది. దీంతో బయట ప్రాంతాల నుంచి కూరగాయలు దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితులు నెలకున్నాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. ఈ ఏడాదిలో రావులపాలెం నుంచి యానాం వరకు గల గోదావరి పరివాహక ప్రాంతంలోని లంకభూముల్లో కూరగాయల పంట సాగు ఆలస్యం కావటం కూడా ధరల పెరుగుదలకు కారణంగా కనిపిస్తుంది. ఎప్పుడూ లేని విధంగా ఈ సారి గోదావరి వరదలు అధికంగా సంభవించాయి. దీంతో రోజుల తరబడి లంకల్లో వరద నీరు నిలిచిపోయింది. దీంతో కూరగాయల పంట దెబ్బతిన్నాయి. వరద నీరు తగ్గిన తరువాత కూరగాయల సాగు ప్రారంభించినా ప్రస్తుతం పంట రాకపోవటంతో కూరగాయల సరఫరా తగ్గిందని చెబుతున్నారు. కూరగాయలు సాగు తక్కువ కావటాన్ని ఆసరగా తీసుకుని దళారులు వల్ల కూడా ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. పెరిగిన ధరలతో సామాన్యుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. కార్తీక మాసం పూర్తి అయ్యే వరకు పరిస్థితి ఇలాగే ఉంటుందని అంటున్నారు.

# పారిశుధ్య కార్మికుల సమ్మె జయప్రదానికై మోటార్ ర్యాలీ




**కాకినాడ(మనసులో మాట), అక్టోబర్ 25:** ఏపీ మున్సిపల్ వర్కర్స్ (ఎఐటియుసి) అనుబంధ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 3వ తేదీ మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమ్మె జరగనుంది. సమ్మె జయప్రదానికి కాకినాడలో ఏఐటీయూసీ కమిటీ ఆధ్వర్యంలో శనివారం కాకినాడ నగర పాలక కార్యాలయం నుండి మోటార్ బైక్ ర్యాలీ ప్రారంభమైంది. ఈ మోటార్ బైక్ ర్యాలీకి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో నవంబర్ 3న జరిగే సమ్మె జయప్రదానికే ఈ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామని, మున్సిపల్ పారిశుధ్య కార్మికుల డిమాండ్స్ తక్షణమే పరిష్కరించాలని, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం, కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలు చేయాలని ఈ సమ్మె చేస్తున్నామన్నారు. కాకినాడ స్పెషల్ టాయిలెట్ కార్మికులను ఆప్కాస్లో కలపాలని తదితర నినాదాలతో నగర పాలక సంస్థ నుండి బైక్ ర్యాలీ ప్రారంభమై కొండయ్య పాలెం, భానుగుడి, టూ టౌన్, మెయిన్ రోడ్, మసీద్ సెంటర్, జగన్నాధపురం, దేవాలయం వీధి మీదుగా బాలాజీ సెంటర్ నుండి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ముగించామని ప్రసాద్ అన్నారు. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంకు కోట్లాది రూపాయలు నిధులు ఆదాయం వస్తున్నా కనీసం మున్సిపల్ పారుశుద్ధ్య కార్మికులకు పనిముట్లు కొరత తీర్చడంలో అలసత్వం వహిస్తున్నారని, పని చేయుటకు పనిముట్లు లేని కారణంగా పని కుంటుపడుతుందన్నారు. పుష్ గాడ్ బండ్లు, గ్లౌజులు, మాస్కులు, యూనిఫాంలు, రైన్ కోట్స్ ఇవ్వాలని దఫ దఫాలుగా అనేక సార్లు వినతి పత్రాలు అందజేసినా పట్టించుకోవడం లేదన్నారు.కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా అధికారులు వ్యవహరిస్తున్నారని, కార్పొరేషన్ కార్యాలయం పేరు గొప్ప ఊరు దిబ్బ చందంగా ఉందని, సంవత్సరాలు సంవత్సరాలు గడుస్తున్నా కార్మిక సమస్యలు తీరడం లేదన్నారు.

ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఈశ్వరరావు, బంగారు రాజేష్, నిమ్మకాయల ఈశ్వరరావు, నక్క లక్ష్మణ్, బండి అప్పన్న, నక్క సత్యనారాయణ, సింగంపల్లి రమణ, కృష్ణ, శ్రీనివాస్, సత్యనారాయణ, అప్పారావు, హరి, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్య భద్రతకు పెద్దపీట : ఎమ్మెల్యే చినరాజప్ప





**సామర్లకోట, (మనసులో మాట) అక్టోబర్ 25**బీ పేద ప్రజల ఆరోగ్య భద్రత కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. కాకినాడ జిల్లా సామర్లకోట లో గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ బదుగు శ్రీకాంత్ అధ్యక్షతన శనివారం నియోజకవర్గంలోని 24 మందికి 10 లక్షల 77 వేల రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే చినరాజప్ప లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల ఆధునికరణ కూడా చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి పేదవాడికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే చిన్న రాజప్ప తెలిపారు. రాజా సూరిబాబు రాజు,అడబాల కుమారస్వామి, నిమ్మకాయల కిరణ్, కంటే జగదీష్ మోహన్, పడాల వీరబాబు, గోల్టి సత్యనారాయణ, బలుసు వాసు, నిడదవోలు వీర్రాజు, హుస్సేన్ పురం యూత్ నేత చల్లా బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

### కామ్రేడ్ ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు ఘనంగా
# వంకా సత్యనారాయణ 7వ వర్ధంతి





**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 25..** కాకినాడ పట్టణంలోని రమణయ్యపేట అడబాల ట్రస్ట్ కార్యాలయంలో ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు, కామ్రేడ్ వంకా సత్యనారాయణ ఏడో వర్ధంతి శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ వంకా పెద్ద మనుమడు డా అడ్డాల, జానకి రమ, సత్య సాహితీ చే మహిళలకు దుప్పట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా గ్రంథాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు మాట్లాడుతూ కమ్యూనిజం భావజాలంతో మన భారతదేశంలో తొలిగా ఏర్పడ్డ రాజకీయ పార్టీ భారతీయ కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. మహిళలకు సామాజిక సమానత్వం, భూసంస్కరణలు, అట్టడుగు కులాలకు సామాజిక న్యాయం అనే అంశాలపై పోరాడిన కమ్యూనిస్టు పార్టీలో పెనుగొండ శాసనసభ్యుడిగా మూడుసార్లు పనిచేసిన వంకా సత్యనారాయణ తన 19వ ఏట పార్టీలో చేరారన్నారు. 93వ ఏట కాలం చేశారన్నారు. కమ్యూనిస్టు పార్టీలో చేరిన నాటి నుండి తుది శ్వాస విడిచే వరకు పార్టీ అభ్యున్నతికి విశేష కృషి చేశారన్నారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన కృషి చేశారన్నారు. ఆయన చూపిన బాట లొ పయనిస్తూ ఆయన మనుమడు డా అడ్డాల సత్యనారాయణ నిరంతరం ప్రజా సేవలో ఉండటం అభినంద నీయమని అన్నారు.ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ "వంక సత్యనారాయణ పెద్ద మనవడునైన తాను ఆయనను స్ఫూర్తిగా తీసుకొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా నన్నారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల వెంకటేశ్వరరావు, అడబాల రత్న ప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు ,ఎస్. శ్రీ నగేష్, మంచెం సుబ్రహ్మణ్యేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



# పిడుగురాళ్ల డిపో వరకు వెళ్ళని క్రోసూరు బస్సులు
### ప్రయాణికులకు తప్పనితిప్పలు - గోడు పట్టించుకోని ఆర్టీసీ అధికారులు

**పల్నాడు,(మనసులో మాట), అక్టోబర్ 25 :** అనునిత్యం వందలాది మంది ప్రయాణికులు జగ్గయ్యపేట అమరావతి అచ్చంపేట తదితర ఏరియాల నుండి క్రోసూరు మీదుగా పిడుగురాళ్ల కు వెళుతుంటారు. అక్కడ నుండి కొంతమంది మాచర్ల గురజాల, దాచేపల్లి మిర్యాలగూడెం, హైదరాబాద్ ఏరియాలకు వెళ్తూ ఉంటారు. క్రోసూరు నుండి వెళ్లే బస్సు పిడుగురాళ్ల ఆర్టీసీ డిపో వరకు వెళ్లకుండా పోలీస్ స్టేషన్ వద్ద ప్రయాణికులను దించేస్తున్నారు. మాచర్ల, రెంటచింతల తదితర సుదూర ప్రాంతాలకు వెళ్లాలంటే బస్సు డిపో వద్ద ఆపితే వెళ్ళగలమని ప్రయాణికులు అడిగితే డిపో మేనేజర్ ను వెళ్లి అడగండి అని, ఇక్కడ వరకే వెళుతుందని డ్రైవర్లు కండక్టర్లు సలహాలు ఇస్తున్నారు. ఒక మనిషి డిపోకు వెళ్లాలంటే సగటున 50 రూపాయలు ఖర్చు అవుతుందని, అదే బస్టాండ్ వరకు బస్సు వెళితే 50 రూపాయలు ఆదా అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పలుమార్లు ఆర్టీసీ బస్టాండ్ అధికారులకు విన్నవించిన మా గోడు పట్టించుకోలేదని పలువురు ఆరోపిస్తున్నారు.

**ప్రయాణికులకు తప్పని తిప్పలు..**

క్రోసూరు నుండి పిడుగురాళ్ల కు వచ్చే ఆర్టీసీ బస్సులు పోలీస్ స్టేషన్ వద్దే ప్రయాణికులను దించివేయటంతో ఆపై సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఆటోలు తదితర వాహనాలుకు సుంకం చెల్లించిన సరైన సమయానికి పిడుగురాళ్ల డిపో వరకు వెళ్ళలేక పోవటంతో మిర్యాలగూడ హైదరాబాదు తదితరు ఏరియాలకు వెళ్లే బస్సులు అందకపోవడం ప్రయాణికులకు తప్పని తిప్పలుగా మారాయి. ప్రయాణికులు పలుమార్లు ఆర్టీసీ అధికారులకు తెలియజేసిన మా గోడు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై పిడుగురాళ్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ని వివరణ కోరగా గతంలో డిపో వరకు బస్సులు వచ్చాయని ఒక్క ప్రయాణికుడు కూడా ఆర్టీసీ బస్టాండ్ వరకు రావడం లేదని తెలపడం కోసం మెరుపు.

# పెద్దాపురంలో కోలాహాలంగా సిఐటియు జిల్లా మహాసభలు






**పెద్దాపురం, (మనసులో మాట) అక్టోబర్ 25 :** పెద్దాపురం పట్టణంలో శనివారం కాకినాడ జిల్లా సిఐటియు మహాసభలు కోలాహలంగా ప్రారంభ మయ్యాయి. జిల్లా మహాసభలను సిఐటియు జిల్లా అధ్యక్షులు దువా శేష బాబ్జి ప్రారంభించారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి నర్సింగరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నందున కార్మిక రక్షణ కోసం క్షేత్రస్థాయి నుండి నిరంతర పోరాటం సాగించాలన్నారు. కార్మిక సంక్షేమ బోర్డును ఎన్నికల హామీ ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే పునరుద్ధరించాలని నర్సింగరావు కోరారు. నేతలు క్రాంతి కుమార్, గడి గట్ల సత్తిబాబు, నీలపాల సూరిబాబు, డాడీ బేబీ, ఎస్తేరు రాణి, చంద్రావతి, శ్రీనివాస్, బేబీ రాణి ,తదితరులు పాల్గొన్నారు.

# వాడపల్లి ఆలయ నిత్య అన్నదాన పథకానికి రూ 50 వేలు విరాళం



**ఆత్రేయపురం (మనసులో మాట) అక్టోబర్ 25...** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి నిర్వహించే నిత్య పథకానికి రామచంద్రాపురం కి చెందిన కంటిపూడి సాయిరాం చౌదరి పుష్పావతి దంపతులు రూ50 వేల 116 వెళ్లాలని ఆలస్టెంట్ కమిషనర్ నల్లం సూర్యచక్రధర రావు, చైర్మన్ ముదునూరి వెంకటరాజు, అందజేశారు దాతలకు ప్రత్యేక దర్శనాలు చేయించి స్వామివారి చిత్రపటం అందజేశారు.

### సంగమేశ్వర స్వామి ఆలయం లో
# చైర్ పర్సన్ దుర్గారాణి పూజలు

**మండపేట (మనసులో మాట) అక్టోబర్ 25...** మండపేట మండలంలో ప్రసిద్ధ శైవ క్షేత్రం ఏడిద శ్రీ సంగమేశ్వర స్వామి వారి ఆలయం లో శనివారం మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి విశేష పూజలు నిర్వహించారు. నాగులచవితి సందర్భంగా శ్రీ స్వయంవర పార్వతి సమేత శ్రీ సంగమేశ్వర స్వామి వారిని,ఏడిద రోడ్డులో ఉన్న పేరంటాలమ్మ తల్లి అమ్మవారి ని మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి పుట్టలో పాలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## వర్షాల పట్ల రైతులు జాగ్రత్తలు పాటించాలి

### మురళీధర్ రావు

**సామర్లకోట, (మనసులో మాట) అక్టోబర్ 25...** వర్షాలు వరదలతో పరిస్థితి క్లిష్టతరంగా ఉన్న తరుణంలో రైతులు వరి పంట పొలాల రక్షణకు తగు జాగ్రత్తలు చేపట్టాలని సామర్లకోట మండల వ్యవసాయ అధికారి మురళీధర్ రావు కోరారు. శనివారం సామర్లకోట మండలం బోయినపూడి గ్రామంలో పంట పొలాలను మురళీధర్ రావు పరిశీలించారు. వర్షాలు వరదలకు పంట పొలాలు గురవుతున్న తరుణంలో రైతులు చేపట్టవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మురళీధర్ రావు తెలిపారు. స్థానిక రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు నేతలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గొల్లప్రోలులో నాగుల చవితి వేడుకలు



**గొల్లప్రోలు (మనసులో మాట), అక్టోబరు 25:** గొల్లప్రోలు మండలం లోని వివిధ గ్రామలలో శనివారం నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు భక్తిశ్రద్ధలతో పెద్ద ఎత్తున్న నాగదేవతలను ఆరాధించారు. ఉదయాన్నే పుట్టల వద్దకు చేరుకున్న భక్తులు పాలు, గుడ్లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. స్త్రీ, పురుషులు, చిన్నా పెద్దా అందరూ సమూహాలుగా పుట్టల వద్దకు చేరుకుని ప్రార్థనలు చేశారు.హిందువులు అనాదిగా ఆచరిస్తున్న అత్యంత పవిత్రమైన పండుగలలో నాగుల చవితి ఒకటి. కార్తీకమాసంలోని చవితి తిథిన జరుపుకునే ఈ పండుగకు పురాణప్రసిద్ధి ఉంది. నాగదేవతలను ఆరాధించడం ద్వారా సర్పదోషాలు తొలగిపోతాయని, సంతానసాఫల్యం లభిస్తుందని హిందువులు విశ్వసిస్తారు.ప్రకృతిని, మట్టిని పూజించే సాంప్రదాయం ఈ నాగుల చవితి పండుగలో ప్రతిఫలిస్తుంది. మానవ మనుగడకు ఆధారమైన ప్రకృతిని ఆరాధించే ఈ వేడుకలు గొల్లప్రోలు మండలమంతా భక్తి వాతావరణాన్ని నింపాయి.

## కొవ్వూరులోని వారాహి అమ్మవారి ఆభరణాలు తనిఖీ

### ఉత్తరాంధ్ర ఉభయగోదావరి కృష్ణ జిల్లా ల జువెలరీ వెరిఫికేషన్ ఆఫీసర్ విళ్ళ పల్లంరాజు



**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 25..** కాకినాడ రూరల్ మండలం కొవ్వూరులోని వారాహిదేవి ఆలయంలో ఉన్న ఆభరణాలను శనివారం దేవాదాయ శాఖ ఉత్తరాంధ్ర ,ఉభయ గోదావరి, కృష్ణాజిల్లాల జువెలరీ వెరిఫికేషన్ ఆఫీసర్ విళ్ళ పళ్ళంరాజు శనివారం పరిశీలించారు. ఆలయ సింగిల్ ట్రస్టీ ఆర్ సౌజన్య అమ్మవారికి చెందిన ఆభరణాలను ఆయనకు అందజేశారు. బంగారం 4.3 గ్రాములు , వెండి 3.5 కేజీలు ఉన్నట్లు గుర్తించి వాటిని అధికారికంగా రిజిస్టర్ లో నమోదు చేశారు. ఈ ఆలయాన్ని దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకోవడానికి ముందు ఓ ప్రైవేట్ వ్యక్తి ఈ ఆలయం నిర్వహించినప్పుడు భక్తులు ఇచ్చిన ఆభరణాలకు సంబంధించిన ఫోటోలు తమ వద్ద ఉన్నాయని జేవివో, సింగిల్ ట్రస్టీ తెలిపారు.జెవిఓ ఆభరణాల తముఖీకి వచ్చిన సందర్భంగా ఈ విషయాన్ని సిబ్బంది ప్రైవేట్ వ్యక్తికి తెలియజేయగా తన వద్ద ఎలాంటి వస్తువులు లేవని, తనకు భక్తులు ఇచ్చిన వస్తువులు వారే తీసుకువెళ్లిపోయారని తెలిపినట్లు సిబ్బంది వెల్లడించారు.ఈ సందర్భంగా జెవిఓ మాట్లాడుతూ ఈ ఏడాది ఆగస్టు 15 కంటే ముందు ఎవరైనా ఆలయంలో అమ్మవారికి ఆభరణాలు ఇచ్చి ఉంటే వాటి వివరాలు తమకు ఇవ్వాలని సూచించారు. అప్పుడు మాత్రమే ఆభరణాలు దేవాదాయ శాఖ రికార్డులో నమోదయి అమ్మవారికి అలంకరించడం జరుగుతుంది అన్నారు. అనంతరం ఆయన ఆలయాన్ని పరిశీలించారు. ఆ సమయానికి అన్నదానంలో వందలాదిమంది భోజనాలు చేస్తున్నారు. వారితో మాట్లాడి ఇక్కడ పరిస్థితి ఎలా ఉన్నాయి అడిగి తెలుసుకున్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన రోడ్లు,షెడ్లు,తాయిలెట్ల నిర్మాణం తో పాటు గతంలో మాదిరిగా బుధవారం ఆలయాన్ని మూసి వేయకుండా ప్రతిరోజు అర్చకుని ద్వారా అర్చనలు, అభిషేకాలు చేయించడం పై భక్తులు హర్షం వ్యక్తం చేశారు. దాతల సహకారం తీసుకుని ఈ ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని జెవిఓ పళ్లంరాజు తెలిపారు. సింగిల్ ట్రస్టీ సౌజన్య చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.

# కోతల సమయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

## వ్యవసాయాధికారుల సూచనలు



**రామచంద్రపురం (మనసులో మాట) అక్టోబర్25 :** ఖరీఫ్ సమయంలో వరి సాగు గింజ పాలు పోసుకునే దశ కురుస్తున్న వర్షాలు కారణంగా నష్ట నివారణకు కోతల సమయంలో రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆచార్య ఎన్ జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏరువాక కేంద్రం తదతర వ్యవయాధికారులు రైతులకు పలు సూచనలు చేశారు. రామచంద్రపురం మండలం వెంకటాయపాలెంలో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం, అమలాపురం, కోఆర్డినేటర్ డా. ఎమ్. నందకిషోర్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, మార్టేరు శాస్త్రవేత్తలు డా. బి. సహదేవరెడ్డి, డా. ఎ ఆనంద కుమార్, డా. పి.వి రమేష్ బాబు పంట పొలాలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. గింజ తోడుకుని,గట్టి పడే దశలో లేదా కోత దశలో అకాల వర్షాలు వల్ల మొక్క పడిపోని నేలకు ఒరిగే అవకాశం ఉందన్నారు. దీనితో పాటుగా పడిపోయిన చేల నుంచి వచ్చే ధాన్యం మిల్లింగ్ సమయంలో విరిగిపోయి నూక ఎక్కువగావచ్చే అవకాశం ఉందన్నారు. కోత కోసిన పొలంలోఉన్న పనలు వర్షానికి తడిచినట్లయితే నీరు పూర్తిగా బయటకు పోవడానికి కాలువలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గింజ మొలకెత్తకుండా ఉండటానికి 5శాతం ఉప్పు ద్రావణాన్ని పనలపై పడే విధంగా పిచికారీ చేయాలన్నారు. నిద్రావస్థ లేనటువంటి సాంబమసూరి వంటి రకాలు, నిద్రావస్థ ఉన్న రకాలలో వారం రోజులుపాటు చేనుపడిపోయి నీట మునిగినప్పుడు మొలకలు వచ్చి నష్టం ఎక్కువగా ఉంటుందన్నారు. దీనిని నివారించటానికి చేనుకు సమతుల్యంగా ఎరువలు వేయటం సిఫారుసు మేరకు పోటాష్ వేయటం వెదజల్లిన పద్దతిలోఎక్కువ విత్తనం వేయకుండా ఉండటం, అవసరానికి మించి నీరు పెట్టకండా ఉంటే చేను పడటాన్ని తగ్గించవచ్చునని సూచించారు. వారం రోజులు కన్న ఎక్కువ నీట మునిగినట్టయితే గింజలో నిద్రావస్థ తొలగి చేను పైనే మొలక వచ్చే అవకాశం ఉందని తెలిపారు. సహాయ వ్యవసాయ సంచాకులు బి నాగకుమార్, మండల వ్యవసాయ అధికారీ టివిఆర్ మణిదీప్, గ్రామ సర్పంచ్ యల్లమిల్లి సతీష్ కుమారి, గ్రామ కూటమి ప్రభుత్వం నాయకులు పాల్గొన్నారు.

### రేషన్ బియ్యం అక్రమ రవాణా

# అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు




**అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 25:** జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ ఉదయ భాస్కర్ తెలిపారు. శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ రసాయన కిట్ల తో రేషన్ బియ్యం గుర్తించ వచ్చునని ఆయన వెల్లడించారు. పేదలకు ప్రభుత్వం అందజేస్తున్న రేషన్ బియ్యం మాఫియా చేతుల్లో దుర్వినియోగమవుతున్న ఘటనలు తరచూ వెలుగు చూస్తున్న నేపథ్యంలో. ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయ డానికి ప్రభుత్వం నిశ్చయిం చిందన్నారు.బియ్యం ఎక్క డైనా పట్టుబడితే ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారానా, లేక ప్రైవేట్ మార్కెట్లోదా అనే విషయం గుర్తించే దు కు కొత్త రసాయన కిట్లను ప్రభుత్వం అందించిందన్నా రు. రేషన్ బియ్యం ఉచితంగా అందిస్తున్నా, చాలా మంది వాటిని వినియో గించకుండా విక్రయిస్తున్నా రన్నారన్నారు. అధికారుల అంచనాల ప్రకారం 60 శాతం మంది కార్డుదారులు బియ్యాన్ని దళారులకు అమ్మేస్తున్నారన్నారు. ఇంకా 20 శాతం మంది వలస కూలీలు, తాము పనిచేసే ప్రాంతాల్లోనే బియ్యాన్ని అమ్ముతున్నారన్నారు. ఇలా 80 శాతం బియ్యం మాఫియాల చేతుల్లోకి వెళ్లిపోతుండట మే సమస్యకు మూల కార ణమన్నారు.రసాయన కిట్ల తో డాక్టర్ BR అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని 8 మంది పౌర సరఫ రాల శాఖ ఉపతహసీల్దార్లు, ఇద్దరు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు ఈ కొత్త రసాయన కిట్లు అందించినట్లు ఆయన తెలిపారు. మరో కిట్ జిల్లా కేంద్రంలో అందుబా టులో ఉంచామన్నారు. బియ్యాన్ని ఈ కిట్లలోని రెండు రసాయనాలతో పరీక్షిస్తే రేషన్ బియ్యం ఎరుపు రంగులోకి మారు తుందన్నారు. ఆరు నెలల కిందట పంపిణీ చేసిన బియ్యం అయినా, పాలిష్ చేసినా, ఈ పరీక్షలో గుర్తిం చవచ్చునన్నారు. ఈ విధా నం ద్వారా అధికారులు తక్షణ నిర్ణయం తీసుకుని అక్రమ రవాణా చేస్తున్న వారిపై స్పాట్‌లోనే కేసులు నమోదు చేసే అవకాశం ఉందన్నారు. ఇక రేషన్ బియ్యం మాఫియాలకు అడ్డుకట్ట వేసేందుకు ఈ పద్ధతి కీలక పాత్ర పోషించనుందన్నారు. అక్రమ రేషన్ బియ్యం అరకట్టేందుకు జిల్లాలో సన్నాహాలు పూర్తి, చేసి నట్లు తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుం టామన్నారు. ప్రభుత్వం అందజేసిన రసాయన కిట్లు తనిఖీల్లో ఎంతగానో ఉప యోగపడతాయన్నారు. పరీక్షలో బియ్యం ఎరుపు రంగు లో కనిపిస్తే వెంటనే కేసులు నమోదు చేస్తామ న్నారు. అందరు పౌరసర ఫరాల ఉప తాసిల్దార్లకు కిట్లు అందించి వాటి విని యోగంపై అవగాహన కల్పించామ న్నారు. రాబోయే రోజుల్లో ఈ చర్యలతో రేషన్ బియ్యం మాఫియా బలహీన పడుతుందన్నారు. అక్రమ రవాణా రాకడలు నిలిచి పోతే, నిజమైన లబ్ధిదారు లకు నాణ్యమైన బియ్యం చేరే అవకాశము దన్నారు. ఈ కార్యక్రమం లో ఏఎస్ ఓ శరత్, అసిస్టెంట్ మేనేజర్ సృజన, పౌర సరఫరాలు ఉప తహసీల్దార్లు పాల్గొ న్నారు.

### అమలాపురం నుండి రాజమండ్రి

# నాన్ స్టాప్ బస్సు సర్వీసులు ప్రారంభం




**అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 25 :** కోనసీమ ప్రజల చిరకాల కోరికను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజా రవాణా అధికారి రాఘవ కుమార్ తీర్చారు. కోనసీమ నుండి ఎక్కువమంది రైల్వే ప్రయాణం కోసం రాజమండ్రి వెళ్తుంటారు. ఇక్కడ నుండి విశాఖపట్నం వైపు విజయవాడ వైపు ఇతర రాష్ట్రాల వరకు కూడా రైలు ప్రయాణం చేస్తూ ఉంటారు. అయితే వీరికి సరైన టైంలో రాజమండ్రి రైల్వే స్టేషన్ కు వెళ్లడానికి బస్సు సదుపాయం లేక అనేకసార్లు నాన్ స్టాప్ ఎక్స్‌ప్రెస్ లు వెయ్యమని ప్రజలు ఆర్టీసీ ఉన్నతాధికారులకు విన్నపాలు చేశారు. దీంతో ఆర్టీసీ ఉన్నతాధికారులు కోనసీమ ప్రజల కోరిక మేరకు సోమవారం నుండి అమలాపురం టు రాజమండ్రి వరకు అల్ట్రా డీలక్స్ ఎక్స్‌ప్రెస్ నాన్ స్టాప్ సర్వీస్ గా ప్రారంభిస్తున్నట్లు శనివారం జిల్లా ప్రజారవాణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు .అమలాపురం ఆర్టీసీ డిపో నుండి ఉదయం 5:30 7:30 9:30 11:30 మధ్యాహ్నం 1:30 3: 30 రాత్రి 5:30, 7:30 వరకు వయా నడిపూడి ముక్కామల మీదుగా రాజమండ్రి కి బస్ సర్వీసు వెళుతుందన్నారు. అదేవిధంగా రాజమండ్రి నుండి వయా ముక్కామల నడిపూడి మీదుగా అమలాపురం కు ఉదయం 7:30 9:30 11:30 1:30 3:30 5 30 రాత్రి 7:30 9:30 వరకు ఈ సర్వీసులు అందుబాటులో ఉంటాయని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రహదారి నిర్మాణానికి 25 కోట్ల నిధులు విడుదల

### హర్షం వ్యక్తం చేసిన: గుంజ గంగారావు



**పల్నాడు,(మనసులో మాట), అక్టోబర్ 25:** అమరావతి - బెల్లంకొండ రహదారి నిర్మాణానికి 25 కోట్లు నిధులు మంజూరు చేయడం పై బెల్లంకొండ మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుంజ గంగారావు హర్షం వ్యక్తం చేశారు. బెల్లంకొండ మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో శనివారం ఆయన టిడిపి నాయకులతో కలిసి పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గంగారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం రహదారి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం లో నిర్లక్ష్యం వహించిందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రులు పయ్యావుల కేశవ్, బీసీ జనార్దన్ రెడ్డి లను నెలరోజుల క్రితం భాష్యం ప్రవీణ్ కలసి వినతి పత్రం అందజేయడమే తరువుగా శు క్రవారం ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఈ మెరకు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కు రహదారి నిర్మాణానికి 25 కోట్లు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు అందజేయడం అభివృద్ధి అంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందనటా నికి నిదర్శనమని అన్నారు. త్వరలోనే రహదారి పనులు ప్రారంభమవుతాయని చెప్పడం పై అమరావతి బెల్లంకొండ రహదారి ప్రాంతాల ప్రజలు బాటసారులు ప్రయాణికులు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడిపి గ్రామ పార్టీ ఓర్చు రాంబాబు,ఏసు పాదం, తమ్మిశెట్టి నితీష్ , వెంకటగిరి మణికంత, లక్ష్మయ్య, కొండ,దుర్గారావు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగ మేళాలో 51 మంది ఎంపిక

**రామచంద్రపురం(మనసులో మాట) అక్టోబర్ 25 :** రామచంద్రపురం నియోజకవర్గంలో వారం వారం జాబ్ మేళా కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురంలోని ఉపాధి కార్యాలయంలో శనివారం జరిగిన ఉద్యోగ మేళాలో వివిధ కంపెనీలు నిర్వహించిన ఇంటర్వ్యూలలో మొత్తం 51 మంది ఎంపికయ్యారు. టాటా ఎలక్ట్రానిక్స్ 07 , భారత్ బయో టెక్ 09 , బయో ఫార్మా 02 , స్చెఇండ్లేర్ ఎలక్ట్రిక్ 01 , మహీంద్రా మ్యానుఫ్యాక్చరింగ్ 32 వెరసి మొత్తం 51 మంది ఎంపికయ్యారు. ఎంపికైన వారందరూ హైదరాబాద్ లో విధులు నిర్వహిస్తారని కంపెనీల ప్రతినిధులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రామ్ కుమార్ తెలిపారు. జాబ్ మేళాలు ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పన ధ్యేయంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీల ప్రతినిధులు, తదితరులు హాజరై ఉద్యోగానికి ఎన్నికైన వారికి అభినందనలు తెలియజేశారు. ఉద్యోగం పొందిన 51 మంది మంత్రి వాసంశెట్టి సుభాష్ , సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్, ఉపాధి బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కో ఆర్డినేటర్ రఫాయేలు మృతికి అంబేడ్కర్ ఫ్రెండ్స్ సర్కిల్ సంతాపం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 25:** స్థానిక 4 వ వార్డు రాజేంద్రనగర్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మెమోరియల్ ఫ్రెండ్స్ సర్కిల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంఘ కో-ఆర్డినేటర్ టీ రఫాయేలు మృతి పట్ల ఆ సంఘ సభ్యులు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. శనివారం సంతాప సభ నిర్వహించి, సభ్యులు రెండు నిముషాలు మౌనం పాటించారు. అనంతరం సంఘ గౌరవ అధ్యక్షులు బీ జార్జి అంథోని, డీఎస్పీపీ ప్రసాద్ కుమార్, సంఘ అధ్యక్షుడు నక్కా సోమేశ్వరరావు మాట్లాడుతూ రఫాయేలు మృతి తీరని లోటని, సంఘ సభ్యులంతా ఐకమత్యం కలిగి ఉండాలని చెప్పేవారని గుర్తు చేశారు. అనేక సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొని పలువురు పేద మహిళలకు తన వంతుగా చీరలు పంపిణీ చేస్తూ వుండేవారని చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కే సాయిబాబా, కార్యదర్శి డీ రాజు, అడ్వైజర్ వీ డేవిడ్ రాజు, జీ శేషగిరిరావు, సంఘ సభ్యులు సీహెచ్ సరస్వతిరావు, కే చిట్టి బాబు , కేవీ రమణ, టీఎస్ ప్రభాకర్, దారా యేసురత్నం, ఎం చంద్రరావు తదితరులు పాల్గొని సంతాపం తెలియజేశారు.

### గొల్లప్రోలు సుద్దగడ్డ కాలువ ప్రాంత ప్రజల భద్రతపై

# ముందస్తు చర్యలు

### - పవన్ కళ్యాణ్ ఆదేశాలు



**గొల్లప్రోలు(మనసులో మాట), అక్టోబరు 25:** ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ఏలేరు ప్రాజెక్ట్ నుంచి మూడు వేల క్యూసెక్కులు మించి నీటిని విడుదల చేస్తున్నట్టు శనివారం జిల్లా కలెక్టర్ సన్మోహన్ ప్రకటించారు. నీటి విడుదలలో గొల్లప్రోలు శుద్ధకాలువ ఉద్రిక్త వాతావరణం అవకాశం ఉండడంతో పిఠాపురం శాసనసభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ముందస్తు చర్యలపై పిఠాపురం నియోజకవర్గ ఏలేరు శుద్ధ గడ్డ కాలువ గొల్లప్రోలు ముంపు పరిసర ప్రాంతలపై దృష్టి సారించారు. ప్రజలు ముంపునకు గురకాకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. అందులో భాగంగానే జిల్లా కలెక్టర్ సన్మోహన్ ఆదేశాలతో పిఠాపురం నియోజకవర్గ గొల్లప్రోలు మండల పరిధిలోని ప్రాంతాలల్లో, గొల్లప్రోలు పట్టణ కాలనీ, సురంపేట ప్రాంతాలను అధికారులు పిఠాపురం అర్బన్ డెవలప్మెంట్ ఏరియా అధికారి (పాడా)చైత్ర వర్షిని మరియు కాకినాడ ఆర్డిఓ మల్లిబాబు పర్యవేక్షించారు. ముందుగా గండ్లు పడే ప్రమాదం ఉన్న గట్లను గుర్తించలని, వాటిని యుద్ధ ప్రాతిపదికన బలపరచాలని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సూచించారు. అంతే కాకుండా ప్రజలు ముంపునకు గురికాకుండా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈనెల 29 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



ప్రజలకు ఎప్పటికప్పుడే సూచనలు ఇవ్వాలని అధికారులను సూచించారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ వూటా నానిబాబు (ఆదివిష్ణు), పాడా అధికారి చైత్రవర్షిణి,కాకినాడ ఆర్డీవో మల్లిబాబు,గొల్లప్రోలు ఎంఆర్ఓ రామ్ కుమార్, ఇరిగేషన్ ఏఈ ప్రసన్నకుమార్, తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



### మోడరన్ హ్యూమానిటీ క్లబ్ 21వ యూనిట్

## చైర్మన్ గా విద్యానిధి నాయుడు

**రామచంద్రపురం(మనసులో మాట) అక్టోబర్25:** రామచంద్రపురం లోని మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు యూనివర్సల్ సింగిల్ ఫ్యామిలీ భావనతో త్వరలో ప్రారంభించనున్న మోడరన్ హ్యూమానిటీ క్లబ్ ఆవిష్కరణకి వడివడిగా అడుగులు పడుతున్నాయి.ఈ ప్రక్రియలో భాగంగా జి. వి. రావు శనివారం విద్యానిధి విద్యాసంస్థల అధినేత ఎ. బి. నాయుడుని అమలాపురంలో మర్యాదపూర్వకంగా శనివారం కలిసారు.మోడరన్ హ్యూమానిటీ క్లబ్ కి సంబందించిన ప్రతిపాదనను నాయుడుకు తెలియజేసారు. హ్యూమానిటీ క్లబ్ యూనిట్స్ చైర్మన్ గా ఆయనను జి. వి. రావు సాదరంగా ఆహ్వానించారు.అనంతరం నాయుడు సానుకూలంగా స్పందించి తాను రెండు యూనిట్ల భాధ్యత తీసుకోవటానికి సంసిద్ధత వ్యక్తం చేసినట్లు జి. వి. రావు పేర్కొన్నారు.అలాగే నాయుడు ఆధ్వర్యంలో 60మంది సభ్యులు కూడా సభ్యత్వం తీసుకొనడానికి సుముఖత చూపారని రావు తెలిపారు..ఈ కార్యక్రమాన్ని దశలవారీగా మరింత విస్తృతం చేస్తూ ప్రణాళికబద్ధంగా ముందుకు అడుగులు వేస్తున్నట్లు జి. వి. రావు పేర్కొన్నారు. “ఆకలి లేని సమాజం” అనే ఆశయ సాధనతో తాను తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని అందరూ స్వాగతించి మద్దతుగా నిలుస్తారని జివి రావు ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

## గుండెపోటుతో రేషన్ డీలర్స్ అధ్యక్షులు మృతి



**కాజులూరు (మనసులో మాట) అక్టోబర్ 25..** గుండెపోటుతో రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పడాల సత్యనారాయణ (70) మృతి చెందారు. కుటుంబ సభ్యులు, సహచర రేషన్ డీలర్లు చెప్పిన వివరాలు ప్రకారం అయితపూడి గ్రామంలో రేషన్ డీలర్ గా పనిచేస్తున్న సత్యనారాయణ రేషన్ డీలర్ గా పని చేస్తున్నారని భార్యకు కంటి వైద్యం నిమిత్తం శుక్రవారం కాకినాడ వెళ్లి కుమార్తె ఇంటి దగ్గర ఉన్నారు .ఈ క్రమంలో శుక్రవారం రాత్రి గుండెపోటు రావడంతో కాకినాడలో గల ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించారన్నారు. సత్యనారాయణకు భార్య ,కుమారుడు ,కుమార్తె ఉన్నారు. సత్యనారాయణ వృత్తితో అయితపూడి గ్రామంలో విషాదం అలముకుంది. గత 35 సంవత్సరాలుగా రేషన్ డీలర్ గా పని చేస్తూ ఉండడంతో ప్రతి ఒక్కరికి సత్సంబంధాలు ఉన్నాయి. సత్యనారాయణ పార్థీవ దేహాన్ని సహకార సంఘం అధ్యక్షులు కొల్లు వెంకటేశ్వరరావు, సహచర రేషన్ డీలర్లు గ్రామస్తులు పార్థివ దేహానికి నివాళులర్పించారు.

## రాంబాబుకు వైయస్సార్సీపి నాయకుల పరామర్శ



**తాళ్లరేవు (మనసులో మాట), అక్టోబరు 25:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వైఎస్సార్సీపీ నాయకుడు మోర్త రాంబాబును జెడ్పీటీసీ సభ్యులు దొమ్మేటి సామ్యూల్ సాగర్, పార్టీ నాయకులు పరామర్శించారు. శనివారం తాళ్లరేవులోని రాంబాబు స్వగృహానికి వెళ్లి ప్రమాదం జరిగిన తీరును, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పరామర్శించినవారిలో నాయకులు ఆకుల వెంకటేశ్వర్లు, చిట్టూరి చలపతి, గ్రామ కమిటీ కన్వీనర్ పిల్లి మణికంత, గీసాల ప్రసాద్. పిల్లి పరదేశరావు, కొండయ్య, సత్తిబాబు, ప్రసాద్, రాంబాబు, ఆనంద్ తదితరులు ఉన్నారు.

# మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లొద్దు

- కాకినాడ సమీపంలో తుఫాను తీరం దాటి అవకాశం..
- అప్రమత్తమైన జిల్లా యంత్రాంగం..
- లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు..



**పిఠాపురం, (మనసులో మాట) అక్టోబరు 25..** మొంథా తుఫాను అక్టోబరు 28వ తేదీన కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో శనివారం పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (పాడా) కార్యాలయం నందు ప్రాజెక్టు డైరెక్టర్ చైత్ర వర్షిణి అధ్యక్షతన తుఫాను ముందస్తు సన్నాహక సమావేశం జరిగింది, ఈ సమావేశంలో కాకినాడ ఆర్డీఓ మల్లిబాబు మరియు యు.కొత్తపల్లి మండలమునకు సంబంధించిన అన్ని శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా పాడా ప్రాజెక్టు డైరెక్టర్ చైత్ర వర్షిని అధికారులకు సూచనలు చేశారు,

అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని, కాకినాడ సమీపంలో తీరాన్ని తాకుతుందని భారత వాతావరణ శాఖ అంచనా వేసిన నేపథ్యంలో అధికార యంత్రాంగమంతా అప్రమత్తంగా ఉండి అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు, తుఫాను ముందుస్తు సన్నాహక చర్యలు, మరియు తీసుకోవలసిన జాగ్రత్తలపై, గ్రామ స్థాయిలోని సిబ్బంది అంతా క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు,

ఈ మొంథా తుఫాను ఈనెల 28వ తేది సాయంత్రం లేదా రాత్రికి కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేసినదని, దాని ప్రభావంతో గంటకు 90 నుండి 100 కి.మీ.ల.వేగంతో ఈదురు గాలులు వీయవచ్చని,ఈనెల 26వ తేది ఆదివారం నుండి తుఫాను ప్రభావం కనిపిస్తుందని చెప్పారు.అదే సమయంలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.కావున మత్స్యకారులు ఎవరూ ఈరోజు నుండి సముద్రంలోకి చేపల వేటకు వెళ్ళకుండా ఆంక్షలు విధించాలని అధికారులకు ఆదేశించారు..

తుఫాను నేపథ్యంలో తాగునీరు పాలు,కూరగాయలు, కొవ్వొత్తులు వంటి అవసరమైన ఇతర నిత్యావసర వస్తువులను తగిన ప్రదేశాలలో పౌర సరఫరాల శాఖ తగినంత మేర అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు తుఫాను షెల్టర్లును సిద్ధంగా ఉంచడంతో పాటు మండలంలో వివిధ ప్రాంతాల్లో తుఫాను పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సన్నద్ధమై ఉండాలని స్పష్టం చేశారు. తుఫాను కారణంగా ఎక్కడైనా విద్యుత్ కు అంతరాయం కలిగితే వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకునేలా విద్యుత్ శాఖ వారు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అదే విధంగా తుఫాను ప్రభావంతో రోడ్లపై చెట్లు కూలి రావాణాకు అంతరాయం కలిగితే తొలగించి రహదారి మార్గాలను పునరుద్ధరించేందుకు సకాలంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టెలికమ్యునికేషన్ వ్యవస్థ దెబ్బతింటే వివిధ టెలికాం ఆపరేటర్లతో సమన్వయంతో మొబైల్ టవర్ల వద్ద జనరేటర్ల ఏర్పాటు ద్వారా టెలికమ్యునికేషన్ సేవలను సకాలంలో పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల లోని గర్భిణీ స్త్రీలను మరియు హై రిస్క్ రోగులను గుర్తించి ముందుగానే ఆరోగ్య కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అదే విధంగా తుఫాను సమయంలో అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దని ప్రజలకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

కావున క్షేత్ర స్థాయిలోని అధికారులు, సిబ్బంది అంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులందరికీ సెలవులు రద్దు చేశామని తెలియజేశారు..

ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి తుఫాను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు.. కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, మత్స్య శాఖ అధికారులు,విపత్తు నిర్వహణ శాఖ, అగ్నిమాపక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో నాగుల చవితి పూజలు





**గండేపల్లి (మనసులో మాట) అక్టోబర్ 25..** ప్రతి పల్లె గ్రామం పట్టణం అనే తేడా లేకుండా నాగుల చవితి పర్వదినాన్ని భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. శనివారం ఉదయాన్నే పొలాల గట్ల వెంబడి పయనమై పుట్ట వద్దకు చేరి పాలు,గుడ్లు ప్రసాదాలు సమర్పించి పూజలు చేశారు. పిల్లలు ఎంతో ఉత్సాహంగా బాణాసంచా కాల్చి పండుగ చేసుకున్నారు. అనంతరం ప్రసాదాలు స్వీకరించారు. కొందరు భక్తులు పుట్ట వద్దనే అల్పాహారం చేసి తర్వాత తమ తమ ఇళ్లకు బయల్దేరారు. ఈ సందర్భంగా శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు జాతీయ పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత తోటకూర గంగాధర్ కుటుంబ సభ్యలతో చవితి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ ప్రకృతిలో ప్రతి ప్రాణి తమ తమ ప్రాధాన్యత కలిగి ఉంటుంది. సమస్త మానవ,జంతు, వృక్ష సంపద పశు పక్ష్యాదులు ప్రకృతిలో భాగమే అని సమతుల్యతను పాటించక పోవడం వల్ల ప్రకృతిలో వివిధ రకాల వ్యత్యాసాలు వాతావరణ అసమానతలు అనారోగ్య కారణాలు సంభవిస్తున్నాయని అన్నారు. మన ఆచార వ్యవహారాలు సంప్రదాయాలు మన పిల్లలకు అలవాటు చేసి వారు ఆచరించేలా చేయాలని అందుకు ఇటువంటి పండుగల ద్వారా మనం వారికి మార్గదర్శనం చేయడానికి దోహద పడతాయి అన్నారు. సాటి మానవులకు సహాయం అందించి ప్రేమిద్దాం.. ప్రకృతిని ఆరాధిద్దాం.. మొక్కలు నాటుదాం, పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని గంగాధర్ పిలుపునిచ్చారు. నాగుల చవితి (25.10.25) శనివారం: కార్తీక మాసం శివకేశవులకు మాత్రమే కాక సుబ్రహ్మణ్య స్వామి కి కూడా విశేషమైనది గా చెప్పుకోవచ్చు. ఈ మాసం పేరే కార్తికేయుని ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. అందుచేత ఈ మాసం లోని శుద్ధ చవితి నాడు సర్పరూప సుబ్రహ్మణ్య స్వామిని పూజించాలి. ఈ రోజు ‘నాగుల చవితి’, ‘మహా చతుర్థి’అంటారు. ఈ రోజు పచ్చి చలివిడి, చిమ్మిరి చేసుకుని, ఆవు పాలు, పూలు, పళ్ళు కూడా తీసుకుని, పాము పుట్ట దగ్గరకు వెళ్లి, నాగ దేవతకు దీపారాధన చేసి, పూజ చేసి, పుట్ట కన్నాల్లో ఆవు పాలు పోసి, చలిమిడి, చిమ్మిరి కూడా వేసి, రెండు మతాబులు, కారపువ్వులు లాంటివి వెలిగించు కుంటారు. పుట్ట దగ్గరకు వెళ్లడం అలవాటు (ఆచారం) లేని వారు, ఇంట్లోనే పూజా ప్రదేశం లో గోడకి చిమ్మిరి తో నాగేంద్రుడు, చలివిడి తో నాగేంద్రుడు ని పెట్టుకుని, లేదా నాగ పడగ ను వెండి, బంగారం తో ఒక ప్లేట్ లో పెట్టుకొని,పూజ చేసుకుని, పాలు పోసి, చలివిడి, చిమ్మిరి, పాలు, పళ్ళు నైవేద్యం పెట్టుకుంటారు. ఇలా గోడ మీద నాగేంద్రుడి ని ‘గద్దె నాగన్న’ అని భక్తి తో పిలుచుకుంటారు. సంతానం కోసం ప్రార్థన చేయాలంటే సుబ్రహ్మణ్య స్వామి నే వేడుకోవాలి. ఎందుకంటే, వినాయకుడు విఘ్నాధిపతి వలెనే సంతాన సంబంధమైన సమస్యల ను పరిష్కారం చేసేది సర్పరూప సుబ్రహ్మణ్య స్వామి యే అని భక్తుల నమ్మకం. దేశమంతట పలు దేవాలయాల్లో మెలికలతో ఉన్న నాగేంద్రు ని విగ్రహాలు కనిపిస్తూ ఉంటాయి. ఈ నాగుల చవితి నాడు నాగేంద్రుని శివ భావము తో అర్చిస్తే సర్వరోగాలు పోయి సౌభాగ్య వంతులవుతారని భారతీయుల నమ్మకం. ఈ దిగువ మంత్రాన్ని స్మరిస్తూ! పాహి పాహి సర్పరూప నాగ దేవా దయామయా! సత్సంతాన సంపత్తిం! దేహిమే శంకర ప్రియా! అనంతాది మహానాగరూపాయ వరదాయచ! తుభ్యం నమామి భుజగేంద్ర! సౌభాగ్యం దేహిమే సదా! శరవణభవ శరవణభవ శరవణభవ పాహిమాం!శరవణభవ శరవణభవ శరవణభవ రక్షమాం! నాగుల చవితి ని భక్తి శ్రద్ధలతో చేసుకుంటే సర్వ పాపాలు పోతాయి. అంతే కాకుండా రాహు కుజ దోషం నుండి విముక్తి పొందుతారు. వివాహం కానీ కన్యలు నాగుల చవితి చేసుకుంటే శీఘ్ర వివాహం జరుగుతుంది అని నమ్ముతారు. సంతానం లేని వారికి సంతాన యోగం కలుగుతుందని,మానసిక రుగ్మతల ఉన్న వారికి మనో క్లేశం తొలిగి, ఆరోగ్య వంతులవుతారనీ, చెవి సంబంధించిన వ్యాధులు, చర్మ వ్యాధులు తొలిగి, పరిపూర్ణ ఆరోగ్యవంతులు అవుతారు అని భక్తులు నమ్ముతారు. అందుకే ఈ రోజు పుట్ట మన్ను ను శ్రద్ధగా చెవులపై ధరిస్తారు.యోగ సాధన ద్వారా కుండలినీశక్తి ని ఆరాధించడం నాగుల చవితి! ఈ మానవ శరీరమనే పుట్టకు తొమ్మిది రంధ్రాలు ఉంటాయి. వాటి నే నవరంధ్రాలు అంటూ ఉంటారు.మానవ శరీరంలో నాడులతో నిండివున్న వెన్నెముకను ‘ వెన్నుపాము’ అని అంటారు. అందు కుండలినీ శక్తి మూలాధార చక్రం లో “పాము” ఆహారం వలెనే ఉంటుంది అని “యోగశాస్త్రం” చెబుతోంది. ఇది మానవ శరీరంలో నిదురిస్తున్నట్లు నటిస్తూ! కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలనే విషాల్ని గ్రక్కుతూ, మానవునిలో ‘సత్వగుణ’ సంపత్తిని హరించి వేస్తూ ఉంటుందని, అందుకు నాగుల చవితి రోజున ప్రత్యక్షంగా విష సర్ప పుట్టలను ఆరాధించి, పుట్టలో పాలు పోస్తే మానవుని లో ఉన్న విషసర్పం కూడా శ్వేతత్వం పొంది, అందరి హృదయాలలో నివశించే “శ్రీమహావిష్ణువు” కు తెల్లని ఆదిశేషువుగా మారి, శేషపాన్పుగా మారాలని కోరికతో చేసేదే … ఈ నాగుపాము పుట్టలో పాలు పోయడంలో గల అంతర్యమని చెప్తారు. దీనినే జ్యోతిష్య పరంగా చూస్తే!

కుజ, రాహు దోషాలున్నవారు, సాంసారిక బాధలున్న వారు, ఈ కార్తీకమాసంలో వచ్చే షష్ఠీ, చతుర్దశి లలో మంగళవారం నాడు గాని, చతుర్దశి బుధవారం కలిసి వచ్చే రోజు కానీ, దినమంతా ఉపవాసం ఉండి నాగపూజ చేయుటలో చేకూరే ప్రయోజనాలు రెండు ప్రధానంగా, పామును చంపిన పాప పరిహారం, ఆ పాపం వంశానికి తగులకుండా ఉండటం, తైత్తిరీయ సంహిత నాగ పూజా విధానాన్ని వివరించింది. వేప చెట్టు లేదా రావి చెట్టు మొదట నాగ విగ్రహం ఉండటం పరిపాటి. ఈ విగ్రహాన్ని రెండు పాములు పెనవేసుకున్న ఆకారంతో తీరుస్తారు. ఈ రెండు పాములు ఇడా, పింగళ కి ప్రతీకలు.

నాగులను సంతానం కోసం పూజించడం సంప్రదాయం. విప్పిన పడగతో, శివలింగంతో 8 వంకరల సర్ప విగ్రహం సుషుమ్న నాడి కి, ఊర్ధ్వ గామి అయిన కుండలినికి సంకేతం. నాగుల చవితి రోజున పాముల పుట్ట దగ్గరకు వెళ్ళి, పత్తితో వస్త్రం, యజ్ఞోపవీతం వంటి నూలు దారాలతో పుట్టలను అలంకరించి, పూజ చేసి, పుట్టలో పాలు పోయడం ఆనవాయితీ. సర్పం మండలాకారం లేక పూర్ణ వృత్తం, పూర్తి శూన్యం, ఈ పూర్ణం లో పూర్ణం తీసివేస్తే శేషమూ పూర్ణం. ఆ శేషమే ఆదిశేషుడు గా, అనంతమనే శేషశాయి గా, విష్ణువుకి తల్పం గా ఏర్పడింది అని అంటారు. సుబ్రహ్మణ్య స్వామి ఆరాధన లో కూడా సర్పం ఉంటుంది. మరో విధంగా చెప్పాలంటే, మన శరీరమే నవరంధ్రాల పుట్ట, అందులో పాము (కుండలినీ శక్తి) ని ఆరాధించడం నాగుల చవితి.



## నన్నయ వీసీ ని కలిసిన ఆడిట్ ఆర్డీడీ

**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 25 :** ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ ని స్టేట్ ఆడిట్ జోన్ 2 రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ బీ క్రాంతి కుమారి మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం యూనివర్సిటీలోని వైస్ ఛాన్సలర్ కార్యాలయంలో వీసీ ని కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వీసీ తెలియజేశారు. అలాగే విశ్వ విద్యాలయ అభివృద్ధి, విద్యార్థుల నైపుణ్యాల పెంపుదల, ఉద్యోగ ఉపాధి అవకాశాలు వంటి పలు అంశాలపై చర్చించారు. దీనికి సంబంధించిన వివరాలు వీసీ తెలియజేస్తూ ఆడిట్ ఆర్ డీడీ గా బాధ్యతలు నిర్వహిస్తున్న క్రాంతి కుమారి గతంలో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లో జనరల్ మేనేజర్ గా సేవలందించారని, వారు విశ్వ విద్యాలయానికి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థలో క్రాంతి కుమారి కి ఉన్న అనుభవాన్ని విశ్వ విద్యాలయంతో పాటు అనుబంధ కళాశాలల్లోని విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పలు విషయాలను చర్చించామన్నారు. భవిష్యత్తు లో స్కిల్ డెవలప్‌మెంట్, ఫారిన్ లాంగ్వేజ్ ప్రోగ్రామ్స్ కు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేస్తామన్నారు. ఆడిట్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ బీ క్రాంతి కుమారి మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయ అభివృద్ధిలో వీసీ ప్రసన్నశ్రీ కి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని, నైపుణ్యాభివృద్ధి సంస్థలో తనకు ఉన్న అనుభవంతో విశ్వ విద్యాలయానికి తోడ్పాటు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కేవీ స్వామి, జీ చంద్రకళ, స్థానిక ఆడిట్ అధికారులు పాల్గొన్నారు.



## నీట మునిగిన వరి పొలాలు పరిశీలించిన సైంటిస్టులు

**తాళ్ళరేవు (మనసులో మాట), అక్టోబరు 25:** మండల పరిధిలోని పి. మల్లవరం, గ్రాంటు, పోలేకుర్రు పంచాయతీ ల్లో గత వారం రోజులు గా కురిసిన భారీ వర్షాలు కారణంగా నీటమునిగి పాడైపోయిన వరి పొలాలను కాకినాడ జిల్లా ఏరువాక కేంద్రం సైన్టిస్ట్ లు శర్మ, సుజాతలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యవసాయ అధికారులు పంపిన పంట నష్టం వివరాలు పరిశీలించే నిమిత్తం పర్యటించడం జరిగిందని, వరి పంట చేతికి వచ్చే సమయంలో ఈ అధిక వర్షాలు కారణంగా జిల్లాలోను, తాళ్ళరేవు మండలంలోనూ అధికశాతం వరి పొలాలు నీటిలో మునిగాయన్నారు. ప్రస్తుతం అధికశాతం గింజ తయారిదశలో ఉందని, వాతావరణం సహకరిస్తే పొలంలో నీరు దించుకునే విధంగా రైతులు ప్రయత్నం చెయ్యాలని, ఉన్న పంటను కాపాడుకోవడానికి ఎప్పటికప్పుడు కావలసిన మందులు చల్లాలని, మొలకలు వస్తే ఉప్పు ద్రావణం పిచికారీ చేయవలసి ఉంటుందన్నారు. ఈ పరిశీలనలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ (బాబి), మండల వ్యవసాయ అధికారి ప్రశాంతి, ప్రియాంక, తేజేశ్వరి, రైతులు పేరాబత్తుల నగిరియ్య, సాయి, వర్మ, వెంకటేశ్వర రాజు, రాయుడు సింహచలం, పంపన శ్రీను, బాదం సత్యనారాయణ, సూరంపూడి సూరిబాబు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## సీఈసీ సభ్యులు పితానికి అభినందనలు



**తాళ్ళరేవు (మనసులో మాట), అక్టోబరు 25:** సీఈసీ సభ్యులుగా నియమితులైన పితాని బాలకృష్ణను శనివారం పలువురు అభినందించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో ఇటీవల పితాని బాలకృష్ణ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (సీఈసీ) సభ్యులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా నీలపల్లి గ్రామ పంచాయతీ వైయస్సార్ పార్టీ నాయకులు రెడ్డి సతీష్, మేడిశెట్టి దుర్గారావు, దొమ్మేటి వెంకటరత్నం తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి దుస్సాలువాతో సత్కరించారు.

## ముంబైలో మెరిసిన పిఠాపురం బాడీ బిల్డర్

### జాతీయస్థాయిలో కాంస్య పతకం గెలుపొందిన యువకుడు..



బాడీ బిల్డింగ్ పోటీలలో వేదికపై ప్రదర్శిస్తున్న కేతినిడి సురేష్ కుమార్ (కుడి వైపు నుండి నాలుగో వ్యక్తి )



**పిఠాపురం (మనసులో మాట), అక్టోబరు 25:** ముంబై మహానగరంలో వరల్డ్ నాచురల్ బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 25వ తేదీ శనివారం జస్వంత్ రావు చౌహాన్ సెంటర్ లో నిర్వహించిన జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలలో పురుషుల ఓపెన్ ఫిజిక్ కేటగిరీలో కాంస్య పతకం దక్కించుకున్న పిఠాపురం పట్టణం బొజ్జా వారి తోట ప్రాంతానికి చెందిన కేతినీడి సురేష్ కుమార్.. దేశవ్యాప్తంగా బాడీ బిల్డింగ్ క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీలలో పిఠాపురం యువకుడు కేతినిడి సురేష్ కుమార్ మూడో స్థానంలో నిలిచి జాతీయస్థాయిలో గుర్తింపు పొందడంతో పలువురు అభినందిస్తున్నారు..




కుడి వైపు గల వ్యక్తి..



## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి

**కపిలేశ్వరపురం(మనసులో మాట) అక్టోబరు 25.** నాగుల చవితి పర్వదినం పండుగ ను పురస్కరించుకుని కపిలేశ్వరపురం మండలం లోని గ్రామాల్లో శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.ముఖ్యం గా స్వయభూ గా వెలసి,స్థల పురాణం గల కపిలేశ్వరపురం గౌతమి గోదావరి నదీ తీరాన వేంచేసి ఉన్న శ్రీ వల్లీ దేవసేనా సమేత సుబ్రమణ్య ఆలయం,అలాగే అంగర , వల్లూరు,కోరుమిల్లి టేకీ, మాచర గ్రామాల్లో దేవాలయాలకు కుటుంబ సభ్యులతో పెద్ద ఎత్తున భక్తులు వ్యవసాయ క్షేత్రాల్లోనూ ,పుట్టలలో పాలు, గుడ్లను,చనివిడి,చిమిలి,సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.చిన్నారులు దీపావళి బాణసంచా సామాగ్రి పుట్టల వద్ద వెలిచారు.హిందువులు అనాదిగా ఆచరిస్తున్న అత్యంత ప్రాముఖ్యత గల పండుగ నాగుల చవితి, కార్తీకమాసంలో చవితి తిది రోజున ఈ నాగుల చవితిని జరుపుకుంటారు, భక్తిశ్రద్ధలతో తమ ప్రాంతాలలో గల పుట్టల వద్దకు చేరుకుని గుడ్లు మరియు పాలను నైవేద్యంగా సమర్పించడం ఈ పండుగ లో అనాదిగా ఆచరిస్తున్న సాంప్రదాయం, నాగుల చవితి పండుగకు పురాణాలలో ప్రకృతి ఆరాధనలో లోతైన మూలాలు ఉన్నాయి, ప్రతినిత్యం మానవ మనుగడకు ఆసరాగా నిలుస్తున్న ప్రకృతిని మట్టిని పూజించడం మరియు నాగదేవతలను పాములును పూజించడం ద్వారా సర్ప దోషాల నివారణ,సంతాన దోషాలు తొలగుతాయని హిందువుల ప్రగాఢ విశ్వాసం.

## వాకర్స్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ జన్మదిన వేడుకలు



**తణుకు (మనసులో మాట) అక్టోబర్ 25...** తణుకు ఇంద్రయ్య డిగ్రీ కళాశాల సీనియర్ వాకర్స్ ఆధ్వర్యంలో వాకింగ్ ప్రాంగణంలో శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోడూరి ఆంజనేయులు .చీర్ల శ్రీనివాస్. విజయ మిస్ వెంకటేశ్వరరావు. చీకటి శ్రీనివాసరావు. పెరిచర్ల కృష్ణంరాజు .గారపాటి సుబ్బారావు మొనవర్తి శంకర్రావు. మొనవర్తి వెంకటేశ్వరరావు. మాస్టర్ అప్పారావు. మల్లేష్,నెక్కంటి కాశీ .ఎ. బాపిరాజు.ఎ లక్ష్మణరావు. ట్రైనింగ్ కోచ్ సాయి. తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపురంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి బృహప్రణాళిక



**పెద్దాపురం (మనసులో మాట) అక్టోబర్ 25..** పెద్దాపురం పట్టణంలో కార్పొరేట్ తరహా 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. శనివారం పెద్దాపురంలోని పాండవుల మెట్ట, అటవీ శాఖ బృందావన్ గార్డెన్స్ తదితర ప్రాంతాల్లో ఆసుపత్రి నిర్మాణానికి ఎమ్మెల్యే చినరాజప్ప స్థల పరిశీలన చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దాపురం లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి హామీ ఇవ్వడంతో చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే చినరాజప్ప వివరించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఆసుపత్రుల నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని ఎమ్మెల్యే చినరాజప్ప ఎద్దేవ చేశారు. సామర్లకోట, పెద్దాపురం పరిసర ప్రాంతాల పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా వైద్య రంగ ఆధునీకరణకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే చినరాజప్ప వివరించారు.పెద్దాపురం ఆర్డీవో శ్రీ రమణి, తహశీల్దార్ వెంకటలక్ష్మి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, బదుగు శ్రీకాంత్, నిమ్మకాయల కిరణ్, అడబాల కుమారస్వామి, నూని రామారావు, తదితర నేతలు పాల్గొన్నారు.

### వైఎస్ జగన్ ప్రభుత్వంలోనే డేటా సెంటర్ ఏర్పాటుకు

# ఆదానీతో ఒప్పందం

- వైఎస్ జగన్ కు పేరొస్తుందనే భయంతో ఆదానీ పేరెత్తలేదు
- అందుకే గూగుల్ డేటా సెంటర్ పేరుతో ప్రచారం
- చంద్రబాబు, లోకేష్ ల తీరుపై మండిపడ్డ రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్
- రాజమండ్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ ఎంపీ మార్గాని భరత్
- కూటమి పాలనలో రక్షణ కరువైన మహిళలు, చిన్నారులు
- రాజమండ్రి బీసీ హాస్టల్ బాలికపైనా అఘాయిత్యం
- కంటితుడుపు చర్యలతో సరిపెట్టిన పోలీసులు
- బాలికకు అండగా నిలబడితే మాపై అక్రమ కేసులు
- ఆందోళనకు దిగిన బీసీ మహిళపై విచారణ పేరుతో వేధింపులా?
- తీవ్రంగా మండిపడ్డ మార్గాని భరత్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 25:** వైఎస్ జగన్ కు మంచి పేరు వస్తుందన్న అక్కసుతోనే విశాఖలో గూగుల్ డేటాసెంటర్ ఏర్పాటులో చంద్రబాబు, లోకేష్ లు ఆదానీ పేరు చెప్పకుండా చివరి వరకు ప్రచారం చేసుకోవడంపై మాజీ ఎంపీ మార్గాని భరత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక వీఎల్ పురం వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... హైదరాబాద్ ఐటీ రంగానికి చంద్రబాబు చేసిందేమీ లేదని, ఒక బిల్డింగ్ కట్టి అంతా తానే చేశానని చెప్పుకోవడం బాబుకి అలవాటుగా మారిందని మండిపడ్డారు. మరో వైపు రాష్ట్రంలో మహిళలు, చిన్నారులకు కూటమి ప్రభుత్వంలో రక్షణ లేకుండా పోయిందని, రాజమండ్రి, తుని ఘటనలే ఇందుకు నిదర్శనమని తేల్చి చెప్పారు. రాష్ట్రంలో ఏరులై పారుతున్న మద్యమే ఈ అఘాయిత్యాలకు కారణమని, ఇంత జరుగుతున్న ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తోందని ఆక్షేపించారు. కర్నూలు బస్ ప్రమాదంలో చనిపోయిన వారికి పార్టీ తరపున సంతాపం ప్రకటించిన భరత్... ప్రభుత్వం నిర్లక్ష్యం తోనే నిండు ప్రాణాలు గాల్లో కలిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. “చంద్రబాబు నాయుడు తానే హైదరాబాద్ కు మైక్రోసాఫ్ట్, విశాఖపట్నానికి గూగుల్ తీసుకొచ్చానని చెప్పుకుంటున్నాడు. ఆ తర్వాతే సత్య నాదేళ్ల మైక్రోసాఫ్ట్ లో చేరాడు అని పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. చంద్రబాబు ఎన్టీఆర్ కి వెన్నుపోటు పొడిచి 1995లో ముఖ్యమంత్రి అయితే... వికీ సమాచారం ప్రకారం సత్య నాదేళ్ల మైక్రోసాఫ్ట్ లో 1992లో చేరారు. సుందర్ పిచాయ్ గూగుల్ డేటా సెంచర్ గురించి మాట్లాడుతూ ప్రధానితో మాట్లాడానని చెబితే... అది కూడా చంద్రబాబు తన ఖాతాలో వేసుకుని ప్రచారం చేసుకుంటున్నారు.

వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలోనే ఆదానీ కంపెనీ విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుకు పునాదులు వేశారు. సబ్‌సీ కేబుల్ ఏర్పాటుకు సింగపూర్ ప్రభుత్వంతో ఆరోజే చర్చించడం జరిగింది. ప్రజలు వాస్తవాలు గమనించాలి. ఆదానీ, ఎయిర్ టెల్, గూగుల్ సంయుక్తంగా డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్టు సుందర్ పిచాయ్ చెప్పారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటులో ఆదానీ భాగస్వామ్యం గురించి చెబితే... వైఎస్ జగన్ కు క్రెడిట్ వస్తుందన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు ఆదానీ పేరు కూడా ప్రస్తావించడం లేదు. ఐటీకి నేనే ఆద్యుడుని, హైదరాబాద్ లో ఐటీ నేనే తెచ్చానని చెప్పుకోవడం చంద్రబాబుకి అలవాటు.. కానీ ఐటీ హబ్ ఆఫ్ ఇండియా అని బెంగుళూరుని చెబుతారు. హైదరాబాద్ కి చంద్రబాబు చేసిందేమీ లేదు.




అవుటర్ రింగ్ రోడ్డు, పీవీ నరసింహారావు ఎక్స్ ప్రెస్ వే, శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు కూడా వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో నిర్మిస్తే.. చంద్రబాబు చేసిందేమిటి? ప్రజలు మీ మాటలు విని, నవ్వుకుంటున్నారన్న జ్ఞానం కూడా లేకుండా పోయింది. హైదరాబాద్ సాఫ్ట్ వేర్ డెవలప్ మెంట్ కి చంద్రబాబు చేసింది ఏమీ లేదు, ఒక బిల్డింగ్ మాత్రం కట్టి అంతా నేనే చేశానని చెప్పుకోవడం అలవాటుగా మారింది. ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిండు ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. కర్నూలు వద్ద ప్రమాదంలో దహనమైన ప్రైవేట్ ట్రావెల్ బస్సుకు ఏడాదిన్నరగా ఫిట్ నెస్ సర్టిఫికేట్ లేదు. ఫిట్ నెస్ సర్టిఫికేట్ లేకుండా తిరుగుతుంటే అధికారులు, ప్రభుత్వం నిద్రపోతున్నారా? అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేస్తే రాష్ట్రంలో ఇలాంటి వాహనాలు లక్షల్లో బయటపడతాయి. ఈ నిర్లక్ష్యానికి కారణం ఎవరు? ప్రభుత్వానిది కాదా? వీరిపై సుమోటోగా సుప్రీంకోర్టు, హై కోర్టుల్లో కేసులు వేయాలి. 19 మంది ప్రాణాలను అన్యాయంగా హరించారు. ప్రమాదానికి గురైన బస్సుకు ఇన్సూరెన్స్ లేదు, బస్సుపై 16 ఇ- చలాన్లు ఉన్నాయి. ఇంతటి నిర్లక్ష్యంతో ఉన్న ప్రభుత్వానికి కొనసాగే నైతిక అర్హత లేదు.

**రాష్ట్రంలో రక్షణ కరువైన చిన్నారులు, మహిళలు..**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలు, చిన్నారులకు రక్షణ లేదు. వీరిపై దాడులు, మానభంగాలు జరుగుతున్నా... ప్రభుత్వ చర్యలు శూన్యం. రాజమండ్రి హాస్టల్ లో పదోతరగతి చదువుతున్న బాలికను దీపావళి రోజున హాస్టల్ నుంచి తీసుకుని వెళ్లిన ఇద్దరు యువకులు లైంగికంగా లోబర్చుకుంటే... పోలీసులు కంటితుడుపు చర్యలతో సరిపెట్టారు. ఇంత దారుణం జరుగుతున్నా

స్థానిక ఎమ్మెల్యే, మంత్రులు, ప్రభుత్వం నిందితులను కఠినంగా శిక్షించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. వెలుగులోకి రాని దుర్ఘటనలు చాలా జరుగుతున్నాయి. ఈ ఘటనపై బీసీ హాస్టల్ ముందు ధర్నా చేస్తే.. మా పై తిరిగి కేసులు నమోదు చేస్తున్నారు. ఘటనపై ఆగ్రహంతో ఉన్న మహిళలు హాస్టల్ ఎదురుగా స్థానిక ఎమ్మెల్యే వాసు బ్యానర్ చూసి ఆగ్రహంతో అనూయాదవ్ అనే మహిళ పేడ జల్లితే.. 10 మంది పోలీసులు ఆమె ఇంటికి వెళ్లి అరెస్టు చేశారు. దాదాపు 3 గంటల పాటు ఆమెను నిర్భంధించారు. హాస్టల్ లో బాలికకు రక్షణ కల్పించలేని పోలీసులు, ప్రభుత్వం తీరుపై ఆవేదనతో నిరసన తెలియజేస్తే అరెస్టు చేస్తారా ? 41 ఏ నోటీసులు ఇచ్చిన తర్వాత మరలా విచారణ పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారు. ఇది కేవలం కక్ష సాధింపు కాదా? ప్రశ్నిస్తే మా పై కూడా కేసులు నమోదు చేస్తున్నారు. ఈ అకృత్యాలకు రాష్ట్రంలో ఏరులై పారుతున్న మద్యమే కారణం. 24 గంటలూ మద్యం దుకాణాలు తెరిచే ఉంటున్నాయి. ఇది చాలదన్నట్టు అధికార పార్టీ నేతలే ఏకంగా కల్తీ మద్యం తయారీ కుటీర పరిశ్రమలా చేపడుతూ.. ప్రజల ప్రాణాలను హరిస్తున్నారు. రాజమండ్రిలో లిక్కర్ సిండికేట్ సంభాషణలో లీకేజీలతో అసలు విషయం తేట తెల్లమవుతుంది.

రాష్ట్రంలో విచ్చవిడిగా ఉన్న పేకాట క్లబ్బులపై డిప్యూటీ సీఎం వపన్ కళ్యాణ్ విచారణకు ఆదేశిస్తే... గౌరవప్రదమైన డిప్యూటీ స్పీకర్ గోదావరి జిల్లాల్లో పేకాట సహజం అని మాట్లాడ్డం విడ్డూరం.

రాజమండ్రిలో కూడా విచ్చలవిడిగా పేకాట క్లబ్బులు ఇసుక, మద్యం , భూసెటిల్మెంట్, స్పా సెంటర్లు అన్నీ ఈవీఎం ఎమ్మెల్యే అండదండలతో నడుస్తున్నాయి. రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సభ్యత, సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారు. ఇలాంటి వాళ్ళు ఎమ్మెల్యేలు కావటం వల్లే అరాచకాలు జరుగుతున్నాయి. ఆదిరెడ్డి కుటుంబానికి రాజకీయ బిక్ష పెట్టిందే వైఎస్ జగన్మోహన్ రెడ్డి. వైఎస్ఆర్ సీపీలో ఎమ్మెల్సీ పదవి పొంది టిడిపి అధికారంలోకి రాగానే అందులోకి దూకిన మీరు నీతులు చెప్పడం విడ్డూరం. వైఎస్ జగన్ భిక్షతో మీ తండ్రి ఎమ్మెల్సీ అయ్యారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తే మా పై కేసులు పెడుతున్నారు.

పోలీసులు తెలుగుదేశం పార్టీ తొత్తులుగా పనిచేయవద్దు. వంద కేసులు పెట్టినా ఇదే స్థాయిలో పోరాటం చేస్తాం. కుమ్మక్కు రాజకీయాలు స్థానిక ఎమ్మెల్యేకు అలవాటుగా మారిందన్నారు. అన్నీ త్వరలోనే భయటపెడతామన్నారు.

అనంతరం కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ... ఈ నెల 28న చేపట్టనున్న ఆందోళన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను పార్టీ నేతలతో కలిసి భరత్ విడుదల చేశారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాజమండ్రిలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్టు స్పష్టం చేశారు.




## బాలిక అదృశ్యం కేసు చేదించిన పోలీసులు

**తణుకు (మనసులో మాట)అక్టోబర్ 25..** బాలిక అదృశ్యం కేసును గంటల వ్యవధిలోనే ఛేదించినతణుకు టౌన్ సి ఐకె.కొండయ్య బాలిక ఆచూకీ కనుగొనుటకు సిబ్బందిని ఎస్సై కే. శ్రీనివాస్ నేతృత్వంలో పలు బృందాలుగా ఏర్పాటు చేసి, బాలిక తప్పిపోయిన ప్రదేశంలోని పలు సి సి కెమెరాలు పరిశీలించి, పెరవలి వైపుగా వెళుతున్న ఒక ఆటో ఎక్కినట్టుగా గుర్తించి, పై ఆటో పాలకొల్లు వెళుతున్నట్లుగా గుర్తించి, పాలకొల్లు టౌన్ పోలీసులకు తెలియపరచగా, పాలకొల్లు పట్టణ కానిస్టేబుల్ గుబ్బల మురళి సహాయంతో, బాలికను పట్టుకొని, ఆమెను వారి తల్లిదండ్రులకు అప్పగించడమయినది. తల్లిదండ్రులు తమ



చిన్నపిల్లలను రోడ్లపై బాధ్యతారాహిత్యంగా వదిలిపెట్టడం తప్పు అని తణుకు టౌన్ సీఐ కొండయ్య సూచించడం అయినది.బాలికను త్వరితను పట్టుకోవడానికి దోహదం చేసిన తణుకు టౌన్ ఎస్సై కె.శ్రీనివాస్ ని,క్రైమ్ పార్టీ సిబ్బంది మల్లిపూడి సత్యనారాయణ, కానిస్టేబుళ్ళు టి.రవి, షేక్ అక్బర్ లాల్, డి .వేలగేశ్వరరావులను సిఐ అభినందించారు.



## ఉపాధి కూలీలు కార్డులు ఈ-కెవైసి చేయించుకోవాలి



**కపిలేశ్వరపురం (మనసులో మాట) అక్టోబర్ 25..** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం పరిదిలో గ్రామ పంచాయతీ ల వద్ద మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో 2026 ౨2027 ఆర్థిక సంవత్సరం లో చేపట్టవలసిన పనులపై గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం మాచర ,వల్లూరు పంచాయతీల వద్ద ఆయా గ్రామాల సర్పంచ్ లు అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. ఎక్కువగా రైతులకు ఉపయోగపడే పంట బోదెలు, మురుగు నీరు పారె డ్రెయిన్లు లలో పూడిక తీత పనులు చేపట్టుటకు తీర్మానిస్తున్నారు. మాచర, వల్లూరు గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్ లు శివ కృష్ణ, భవాని లు గ్రామ సభలు లో ఆర్థిక సంవత్సరం లో గుర్తించిన పనులు చదివి సభలో వినిపించారు. జాబ్ కార్డు కలిగిన ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా ఫీల్డ్ అసిస్టెంట్ యాప్ లో ఈ కె వై సి చేయించికోవాలని టి ఏ రవి కుమార్ ఉపాధి శ్రామికులకు విజ్ఞప్తి చేశారు.అలాగే పని ప్రదేశంలోనే ఫోటో తీయించి కోవాలని కోరారు.వల్లూరు గ్రామంలో టీడీపీ నాయకుడు వల్లూరి వీర బాబు, సర్పంచ్ దాసి మీనా కుమారి, సుబ్బరాజు,మాచర గ్రామంలో వైస్ ప్రెసిడెంట్ అడపా వేణు బాబ్జీ, రాష్ట్ర శట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గుడాల జయ బాబు,కార్యదర్శి లు చిన్న బాబు, సత్తి బాబు,టి ఏ రవి కుమార్, అధిక సంఖ్యలో ఉపాధి శ్రామికులు, మేట్లు, రైతులు పాల్గొన్నారు.

## వల్మీక వెంకటేశ్వరుని దర్శించిన ఎమ్మెల్యే సతీమణి బత్తుల

### శంక రవి దంపతులచే వేలాది మందికి అన్నదానం





**గోకవరం (మనసులో మాట), అక్టోబరు 25 :** గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డి వల్మీక వెంకటేశ్వరస్వామివారి ఆలయానికి శనివారం భక్తజనం పోటెత్తారు. ఈ ఆలయాన్ని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సతీమణి వెంకటలక్ష్మి, వారి కుమార్తెలు తోట ప్రత్యూష దేవి, బత్తుల వందనాంబిక, గుర్రాల వెంకటాచలం తదితరులు సందర్శించారు. ఈసందర్భంగా స్వామివారికి పూజలు నిర్వహించి అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈసందర్భంగా బత్తుల వెంకటలక్ష్మి శంక రవి దంపతులు ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ధర్మకర్త పులగం కృష్ణను సత్కరించారు. కార్తీక మాసంలోని తొలి శనివారం నాగుల చవితి కావడంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి, అదేవిధంగా సుదూర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయాన్ని దర్శించి స్వామివారికి పూజలు చేశారు. %శ్రీ%ఆలయాన్ని దర్శించే భక్తులకు, దాతలు శంక రామకృష్ణ సీతా మహాలక్ష్మి దంపతుల కుమారుడు శంక రవిశివప్రసాద్ కాంతి దంపతుల ఆర్థిక సహకారంతో వేలాదిమంది భక్తులకు విశేష అన్నదాన కార్యక్రమం జరిగింది. ఆలయ ధర్మకర్త పులగం కృష్ణ స్వామివారిని దర్శించిన ప్రముఖులకు స్వాగతం పలికారు. ఆలయ పండితుల మంత్రోచ్చరణతో వల్మీక వెంకటేశ్వర స్వామివారి దేవాలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఆలయ ధర్మకర్త పులగం కృష్ణ భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేశారు



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## కోతుల బెడదతో పంటను నరికేసిన రైతులు



**పిఠాపురం (మనసులో మాట) అక్టోబరు 25:** పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం చిన్న జగ్గంపేట గ్రామంలో కోతులు బెడదతో పత్తి పంటను నరికేసిన పలువురు రైతులు. చిన్న జగ్గంపేట గ్రామంలో కోతులు గుంపులు గుంపులుగా తమ పొలాలపై విరుచుకుపడి పంటను ధ్వంసం చేస్తున్నాయని ఎన్ని మార్లు అధికారులు చుట్టూ తిరిగిన ఉపయోగం లేదని అటవీ శాఖ అధికారులు మరియు వ్యవసాయ శాఖ అధికారులు స్పందించకపోవడంతో చేసేదేమీ లేక తమ పొలాల్లో గల పత్తి పంటలను పలువురు రైతులు స్వయంగా నరికి వేస్తున్నారు, తమ గ్రామాలలో గల పొలాలను ధ్వంసం చేయడమే కాకుండా ఇళ్లలో నివసిస్తున్న తమపై కూడా కోతులు దాడిని చేస్తున్నాయని చిన్నపిల్లలు మహిళలు గ్రామంలో సంచరించాలంటే చాలా భయాందోళనకు గురవుతున్నారని పలువురు గ్రామస్తులు తెలుపుతూ.. అధికారులు ఇప్పటికైనా కోతులను తమ గ్రామం నుండి పట్టుకుని దూరంగా అరణ్యంలో విడిచి పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు రైతులు గ్రామస్తులు తెలిపారు..

## రైల్వే శాఖ జెడ్ ఆర్ యు సి సి పునర్నిర్మాణ మెంబర్ గా కాకినాడ పట్టణానికి చెందిన ఎన్‌విఎల్ శేఖర్ నియమకం



**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 25..** రైల్వే బోర్డు జోనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ జెడ్ ఆర్ యు సి సి పునర్నిర్మాణ మెంబర్ గా కాకినాడ పట్టణం, ప్రతాప్ నగర్ కు చెందిన ఎన్.వి.ఎల్ శేఖర్ ను నియమిస్తూ రైల్వ శాఖ ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. రైల్వే బోర్డు జోనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ ( జెడ్ ఆర్ యు సి సి ) పునర్నిర్మాణ మెంబర్ గా ఈయన రెండు సంవత్సరాలు జోనల్ రైల్వే యూజర్స్ కన్సల్టెంట్ కమిటీ మెంబర్ గా ఉంటారని తెలిపింది. ఈయన రైల్వేలకు సంబంధించిన ఎటువంటి లాభదాయక నియామకం కలిగి లేదని, ఉదాహరణకు క్యాటరింగ్ మరియు వెండింగ్ కాంట్రాక్టర్, అవుట్ ఏజెన్సీ కాంట్రాక్టర్/రైల్ ట్రావెలర్స్ సర్వీస్ ఏజెంట్, హ్యాండ్లింగ్ కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ కాంట్రాక్టర్ మరియు రాష్ట్ర/కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి కాదు. ఇతర రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీలో సభ్యుడు కాదని తెలిపింది.

## ర్యాలీ పోస్టర్ ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు



**నిడదవోలు (మనసులో మాట) అక్టోబర్ 25..** వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన జరగబోవు మెడికల్ కాలేజీ ప్రైవేట్ కరణ కు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించనున్నారు. నిడదవోలు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే జై శ్రీనివాస్ నాయుడు కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. నిడదవోలు, కొవ్వూరు వైఎస్ఆర్సిపి పార్టీ పరిశాలికులు గిరజాల బాబు , పట్టణ అధ్యక్షులు కామిశెట్టి సత్తిబాబు, నిడదవోలు పెరవలి ఉండ్రాజవరం మండలాల అధ్యక్షులు అయినీడి పల్లారావు, గండేపల్లి రామకృష్ణ,ఉండ్రాజవరం మండల జడ్పీటీసీ నందిగాం భాస్కర రామయ్య, పట్టణ నాయకులు, పెరవలి మండల ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, నిడదవోలు మాజీ ఏఎంసి చైర్మన్ యలగన పోలయ్య, నిడదవోలు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమాను ఈ కార్యక్రమం పాల్గొన్నారు.



## సెక్యూరిటీ గార్డ్స్ కి 138 జి ఓ ప్రకారం

# జీతాలు మంజూరు చేయాలి

### - కాకినాడ జి జి హెచ్ సెక్యూరిటీ గార్డ్స్ నూతన కమిటీ ఎన్నిక
### - సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాటిపాక మధు



**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 25..** ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ & సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం కాకినాడ 8వ. మహాసభ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం లో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు కె.వి రామయ్య అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ తాటిపాక మధు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బి స్వామి బాబు, కాకినాడ బ్రాంచ్ అధ్యక్షులు కే మోహన్ రావు లు హాజరయ్యారు. ఈ మహా మహాసభ లో వారు మాట్లాడుతూ కార్తికేయ సెక్యూరిటీ గాడ్స్ సర్వీసెస్ కాంట్రాక్టర్ 138 జీవో ప్రకారంగా సెక్యూరిటీ గార్డ్స్ కు జీతాలు మంజూరు చేయాలని, జీవో ప్రకారంగా 16,800 మంజూరు చేయాలని వారన్నారు. మహాసభ అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. యూనియన్ గౌర అధ్యక్షులుగా తోకల ప్రసాద్, అధ్యక్షులు కె.వి.రామయ్య, వైస్ ప్రెసిడెంట్ ఎం.రాజేంద్ర రావు (జాన్ బాబు) ఉపాధ్యక్షులు పితాని రమణమ్మ, కోనాడ శ్రీవల్లి, షేక్ మీరాభి, ప్రధాన కార్యదర్శి నేకూరిఅనిల్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి నాయుడు అప్పారావు, కార్యదర్శిలు కేసనకుర్తి వెంకటేష్,ఆవల లోవ కుమారి, కోశాధికారి దేగల మధు. 23 మందిని సమితిని ఎన్నుకోవడం జరిగింది.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

# ప్రజా ఉద్యమం ఆవిష్కరణ



**గోకవరం (మనసులో మాట), అక్టోబరు 25 :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మెడికల్ కాలేజీలును కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రవేటికరణను వ్యతిరేకిస్తూ మండల కేంద్రమైన గోకవరం వైసీపీ నాయకులు దాసరి చినబాబు ఇంటివద్ద గోకవరం మండల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాటి రాంబాబు ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం కార్యక్రమానికి మండల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రజా ఉద్యమం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వైస్సార్ సీపీ నాయకులు మాట్లాడుతూ మెడికల్ కాలేజీలును ప్రవేటికరణ చేసి పేదలకు విద్య, వైద్యం దూరం చెయ్యాలని చూస్తున్నారని అన్నారు. ఫిజులు చెల్లించలేని పేద విద్యార్థులు వారి ప్రతిభ ఆధారంగా నైపుణ్యం తో వైద్య విద్యను అభ్యశించడానికి ఎంతో ఇష్టంగా ఉన్నారన్నారు. ప్రభుత్వం చేసే ఈ ప్రవేటికరణ వలన పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కేవలం చంద్రబాబు నాయుడు బినామిలుకు ఈ మెడికల్ కాలేజీలు అప్పచెప్పి వారి ద్వారా వైద్య, విద్యను వ్యాపారం గా మలుచుకోవాలని దూరద్రుష్టితో ముందుకు వెళుతున్నారని తెలిపారు. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ముందుకు రావాలని ఈ ప్రవేటికరణను ఆపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్సార్ సీపీ రైతు విభాగం జాయింట్ సెక్రటరీ దాసరి చినబాబు, రాష్ట్ర వైస్సార్ సీపీ ఎస్సి సెల్ ఆధికార ప్రతినిధి గుల్లా ఏడుకొండలు, రాష్ట్ర వైస్సార్ సీపీ ఎస్సి సెల్ సెక్రటరీ తోలేటి రాంప్రసాద్, జిల్లా ఎస్సార్సీ సీపీ టి.యు.ఎ.ని.ఉపాధ్యక్షుడు నరాలశెట్టి నరసయ్య, జిల్లా వైస్సార్ సీపీ సెక్రటరీ మడికి మైనరబాబు, జిల్లా వైస్సార్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెక్రటరీ అంబటి అబ్రహం, గోకవరం మండల ఎస్సి సెల్ అధ్యక్షులు బిజ్జి రాజు, గోకవరం టౌన్ అధ్యక్షు బాడితబోయిన చినబాబు, టౌన్ ఎస్సి సెల్ అధ్యక్షుడు మచ్చ మురళి, గోకవరం మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు అరుణ్ కుమార్, నందూరి బిజ్జి, గునీపే ఏడుకొండలు, బొద్దపాటి వీర చంద్రం, రాయి జోగరావు, దివానం, అరసాల మోహన్ రావు, కె అర్జునరావు, బిజ్జి చినఅబ్బులు, టి నాగేంద్రడు, దాసరి నాగవిష్ణు, తుమ్మల రామారావు పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ జన్మదిన వేడుకలు

### పట్టణములో పలుచోట్ల సేవా కార్యక్రమాలు







**తణుకు (మనసులో మాట) అక్టోబర్ 25** తనకు పట్టణంలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు నందు తణుకు నియోజకవర్గ శాసనసభ్యులు అరిమిల్లి రాధాకృష్ణ పుట్టినరోజు సందర్భంగా కూటమి నాయకులు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు పేషెంట్లకు కలిసి మాట్లాడి పండ్లను పంపిణీ చేశారు. ఇంకా పట్టణంలో పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తణుకు నియోజకవర్గ పట్టణ మండలాల కూటమినాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు



**ఐ పోలవరం మండలం, ( మనసులో మాట) అక్టోబర్25.** మురమళ్ల: కార్తీక మాసం శుక్ల పక్షంలో చవితి నాడు హిందువులు నాగుల చవితి వేడుకలు జరుపుకొంటారు. శనివారం నాగుల చవితి సందర్భంగా మురమళ్ల శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి ఆలయ ఆవరణలో వేంచేసి ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ పేటేటి శ్యామల కుమార్ భక్తుల సౌకర్యార్థం నాగ ప్రతిమను ఏర్పాటు చేశారు. తెల్లవారుజాము నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి నాగ ప్రతిమకు పూజలు నిర్వహించుకున్నారు. నేత్ర బాధ, కర్ణ బాధ, కాల సర్ప దోష నివారణార్థం పాలు పోసి చలిమిడి, వడపప్పు పానకం నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వీరేశ్వర స్వామి ని దర్శించుకున్నారు.

## ముమ్మిడివరంలో ఘనంగా నాగుల చవితి



**ముమ్మిడివరం (మనసులో మాట) అక్టోబరు 25 :** నాగుల చవితి పర్వదినం పండుగ ను పురస్కరించు కుని ముమ్మిడివరం మండలం లోని గ్రామాల్లో శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ముమ్మిడివరం లో వేంచేసి ఉన్న శ్రీ వల్లీ దేవసేనా సమేత సుబ్రమణ్య ఆలయం,అలాగే ఠాణేలంక కొత్తలంక, పళ్ళవారిపాలెం, అయినాపురం, అనాతవరం, లంకా అఫ్ ఠాణేలంక తదితర గ్రామాల్లో కుటుంబ సభ్యులతో పెద్ద ఎత్తున భక్తులు వ్యవసాయ క్షేత్రాల్లోనూ, పుట్టలలో పాలు, గుడ్లను,చనివిడి,చిమిలి,సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.చిన్నారులు దీపావళి బాణసంచా సామాగ్రి పుట్టల వద్ద వెలిగించారు.హిందువులు అనాదిగా ఆచరిస్తున్న అత్యంత ప్రాముఖ్యత గల పండుగ నాగుల చవితి, కార్తీకమాసంలో చవితి తిథి రోజున ఈ నాగుల చవితిని జరుపుకుంటారు, భక్తిశ్రద్ధలతో తమ ప్రాంతాలలో గల పుట్టల వద్దకు చేరుకుని గుడ్లు మరియు పాలను నైవేద్యంగా సమర్పించడం ఈ పండుగ లో అనాదిగా ఆచరిస్తున్న సాంప్రదాయం, నాగుల చవితి పండుగకు పురాణాలలో ప్రకృతి ఆరాధనలో లోతైన మూలాలు ఉన్నాయి, ప్రతినిత్యం మానవ మనుగడకు ఆసరాగా నిలుస్తున్న ప్రకృతిని మట్టిని పూజించడం మరియు నాగదేవతలను పాములును పూజించడం ద్వారా సర్ప దోషాల నివారణ,సంతాన దోషాలు తొలగుతాయని హిందువుల ప్రగాఢ విశ్వాసం.



## 27న సీఎం పర్యటన

### ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

**పల్నాడు,( మనసులో మాట), అక్టోబర్ 25:** ఈ నెల 27వ తేదీన సీఎం పర్యటన నేపథ్యం లో వెల్దుర్తి గ్రామం నందు ముందస్తు ఏర్పాట్లును పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పల్నాడు జిల్లాలోని వెల్దుర్తి గ్రామము నందు మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి.బ్రహ్మానంద రెడ్డి కుమారుని రిసెప్షన్ కార్యక్రమానికి విచ్చేయుచున్న సందర్భంగా పల్నాడు జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు హెలిపాడ్ గ్రౌండ్ ను, రిసెప్షన్ జరుగు ప్రాంతాలను,పార్కింగ్ ప్రాంతాలను విజిట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో క్రైమ్ అడిషనల్ ఎస్పీ లక్ష్మీపతి, గురజాల ఇన్చార్జి డిఎస్పి ఎం. వెంకటరమణ, ఎస్ బి - 1 సీఐ బి.సురేష్ బాబు,మాచర్ల రూరల్ సిఐ నఫీజ్ భాష, వెల్దుర్తి ఎస్ఐ సమంధర్ వలి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కమీషన్ పెంచకపోతే

# షాపులు మూసేస్తాం

### కోనసీమ మద్యం వ్యాపారుల హెచ్చరిక



**అమలాపురం (మనసులో మాట) అక్టోబర్ 25:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లో మద్య వ్యాపారులు తమకు షాపులు నిర్వహణలో ప్రభుత్వం ఇస్తానన్న కమిషన్ ఇవ్వకపోతే 15 రోజుల్లో మద్యం షాపులను మూసివేసిస్తా మని కోనసీమ వైన్ షాపుల అసోసియేషన్ హెచ్చరించింది. తాము పడుతున్న కష్టానికి ఫలితం లేదని, 20శాతం కమిషన్ ఇస్తామని చెప్పి ప్రభుత్వం నిలువునా మోసం చేసిందని దీంతో వ్యాపారులందరూ నష్టాల బాట పెట్టామన్నారు. మమ్ములను ప్రభుత్వం ఆదుకోకపోతే 15 రోజుల్లో షాపులు మూసేస్తామంటూ హెచ్చరించారు. అమలాపురం మిడ్ టౌన్ లో శనివారం జరిగిన సమావేశంలో సుమారు 150 మంది వ్యాపారులు హాజరయ్యారు. 2024-2026 మద్యం పాటదారులైన మాకు ప్రభుత్వం గెజిట్లో ఇచ్చిన ప్రకారం 20శాతం కమిషన్ ఇవ్వాల్సిందిగా ఇప్పటికే పలుమార్లు కోరామన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న 13.5శాతం కమిషన్ మాకు సరిపోవడం లేదని అలాగే గజిట్లో లేని పర్మిట్ రూముల కోసం వసూలు చేస్తున్న రూ.7.5 లక్షలు వాయిదాల పద్ధతిలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 15 రోజుల లోపు మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా ఉన్న మద్యం షాపులను మూసివేయడానికి సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు. కోనసీమ లిక్కర్ అండ్ వైన్ డీలర్ అసోసియేషన్ తరపున ఉన్నతాధికారుల వినతి అందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తాడి నరసింహారావు, లింగోలు పెద్ద అబ్బులు, మామిడి గురవయ్య నాయుడు, నల్లమిల్లి సుబ్బారెడ్డి, పర్వతనేని బాలయ్య చౌదరి, అప్పారి శ్రీ రామూర్తి, అబ్బిరెడ్డి శ్రీకాంత్, సంసాని గంగాధర్, ఇదల సత్తిబాబు, తాటిపాక అబ్బు, మిద్దె ఆదినారాయణ, వెంకన్న బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణలు



**పిఠాపురం, (మనసులో మాట) అక్టోబరు 25:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రైవేటు మెడికల్ కాలేజీల జీవోను వ్యతిరేకిస్తూ అక్టోబర్ 28న నిర్వహించే వైయస్ఆర్సీపీ ప్రజా ఉద్యమం పోస్టర్ ను పిఠాపురం మండలం వెల్దుర్తి గ్రామంలో పిఠాపురం మండల వైకాపా నాయకులు ఆవిష్కరించారు, ఈ సందర్భంగా పిఠాపురం మండలం వైకాపా అధ్యక్షుడు అడపా రఘు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎవరికి ఉపయోగం లేని అమరావతి నిర్మాణానికి వేలకోట్లు వెచ్చిస్తుందని ప్రజల కు ఆరోగ్యాన్నిచ్చే ప్రభుత్వ వైద్య కళాశాలలను పక్కన పెట్టడం చాలా దారుణం అన్నారు, వైయస్సార్సీపీ ఇప్పటికే కోటి సంతకాలు సేకరించి ఈ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రైవేటు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను తీవ్రంగా వ్యతిరేకించిందని 28వ తేదీన పెద్ద ఎత్తులో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలియజేయునట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అడపా రఘు, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి ఉలవల భూషణం, ఎంపీటీసీ ముద్దా నాని బాబు, పిఠాపురం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పెదపాటి రమేష్ కుమార్, మహిళా అధ్యక్షురాలు రాసంశెట్టి భవాని, సర్పంచ్ లు బండి సుబ్బులు పెద్దింటి మాసేన్ రెడ్డి, సునీల్ దత్ తదితరులు పాల్గొన్నారు..

**పిఠాపురం పట్టణంలో ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ..**

పిఠాపురం పట్టణంలో స్థానిక మున్సిపల్ ఆఫీసు వద్ద గల దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద పిఠాపురం పట్టణ వైసీపీ కమిటీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి ప్రజా ఉద్యమం పోస్టర్ ను శనివారం ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు గండేపల్లి బాబీ, కౌన్సిలర్లు బోను దేవా బత్తిన రాజశేఖర్ వజ్రపు వీరేష్ పెదపాటి రాజేష్ కుమార్ లలితా దేవి నాయకులు రావుల మాధవరావు, పశువుల రావు బత్తుల సాయిరాం తదితరులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి



**ఐ పోలవరం మండలం (మనసులో మాట) అక్టోబర్ 25..** ఐ పోలవరం మండలం మురుమళ్ళ పితాని వారి పాలెం గ్రామంలో సమరసత సేవా ఫౌండేషన్ కార్యకర్తలు మరియు గ్రామస్తులు విద్యార్థులు నాగుల చవితి సందర్భంగా పుట్ట దగ్గరికి వెళ్లి పుట్టలో పాలు సనిమిడి వడపప్పు గుడ్లు పోసి నాగదేవత ఆశీస్సులు ఉండాలని పూజలు నిర్వహించి మొక్కుకున్నారు పుట్ట మట్టి చెవికి ధరించడం వలన చెవికి సంబంధించిన వ్యాధులు పోతాయని పెద్దలు తెలియజేస్తూ ఉంటారని ధర్మ ప్రచారక్ కనకారావు తెలియజేశారు పిల్లలు పుట్ట వద్ద టపాసులు కాల్చి ఆనందించారు వాసంశెట్టి ఫణి కుమారి కొప్పిశెట్టి రమేష్ కొప్పిశెట్టి అరుణ, నాగరాజు పితాని శ్రీనివాసరావు బొంతు సౌమ్యశ్రీ ఇల్ల పద్మ కముజు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
ఆదివారం 26 అక్టోబర్ 2025


# ఫిబ్రవరి 18 నుంచి ఇంటర్ పరీక్షలు

- ఇంటర్ విద్యావిధానంలో మార్పులు
- వచ్చే ఏడాది నుంచే అమల్లోకి కొత్త సిలబస్



**హైదరాబాద్, అక్టోబర్ 25 (మనసులో మాట):**

తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షల షెడ్యూల్ విడుదలయ్యింది. 2026 ఫిబ్రవరి 25 వ తేదీ నుంచి మార్చి 18 వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తామని ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య శనివారం ప్రకటించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలను ఆయన మీడియాకు తెలిపారు. ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్‌లో కూడా ల్యాబ్స్, ప్రాక్టికల్స్ ఎగ్జామ్స్ ఉంటాయని, ఇంగ్లీష్‌లో ఉన్నట్లుగానే మిగతా భాషల్లోనూ ప్రాక్టికల్స్ నిర్వహిస్తామని వెల్లడించారు. 12 ఏళ్ల తర్వాత ఇంటర్ సిలబస్‌లో మార్పులు జరగబోతున్నట్లు తెలిపారు. మ్యాథ్స్, ఫిజిక్స్ , కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ సిలబస్ మారబోతున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ విద్యా విధానంలో మార్పులతో పాటు పరీక్షల తేదీలను ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య విడుదల చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో కూడా ల్యాబ్స్ , ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ఉంటాయి.. అలాగే, ఇంటర్ సిలబస్ లోనూ మార్పులు చేసినట్లు ప్రకటించారు. 12 సంవత్సరాల తర్వాత మ్యాథ్స్, ఫిజిక్స్ కెమిస్ట్రీ, బొటనీ, జువాలాజీలో సిలబస్ లో మార్పులు జరిగాయని ప్రకటించారు. హ్యూమానిటీస్ సబ్జెక్టుల్లో యాక్టివిటీ బేస్డ్ సిలబస్ ఏప్రిల్ మొదటి వారంలో బుక్స్ అందుబాటులోకి వస్తాయని ఇంటర్ బోర్డు సెక్రటరీ వెల్లడించారు. అలాగే, కొత్త కోర్స్ కోర్స్ ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య చెప్పుకొచ్చారు. ఇంగ్లీష్ లో ఉన్నట్టు గానే మిగతా లాంగ్వేజెస్ లోనూ ప్రాక్టికల్స్ ఉంటాయి. ఇకపై 80 మార్కులు ఎక్స్‌టర్నల్, 20 మార్కులు ఇంటర్నల్ మార్కులుగా ఉంటాయన్నారు. ల్యాబ్ ప్రాక్టికల్స్ ప్రతి సంవత్సరం 15 మార్కుల చొప్పున నిర్వహించనున్నారు. అంతేకాకుండా, ఫిబ్రవరి 25వ తేదీ నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నట్లు ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య తెలిపారు.



## క్రీడలతో ఒత్తిడి నుంచి ఉపశమనం

- అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి
- ఎయిర్ రైఫిల్ షూటింగ్ పోటీలు ప్రారంభం

**కరీంనగర్, అక్టోబర్ 25 (మనసులో మాట):**

క్రీడల ద్వారా విద్యార్థులకు ఎన్నో లాభాలు చేకూరడమే కాకుండా ఒత్తిడి నుండి ఉపశమనం పొందుతారని, తద్వారా విజయ అవకాశాలను మెరుగుపరచుకోవడానికి చేయూత అందుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అల్ఫోర్స్ డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక భగత్ నగర్ లోని స్వదేశ్ షూటింగ్ స్పోర్ట్స్ అకాడమీలో కరీంనగర్ జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి వేణుగోపాల్ , అకాడమీ ప్రతినిధులతో కలిసి ఏర్పాటు చేసినటువంటి ఉమ్మడి కరీంనగర్ అండర్ 19 బాల బాలికల ఎయిర్ రైఫిల్ షూటింగ్ ఎంపిక పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు విద్యారంగంతో పాటు క్రీడారంగంలో నైపుణ్యం పొందే విధంగా ప్రోత్సాహం అందించాలని మరియు క్రీడారంగంలో నైపుణ్యం పొందడానికి కావలసినటువంటి వనరులను సమకూర్చి వాటిలో నిష్ణాతులుగా చేయాలని సూచించారు. తల్లిదండ్రులు సైతం వారి పిల్లలకు ఇష్టమైనటువంటి క్రీడా రంగాలలో శిక్షణ ఇప్పించి వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటువంటి పోటీలకు ప్రాతినిధ్యం వహించే విధంగా ప్రోత్సాహం అందించాలని కోరారు. కరీంనగర్ జిల్లా క్రీడారంగంలో రాణిస్తున్నదని, రాణించడం చాలా శుభ పరిణామం అని తెలుపుతూ క్రీడా రంగాన్ని అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూతనిస్తున్నదని ప్రతి ఒక్కరు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వదేశ్ షూటింగ్ స్పోర్ట్స్ అకాడమీ డైరెక్టర్ అరుణ్ తేజ, పిఇటిలు పిడిలు, క్రీడాకారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమం కోసం రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం కృషి

### కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో

# మహిళల ఆర్థిక భద్రతకు తోడ్పాటు

- మంత్రి దామోదర రాజనర్సింహ

**సంగారెడ్డి, అక్టోబర్ 25 (మనసులో మాట):**

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి తోడ్పాటు అందిస్తాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని పీఎస్ఆర్ గార్డెన్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో సంగారెడ్డి నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన 341 మంది అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక భద్రత కోసం చేపట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు మహిళల జీవితాల్లో వెలుగు నింపుతున్నాయన్నారు. ఈ పథకాల ద్వారా పేద కుటుంబాల కుమార్తెల వివాహాలకు ఆర్థిక సహాయం అందిస్తూ ప్రభుత్వం సామాజిక న్యాయం, సమానత్వం స్థాపించేందుకు కృషి చేస్తోంది అని తెలిపారు. ప్రతి లబ్ధిదారుని దగ్గరికి ప్రభుత్వ పథకాల ఫలితం చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి ఈ సందర్భంగా సంగారెడ్డి నియోజక వర్గం లోని కంది మండలం లో - 41 మంది , కొండాపూర్ మండలం - 83, సదాశివా పేట - 46, సంగారెడ్డి మండలం లోని - 171 మంది , మొత్తం 341 మంది లబ్దిదారులకు



3కోట్ల 41 లక్షల 39 వేల 556 రూపాయల కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను టీజీఐఐసీ చైర్ పర్సన్ శ్రీమతి నిర్మలా జగ్గారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ లతో కలసి పంపిణి చేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్, సంగారెడ్డి ఆర్డీవో రాజేందర్ పాల్గొన్నారు.

# ఔటర్ వద్ద బోల్తా పడ్డ ట్రావెల్స్ బస్సు



**హైదరాబాద్, అక్టోబరు 25 (మనసులో మాట):**

హైదరాబాద్‌లో మరో ప్రైవేట్ బస్సు బోల్తా పడింది. పెద్ద అంబర్‌పేట్ ఔటర్ రింగ్ రోడ్డు దగ్గర ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పడగా, ప్రమాద సమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తుంది. మియాపూర్ నుంచి గుంటూరు వెళ్తుండగా నియో గో ట్రావెల్స్ బస్సు ఔటర్ రింగ్ రోడ్డుపై నుంచి సర్వీస్ రోడ్డుపై నుంచి కిందకు దిగుతుండగా బోల్తా పడింది. అయితే, పఠాన్‌చెరువు దగ్గర ఔటర్ రింగ్ రోడ్డు ఎక్కి, పెద్ద అంబర్‌పేట్ వద్ద కిందికి దిగుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఇక, ఈ ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, స్థానికులు, ఔటర్ రింగ్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదంలో గాయపడిన ప్రయాణికులను సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు.

## కర్నూలు బస్సు ప్రమాదంతో అప్రమత్తం

- ఆర్‌టిఎ అధికారుల విస్తృత దాడులు
- ప్రైవేట్ ప్రయాణానికి దూరంగా ప్రజలు

**హైదరాబాద్, అక్టోబర్ 25 (మనసులో మాట):**



కర్నూల్ బస్సు ప్రమాదం తరువాత ఆర్టీఏ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టారు. ఫిట్‌నెస్ లేని ప్రైవేటు బస్సులపై కొరడా ఝులిపిస్తున్నారు అధికారులు. నిబంధనలు పాటించని 12 బస్సులపై కేసులు నమోదు చేయడంతో పాటు.. 8 బస్సులను సీజ్ చేశారు. మరోవైపు కర్నూల్ ప్రమాదం తరువాత ప్రైవేటు బస్సుల యాజమాన్యాల్లో కూడా చలనం వచ్చినట్లు తెలుస్తోం. ఫిట్‌నెస్ లేని బస్సులను పెద్ద ఎత్తున నిపివేస్తున్న పరిస్థితి. ముందుగా బుక్ చేసిన టికెట్లను కూడా ప్రైవేటు ట్రావెల్స్ రద్దు చేస్తున్నాయి. వీకెండ్ కావడంతో ప్రైవేటు ట్రావెల్స్‌లో ప్రయాణికులు భారీగా బుకింగ్ చేసుకున్నారు. అయితే ఫిట్‌నెస్ లేని బస్సులు, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బస్సులపై ఆర్టఏ చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో భారీగా బస్సులను యాజమాన్యాలు నిపివేస్తున్నాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలతో పాటు బెంగళూరులో కూడా ఆర్టీఏ అధికారులు భారీగా బస్సులను సీజ్ చేస్తున్నారు. తెలంగాణలో వారం రోజులు పాటు స్పెషల్ డ్రైవ్‌లు కొనసాగనున్నాయి. ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు పెద్ద ఎత్తున బుకింగ్‌లను రద్దు చేయడంతో ఆర్టీసీకి గిరాకీ పెరిగిం.

## జాగ్రత్త! ముఖం చూసి మోసపోవద్దు

### 'ఎక్స్'లో వీసీ సజ్జనార్ హెచ్చరిక

**హైదరాబాద్, అక్టోబర్ 25 (మనసులో మాట):**

తన ఫొటో డీపీగా ఉన్న వాట్సాప్ నంబర్ తో వచ్చే మెసేజులు చూసి మోసపోవద్దని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. ఈ మేరకు శనివారం ఎక్స్ లో పోస్టు చేశారు. 'వాట్సాప్ లో డీపీగా నా ఫోటోను పెట్టుకుని తెలిసిన వాళ్లకు సందేశాలు పంపిస్తున్నట్లు నా దృష్టికి వచ్చింది. ఇవి నకిలీ ఖాతాలు. పూర్తిగా మోసపూరితమైనవి. ఇలాంటి సందేశాలకు స్పందించకండి. ఆ నంబర్లను వెంటనే బ్లాక్ చేసి రిపోర్ట్ చేయండి.' అని సూచించారు. 'సైబర్ నేరగాళ్లకు మీ వ్యక్తిగత వివరాలను అసలే ఇవ్వొద్దు. డబ్బులు అడిగితే పంపించొద్దు. సైబర్ మోసగాళ్లకు మీ జాగ్రత్తే అడ్డుకట్టనే విషయం మరచిపోవద్దు. నకిలీ వాట్సాప్ ఖాతాలు మీ దృష్టికి వస్తే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 కు కాల్ చేసి సమాచారం ఇవ్వండి. అలాగే జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ http://cybercrime.gov.in లో ఫిర్యాదు చేయండి' అని పేర్కొన్నారు.




# ఉద్యమకారులు, అమరులను ఆదుకోవడంలో బీఆర్ఎస్ విఫలం

- వారికి తీరని అన్యాయం జరిగింది
- గత పదేళ్లలో వారికి సరిగా ఉద్యోగాలు ఇవ్వలేదు
- అంతర్గతంగా తాను కొట్లాడినా న్యాయం జరగలేదు
- జాగృతి జనంబాట ప్రారంభంలో కవిత భావోద్వేగం

**హైదరాబాద్, అక్టోబర్ 25 (మనసులో మాట):**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భావోద్వేగానికి లోనయ్యారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ అమరుల స్థూపానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉద్యమకారుల కోసం పోరాడలేక పోయామని, అమరవీరుల కుటుంబాలకు అనుకున్నంత న్యాయం చేయలేకపోయామని భావోద్వేగానికి లోనయ్యారు. ఉద్యమకారులకు న్యాయం జరిగేవరకు పోరాడనందుకు బహిరంగ క్షమాపణ చెప్పారు. కాగా, కవిత శనివారం నుంచి 'జాగృతి జనం బాట' కార్యక్రమం నిర్వహించనున్నారు. వరుసగా 4 నెలలపాటు ప్రజలతో ఉండేలా కార్యక్రమాలు చేపట్టనున్నారు. భవిష్యత్ కార్యాచరణలో భాగంగా ప్రజల నుంచి సలహాలు, సూచనలు తీసుకోనున్నారు. నిజామాబాద్ నుంచి జనంబాట కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ప్రజలు కోరుకుంటే కొత్త పార్టీని పెట్టేందుకు కూడా సిద్ధమని కవిత ఇప్పటికే స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కవిత శనివారం 'జాగృతి జనం బాట' పేరుతో రాష్ట్రవ్యాప్త పర్యటనను ప్రారంభించారు. ఈ యాత్రకు ముందుగా అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి, అనంతరం మీడియాతో మాట్లాడారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో అమరవీరుల కుటుంబాలకు, తెలంగాణ ఉద్యమకారులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేకపోయామని అంగీకరిస్తూ, వారికి మనస్ఫూర్తిగా క్షమాపణలు చెప్పారు. తెలంగాణ రాష్ట్రం కోసం 1,200 మంది ప్రాణ త్యాగం చేశారని, కానీ అధికారంలోకి వచ్చాక వారి కుటుంబాలకు అనుకున్నంత మేర న్యాయం చేయలేకపోయామని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం 500 మంది అమరవీరుల కుటుంబాలకు మాత్రమే ఉద్యోగాలు ఇవ్వగగాం. ఉద్యమకారులకు కొన్నిచోట్ల రాజకీయంగా నామమాత్రపు పదవులు దక్కాయి కానీ, వారికి జరగాల్సినంత న్యాయం జరగలేదు. ఎంపిగా ఉన్నప్పుడు పార్టీ అంతర్గత వేదికలపై ఈ విషయం ప్రస్తావించినా, వారి కోసం గట్టిగా కొట్లాడలేకపోయాను. అందుకే ఇప్పుడు బహిరంగంగా క్షమాపణ చెబుతున్నానని కవిత అన్నారు. అమరవీరుల కుటుంబాలకు రూ. కోటి చొప్పున ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఇవ్వకపోతే రాబోయే ప్రభుత్వంతోనైనా ఇప్పించి తీరుతామని ఆమె హామీ ఇచ్చారు. 'సామాజిక తెలంగాణ' సాధనే లక్ష్యంగా తాను 33 జిల్లాలు, 119 నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నానని? సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు దక్కే వరకు తన పోరాటం కొనసాగుతుందని కవిత స్పష్టం చేశారు. ' తెలంగాణ తల్లి విగ్రహం చేతిలోంచి బతుకమ్మను తీసేశారు. తిరిగి తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మను పెట్టే వరకు పోరాడదాం ' అని పిలుపునిచ్చారు. పాత మనస్పర్థలను పక్కనపెట్టి జాగృతి మాజీ సభ్యులందరూ తిరిగి కలిసి రావాలని, సామాజిక తెలంగాణ కోసం ఐక్యంగా పోరాడాలని కవిత పిలుపునిచ్చారు.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## నార్సింగ్‌లో హిట్ అండ్ రన్ కేసు

కారు ఢీకొనడంతో వ్యక్తి మృతి




**హైదరాబాద్, అక్టోబర్ 25 (మనసులో మాట):**

హైదరాబాద్ నార్సింగి పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. హైదర్ షాకోట్ చౌరస్తా దగ్గర జరిగిన ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి దుర్మరణం చెందాడు. వివరాల్లోకి వెళ్తే, హైదర్ షాకోట్ ప్రాంతానికి చెంన కృష్ణ అనే వ్యక్తిని గుర్తు తెలియని కారు ఢీకొట్టింది. ఈ సందర్భంగా కృష్ణ కారు చక్రాల కింద నలిగి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదం జరిగిన వెంటనే కారు ఆపకుండా డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. ఇక, స్థానికులు ఆ కారును ఆపేందుకు ప్రయత్నించినా, మితిమీరిన వేగంతో డ్రైవర్ తప్పించుకున్నాడు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో తీవ్ర కలకలం రేగింది. ఈ ప్రమాదం గురించి సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు వెంటనే అక్కడకు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేశారు. ప్రస్తుతం పోలీసులు సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలిస్తూ, పారిపోయిన కారును గుర్తించేందుకు విచారణ కొనసాగిస్తున్నారు.

## మూసాపేట గూడ్స్‌షెడ్‌లో అగ్నిప్రమాదం

భారీగా దగ్ధమైన లిక్కర్ నిల్వలు



**హైదరాబాద్, అక్టోబర్ 25 (మనసులో మాట):**

హైదరాబాద్ నగరంలోని మూసాపేట గూడ్స్ షెడ్ రోడ్డులో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుం. ఇండియన్ కంటైనర్స్ కార్పొరేషన్ డిపోలో ఫైర్ యాక్సిడెంట్ జరిగిం. గోదాంలో నిల్వ ఉంచిన రసాయన విభాగంలో మంటలు ఎగిసిపడ్డాయి. కార్పొరేషన్ గోదాంలో ఉన్న లిక్కర్ నిల్వ ప్రాంతంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించిం. ఈ ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి 6 ఫైర్ ఇంజన్లు చేరుకుని,నలువైపుల నుంచి మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బం ప్రయత్నించారు. మంటల్లో పెద్ద ఎత్తున లిక్కర్ దగ్ధమైనట్లు అధికారులు గుర్తించారు. కోట్ల రూపాయల్లో ఆస్తి నష్టం వాటిలినట్టు గుర్తించారు. ఈ అగ్నిప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## అంగన్ వాడీ టీచర్ ఆత్మహత్య

**చందుర్తి, అక్టోబర్ 25 (మనసులో మాట):**



కడుపునొప్పి భరించలేక అంగన్వాడీ టీచర్ మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ విషాదకర ఘటన చందుర్తి మండలంలోని దేవుని తండా గ్రామంలో చోటు చేసుకుంది. సనుగుల గ్రామంకు చెందిన గొట్టే పరిమళ (36) దేవుని తండాలో అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తున్నారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ఆమె భర్త ఆర్టీసీ హయర్ బస్సు డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. పరిమళ గత ఎనిమిది నెలలుగా గర్భసంచిలో గడ్డల సమస్యతో బాధపడుతున్నారు. ఈ సమస్యకు పలు ఆసుపత్రుల్లో చికిత్స తీసుకున్నా, ఎన్ని మందులు వాడినా కడుపునొప్పి తగ్గకపోవడంతో ఆమె తీవ్ర మనోవేదనకు లోనయ్యారు. ఈ క్రమంలోనే శనివారం ఉదయం సుమారు 8:30 గంటల ప్రాంతంలో, ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని చూసి, తన బెడ్ రూమ్‌లోని సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సభ్యులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతురాలి కుటుంబ సభ్యులు చేసిన ఫిర్యాదు మేరకు చందుర్తి ఎస్ఐ రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అనారోగ్యంతోనే పరిమళ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. మృతురాలి ఆకస్మిక మరణంతో కుటుంబంలో తీరని దుఃఖం అలుముకుంది. అంగన్వాడీ టీచర్‌గా గ్రామ ప్రజలకు సుపరిచితురాలైన పరిమళ మృతి పట్ల స్థానికులు, సహచర ఉద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## ఏపీఆర్ఓ, పబ్లిసిటీ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**మహబూబ్ నగర్, అక్టోబర్ 25 (మనసులో మాట):**

మహబూబ్ నగర్ జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ పద్ధతిపై సహాయ పౌర సంబంధాల అధికారి (ఏపీఆర్ఓ), పబ్లిసిటీ అసిస్టెంట్ పోస్టుల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ విజయేందిర బోయి ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే మార్చి 31 వరకు పనిచేసేందుకు ఆసక్తి ఉన్న అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా సహాయ పౌర సంబంధాల అధికారి ఒక పోస్టు, పబ్లిసిటీ అసిస్టెంట్ ఒక పోస్టుఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఏపీఆర్ఓ పోస్ట్ కు దరఖాస్తు చేసే వారికి జర్నలిజం/పబ్లిక్ రిలేషన్స్ లో డిగ్రీ లేదా డిప్లొమాతో పాటు, ఏదైనా సబ్జెక్ట్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ కలిగి ఉండాలని, డిజిటల్ మీడియా, ఏ.ఐ టూల్స్ లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. పబ్లిసిటీ అసిస్టెంట్ (ఫోటోగ్రాఫర్) గా దరఖాస్తు చేసే వారికి ఏదైనా సబ్జెక్టులో బ్యాచిలర్స్ డిగ్రీ కలిగి ఉండాలని, కాలేజీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ నుండి ఫోటోగ్రఫీలో డిప్లొమా లేదా జర్నలిజం, పబ్లిక్ రిలేషన్స్ లో గుర్తించబడిన యూనివర్సిటీ / ఇన్స్టిట్యూషన్ నుండి డిప్లొమా కలిగి ఉన్నవారికి ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఏపీఆర్ఓ పోస్ట్ కు నెలకు రూ. 36,750, పబ్లిసిటీ అసిస్టెంట్ (ఫోటోగ్రాఫర్) పోస్ట్ కు నెలకు రూ. 27,130 రెమ్యూనరేషన్ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. పై పోస్టులలో మార్చి 31, 2026 వరకు పనిచేసేందుకు ఆసక్తి ఉన్న, అర్హత కలిగిన అభ్యర్థులు నవంబర్ 1వ తేది సాయంత్రం 5 గంటలలోగా జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం./ వారి దరఖాస్తులను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. చివరి తేదీ తర్వాత వచ్చిన దరఖాస్తులను స్వీకరించడం జరగదని ఆమె స్పష్టం చేశారు.

# నిబంధనలకు విరుద్ధంగా బిఆర్ఎస్ ప్రచారం

- సొంత పత్రిక,ఛానల్‌లో విచ్చలవిడి ప్రసారాలు
- ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్




**హైదరాబాద్, అక్టోబర్ 25(మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ దగ్గర పడుతున్న కొద్దీ రాజకీయం మరింత రసవత్తరంగా మారుతోంది. నామినేషన్ల పక్రియ ముగియగా.. ఇప్పుడు ప్రచార పర్వం ఊపందు కుంది. నియోజకవర్గ పరిధిలో అధికార బీఆర్ఎస్.. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలు హోరాహోరీగా ప్రచారం చేస్తున్నాయి. అయితే, బీఆర్ఎస్ ప్రచారం పర్వంపై కాంగ్రెస్ ఈసీని ఆశ్రయించింది. బీఆర్ఎస్ పార్టీ నేతలు ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని ఆరోపిస్తూ ఈసీకి ఫిర్యాదు ఇచ్చారు. ఈ విషయంలోనే టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్. వీ. కర్ణన్‌ను కలిశారు. మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నిబంధనలకు విరుద్ధగా బీఆర్ఎస్ పార్టీ తమ స్వంత పత్రిక, మీడియాలో విచ్చలవిడిగా ప్రసారాలు చేస్తోందని ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన సామా రామ్మోహన్ రెడ్డి.. నిబంధనలకు విరుద్ధంగా బిఆర్ఎస్ పార్టీ తమ స్వంత పత్రికల్లో విచ్చల విడిగా ప్రచురిస్తున్న తప్పుడు వార్తలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఎలక్షన్ కమిషన్ నియమావళి ఉల్లంఘన కింద పరిగణిస్తూ ఇవన్నీ కూడా బీఆర్ఎస్ అభ్యర్థి ఖర్చుల కింద పరిగణించాలని ఫిర్యాదు చేశామన్నారు. మరే ఇతర పార్టీలకు సంభందించిన వార్తా కథనాలను బిఆర్ఎస్ పార్టీ అనుబంధ ప్రసార సాధనాల్లో ప్రచురించటం లేదన్నారు. కనీసం మీడియా విలువలను ఏమాత్రం పాటించకుండా నిస్సిగ్గుగా ఆ పత్రికలు వ్యవహరించటాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు సామ. తమ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుని ఉల్లంఘనలకు పాలుపడుతున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పట్ల తగు చర్య తీసుకోవాలని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కోరామన్నారు.

# కాకతీయ హై స్కూల్ లో డ్రగ్స్ అవేర్నెస్ ర్యాలీ

**మంథని, అక్టోబర్ 25 (మనసులో మాట):**

మంథని పట్టణంలోని కాకతీయ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కో కరికులర్ యాక్టివిటీలో భాగంగా డ్రగ్స్ అవేర్నెస్ ర్యాలీని నిర్వహించారు. పాఠశాల నుండి మంథని చౌరస్తా వరకు ఈ ర్యాలీని నిర్వహించడం జరిగింది. మంథని పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ డి సాగర్ ముఖ్యఅతిథిగా హాజరై ఈ ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించారు. చిన్నపిల్లలకు ఇలాంటి ఆలోచన రావడము చాలా అభినందనీయమని అన్నారు. పాఠశాల స్థాయి నుంచే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పిల్లల్లో డ్రగ్స్ వాడడం వల్ల కలిగే దుష్ప్రభావాన్ని అవగాహన కల్పించాలని అన్నారు. ఇది కరోనా మహమ్మారి కంటే ప్రమాదకరమైనదని దీనిని నిర్మూలించకపోతే వ్యక్తిగతంగా మరియు సమాజానికి తీరని నష్టం వ్యక్తిగతంగా మరియు జరుగుతుందని అన్నారు. దీనిని నిర్మూలించడంలో మా వంతు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ మరియు గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల యువత చెడు దారి పడుతుందని అన్నారు. దీనిని దీనిని నిర్మూలించకపోతే సమాజము పూర్తిగా అసాంఘిక కార్యక్రమాలకు నిలయమై చెడిపోయే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, పావని, స్రవంతి పోలీసులు, పోలీసు అధికారులు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## హైదరాబాద్ చేరుకున్న ఎపి సిఎం

**హైదరాబాద్, అక్టోబరు 25 (మనసులో మాట):**

దుబాయ్ పర్యటన ముగించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హైదరాబాద్ చేరుకున్నారు.. పెట్టుబడులే లక్ష్యంగా మూడు రోజుల పాటు దుబాయ్‌లో పర్యటించారు. ఈ పర్యటనలో ప్రముఖ వ్యాపారవేత్తలు, యూఏఈ మంత్రులతో.. 25 కీలక సమావేశాల్లో పాల్గొన్నారు.. గల్ఫ్ దేశాల్లోని ప్రవాసాంధ్రులతోనూ సమావేశమయ్యారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు.. ఉన్న వనరులు.. రాష్ట్ర ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు.. ఇలా అన్ని వివరించారు సీఎం చంద్రబాబు.. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నం వేదికగా జరగనున్న సిఐఐ ఇన్వెస్టర్స్ మీట్‌లో పాల్గొనేందుకు రావాల్సిందిగా అందరినీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆహ్వానించారు.. దుబాయ్‌లో తెలుగు ప్రజలతో నిర్వహించిన డయాస్పోరా సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. కీలక వ్యాఖ్యలు చేవారు.. గల్ఫ్‌లోని యూఏఈ, సౌదీ అరేబియా, కువైట్, ఓమన్, బహ్రెయిన్, ఖతార్ దేశాల నుంచి పెద్ద సంఖ్యలో తెలుగు ప్రజలు ఈ సమావేశానికి హాజరయ్యారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. 30 ఏళ్లుగా దుబాయ్ వస్తున్నా కానీ, ఈ సారి దుబాయ్ లో తెలుగు ప్రజలు చూపిస్తున్న ఉత్సాహం గతంలో ఎప్పుడూ చూడలేదన్నారు.. మొన్న ఎన్నికల్లో కూటమి గెలవాలని, సొంత డబ్బులతో రాష్ట్రానికి వచ్చి ఓట్లు వేసి, కూటమికి ఘన విజయం అందించారు. మీరు మా పైన చూపించిన నమ్మకాన్ని జీవితంలో మర్చిపోలేను అన్నారు చంద్రబాబు.. గల్ఫ్ లో ఉన్న తెలుగు వారు మొత్తం ఇక్కడే ఉన్నట్టు ఉంది.. నాడు మిమ్మల్ని గ్లోబల్ సిటిజెన్స్ గా ఉండాలని కోరుకున్నా.. మీరు గ్లోబల్ లీడర్స్ గా మారుతున్నారు అంటే, సంతోషంగా ఉందన్నారు.. గతంలో హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్.. ఇప్పుడు విశాఖకు గూగుల్.. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ విశాఖలో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వివరించిన విషయం విదితమే..

## చిరు అనుమతి లేకుండా ఫొటోలు పేర్లు వాడరాదు

హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు ఉత్తర్వులు జారీ

పోస్టులు, వీడియోలు క్రియేట్ చేసిన 30మందికి నోటీసులు



**హైదరాబాద్, అక్టోబరు 25 (మనసులో మాట):**

అగ్ర కథానాయకుడు చిరంజీవి అనుమతి లేకుండా ఆయన పేరు, ఫొటో, వాయిస్‌లను వాడకూడదని హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సామాజిక మాధ్యమాల వేదికగా తమ పేరు, ఫొటోలను దుర్వినియోగం చేస్తున్నారంటూ పలువురు అగ్ర నటులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఎఐ మార్ఫింగ్, వాయిస్ సింథసైజ్ ద్వారా ప్రతిష్ట దెబ్బతింటోందని నటీనటుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో చిరంజీవి హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ, చిరంజీవికి అనుకూలంగా తీర్పునిచ్చింది. టీఆర్పీ, లాభాల కోసం చిరంజీవి పేరును దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. ఎట్టి పరిస్థితుల్లో చిరంజీవి పేరును వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగించవద్దని హెచ్చరించింది. మార్ఫింగ్ చేసిన డిజిటల్ వేదికలపై ఆంక్షలు విధించింది. ఇప్పటికే ఇలాంటి పోస్టులు, వీడియోలను క్రియేట్ చేసిన 30 మందికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను అక్టోబర్ 27కి వాయిదా వేసింది. తాజాగా హైదరాబాద్ సీపీ సజ్జనార్ కలిసినప్పుడు ఇదే విషయమై చిరంజీవి ఫిర్యాదు చేశారు. దీనిని సమర్థంగా అమలులోకి తీసుకురావడానికి న్యాయ నిపుణుల సలహాలు కోరారు. ఇటువంటి ఉల్లంఘనలను అరికట్టేందుకు చట్టాలు మరింత కఠినంగా ఉండాల్సిన అవసరంపై ఇరువురు చర్చించారు. న్యాయస్థానంలో తనకు అనుకూలంగా తీర్పు రావడంలో కృషి చేసిన అడ్వకేట్ ఎస్ నాగేశ్‌రెడ్డి, ఆయన బృందానికి చిరు ధన్యవాదాలు తెలుపుతూ ప్రకటన విడుదల చేశారు.

## హైదరాబాద్‌లో మారిన వాతావరణం



- దంచికొట్టిన వర్షంతో జలమయం

**హైదరాబాద్, అక్టోబరు 25:**

భాగ్యనగరంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉదయం కాస్త ఎండగా ఉన్నా, అంతలోనే ఆకాశం మేఘావృతం కావడంతో ఉన్నట్టుండి వర్షం కురిసింది. నగరంలోని పలు ప్రాంతాల్లో వాన దంచికొట్టింది. బోరబండ, రెహమాత్ నగర్, యూసఫ్ గూడా, ఎర్రగడ్డ ప్రాంతాలలో వర్షం కురిసింది. అలాగే, కోఠి, బషీర్ బాగ్, హిమాయత్ నగర్ పరిసర ప్రాంతాలలో మోస్తారు వర్షపాతం నమోదైంది. అలాగే నగరంలోని ప్రధాన ప్రాంతాలైన మాదాపూర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, కొండాపూర్, రాయదుర్గం, హఫీజ్‌పేట్‌లో భారీ వర్షం పడింది. మియాపూర్, చందానగర్, బీహెచ్‌ఈఎల్, మదినగూడ, నిజాంపేట్, బాచుపల్లి, దుండిగల్, మల్లంపేట ప్రాంతాల్లో కూడా పెద్ద ఎత్తున వర్షం కురిసింది. దీంతో రోడ్లపై ఎక్కడికక్కడ వర్షపు నీరు నిలిచిపోవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఇక పలు ప్రాంతాలలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాహనాలు నెమ్మదిగా కదలడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం.. అల్ప పీడనం కారణంగా నగరంలో ఒకటి లేదా రెండు రోజుల పాటు వర్షం కురిసే అవకాశం ఉంది. దీంతో అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# తన ఓటమికి కుట్ర ఉందో లేదో చెప్పాలి

- కుట్రలు చేసే నన్ను బయటకు గెంటేసారు
- హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం
- అమరుల కుటుంబాలకు సరైన గౌరవం దక్కలేదు
- నిజామాబాద్‌లో ప్రారంభమైన జాగృతి జనంబాటలో కవిత



**నిజామాబాద్, అక్టోబర్ 25 (మనసులో మాట):**

గత 20 ఏళ్లుగా కేసీఆర్, భారత రాష్ట్రసమితి పార్టీ కోసం పని చేశానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. అయితే తనను కుట్రలతో బయటకు పంపారని అన్నారు. శనివారం జాగృతి జనం బాటను నిజామబాద్ నుంచి ప్రారంభించారు. శనివారం నిజామాబాద్ జిల్లా, నవీపేట్ మండలం యంచ గ్రామంలో ఆమె పర్యటించి ప్రారంభ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నిజామాబాద్‌లో తాను ఓటమి పాలవ్వడం వెనుక కుట్ర ఉందో లేదో భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలు ఆలోచించాలన్నారు. ఇంటి గుట్టు బయటపెట్టి.. కుట్ర చేసి నన్ను బయటకి పంపించారు. ఇప్పుడు నా దారి నేను వెతుక్కుంటున్నా. ఈ జిల్లా బిడ్డగా, కోడలిగా మీ ఆశీర్వాదం కోసం వచ్చా. 27 ఏళ్ల వయస్సులో ఉద్యమంలోకి వచ్చా. ఎన్ని కష్టాలు ఎదురైనా సరే సహనంతో ఎదురు చూశానని అన్నారు. నేను భారత రాష్ట్రసమితి పార్టీకి వ్యతిరేకంగా ఏమీ చేయలేదు. కానీ, కుట్ర చేసి నన్ను బయటకు పంపించారు. ఏం కుట్ర జరిగిందో పిల్లల్ని అడిగినా చెబుతారు. ఎన్ని అవమానాలు జరిగినా భరించాను. ఈ సమయంలో ఆశీర్వాదం కావాలని మీ ముందుకొచ్చానని అన్నారు. తొలి అడుగు మన గడ్డ మీద నుంచే వేయాలని వచ్చాను. గత 10 ఏళ్లలో మనం కొంత సాధించుకున్నాం. కానీ, అమర వీరుల కుటుంబాలకు దక్కాల్సిన గౌరవం, న్యాయం దక్కలేదు. వాటికోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉంది. జనం బాటలో మేధావులు, విద్యార్థులు సహా అన్ని వర్గాలతో మాట్లాడతాను. అందర్నీ భాగస్వాములను చేస్తాను. ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవంతో కూడిన అభివృద్ధి కావాలని నేను కోరుతున్నానని కవిత అన్నారు. ఇదే సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలపైనా నిలదీశారు. రైతన్నలకి ఎకరాకి 50 వేలు నష్టపరిహారం, ఆడబిడ్డలకు తులం బంగారం, పింఛన్ల పెంపు ఎప్పుడిస్తారంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. . రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే గోదావరి పరివాహక ప్రాంతంలో పంటలు నీట మునిగాయని కవిత ఆరోపించారు. తెలంగాణలోని 9 గ్రామాల్లో ఐదు వేల ఎకరాలకు పైగా పంట నష్టం వాటిల్లిందన్న కవిత, వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి నీటిని విడుదల చేసి ఉంటే, రైతులకు నష్టం జరిగేది కాదన్నారు. అధికారులు, మంత్రులు చేసిన పాపం, రైతులకు శాపంగా మారిందని ఆమె వాపోయారు. రైతులకు యూరియా సైతం అందించలేని అసమర్థ ప్రభుత్వమిదని, బోనస్, మద్దతు ధర ఇవ్వకుండా రైతులను అడుగడుగునా ఇబ్బందులకు గురిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ÷రిళిదావరి పరివాహక ప్రాంతాల్లో మరో మారు పంట నష్టం పై సర్వే నిర్వహించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. 'ఎకరానికి 50 వేల రూపాయల నష్టపరిహారం రైతులకు అందించాలి. వరద ముంపు ప్రాంతాలను జిల్లా కలెక్టర్ సందర్శించి నష్టాన్ని అంచనా వేయించాలి. రైతుల సమస్యలను రాజకీయంగా చూడకుండా.. ఆదుకునేందుకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మంత్రి తుమ్మల కృషి చేయాలి. ఆడబిడ్డలకు తులం బంగారం, పింఛన్ల పెంపు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే షకీల్ రైతుల పక్షాన పోరాటం చేయాలని కవిత డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తానని ఈ సందర్భంగా కవిత అక్కడి ప్రజలకు మాటిచ్చారు. కవిత రాకతో యంచ జనసంద్రంగా మారింది.

# హ్యామ్ టెండర్లలో 8వేల కోట్ల కుంభకోణం

- దీనిపై ఇక నిత్యం పోరాడుతూనే ఉంటాం
- అవినీతిలో మునిగితేలులుతున్న మంత్రులు
- మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి విమర్శలు




**హైదరాబాద్, అక్టోబర్ 25 (మనసులో మాట):**

ఇందిరమ్మ రాజ్యంలో రోజుకో అవినీతి, పూటకో కుంభకోణం బయటపడుతున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. ఓ పని టెండర్‌కు సంబంధించి మంత్రుల మధ్య వివాదం తలెత్తితే సీఎం ఇద్దరినీ కూర్చో బెట్టి వాటాలు పంచారని ధ్వజమెత్తారు. డెక్కన్ సిమెంట్స్ కంపెనీ వారిని గన్ పెట్టి బెరించారని, ఇందులో సీఎం పాత్ర ఉందని మంత్రి కూతురే ఆరోపించారన్నారు. ముఖ్యమంత్రి, సీఎం పేషీ మీద వచ్చిన ఆరోపణలు ప్రజలకు తెలుసునని చెప్పారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, డాక్టర్ కే. సంజయ్, పార్టీ నేతలు ఆయాచితం శ్రీధర్, కే. కిషోర్ గౌడ్‌తో కసి ఆయన మీడియాతో మాట్లాడారు. మద్యం సీసాల హోలోగ్రాం కుంభకోణంలో సీఎం, మంత్రి మధ్య తలెత్తిన వివాదంలో అధికారిని బ చేశారని మండిపడ్డారు. అవినీతి, ముడుపుల మీద మంత్రులు రోజూ కొట్లాడుకుంటున్నారని చెప్పారు. ఇంరమ్మ రాజ్యమంటే కుంభకోణాల నిలయం, అవినీతి మయంగా మారిందన్నారు. తెలంగాణలో రోడ్లకు మహర్దశ అని మంత్రులు అంటున్నారని, రూ.27 వేల కోట్లతో రోడ్లు వేయబోతున్నామని మంత్రులు చెప్పారని, ఇందులో వేల కోట్ల కుంభకోణం ఉందని ఆరోపించారు. హ్యామ్ కాదు.. అ ఒక పెద్ద స్కామ్ అని, రోడ్డు బాగుచేసే ముసుగులో దోపిడీకి రంగం సిద్ధమైందన్నారు. 'హైబ్రిడ్ అన్యుటీ మోడ్ (హ్యామ్ ) టెండర్లలో రూ.8 వేల కోట్ల కుంభకోణం జరిగిం. హ్యామ్‌లో కిలోమీటర్‌కు 85 శాతం అంచనా వ్యయం పెంచారు. రూ.9 వేల కోట్లతో పూర్తయ్యే రోడ్లకు రూ.17 వేల కోట్లకు టెండర్లు పిలిచారు. ఇందులో రూ.8 వేల కోట్ల ప్రజాధనాన్ని ప్రభుత్వం లూటీ చేస్తున్న. సీఆర్ఎఫ్ కింద కిలోమీటర్‌కు రూ.కోటి 75 లక్షలు ఖర్చు అవుతుం. హ్యామ్ కింద ఇచ్చిన టెండర్లలో కిలోమీటర్‌కు రూ.3కోట్ల 30 లక్షల వ్యయం అవుతుం. సీఆర్ఎఫ్ కింద ఇచ్చిన రోడ్ల పనుల టెండర్ల జీవో, హ్యామ్ జీవో కేవలం పది రోజుల తేడాలో వచ్చాయి. సీఆర్ఎఫ్ కింద ఇచ్చిన జీవోలో కిలో మీటర్‌కు ఓ రేటు, హామ్ జీవోలో మరో రేటు ఎలా ఉంటుం. హ్యామ్ రోడ్ల టెండర్లు దక్కించుకున్న వారికి 10 శాతం మొబిలైజేషన్ అడ్వాన్సుల కింద ప్రభుత్వం చెల్లిస్తోం. ఈ రూ.17 వేల కోట్ల మొబిలైజేషన్ అడ్వాన్సులు ఎవరి జేబుల్లోకి వెళ్తాయో అందరికీ తెలుసు. హ్యామ్ కింద కిలోమీటర్ రోడ్డుకు మెయింటెనెన్సుకు మరో రూ.2.5 కోట్లు కేటాయిస్తున్నారు. అంటే కిలోమీటర్ రోడ్డుకు హామ్ కింద రూ.6 కోట్లు ఖర్చవుతుం. హ్యామ్‌లో 40 శాతం ప్రభుత్వం, 60 శాతం ప్రైవేటు సంస్థలు భరిస్తాయని అంటున్నారు. ప్రైవేటు సంస్థలు బ్యాంకుల నుంచి తెచ్చే అప్పులకు ప్రభుత్వమే వడ్డీ కట్టాల్సి ఉంటుం. మొత్తం మీద హ్యామ్ మోడల్ ప్రజల మీద పెను భారం మోపేగా ఉం. ఈ టెండర్లను తక్షణమే రద్దు చేయాలి. హ్యామ్ రోడ్లలో పాలుపంచుకుంటున్న ఇంజినీర్లు, అధికారులు, బడా కాంట్రాక్టర్లు ప్రభుత్వ దోపిడీలో భాగస్వామ్యం కావద్దని మనవి. ఇందులో పెద్ద అవినీతి జరుగుతున్నందున కేంద్ర దర్యాప్తు సంస్థలు తక్షణమే జోక్యం చేసుకోవాలి. ఇద్దరు కేంద్రమంత్రులు రాష్ట్రం నుంచి ఉన్నారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి ఏ మాత్రం చిత్తశ్ధ ఉన్నా హ్యామ్ టెండర్లపై సీబీఐ దర్యాప్తు చేయించాలి. దోచుకునే విషయంలోనే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్ అయ్యిం. ఢిల్లీకి మాటి మాటికీ సీఎం వెళ్లేది తన అవినీతి నుంచి కాపాడుకునేందుకే. పనులు చేసిన కాంట్రాక్టర్లకు డబ్బులు ఇవ్వరు కానీ హ్యామ్ కింద మొబిలైజేషన్ అడ్వాన్సులు ఎలా చేస్తారు?. హ్యామ్ రోడ్ల నిబంధనలు చిన్న కాంట్రాక్టర్లకు హాని చేసే విధంగా ఉన్నాయ్. రూ.8 వేల కోట్ల ప్రజా ధనాన్ని లూటీ చేసే విధంగా ఉన్న హామ్ రోడ్ల టెండర్లపై ప్రతి వేదిక మీద మా గొంతు ఎత్తుతాం' అని చెప్పారు.

## కవిత అవినీతి వ్యాఖ్యల ఆధారంగా చర్యలు

### నారాయణగూడ పోలీస్ స్టేషన్‌లో బల్మూరి ఫిర్యాదు



**హైదరాబాద్, అక్టోబరు 25 (మనసులో మాట):**

మాజీ ఎమ్మెల్సీ కవిత గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై చేసిన ఆరోపణల విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ నారాయణగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సెప్టెంబర్ 2న కవిత చేసిన ఆరోపణలపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని కోరుతూ ఆయన ఈ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు అనంతరం ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మీడియాతో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అవినీతి జరిగినట్లు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె అయిన ఎమ్మెల్సీ కవిత స్వయంగా ఆరోపించారని గుర్తు చేశారు. ఓ నలుగురు వ్యక్తులు కేసీఆర్‌కు తెలియకుండానే రాష్ట్ర సంపదను రాబందుల్లా దోచేశారని కవిత ఆధారాలతో ఆరోపించారు అని వెంకట్ పేర్కొన్నారు. ఇదే అంశంపై నారాయణగూడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరామని అన్నారు. గత ప్రభుత్వంలో దోచుకున్న సొమ్మును రాబట్టి వాటితో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేస్తాము అని బల్మూర్ వెంకట్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు బాకీ పడినట్లు బీఆర్ఎస్ 'బాకీ కార్డుల' ఆరోపణలతో ప్రచారం చేస్తుండటంపై వెంకట్ మండిపడ్డారు. నిజానికి రాష్టాన్ని పదేళ్లు దోచుకుతిన్నది అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. వారు దోచుకున్న ఆ అవినీతి సొమ్ము వెలికి తీస్తే రాష్ట్ర ప్రజలకు మేలు చేయవచ్చు అని ఆయన స్పష్టం చేశారు. కవిత ఆరోపణలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

## యూనిట్ల ప్రతిపాదనలు సిద్ధం చేయండి

- కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, అక్టోబర్ 25 (మనసులో మాట):**

జిల్లాలో స్వయం సహాయక మహిళా సంఘాలకు సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, గ్రైండింగ్ యూనిట్ల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్, స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ, ఇందిరమ్మ ఇళ్లు తదితర అంశాల పురోగతిని చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ, ఎన్‌పీఏలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక సహాయం, స్త్రీనిధి ప్రగతి, కౌమార సభ్యుల గుర్తింపు వంటి అంశాలపై వేగంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందిరా మహిళా శక్తి బజార్ యూనిట్లు, గ్రైండింగ్ యూనిట్ల స్థాపనకు ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా బ్యాంకు లింకేజీ, ఎన్పీఏలు, స్త్రీనిధి రుణాల వసూలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఆర్థిక సహాయం వంటి అంశాలపై సమీక్షించిన కలెక్టర్, లబ్ధిదారులకు సహాయం అందించడంలో ఎటువంటి ఆలస్యం జరగకుండా చూడాలని సూచించారు. స్త్రీనిధి రుణాలను వంద శాతం రీపేమెంట్ చేయాలన్నారు. రుణాలను దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలు

### లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు చేయించిన ఎమ్మెల్యే, కలెక్టర్



**నిజామాబాద్, అక్టోబర్ 25 (మనసులో మాట):**

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఇళ్లను బోధన్ శాసన సభ్యులు పి. సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం అట్టహాసంగా ప్రారంభోత్సవాలు చేశారు. ప్రభుత్వ తోడ్పాటుతో ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులను అభినందిస్తూ, వారిచే గృహ ప్రవేశాలు చేయించారు. తమ సొంతింటి కలను సాకారం చేసిన ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మిగతా లబ్దిదారులు కూడా త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని, అన్ని విధాలుగా సహకారం అందిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, ఎంపీడీఓ శంకర్ నాయక్, తహసీల్దార్ దత్తాద్రి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు 9వ షెడ్యూల్‌లో చేర్చాలి

### జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి



**మంచిర్యాల, అక్టోబర్ 25 (మనసులో మాట):**

స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను భారత రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేస్తూ మంచిర్యాల పట్టణంలోని గాంధీ పార్క్ వద్ద జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం నిరసన దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశానికి ప్రధానిని బీసీని చేశామని గొప్పలు చెప్పుకుంటున్న బీజేపీ ప్రభుత్వం, బీసీల న్యాయమైన డిమాండ్‌ను, వారి ఆకాంక్షలను పెడచెవిన పెట్టడం బాధాకరమని విమర్శించారు. ఎటువంటి ఉద్యమం లేకుండానే అగ్రవర్ణాల పేదలకు (ఈడబ్ల్యూఎస్) 103వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 103ను ఐదు రోజుల్లోనే సవరించి 10 శాతం రిజర్వేషన్ కల్పించిన కేంద్ర ప్రభుత్వం.. బీసీల న్యాయమైన వాటా కోసం మాత్రం రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్‌లో చేర్చడానికి నిరాకరించడం వివక్షకు నిదర్శనమని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే రాజ్యాంగ సవరణ చేసి స్థానిక సంస్థల 42శాతం రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చి బీసీల పక్షాన నిలబడాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి డిమాండ్ చేసింది. లేనిపక్షంలో, బీజేపీ ప్రభుత్వాన్ని బీసీ సమాజం ముందు దోషిగా నిలబెట్టి, ఈ సమాజం ముందు ఎండగడతామని నాయకులు హెచ్చరించారు. ఈ నిరసన దీక్ష కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, సీనియర్ నాయకులు కర్ణ శ్రీధర్, రాష్ట్ర నాయకులు గజెల్లి వెంకటయ్య, శాకాపురి భీమ్సేన్, పంపరి వేణుగోపాల్, గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షుడు నేనెలా నరసయ్య, పద్మశాలి జిల్లా అధ్యక్షుడు చెలగాని సుదర్శన్, శెట్టిపల్లి గట్టయ్య, కీర్తి బిక్షపతి, ధర్మాజీ మల్లేష్, సందనవేని మల్లేష్, చెలిమెల అంజయ్య, గక్కుల సంతోష్, గుమ్ముల లింగయ్య, గాండ్ల రాజకుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చాదర్‌ఘాట్‌లో స్నాచింగ్

### డీసీపీపై దాడికి దిగిన స్నాచర్

### కాల్పులు జరపడంతో దొంగకు గాయాలు



**హైదరాబాద్, అక్టోబరు 25(మనసులో మాట):**

హైదరాబాద్ మహానగరంలో తాజాగా కాల్పుల కలకలం చోటుచేసుకుంది. చాదర్‌ఘాట్ ప్రాంతంలో సెల్‌ఫోన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్న ఓ దొంగను పట్టుకునే ప్రయత్నంలో ఈ ఘటన జరిగింది. ఈ సంఘటనలో సౌత్ ఈస్ట్ డీసీపీ చైతన్యపై దొంగ కత్తితో దాడికి యత్నించగా.. డీసీపీ స్వయంగా కాల్పులు జరిపారు. సెల్‌ఫోన్ స్నాచింగ్ చేస్తున్న దొంగను పట్టుకోవడానికి డీసీపీ చైతన్య ప్రయత్నించారు. ఈ సమయంలో ఆ దొంగ డీసీపీ చైతన్యపై కత్తితో దాడికి యత్నించాడు. ఈ తోపులాటలో డీసీపీ గన్‌మ్యాన్ కిందపడటంతో, డీసీపీ చైతన్య వెంటనే గన్‌మ్యాన్ వద్ద ఉన్న ఆయుధాన్ని తీసుకొని సెల్‌ఫోన్ స్నాచర్‌పై కాల్పులు జరిపారు. డీసీపీ చైతన్య ఆ దొంగపై రెండు రౌండ్ల పాటు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఒక దొంగకు గాయాలు కావడంతో వెంటనే అతడిని నాంపల్లి ఆసుపత్రికి తరలించారు. మరొకరు తప్పించుకున్నారు. ఈ ఘటనలో డీసీపీతో పాటు మిగతా సిబ్బంది క్షేమంగా బయటపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటన ప్రస్తుతం హైదరాబాద్ లో తీవ్ర కలకలంగా మారింది.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# కాంగ్రెస్‌ను ఓడిస్తేనే బుద్ధి వస్తుంది

- జూబ్లీహిల్స్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర సాగాలి
- లేదంటే అదే నిర్లక్ష్యంతో పాలన సాగిస్తారు
- పార్టీలో చేరిన వారితో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




**హైదరాబాద్, అక్టోబరు 25 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. రెండేళ్లలో కేసీఆర్‌ని తిట్టడం తప్ప సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణకు ఏమి చేశారని నిలదీశారు. రాష్ట్రంలో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చిందని కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం అవుతుందని చెప్పారు. మోసాన్ని మోసంతోనే జయించాలని కేటీఆర్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్ డివిజన్ బీజేపీ పార్టీ మాజీ అధ్యక్షుడు తోట మహేష్ ముదిరాజ్, తన అనుచరులతో కలిసి శనివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తోట మహేష్‌తో పాటు ఆయన అనుచరులకు కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరంమీడియాతో కేటీఆర్ మాట్లాడారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో హామీలిచ్చి ఒక్క పైసా కూడా సీఎం రేవంత్‌రెడ్డి ఇవ్వలేదని ఫైర్ అయ్యారు. ఓటు కోసం కాంగ్రెస్ నేతలు ప్రమాణం చేస్తారని.. ఆ తర్వాత పట్టించుకోరని ఎద్దేవా చేశారు. మళ్లీ కేసీఆర్‌ని అధికారంలోకి తెచ్చుకోవటానికి.. జూబ్లీహిల్స్ నుంచే జైత్రయాత్ర ప్రారంభం కావాలని మాజీ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలిస్తే తాము మోసం చేసినా తమకు ఓటు వేశారని.. ఆ పార్టీ నేతలు చెబుతారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులకి మధ్య సయోధ్య లేక కొట్టుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు జాదూగాళ్లు అని దెప్పిపొడిచారు. అన్ని మతాల వారిని, అన్నివర్గాల వారిని కాంగ్రెస్ మోసం చేసిందని ఆక్షేపించారు. మైనార్టీ సబ్ ప్లాన్ పెడతామన్నారని.. అది కూడా ఎందుకు పెట్టలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఓటు అడగటానికి కాంగ్రెస్ నేతలు వస్తే బాకీ కార్డు చూపెట్టాలని సూచించారు. అవ్వా, తాతలకు రూ.4000 పెన్షన్ ఇస్తామని అన్నారని.. ఇచ్చారా అని నిలదీశారు. మహిళలకు రూ. 2500 ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు వాస్తవం కాలేదని, పేదల ఆశలు దెబ్బతిన్నాయని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజల కష్టాలు తగ్గాయి. ఉచిత మంచినీళ్లు, బస్తీ దవాఖానాలు, రూ.5 భోజనం, పింఛన్లు, రంజాన్ తోఫాతో పాటు అనేక పథకాలు అమలు చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. ఇప్పుడేమో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను బకాయిలతో ముంచేసింది. వృద్ధులు, రైతులు, మహిళలు అందరిని కాంగ్రెస్ మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేం మోసపోయాం.. కానీ ఇప్పుడు జూబ్లీహిల్స్ ప్రజలు మోసపోవద్దు. అందుకే మేం కూడా జూబ్లీహిల్స్‌కు వచ్చి ప్రచారం చేస్తామని గ్రామల నుంచి రైతులు, ప్రజలు చెబుతున్నారని అన్నారు. మోసాన్ని మోసంతోనే జయించాలి. ప్రజల నిజమైన అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తేవాలి. తెలంగాణలోని గరీబోళ్లు, కార్మికులు, రైతులు అందరూ జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నారు. జైత్రయాత్ర ఇక్కడి నుంచే ప్రారంభమవుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. వచ్చే నెల 11న జరిగే పోలింగ్‌లో బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కేటీఆర్ కోరారు. మీ ఓటు తెలంగాణ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. కేసీఆర్ పాలనలో సాధించిన అభివృద్ధిని కాపాడుకుందాం అని ఆయన పిలుపునిచ్చారు.

## ఎస్ఐఆర్ జాబితా పకడ్బందీగా సిద్ధం చేయాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.




**ఆదిలాబాద్, అక్టోబర్ 25 (మనసులో మాట):**

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ ప్రక్రియను అత్యంత ఖచ్చితంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన జిల్లా కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఈఓ మాట్లాడుతూ, ఓటరు జాబితా తయారీ ఎన్నికల వ్యవస్థకు కీలకమైన అంశమని, అందులో ఎలాంటి పొరపాట్లకు తావు ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి బూత్ స్థాయిలో బాధ్యతాయుతంగా పని చేయాలని, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో తప్పకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు బూత్ స్థాయి అధికారులకు ఇప్పటికే శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేశామని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఓటరు జాబితాలను పకడ్బందీగా తయారు చేసేందుకు చర్యలు చేపట్టామని, క్యాటగిరీ వారీగా మ్యాపింగ్ కూడా పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్రా, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కౌమార బాలికల సాధికారతకు తోడ్పాటు అందించాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా.



**ఆదిలాబాద్, అక్టోబర్ 25 (మనసులో మాట):**

కౌమార బాలికల సాధికారత, అభివృద్ధి కోసం సమాజంలోని ప్రతి వర్గం చురుకైన పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో "స్నేహ" కార్యక్రమం అమలుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "స్నేహ" కార్యక్రమం ప్రధాన లక్ష్యం 15%-%18 సంవత్సరాల వయస్సు గల యువతులను శక్తివంతం చేయడమేనని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా యువతుల్లో సంపూర్ణ ఆరోగ్య అవగాహన, సరైన పోషకాహారం, సురక్షిత వాతావరణం, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక స్వావలంబన దిశగా దారితీస్తుందని వివరించారు. అధికారులు గ్రామాల వారీగా 15%-%18 సంవత్సరాల యువతులను గుర్తించి స్వయంసహాయక బృందాలుగా ఏర్పాటు చేయాలని సూచించారు. యువతుల ఆర్థిక స్వావలంబన కోసం వీటిని బలోపేతం చేయాలన్నారు. సురక్షితత, భద్రత, పోషకాహారం, ఆర్థిక అవగాహన, మహిళా సాధికారత అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. స్నేహ గ్రూపులను గ్రామ, మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమం, విద్య, వైద్యం, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలన్నారు. అలాగే, జిల్లా, మండల స్థాయిలో నిర్వహించే ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో యువతుల భాగస్వామ్యాన్ని పెంచడంతో పాటు, ఓపెన్ స్కూల్, ఉల్లాస్, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి, కెరీర్ గైడెన్స్ వంటి అంశాలపై వారికి మార్గదర్శకత్వం అందించాలన్నారు. అనంతరం కలెక్టర్ అధికారులతో కలిసి స్నేహ బుక్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థా.స) రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, డీఆర్డీఓ రవీందర్ రాథోడ్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, సిడిపిఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పత్తి రైతులకు నష్టం జరగకుండా చర్యలు

ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, అక్టోబర్ 25 (మనసులో మాట):**



పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎటువంటి నష్టం జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాజార్షి షా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోళ్లు అక్టోబర్ 27 నుండి ప్రారంభం కానున్నాయని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం రైతులకు ఎంఎస్‌పీ ధర లభించేలా సీసీఐ కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సూచించిన విధంగా పత్తి కొనుగోళ్లు "కపాస్ కిసాన్ యాప్" ద్వారా మాత్రమే జరగాలని ఆదేశాలు ఉన్నాయని, ఈ నేపథ్యంలో సాంకేతిక అంశాలను ముందుగానే పరీక్షించేందుకు మార్కెట్ యార్డులో ట్రయల్ రన్ నిర్వహించబడిందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏఈఓల ఆధ్వర్యంలో పది మంది రైతులను ఎంపిక చేసి, వారి పత్తిని గ్రామాల్లో ఆరబెట్టి తేమ శాతం 8 శాతం నుండి 12 శాతం మధ్యగా నిర్ధారించారని, అక్టోబర్ 24న జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆదిలాబాద్%-%ఏ, ఆదిలాబాద్%-%బీ కొనుగోలు కేంద్రాలను ప్రాథమికంగా ప్రారంభించినట్లు తెలిపారు. అక్టోబర్ 27వ తేదీ నుండి ప్రతి రోజు ఉదయం 9.00 గంటలకు రైతులు, జిన్నింగ్ మిల్ యజమానులు, సీసీఐ ప్రతినిధుల సమక్షంలో వేలంపాట ద్వారా ప్రైవేట్ ధర నిర్ణయించబడుతుందని పేర్కొన్నారు. అక్టోబర్ 27 నాటికి ఆదిలాబాద్ లో ఏ, బీ కేంద్రాల్లో మొత్తం 252 మంది రైతులు స్లాట్లు బుక్ చేసుకున్నారని, మొత్తం సుమారు 8,128 క్వింటాళ్ల పత్తి కొనుగోలు జరగనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎవరైనా వాస్తవాలను తెలుసుకోకుండా వ్యాఖ్యలు చేయకూడదని, అసత్య ప్రచారాలకు తావు ఇవ్వవద్దని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచి, మద్దతు ధర విషయంలో ఎటువంటి అన్యాయం జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అలాగే శుక్రవారం జరిగిన ప్రాథమిక కొనుగోలు కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన రైతు ప్రతినిధులు హాజరయ్యారని తెలిపారు. రైతులు అవాస్తవాలను నమ్మవద్దని, ఎలాంటి ఆందోళన చెందకుండా నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డుకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# పిల్లలకు వంద శాతం పఠనా సామర్థ్యం ఉండాలి

- రేపటి నుంచి ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, అక్టోబర్ 25 (మనసులో మాట) :**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు వంద శాతం పఠన సామర్థ్యం ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ నెల 27 నుంచి ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించి, కార్యక్రమ అమలుపై దిశా నిర్దేశం చేశారు. పాఠశాల సమయాల్లో మాత్రమే ఈ కార్యక్రమం అమలు చేసేలా డిజైన్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి రోజు గంట సమయం ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థుల రీడింగ్ స్కిల్స్ పెంచేందుకు ఉపాధ్యాయులు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు గంట సేపు ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 5వ తరగతి చదివే పిల్లలకు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు చేయాలని అన్నారు. ప్రతి ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఆంగ్ల భాష ఫోనెటిక్స్ బేసిక్ గా ఈ కార్యక్రమం డిజైన్ చేశామని అన్నారు. ప్రతి ఆంగ్ల అక్షరం ఎటువంటి సౌండ్ చేస్తుంది అనేది విద్యార్థులకు తెలిసేలా ఉపాధ్యాయుల బోధన ఉండాలని అన్నారు. చిన్న, చిన్న పదాలతో ఫోనోటిక్ సౌండ్ నేర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి అక్షరం ఏం సౌండ్ చేస్తుంది అనే అంశం పిల్లలకు స్పష్టంగా ఉపాధ్యాయులు నేర్పించాలని అన్నారు. సులువైన పదాలతో ప్రారంభించి సరళంగా ఆంగ్లం చదివే సామర్థ్యం వచ్చేలా మెటీరియల్ తయారు చేశామని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు టీచర్ ఆక్టివిటీ, స్టూడెంట్ ఆక్టివిటీ, ఒక స్టోరీ చెబుతూ పిల్లలను ఇంట్రాక్ట్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని అన్నారు. మెటీరియల్ లో ప్రతిరోజు మనం పిల్లలకు నేర్పే పదాలను ఉపయోగిస్తూ వివిధ స్టోరీలను అందించామని, పదాలు నేర్పిన తర్వాత మెల్లగా పిల్లలతో ఆ స్టోరీలు చదివించాలని అన్నారు. పిల్లలకు పదాలు చదవడం నేర్పే సమయంలో ప్రతి అక్షరం ఏ సౌండ్ చేస్తుందో తెలియజేయాలని అన్నారు. ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని నెల రోజుల పాటు సరిగ్గా అమలు చేస్తే ప్రతి ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం వస్తుందని అన్నారు. ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంలో పిల్లలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని, తరగతి గదిలోని ప్రతి విద్యార్థికి అవకాశం వచ్చేలా చూడాలని అన్నారు. విద్యార్థులకు రెగ్యులర్ గా నేర్చుకున్నది రివిజన్ అయ్యేలా చూడాలని అన్నారు. పిల్లలకు ఫోనోటిక్ సౌండ్ తప్పనిసరిగా తెలిసేలా చదివించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో బెస్ట్ టీచర్స్ ఉన్నారని, కొంచెం దృష్టి సారిస్తే అద్భుతమైన ఫలితాలను సాధిస్తామని అన్నారు. ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో (అక్షరాలు, పదాలు, వ్యాఖ్యాలు) యాప్ లో అప్ డేట్ చేయాలని, ఉపాధ్యాయులు వాస్తవ పరిస్థితులను అప్ డేట్ చేయాలని, తప్పుడు రిపోర్టులను పెట్టవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీడియో సమావేశంలో విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సిఎంఓ ప్రవీణ్, ఆర్ఎంఓ ప్రభాకర్ రెడ్డి, మండల విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ చర్యలు

- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్, అక్టోబర్ 25 (మనసులో మాట):**

ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లు, నిర్వహణకు సంబంధించి,రెవెన్యూ, పౌర సరఫరాలు, సహకార, వ్యవసాయ, మార్కెటింగ్, రవాణా, డిఆర్డీఏ, మెప్మా, గిరిజనశాఖ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను ఏర్పాటు చేయాలనీ జిల్లా కలెక్టర్ అన్నారు శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడుతూ గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణ సిబ్బంది శిక్షణ తరగతులు రవాణా, గన్ని సంచులు, తార్పాలిన్లు తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు, ప్రస్తుతం ప్రారంభమైన వరి కోతల వివరాలను తెలుసుకొని అందుకు అనుగుణంగా కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు, కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ మిషనరీస్ గన్ని సంచులు ప్రతి ఒక్కటి అందుబాటులో ఉంచుకొని రైతులకు ఇబ్బంది లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, నిర్లక్ష్యం వహించిన సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, జిల్లాలో ఐకెపి 59, ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ,168, గిరిజన కార్పొరేషన్ 13, మెప్మా 2, మొత్తం కలిపి (242) ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్దనుండి ధాన్యమును సేకరించుటకు పక్కా ప్రణాళికతో, పౌరసరఫరాలు, సహకార, వ్యవసాయ, లీగల్ మెట్రోలజీ, మార్కెటింగ్, లీడ్ బ్యాంక్, రెవెన్యూ, పోలీస్, తదితర అన్ని విభాగాల సిబ్బందిని సమన్వయపరిచి ధాన్యం కొనుగోలను విజయవంతంగా నిర్వహించాలని, రైతుల సౌకర్యార్థం కలెక్టరేట్లో ధాన్యం కొనుగోలు పై ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, కేంద్రాల వద్ద రైతుల కోసం త్రాగునీరు, వైద్య క్యాంపులు, తదితర సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. రైస్ మిల్లర్లు, లారీ ఓనర్లు, హమాలీలు, ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహకులు సంబంధిత అన్ని విభాగాల సిబ్బందితో సమావేశం నిర్వహించాలని ఎలాంటి జాప్యం లేకుండా ఎవరి పనులు వారు చేసే విధంగా ఆదేశాలు జారీ చేయాలని సూచించారు. స్థానిక తహసీల్దార్లు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసే ప్రదేశాలను పరిశీలించాలని సూచించారు. వాతావరణ వివరాలను సంబంధిత తాహసిల్దార్లు సిబ్బంది స్థానిక మండల స్థాయి గ్రామస్థాయి గ్రూపులలో వేసి రైతులను అప్రమత్తం చేయాలని సూచించారు. పూర్తిస్థాయిలో ప్రభుత్వ సూచించిన ప్రకారం సన్న ధాన్యం దొడ్డు ధాన్యం కొనుగోళ్లకు వేరువేరుగా కేంద్రాలను ఏర్పాటు చేయాలని, అన్ని మౌలిక వసతులు కల్పించాలని, అధికారులు ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, తొర్రూరు ఆర్డీవో గణేష్, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం



- 80 యూనిట్ల రక్తం సేకరణ..
- ప్రారంభించిన సీపీ గౌష్ ఆలం

**కరీంనగర్, అక్టోబర్ 25 (మనసులో మాట):**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని, కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ కళాశాల (పీటీసీ)లో శనివారం గివ్ బ్లడ్ సేవ్ లైఫ్ నినాదంతో భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజం కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వారి త్యాగాల వలనే నేడు మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని పేర్కొన్నారు. పీటీసీలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన కళాశాల అధికారులను సీపీ అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్, అడిషనల్ ఎస్పీ ఎం. పిచ్చయ్య మాట్లాడుతూ, ఈ క్యాంపు ద్వారా సేకరించిన మొత్తం 80 యూనిట్ల రక్తాన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని బ్లడ్ సెంటర్‌కు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం. పిచ్చయ్య, వైస్ ప్రిన్సిపల్ డీఎస్పీ బి. మోహన్, జి. విజయపాల్ రెడ్డి, సి. హెచ్. మల్లికార్జున్, బి గంగాధర్, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మహేష్, రమేష్ లతో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# మెగా జాబ్ మేళాలో 3041 మందికి ఉపాధి

-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హుజూర్ నగర్, అక్టోబర్ 25 (మనసులో మాట):**

మారుముల ప్రాంతాలలో ఉండే యువత చాలా మంది ఇంజనీర్ చదివిన హైదరాబాద్ వెళ్ళి ఎలా జాబ్ పొందాలో తెలియక ఇబ్బంది పడ్డారని, అందుకే హుజూర్ నగర్ పట్టణానికి 259 కార్పొరేట్ కంపెనీ లు తీసుకొని వచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించటం జరిగిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. జాబ్ మేళా ద్వారా 3041 మందికి నియామక పత్రాలు ఇచ్చామని, 1533 మందిని షార్ట్ లిస్ట్ చేయటం జరిగిందని పేర్కొన్నారు. మొత్తం 4574 మందికి ఉద్యోగం పొందటంతో తాను సంతృప్తి చెందినానని నిరుద్యోగ సమస్య ను తగ్గించేందుకు ప్రజా ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని మంత్రి తెలిపారు. సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామరావు, చింతల లక్ష్మీనారాయణ రెడ్డి,తన్నీర్ మల్లిఖార్జున్, దొంగరి వెంకటేశ్వర్లు, కొత్త శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఈసీ రూల్స్‌ను ఫాలో కావాలి

వ్యయ పరిశీలకులు సంజీవ్ కుమార్ లాల్



**హైదరాబాద్, అక్టోబర్ 25 (మనసులో మాట):**

జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక లో పోటీ చేసే అభ్యర్థులు కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను, నిబంధనలను తప్పక పాటించాలని వ్యయ పరిశీలకుడు సంజీవ్ కుమార్ లాల్ అన్నారు. శనివారం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులతో కలిసి వ్యయ పరిశీలకులు సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికలో పోటీ చేసే ప్రతి అభ్యర్థి అసెంబ్లీ ఎన్నికల ఖర్చు గరిష్ఠ పరిమితి రూ. 40 లక్షలు అని తెలిపారు. ఎన్నికల్లో అభ్యర్థులు ప్రచారానికి చేసే ప్రతి పైసాను ఎన్నికల సంఘంకు తెలుపాలన్నారు. ఖర్చులకు సంబంధించి అభ్యర్థులు పక్కగా డాక్యుమెంటేషన్ చేసుకోవాలన్నారు. ఖర్చుల వివరాలు నిర్దిష్ట గడువులో ఎన్నికల సంఘానికి సమర్పించాలన్నారు. వ్యయ పరిశీలకులే అందరు అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల ఖాతాలను పర్యవేక్షిస్తారనీ తెలిపారు. ఈసీఐ నిబంధనలకు విరుద్ధంగా ఖర్చులు చేస్తే బాధ్యులపై నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# 4 కీలక అంశాలపై 'టీఆర్పీ' తీర్మానాలు

**వరంగల్, అక్టోబర్ 25 (మనసులో మాట):**



తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అధ్యక్షతన శనివారం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గం సమావేశమైంది. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు పలు అంశాలపై కార్యవర్గం చర్చించింది. టీఆర్పీని సంస్థాగతంగా బలోపేతం చేసేందు కోసం జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల ఎంపిక కోసం రాష్ట్ర వ్యాప్తంగా సమావేశాలు జరగ్గా...ఆ సమావేశాల్లో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల పదవుల కోసం వచ్చిన దరఖాస్తులను కార్యవర్గం పరిశీలించింది. టీఆర్పీలో జిల్లా అధ్యక్షులు, జనరల్ సెక్రెటరీలుగా పని చేసేందుకు చాలా మంది ఆసక్తి చూపారు. వారి అందరి ప్రతిపాదనలు శనివారం రాష్ట్ర కమిటీ ముందు పెట్టగా... ఈనెల 27న జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు సంబంధించిన తొలి జాబితాను విడుదల చేయాలని రాష్ట్ర కార్యవర్గం తొలి తీర్మానం చేసింది. ఎల్లుండి సాయంత్రం మొదట విడత టీఆర్పీ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల జాబితాను రాష్ట్ర కార్యాలయం నుంచి ప్రకటిస్తామని పేర్కొన్నారు. కాగా, జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ తటస్థంగా ఉండాలని నిర్ణయించింది. ఈ ఎన్నికల్లో టీఆర్పీ ఎవరికి ఇవ్వొద్దని రాష్ట్ర కార్యవర్గం రెండో తీర్మానం చేసింది. ఇక అతి త్వరలోనే రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయ, ప్రముఖ విద్యా సంస్థల విద్యార్థులతో తీన్మార్ మల్లన్న ముఖాముఖి కార్యక్రమాన్ని కొనసాగించాలని టీఆర్పీ రాష్ట్ర కార్యవర్గం 3వ తీర్మానం చేసింది. అలాగే ఉమ్మడి జిల్లా కేంద్రంల్లో మీ ప్రశ్న-మా సమాధానం కార్యక్రమాన్ని నిర్వహించాలని టీఆర్పీ రాష్ట్ర కార్యవర్గం 4వ తీర్మానం చేసింది.

# ప్రభుత్వ స్థలాలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయండి

- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్



**వరంగల్, అక్టోబర్ 25 (మనసులో మాట):**

ప్రభుత్వ స్థలాలు ఆక్రమణ లకు గురికాకుండా ఫెన్సింగ్ (కంచెలు) ఏర్పాటు చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులకు సూచించారు. శనివారం నగర పరిధి లోని గొర్రెకుంట కీర్తినగర్ కోటిలింగాల ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి శానిటేషన్ తో పాటు టౌన్ ప్లానింగ్ కు చెందిన అంశాలను పరిశీలించి సమర్థవంతం గా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సానిటేషన్ ఇన్స్పెక్షన్ల తోపాటు ప్రభుత్వ స్థలాలకు సంబంధించిన ఓపెన్ స్పేస్ ల గుర్తింపు కీర్తినగర్ ప్రాంతం లో మినీ సెకండరీ ట్రాన్స్ఫర్ స్టేషన్ (నవీకరించిన క్యాంపాక్టర్ కు స్వచ్ఛ ఆటో నుండి నేరుగా చెత్త ను డంప్ చేసుకొని వెళ్ళడం)ను పరిశీలించి మాట్లాడుతూ చెత్త నేరు గా సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ కు తరలించకుండా ఇంధనాన్ని సమయాన్ని ఆదా చేయడానికి మినీ సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రభుత్వ స్థలాలకు సంబంధించిన ఓపెన్ స్పేస్ లను క్షేత్ర స్థాయి-ంలో పరిశీలించి అధికారులకు సూచనలు చేస్తూ ప్రభుత్వానికి చెందిన ఓపెన్ స్పేస్ లను గుర్తించాలని అవి ఆక్రమణలకు గురికాకుండా వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ఓపెన్ స్పేస్ లో బయో కంపోస్ట్ యూనిట్ ఏర్పాటు చేయాలని ముఖ్య ఆరోగ్యాధికారికి సూచించారు. గొర్రెకుంట ప్రాంతం లో పర్యటించిన క్రమం లో ఆక్రమణలను గమనించిన కమిషనర్ వాటిని తొలగించాలని ఇదే ప్రాంతం లో మరో చోట రోడ్డు ను ఆక్రమించడాన్ని పరిశీలించి ఆ ప్రాంతం లో డ్రైనేజీ నిర్మించాలని అధికారులను ఆదేశించారు. కీర్తినగర్ లో 4 ఓపెన్ స్పేసెస్ లలో ఇప్పటికే 2 ప్రాంతాల్లో ఫెన్సింగ్ చేసినందున మిగతా ప్రాంతాలకు వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సిఎంహెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఎంహెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ సంతోష్ బాబు ఏ సి పి శ్రీనివాస్ రెడ్డి డి ఈ సతీష్ టిపిఎస్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ వాహనాలను ప్రారంభించిన మంత్రి దామోదర



**సంగారెడ్డి, అక్టోబర్ 25 (మనసులో మాట):**

అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ వాహనాలను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా శనివారం ప్రారంభించారు. సంగారెడ్డి జిల్లా కంది మండలంలో హరే కృష్ణ మూవ్ మెంట్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న హరే కృష్ణ కల్చరల్ సెంటర్ నిర్మాణం లో భాగంగా నిర్వహించిన మహా నరసింహా హోమము, గర్భాలయ యంత్ర స్థాపన పూజ కార్యక్రమము లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహా మాట్లాడుతూ.. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న హరే కృష్ణ కల్చరల్ సెంటర్ లో రాధా-కృష్ణ విగ్రహాలను ప్రతిష్టించి.. సనాతన ధర్మ మహోన్నత సంస్కృతిక వారసత్వాన్ని, విలువలను ప్రాచుర్యంలోకి తేవటానికి అద్భుత అధ్యాత్మిక సంస్కృత కేంద్రంగా నిలుస్తుందని వెల్లడించారు. అనంతరం అక్షయ పాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3 కొత్త ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ వాహనాలను టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం అక్షయ పాత్ర ఫౌండేషన్ నిర్వహిస్తున్న అతిపెద్ద కిచెన్ ను పరిశీలించారు. ఆధునిక వంట గదులు, స్నాక్స్, ఆటోమేటిక్ కూరగాయల వాషింగ్, కటింగ్ మెషిన్ లను పరిశీలించారు.

# జనం బాటలో జాగృతి జిల్లా నేతలు



**రంగారెడ్డి, అక్టోబర్ 25 (మనసులో మాట):**

సామాజిక తెలంగాణ, సమాన న్యాయం కోసం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తల పెట్టిన జాగృతి జనంబాట కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు నిజామాబాదు జిల్లాకు అధినేత్రి కవిత వెంబడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డితో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోల శ్రీనివాస్, కార్యదర్శి అర్చన సేన పతి రాష్ట్ర మైనారిటీ అధ్యక్షుడు ముస్తపా, రామ్ కోటి, బండారి లావణ్య గౌడ్, సోషల్ మిడియా కన్వీనర్ వర్ష, జిల్లా మహిళా అధ్యక్షురాలు బండారి లావణ్య, బాలాజీ ఉదయ్, ఉండెల బాబురావు, విద్యార్థి విభాగం రాముయాదవ్ నవీన్ గౌడ్ తదితరులు తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారులకు ఊపిరిగా, బడుగులకు బాసటగా, ఆదివాసులకు, అమరుల కుటుంబాలకు అండగా, నిరుద్యోగులకు మద్దతుగా , సామాజిక న్యాయమే లక్యంగా జనాన్ని జాగృతి చేయడం కోసం ప్రభుత్వాల వైఫల్యాలను ఎత్తిచుపడం కోసం తలపెట్టిన జనం బాటలో భాగంగా మేధావులతో సమాలోచన చేసి ప్రజలతో మమేకం అయ్యే ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రానికి నూతన ఒరవడిని తీసుకువస్తుందని పాండురంగా రెడ్డి అన్నారు.

# నవంబర్ 13 లోపు పదవ తరగతి పరీక్ష ఫీజు చెల్లించాలి

జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి



**పెద్దపల్లి, అక్టోబర్ 25 (మనసులో మాట):**

నవంబర్ 13 లోపు పదవ తరగతి పరీక్ష ఫీజు చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ పరీక్షల విభాగం డైరెక్టర్ ఉత్తర్వుల ప్రకారం పదవ తరగతి, ఒకేషనల్, ఎస్ఎస్సి మార్చి-2026 పరీక్షలు రాసే విద్యార్థులు ఆలస్య రుసుము లేకుండా నవంబర్ 13 లోగా ఫీజు చెల్లించాలని తెలిపారు. రూ.50 ఫైన్ తో నవంబర్ 29 వరకు, రూ.200 ఫైన్ తో డిసెంబర్11 వరకు, రూ.500 లేట్ ఫీజుతో డిసెంబర్29 వరకు ఫీజు చెల్లించవచ్చని , పరీక్ష ఫీజు, దరఖాస్తుల వివరాలు సంబంధిత స్కూల్ ప్రధానోపాధ్యాయులు వద్ద లభిస్తాయని తెలిపారు. రెగ్యులర్ విద్యార్థులు రూ.125, ఫెయిల్ అయిన విద్యార్థులు 3 సబ్జెక్టుల వరకు రూ.110, 3 కన్నా ఎక్కువ సబ్జెక్టులు రాసేవారు రూ.125 ఫీజుగా చెల్లించాలని, మిగతా వివరాలకు వెబ్ సైట్ సందర్శించాలని, నోటిఫికేషన్ లో సూచించిన ఫీజు కాకుండా అదనంగా ఫీజులు విద్యార్థుల నుండి వసూలు చేయరాదని, అలా వసూలు చేసిన పాఠశాలలపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖ అధికారి,డి.మాధవి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ప్రభుత్వ విధానాలతో ఆర్థిక సంక్షోభంలో రైతాంగం

- వరి బోనస్ వెంటనే చెల్లించాలి
- లేకపోతే మంత్రులు, ఎమ్మెల్యేల ఇండ్లు ముట్టడిస్తాం
- సకాలంలో మొక్కజొన్న, పత్తి, వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి
- మద్దతు ధరతో రైతుల పంటలను కొనాలి
- ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్




**వరంగల్, అక్టోబర్ 25 (మనసులో మాట):**

ఆరుగాలం కష్టించి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టిన రైతులు ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని పంటలు పండిస్తే సరైన మద్దతు ధర కల్పించకుండా పరోక్షంగా మార్కెట్ దోపిడీకి సహకరిస్తూ రైతాంగాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేస్తున్నారని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే యాసంగి వరి ధాన్యం బోనస్ రైతుల ఖాతాలో జమ చేయకపోవడమేనని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. శనివారం అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) ఆధ్వర్యంలో రైతుల యాసంగి వరి ధాన్యం బోనస్ తక్షణమే చెల్లించాలని, సకాలంలో వరి పత్తి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, మార్కెట్ దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ వరంగల్ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాది రైతు ప్రభుత్వం అని చెబుతూ ఆచరణలో అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని సన్నధాన్యం పండించిన రైతులకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి గత యాసంగిలో కొనుగోలు కేంద్రాల ద్వారా మూడు లక్షల టన్నుల ధాన్యాన్ని లక్షలాది మంది రైతుల వద్ద సేకరించి నాలుగు నెలలు దాటిన రైతులకు రావలసిన 1168 కోట్ల రూపాయల బోనస్ డబ్బులను మాత్రం రైతులకు ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు మంత్రులు ప్రభుత్వ యంత్రాంగం సకాలంలో జీతాలు అలవెన్సు తీసుకుంటూ అన్నం పెట్టే అన్నదాతలకు మాత్రం రావాల్సిన డబ్బులను ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు. వర్షాకాలం వరి ధాన్యం సైతం చేతికి అందే స్థితిలో ఉన్నదని ఇలాంటి పరిస్థితుల్లో తక్షణమే రైతుల బోనస్ డబ్బులను అందించాలని లేకపోతే రైతులను సమీకరించి ఎమ్మెల్యేలు మంత్రుల ఇండ్లను ముట్టడించక తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వం ముందస్తు రైతుల పంటల కొనుగోలు ప్రణాళిక లేకపోవడంతో రైతులు తమ పంటలను అమ్ముకున్న తర్వాత కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం వల్ల దళారులకు లబ్ధి చేకూతున్నది తప్ప రైతులకు ఏమాత్రం ప్రయోజనం లేకపోగా తీవ్రంగా దోపిడికి గురి అవుతున్నారని ఇప్పటికే మొక్కజొన్న రైతులు మద్దతు ధర కన్నా 500 నుంచి 600 రూపాయలు క్వింటాకు నష్టపోయారని ఇప్పుడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అలాగే పత్తి దిగుబడి తగ్గి రైతులు ఇబ్బందులు పడుతుంటే పండిన కొద్ది పాటి పంటను వ్యాపారులు దళారులు క్వింటాకు 6000 మించి కొనడం లేదని దాంతో 2100 రూపాయలు క్వింటాకు నష్టపోతున్నారని ఎలాంటి పరిస్థితుల్లో తక్షణమే సిసిఐ కొనుగోలు కేంద్రాలను వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేసి మద్దతు ధరతో వరి పత్తి పంటలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మద్దతు ధర కన్నా తక్కువ కొనుగోలు చేసే వ్యాపారులపై దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ అధికారికి మెమోరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కోశాధికారి సింగతి మల్లికార్జున్ సహాయ కార్యదర్శి గోనె రామచందర్ రైతు ప్రజా సంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు నర్ర ప్రతాప్ వంగల రాగసుధ మాలోత్ సాగర్ సుంచు జగదీశ్వర్ ముక్కెర రామస్వామి గుగులోత్ అరుణ్ నాయక్ ఐతమ్ నాగేష్ శివ కుమారస్వామి బుడిమే సురేందర్ కలకోట్ల యాదగిరి ఎల్లబోయిన రాజు గణిపాక ఓదెలు సింగారపు దాసు జక్కా అశోక్ విజయ రాంబాబు మల్లయ్య లతోపాటు వందలాది మంది రైతులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**హన్వాడ, అక్టోబర్ 25 (మనసులో మాట):**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని లక్ష్యం సాధించేందుకు కష్టపడి చదవాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శనివారం హన్వాడ మండలంలో కె.జి.బి.వి ని, ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రను, ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. హన్వాడ మండల కేంద్రం లో కె .జి.బి.వి ని తనిఖీ చేశారు. ఆరవ తరగతి విద్యార్థులతో విద్యా బోధన, భోజనం నాణ్యత, ఇతర సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదిలో చెత్తాచెదారం గమనించి గమనించి తరగతి గదిని శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఉదయం అల్పాహారం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు తరగతి గదులు, చుట్టుపక్కల పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసుకోవాలని,పరిసరాలు శుభ్రంగా లేకపోతే పిల్లలకు ఆరోగ్య సమస్యలు వస్తాయని ఉపాధ్యాయులను ఆమె ఆదేశించారు. తర్వాత ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. బయట ఆడుకుంటున్న విద్యార్థుల చేతి గోళ్ళు గమనించి పెరిగిన వెంటనే తీసుకోవాలని.,వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ వారికి వివరించారు. పదవ తరగతి చదువుతున్న తరగతి వెళ్ళి విద్యార్థులతో మాట్లాడారు . విద్యార్థులు ప్రతి సబ్జెక్టు పై అవగాహన కలిగి ఉండాలని, గణిత శాస్త్రం, భౌతిక శాస్త్రం సబ్జెక్టులపై ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ సంవత్సరం వార్షిక పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. ఏ సబ్జెక్ట్ లో నైనా సందేహాలు ఉంటే సంబంధిత ఉపాధ్యాయులతో నివృత్తి చేసుకోవాలని సూచించారు.. ఉపాధ్యాయులతో బోధనాభ్యాసన పై చర్చించి తెలుసుకున్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. పి.హెచ్.సి.లో ప్రతిరోజు ఓ.పి. నమోదు గురించి అడుగగా, 100 నుంచి 150 వరకు ఉంటుందని వైద్య సిబ్బంది తెలిపారు. ఆసుపత్రిలో లేబర్ రూం ను, ల్యాబ్ టెక్నీషియన్, ఐ.పి వార్డ్ , ఫార్మసీ సందర్శించి పరిశీలించారు. అక్కడున్న సిబ్బంది మాట్లాడుతూ మాకు టాయిలెట్స్ ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు . పి.హెచ్ సి.లో ప్రసవాలు గురించి తెలుసుకున్నారు ఆసుపత్రిలో మందులు కొరత లేదని కలెక్టర్ కు సిబ్బంది తెలిపారు. కలెక్టర్ వెంట మండల అధికారులు ఉన్నారు.

# మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శ



**పెద్దమందడి, అక్టోబర్ 25 (మనసులో మాట):**

పెద్దమందడి మండల పరిధిలోని, జంగమయ్యపల్లి, ముందరి తండా, అల్వాల గ్రామంలోని పలువురు మృతుల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మేఘారెడ్డి పరామర్శించారు. జంగమయ్యపల్లి గ్రామానికి చెందిన శకుంతల, చెన్నమ్మ, మాసమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో, ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతురాల చిత్రపటాల కు నివాళులర్పించారు. ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అందేవిధంగా ముందరి తాండ చెందిన గోపాల్, సాలమ్మల కూతురు జ్యోతి ఇటీవల మృతి చెందడంతో ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను పరామర్శించి జ్యోతి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అల్వాల గ్రామానికి చెందిన షకీల్ పాషా గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు షకీల్ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జంగమయ్యపల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, బాలరాజు, మల్లేష్, నరసింహ, యాదగిరి, సురేందర్ గౌడ్, వేణు గౌడ్, మన్యం, బుచ్చన్న, శంకర్ నాయక్, అల్వాల గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు సుదర్శన్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి తో,పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రక్తదాతలు ప్రాణదాతలుగా నిలిచిపోతారు

- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి, అక్టోబర్ 25 (మనసులో మాట):**

రక్తదాతలు ప్రాణదాతలుగా నిలిచిపోతారని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శనివారం పోలీసు ప్రధాన కార్యాలయంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛంద ఉచిత మెగా రక్తదాన శిభిరంను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎందరో పోలీసుల వీరుల త్యాగాల ఫలితం మనమంతా ప్రశాంత జీవితాన్ని గడుపుతున్నామని, దేశం, సమాజం భవిష్యత్తు తరాల కోసం ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివిన్నారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ ఆపద సమయాలలో ప్రాణాలను నిలిపే రక్తంను దానం చేయడం ద్వారా ప్రాణ దాతలుగా నిలిపోతారన్నారు. దాదాపు పాల్గొని 252 మంది, రక్తదాన శిబిరంలో వనపర్తి సీఐ, కృష్ణయ్య,రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, పెబ్బేరు ఎస్సై యుగంధర్ రెడ్డి, వనపర్తి పట్టణ ఎస్సై హరిప్రసాద్, వనపర్తి రూరల్ 2వ ఎస్సై వేణుగోపాల్, చిన్నంబావి ఎస్సై జగన్, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు వినోద్, పోలీసు అధికారులు, సిబ్బంది, యువకులు, వివిధ విద్యార్థిసంఘాల నాయకులు, స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరిని ఎస్పీ గిరిధర్ ప్రత్యేక అభినందనలు తెలిపి, రక్త దాతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వనపర్తి సాయుధ దళ అదనపు ఎస్పీ వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పీ ఉమామహేశ్వరరావు, వనపర్తి, కొత్తకోట, ఆత్మకూరు సీఐలు కృష్ణయ్య, రాంబాబు, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, నిస్వార్థ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు అరవింద్, జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల పంచమి



**వరంగల్, అక్టోబర్ 25 (మనసులో మాట):**

గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధిలోని పెరుకవాడలో శనివారం నాగుల పంచమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఎల్లమ్మ గుడిలో భక్తులు పోటెత్తారు. అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక నాయకురాలు ముద్దసాని రాధిక నాగదేవత విగ్రహానికి పాలతో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు.

# నాగేంద్రుడికి ఘనంగా పూజలు

ఊరూరా నాగుల చవితి వేడుకలు



**మంథని, అక్టోబర్ 25 (మనసులో మాట):**

నాగుల చవితి వేడుకలు శనివారం భక్తులు ఘనంగా జరుపుకున్నారు. మంథని పట్టణంలోని నాగుల సంధిలో గల నాగమయ్య పుట్ట వద్ద భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం నాలుగు గంటల నుండి సాయంత్రం వరకు వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని నూతన వస్త్రాలను, అనేక రకాలైన పదార్థాలతో పాటు పండ్లు ఫలాలు నైవేద్యంగా సమర్పించారు. నాగుల చవితి రోజున ఉపవాసం ఉంది స్వామివారి సేవ చేస్తే సకల గోశాల నివారణ జరుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అలాగే మంథని మండలంలోని ఎంతో ప్రత్యేకత గల గాజులపల్లి లోని నాగమయ్య పుట్టను, కూచిరాజుపల్లెలోని నాగమయ్యను వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఈ రోజున 108 సార్లు శ్రీ నాగేంద్ర య నమః అని జపిస్తే నాగమయ్య కుక్కకు పాత్రులు అవుతారు. అలాగే బియ్యపిండి పాలు చక్కెరతో చేసిన చమిలిని బ్రాహ్మణునికి సమర్పిస్తే నాలుగవత ఎంతో తృప్తి చెందుతుందని శాస్త్రాలలో చెప్పబడింది.

# సీసీఐ పత్తి కొనుగోలు ప్రారంభం



**కొడంగల్, అక్టోబర్ 25 (మనసులో మాట):**

కొడంగల్ మండలంలోని ఎంఎస్ విజయ్ పత్తి మిల్లులో శనివారం సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కడా అధికారి వెంకటరెడ్డి, తెలంగాణ మార్కెటింగ్ జెడిఎ మల్లేశం, వికారాబాద్ జిల్లా ఎంవో సారంగపాణి, వికారాబాద్ జిల్లా డీఏవో రాజరత్నం, కొడంగల్ ఏడిఏ శంకర్ నాయక్, ఏవో లావణ్య ఏఎంసీ చైర్మన్ అంబయ్య గౌడ్, మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్ముక్, పిఎసిఎస్ చైర్మన్ కె. శివకుమార్ గుప్తా, ఏఎంసీ సెక్రటరీ శ్రీనివాస్, దత్తు, మిల్లు యజమాని వినోద్ కుమార్, రైతులు పాల్గొన్నారు

# గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి రూ.50 కోట్లు

ముఖ్యమంత్రికి మేయడర్ ధన్యవాదాలు

**వరంగల్, అక్టోబర్ 25 (మనసులో మాట):**



గ్రేటర్ వరంగల్ నగర అభివృద్ధికి ప్రత్యేకంగా రూ.50 కోట్లు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ మహా నగరాభివృద్ధికి ఈ నిధులు రావడానికి ప్రత్యేక చొరవ చూపిన జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జిల్లాకు చెందిన రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ ( సీతక్క)తో పాటు జిల్లాకు చెందిన శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కే ఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, కడియం శ్రీహరి ఇతర ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మేయర్ తెలిపారు.

# ఆఖరి వన్డేలో భారత్ ఘన విజయం

### టీమ్ఇండియా ఆల్‌రౌండ్ ప్రదర్శన
### 38.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించిన భారత్
### హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ బ్యాట్‌తో విధ్వంసం
### కోహ్లీ అద్భుతమైన హాఫ్ సెంచరీ నమోదు



ఆస్ట్రేలియా వన్డే సిరీస్‌ను భారత్ విజయంతో ముగించింది. సిడ్నీ వేదికగా శనివారం జరిగిన మూడో వన్డేలో టీమ్ఇండియా ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఘన విజయం సాధించింది. స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ (121), విరాట్ కోహ్లీ (74) చెలరేగడంతో 237 పరుగుల లక్ష్యాన్ని భారత్ 38.3 ఓవర్లలోనే ఛేదించింది. ఆసీస్ బౌలర్లలో జోష్ హేజిల్?వుడ్ 1 వికెట్ దక్కించుకున్నాడు. సెంచరీతో కదం తొక్కిన రోహిత్ శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది. 237 లక్ష్య ఛేదనను రోహిత్– గిల్ ధాటిగానే ఆరంభించారు. కెప్టెన్ శుభ్?మన్ గిల్ (24), రోహిత్ బౌండరీలు బాదడంతో జట్టు స్కోర్ 10 ఓవర్లకు 60 దాటింది. ఈ దశలో గిల్‌ను హేజిల్‌వుడ్ ఔట్ చేశారు. ఆ తర్వాత ఆసీస్‌కు మరో వికెట్ దక్కలేదు. విరాట్ కోహ్లీతో రోహిత్ చాలా రోజుల తర్వాత భారీ పార్ట్?నర్షిప్ నిర్మించాడు. ఈ ఇద్దరూ స్వేచ్ఛగా బ్యాటింగ్ చేస్తు స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. ఈ క్రమంలోనే రోహిత్ సెంచరీ, విరాట్ హాఫ్ సెంచరీ పూర్తి చేశారు.వన్డేల్లో హిట్?మ్యాన్?కు ఇది 33వ శతకం కావడం విశేషం. అటు విరాట్?కు ఇది 75వ వన్డే హాఫ్ సెంచరీ. సెంచరీ తర్వాత రోహిత్ స్పీడ్ పెంచాడు. మ్యాథ్యూ షార్ట్ వేసిన 38వ ఓవర్లో రోహిత్ సిక్స్, ఫోర్ బాదగా, ఆ తర్వాతి ఓవర్లో విరాట్ బౌండరీ కొట్టి మ్యాచ్?ను ముగించాడు. రో– కో జోడీ ఈ ఇన్నింగ్స్?తో అభిమానులకు ట్రీట్ ఇచ్చింది. ఈ ఇద్దరూ రెండో వికెట్‌కు 169 బంతుల్లో 168 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆసీస్ 46.4 ఓవర్లలో 236 పరుగులకు ఆలౌటైంది. మ్యాట్ రేన్‌షా(58 బంతుల్లో 2 ఫోర్లతో 56) హాఫ్ సెంచరీతో రాణించగా.. మిచెల్ మార్ష్(41), మాథ్యూ షార్ట్(30) విలువైన ఇన్నింగ్స్ ఆడారు. భారత బౌలర్లలో హర్షిత్ రాణా(4/39) నాలుగు వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ తలో వికెట్ తీసారు. వాషింగ్టన్ సుందర్(2/44) రెండు వికెట్లు పడగొట్టాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు ఆసీస్‌కు ఓపెనర్లు ట్రావిస్ హెడ్(29), మిచెల్ మార్ష్(41) శుభారంభం అందించారు. తొలి వికెట్‌కు 61 పరుగులు జోడించిన అనంతరం సిరాజ్ బౌలింగ్‌లో ట్రావిస్ హెడ్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో తొలి పవర్ ప్లేలో ఆసీస్ వికెట్ నష్టానికి 63 పరుగులు చేసింది. అనంతరం మాథ్యూ షార్ట్‌తో కలిసి మిచెల్ మార్ష్ ఆచితూచి ఆడే ప్రయత్నం చేశాడు. కానీ హాఫ్ సెంచరీకి చేరువైన అతన్ని అక్షర్ పటేల్ క్లీన్ బౌల్డ్ చేసి పెవిలియన్ చేర్చాడు. ఆ కాసేపటికే మాథ్యూ షార్ట్(30)ను వాషింగ్టన్ సుందర్ ఔట్ చేయగా.. అలెక్స్ క్యారీ(24)ని శ్రేయస్ అయ్యర్ స్టన్నింగ్ క్యాచ్‌తో హర్షిత్ రాణా ఔట్ చేశాడు. ఈ క్యాచ్ అందుకునే క్రమంలో అయ్యర్ పక్కటెముకలకు తీవ్ర గాయమైంది. ఓవైపు వికెట్లు పడినా మరోవైపు మ్యాచ్ రేన్‌షా 48 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అతన్ని వాషింగ్టన్ సుందర్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. ఆ వెంటనే మిచెల్ ఓవెన్‌ను హర్షిత్ రాణా ఔట్ చేయగా.. మిచెల్ స్టార్క్‌ను కుల్దీప్ యాదవ్ క్లీన్ బౌల్డ్ చేశాడు. నాథన్ ఎల్లిస్(16)ను ప్రసిధ్ కృష్ణ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆడమ్ జంపాతో కలిసి కూపర్ కాన్లీ కాసేపు పోరాడాడు. ప్రసిధ్ కృష్ణ బౌలింగ్‌లో బౌండరీలు రాబట్టాడు. అతనితో పాటు జోష్ హాజెల్ వుడ్(0)ను ఔట్ చేసిన హర్షిత్ రాణా ఆసీస్ ఇన్నింగ్స్‌కు తెరదించాడు. అనంతరం భారత్ 38.3 ఓవర్లలో వికెట్ నష్టానికి 232 పరుగులు 69 బంతులు మిగిలి ఉండగానే సునాయస విజయాన్నందుకుంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(24) మరోసారి విఫలమవ్వగా.. ఆసీస్ బౌలర్లలో జోష్ హాజెల్ వుడ్ ఒక వికెట్ పడగొట్టాడు. సెంచరీతో చెలరేగిన రోహిత్ శర్మ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ లభించింది. బుధవారం నుంచి భారత్, ఆస్ట్రేలియా మధ్య ఐదు టీ20ల సిరీస్ ప్రారంభం కానుంది. 237 పరుగుల స్వల్ప లక్ష్యఛేధనలో టీమిండియాకు శుభారంభం దక్కింది. శుభ్‌మన్ గిల్(24) త్వరగానే ఔటైనా... తొలి వికెట్‌కు 69 పరుగుల భాగస్వామ్యం లభించింది. క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీతో కలిసి రోహిత్ శర్మ చెలరేగాడు. 63 బంతుల్లో రోహిత్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. విరాట్ కోహ్లీ తనదైన శైలిలో చెలరేగాడు. 56 బంతుల్లో కోహ్లీ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. రోహిత్ భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. 105 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 105 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ ఇద్దరూ కలిసి రెండో వికెట్‌కు 168 పరుగుల భాగస్వామ్యాన్ని అందించారు.

## మేం మళ్లీ ఆడుతామో లేదో తెలియదు

### రోహిత్ శర్మ సంచలన వ్యాఖ్యలు




తాను, విరాట్ కోహ్లీ మళ్లీ ఆస్ట్రేలియా పర్యటనలో ఆడుతామో లేదో తెలియదని టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ అన్నాడు. కానీ ఆస్ట్రేలియా గడ్డపై ఆడిన ప్రతీ క్షణాన్ని ఆస్వాదించామని హిట్ మ్యాన్ చెప్పుకొచ్చాడు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా సిడ్నీ వేదికగా జరిగిన ఆఖరి వన్డేలో రోహిత్ శర్మ(125 బంతుల్లో 13 ఫోర్లు, 3 సిక్స్‌లతో 121 నాటౌట్) అజేయ సెంచరీతో చెలరేగగా.. విరాట్ కోహ్లీ(81 బంతుల్లో 7 ఫోర్లతో 74 నాటౌట్) అజేయ అర్ధశతకంతో రాణించాడు. దాంతో ఈ మ్యాచ్‌లో టీమిండియా 9 వికెట్ల తేడాతో ఆసీస్‌ను చిత్తు చేసింది. ఈ విజయానంతరం దిగ్గజ క్రికెటర్లు రవి శాస్త్రి, ఆడమ్ గిల్‌క్రిస్ట్‌లతో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియాకు హిట్ మ్యాన్ ధన్యవాదాలు తెలిపాడు.'నాకు ఆస్ట్రేలియా పర్యటనకు రావడం ఎప్పుడూ ఇష్టమే. సిడ్నీ వేదికగా ఆడటం సంతోషంగా ఉంటుంది. నా తొలి ఆసీస్ పర్యటన 2008 నుంచి మధుర జ్ఞాపకాలు ఉన్నాయి. ఈ పర్యటన కూడా చాలా సరదాగా గడిచింది. మేం మళ్లీ క్రికెటర్లుగా ఆసీస్‌కు వస్తామో లేదో తెలియదు. కానీ నేను ఈ గడ్డపై ప్రతీ క్షణాన్ని ఆస్వాదించాను. గత 15 ఏళ్లలో మేం సాధించిన ఘనతల కంటే క్రికెట్ ఆడటాన్ని ఎక్కువగా ఆస్వాదించాం. ఆసీస్ గడ్డపై ఆడటం నాకు ఎప్పుడూ ఇష్టమే. విరాట్ కోహ్లీకి కూడా ఇలానే ఉంటుందని అనుకుంటున్నాను. ఆస్ట్రేలియాకు ధన్యవాదాలు'అని రోహిత్ తెలిపాడు.ఈ మ్యాచ్‌లో సెంచరీతో చెలరేగిన రోహిత్ శర్మకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్‌తో పాటు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్ దక్కింది. ఈ సందర్భంగా తన ప్రదర్శన గురించి మాట్లాడిన రోహిత్.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'ఆస్ట్రేలియా కండిషన్స్ ఎప్పుడూ ఇలానే ఉంటాయి. ఇక్కడ రాణించడం అంత సులువు కాదు. నేను సుదీర్ఘ కాలం క్రికెట్ ఆడలేదు. కానీ ఈ పర్యటన కోసం బాగా సిద్ధమయ్యాను. మేం ఈ సిరీస్ గెలవలేకపోయాం. కానీ మాకు చాలా సానుకూల అంశాలు ఉన్నాయి. యువ ఆటగాళ్లు చాలా విషయాలు నేర్చుకున్నారు.'అని రోహిత్ శర్మ తెలిపాడు.

## పెద్ద గండం నుంచి గట్టెక్కా..

### ఆట ఎప్పటికప్పుడూ కొత్త పరీక్ష పెడుతుంది
### టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ



పెద్ద గండం నుంచి గట్టెక్కానని టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తెలిపాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో సుదీర్ఘ అనుభవం ఉన్నా ఆట ఎప్పటికప్పుడూ కొత్త పరీక్ష పెడుతుందన్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో వరుసగా రెండు మ్యాచ్‌ల్లో డకౌట్ అయిన తర్వాత అజేయ హాఫ్ సెంచరీతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించడం సంతోషంగా ఉందని కోహ్లీ చెప్పాడు.మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా సిడ్నీ వేదికగా జరిగిన ఆఖరి వన్డేలో రోహిత్ శర్మ(125 బంతుల్లో 13 ఫోర్లు, 3 సిక్స్‌లతో 121 నాటౌట్) అజేయ సెంచరీతో చెలరేగగా.. విరాట్ కోహ్లీ(81 బంతుల్లో 7 ఫోర్లతో 74 నాటౌట్) అజేయ అర్ధశతకంతో రాణించాడు. దాంతో ఈ మ్యాచ్‌లో టీమిండియా 9 వికెట్ల తేడాతో ఆసీస్‌ను చిత్తు చేసింది. ఈ విజయానంతరం దిగ్గజ క్రికెటర్లు రవి శాస్త్రి, ఆడమ్ గిల్‌క్రిస్ట్‌లతో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియాతో పాటు ప్రేక్షకులకు విరాట్ కోహ్లీ ధన్యవాదాలు తెలిపాడు.'అంతర్జాతీయ క్రికెట్‌లో సుదీర్ఘ అనుభవం ఉన్నా ఆట కొత్త దారులను చూపిస్తోంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో డకౌట్ అయిన తర్వాత ఈ మ్యాచ్‌లో రాణించడం సంతోషంగా ఉంది. పెద్ద గండం నుంచి గట్టెక్కిన ఫీలింగ్ కలుగుతోంది. పరిస్థితులు అనుకూలంగా లేనప్పుడు రాణించడం సవాల్‌గా ఉంటుంది. ఈ కఠిన పరిస్థితులే నా అత్యుత్తమ ఆటను బయటకు తీస్తాయి. ఇంకొన్ని రోజుల్లో నాకు 37 ఏళ్లు నిండనున్నాయి. కానీ ఛేజింగ్ ఎప్పుడూ నాలో ఉత్తమమైన ఆటను బయటకు తెస్తుంది. రోహిత్ శర్మతో కలిసి భారీ భాగస్వామ్యం నెలకొల్పడం, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించడం సంతోషంగా ఉంది.రోహిత్‌తో బ్యాటింగ్ చేయడం చాలా ఈజీ. ఈ మ్యాచ్‌లో మేం కండిషన్స్‌ను బాగా అర్థం చేసుకున్నాం. జోడీగా మేం ఆటను ఆస్వాదిస్తాం. బహుషా మేం ఇప్పుడు అత్యంత అనుభవమైన జోడీ కావచ్చు. కానీ మేం కుర్రాళ్లుగా ఉన్నప్పుడే మంచి భాగస్వామ్యంతో జట్టును గెలిపించగలమని గ్రహించాం. మా జోడీ ప్రయాణం 2013లో స్వదేశంలో ఆసీస్‌తో జరిగిన సిరీస్‌లో మొదలైంది. 20 ఓవర్లు మేం ఇద్దరం కలిసి ఆడితే మ్యాచ్‌లు ఏకపక్షంగా ముగుస్తాయని ప్రత్యర్థులకు కూడా తెలుసు. ఆస్ట్రేలియాకు రావడం మాకు చాలా ఇష్టం. ఇక్కడ మేం అత్యుత్తమ క్రికెట్ ఆడాం. ప్రేక్షకులు భారీ సంఖ్యలో హాజరై మాకు మద్దతు ఇచ్చినందుకు ధన్యవాదాలు'అని కోహ్లీ తెలిపాడు.

## బీసీసీఐ ఆదేశాన్ని ధిక్కరించిన సర్ఫరాజ్ ఖాన్




ముంబై బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ విషయంలో భారత క్రికెట్ వర్గాల్లో గందరగోళం నెలకొంది. సౌతాఫ్రికా 'ఏ' జట్టుతో జరగనున్న అనధికార టెస్ట్ సిరీస్‌కు సర్ఫరాజ్ ఖాన్‌ను సెలెక్టర్లు ఆశ్చర్యకరంగా పక్కన పెట్టారు. అంతేకాకుండా జాతీయ జట్టులో స్థానం దక్కాలంటే ముంబై జట్టులో అతను తన కామన్ ప్లేస్ (నం. 5) కంటే పై స్థానంలో బ్యాటింగ్ చేయాలని బీసీసీఐ సూచించినట్లు సమాచారం. అయితే, ముంబై కెప్టెన్ శార్దూల్ ఠాకూర్ ఈ సూచనను దాదాపుగా తోసిపుచ్చారు. తమ బ్యాటింగ్ ఆర్డర్ పటిష్టంగా ఉందని, మార్పు అవసరం లేదని స్పష్టం చేశారు. దీంతో సర్ఫరాజ్ ఖాన్ భవిష్యత్ సెలక్షన్ల కోసం ముంబై జట్టులో ఏ స్థానంలో బ్యాటింగ్ చేయాలనే దానిపై ప్రస్తుతం చర్చ జరుగుతోంది. వెస్టిండీస్ సిరీస్‌కు సెలక్ట్ కాకపోవడంపై నిరాశ చెందిన సర్ఫరాజ్ ఖాన్, సౌతాఫ్రికా 'ఏ'తో జరగనున్న రెండు మ్యాచ్‌ల అనధికార టెస్ట్ సిరీస్‌లో కచ్చితంగా ఆశించాడని సమాచారం. అయితే, అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ అతన్ని ఈ సిరీస్‌కు కూడా విస్మరించింది. దీంతో సర్ఫరాజ్ రంజీ ట్రోఫీలో ముంబై తరపున ఆడాల్సి వచ్చింది. సర్ఫరాజ్ చివరిసారిగా 2024లో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారత్ తరఫున ఆడాడు. జాతీయ జట్టులోకి తిరిగి రావాలంటే, సర్ఫరాజ్ ఖాన్ తన నం.5 ప్లేస్ నుండి పై స్థానంలో బ్యాటింగ్ చేయాలని బీసీసీఐ సూచించినట్లు వార్తలు వచ్చాయి. దీనివల్ల అతను తన సామర్థ్యాన్ని మరింత ప్రదర్శించడానికి అవకాశం ఉంటుందని సెలెక్టర్లు భావించారు. అయితే, ముంబై జట్టు కెప్టెన్ శార్దూల్ ఠాకూర్ ఈ అంశంపై భిన్నంగా స్పందించారు. జమ్మూ కాశ్మీర్‌తో జరిగిన సీజన్ తొలి మ్యాచ్‌లో సర్ఫరాజ్, సీనియర్ ఆటగాళ్లు అజింక్యా రహానే, సిద్దేష్ లాడ్ తర్వాత బ్యాటింగ్ చేశాడు. శార్దూల్ ఠాకూర్ స్పష్టం చేస్తూ.. "మా బ్యాటింగ్ ఆర్డర్ పటిష్టంగా ఉంది, మేము ఎలాంటి మార్పులు చేయాల్సిన అవసరం లేదు" అని అన్నారు. సర్ఫరాజ్ ఖాన్ తిరిగి భారత జట్టులోకి రావడానికి ఇండియా 'ఏ' మ్యాచ్‌లు ఆడాల్సిన అవసరం లేదని శార్దూల్ ఠాకూర్ పేర్కొన్నారు. గాయం నుంచి కోలుకొని తిరిగి ఆడుతున్న సర్ఫరాజ్, స్థిరంగా పరుగులు సాధిస్తే, అతను నేరుగా జాతీయ టెస్ట్ జట్టులోకి తిరిగి రాగలడు అని ఠాకూర్ బలంగా చెప్పారు. "ఇండియా 'ఏ' జట్టు అంతర్జాతీయ క్రికెట్‌కు సిద్ధం చేయాలనుకునే ఆటగాళ్లను చూస్తుంది. అంతర్జాతీయ క్రికెట్ ఆడేందుకు సర్ఫరాజ్‌కు ఇండియా 'ఏ' మ్యాచ్‌లు అవసరం లేదని నేను భావిస్తున్నాను. అతను పరుగులు చేస్తే నేరుగా టెస్ట్ సిరీస్‌లో కూడా ఆడగలడు" అని ముంబై కెప్టెన్ తెలిపారు. సర్ఫరాజ్ ఖాన్ ఏ స్థానంలో బ్యాటింగ్ చేసినా రాణించగల కెపాసిటీ ఉన్న సీనియర్ ఆటగాడని శార్దూల్ ఠాకూర్ కొనియాడారు. "అతను ఒత్తిడితో కూడిన పరిస్థితుల్లో ఎప్పుడూ మంచి ప్రదర్శన ఇచ్చే సీనియర్ ప్రొఫెషనల్. అతను ఏ స్థానంలో బ్యాటింగ్ చేసినా, స్థిరంగా భారీ స్కోర్లు చేస్తూనే ఉంటాడు. అతను నిరాశపరచని స్పెషల్ టాలెంటెడ్ పర్సన్" అని ఠాకూర్ అన్నారు. ప్రస్తుతానికి భారత జట్టు యాజమాన్యం, సెలెక్టర్లు సర్ఫరాజ్ భవిష్యత్తుపై ఇంకా స్పష్టమైన నిర్ణయానికి రాలేదు. దీంతో ముంబై సెలెక్టర్లు, జాతీయ సెలెక్టర్ల మధ్య సమన్వయం లోపించినట్లు కనిపిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో సర్ఫరాజ్ దృష్టి కేవలం భారీ స్కోర్లు చేయడంపైనే ఉంది.

## ఆస్ట్రేలియా మహిళా క్రికెటర్లతో అసభ్య ప్రవర్తన

ఆస్ట్రేలియా మహిళల క్రికెట్ టీం ప్లేయర్లతో భారత్‌లో అసభ్యంగా ప్రవర్తించిన ఘటన కలకలం రేపుతోంది. ఆస్ట్రేలియా జట్టు వన్డే వరల్డ్ కప్ ఆడేందుకు ప్రస్తుతం భారత్‌లో ఉంది. అయితే ఇండోర్ లో ఓ బైకర్ ఇద్దరు ఆస్ట్రేలియా మహిళా క్రికెటర్లను అభ్యకరంగా తాకుతూ వారితో అనుచితంగా ప్రవర్తించాడు. ఇండోర్ అడిషనల్ డిసిపి రాజేష్ దండోటియా ప్రకారం.. గురువారం (అక్టోబర్ 23న) ఉదయం 11 గంటలకు ఈ ఘటన జరిగింది. ఆస్ట్రేలియా జట్టుకు చెందిన ఇద్దరు మహిళా క్రీడాకారిణులు హోటల్ రాడిసన్ బ్లూ నుంచి సమీపంలోని కేఫ్‌కు నడుచుకుంటూ వెళ్తున్నారు. అదే సమయంలో బైక్ మీద వెళ్తున్న ఒక వ్యక్తి వారిని అనుసరించి తాకుతూ అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఆ వెంటనే బైక్‌తో నిందితుడు పరారయ్యాడు. ఆస్ట్రేలియా మహిళల జట్టు భారతదేశంలో వన్డే ప్రపంచ కప్ ఆడటానికి వచ్చిందని తెలిసిందే. ఆస్ట్రేలియా ప్లేయర్లు వెంటనే జట్టు భద్రతా అధికారి డెన్నీ సిమన్స్ కు ఎస్ఓఎస్ నోటిఫికేషన్ పంపారు. ఆ తర్వాత సెక్యూరిటీ టీమ్, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఎంఐజి పోలీస్ స్టేషన్ పోలీసులు వెంటనే చర్యలు చేపట్టారు. సిసిటివి ఫుటేజ్ ద్వారా నిందితుడిని గుర్తించి అరెస్టు చేశారు. నిందితుడ్ని ఆజాద్ నగర్‌కు చెందిన అఖిల్ ఖాన్ అని గుర్తించారు. ఈ ఘటనతో అంతర్జాతీయ క్రీడాకారులు సిటీలో ఉన్నప్పుడు ఇండోర్ పోలీసుల భద్రతా ఏర్పాట్లపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పోలీసులు కేసు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఈ కేసుపై ఇండోర్ అడిషనల్ డిసిపి రాజేష్ దండోటియా స్పందించారు. ఆస్ట్రేలియా మహిళా క్రికెటర్లను తాకుతూ, అసభ్యకరంగా ప్రవర్తించిన నిందితుడు అఖీల్ ఖాన్‌ను అరెస్టు చేశామన్నారు. హోటల్‌లో పోలీసులు ఉన్నారని, అయితే సెక్యూరిటీ విషయంలో ఎక్కడ లోపం జరిగిందో పరిశీలిస్తున్నామని తెలిపారు. హోల్కర్ స్టేడియంలో ఇంగ్లాండ్ తో జరిగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో విజయం సాధించిన మరుసటి రోజు ఆస్ట్రేలియా మహిళా జట్టులోని ఇద్దరు క్రికెటర్లు ఇండోర్‌లోని ఒక కేఫ్‌కు నడుచుకుంటూ వెళుతున్నారు. ఆ సమయంలో ఒక బైకర్ వారిని ఫాలో అయి అనుచితంగా తాకినట్లు క్రికెట్ ఆస్ట్రేలియా ధృవీకరించింది. ఈ విషయాన్ని జట్టు భద్రతా సిబ్బంది పోలీసులకు రిపోర్ట్ చేశారని తెలిపింది. మహిళల ప్రపంచ కప్ 2025 చివరి దశకు చేరుకుంటోంది. నాలుగు జట్లు సెమీఫైనల్స్ కు చేరగా జాబితాలో తొలి జట్టుగా ఆస్ట్రేలియా నిలిచింది. ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, భారతదేశం కూడా సెమీ–ఫైనల్ చేరాయి.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# ఆకట్టుకుంటోన్న బాహుబలి ట్రైలర్



పాన్ ఇండియాను ఊపేసిన బాహుబలి రెండు చిత్రాలు ఒక్కటిగా రాబోతున్నాయి. పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా 'బాహుబలి' చిత్రాన్ని మరోసారి విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో అక్టోబర్ 31న మూవీని విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చిత్రబృందం తాజాగా ట్రైలర్‌ను విడుదల చేయగా విపరీతంగా వైరల్ అవుతోంది. ఇద్దరు మిత్రులు.. ఒక సింహాసనం, ఇద్దరు మహిళలు.. ఒక యుద్ధం, రెండు వాగ్దానాలు.. ఒక ఉల్లంఘన, రెండు చిత్రాలు.. ఒక అనుభవం పేరుతో చిత్రబృందం ఆకట్టుకునేలా ట్రైలర్‌ను తీర్చిదిద్దింది.






# రెండులారీల థాంక్స్..అల్లు అర్జున్‌కు శివ రిప్లై

నాగార్జున హీరోగా రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం శివ నవంబర్ 14న ఈ సినిమా రీరిలీజ్ కానుంది. ఈ సందర్భంగా అల్లు అర్జున్ ప్రత్యేక వీడియో విడుదల చేశారు. తెలుగు ఇండస్ట్రీ గురించి చెప్పాల్సి వస్తే.. 'శివ'కు ముందు.. తర్వాత అని చెబుతారని అన్నారు. ఈ రీరిలీజ్‌ను సెలబ్రేట్ చేసుకోవడానికి రెండు లారీల పేపర్స్ తీసుకెళ్లండి అని అభిమానులకు చెప్పారు. ఈ వీడియోను పోస్ట్ చేసిన నాగార్జున.. 'డియర్ అల్లు అర్జున్ .. రెండు లారీల థాంక్స్..' అని క్యాప్షన్ పెట్టారు.

# ఖైదీ-2 సీక్వెల్‌లో బిజీగా లోకేశ్ కనగరాజ్



దర్శకుడు లోకేష్ కనగరాజ్ చివరిగా రజనీకాంత్ హీరోగా కూలీ అనే సినిమా చేశాడు. అతని గత సినిమాలతో పోలిస్తే, ఆ సినిమా ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోలేదు. చెప్పుకోదగ్గ కలెక్షన్స్ వచ్చాయి, కానీ లోకేష్ కెరీర్‌లోనే అది వీకెస్ట్ వర్క్ అనే ముద్ర పడింది. ఈ సినిమా తర్వాత కమల్ హాసన్, రజనీకాంత్ కలిసి చేస్తున్న సినిమా కూడా లోకేష్ కనగరాజ్ డైరెక్ట్ చేస్తాడని అందరూ భావించారు. అయితే, అది నిజం కాదని తర్వాత తెలిసింది. అయితే, ఎట్టకేలకు మ-రోసారి రజనీకాంత్ అనే సినిమా చేసి హిట్ కొట్టాలని ఆయన ప్రయత్నం చేసినట్టు కూడా వార్తలు వచ్చాయి. అయితే, ఆ వార్తలన్నీ కేవలం ప్రచారానికే పరిమితమయ్యాయి. తాజాగా అందుతున్న సమాచారం మే-రకు, లోకేష్ తన తర్వాతి సినిమాగా కార్తి హీరోగా నటించిన ఖైదీ సినిమాకి సీక్వెల్‌గా ఖైదీ 2 చేయబోతున్నాడు. ఈ సినిమా లోకేష్ కనగరాజ్ సినిమాకి యూనివర్స్‌లో భాగంగా ఉండబోతోంది. ఈ సినిమాకి సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు మొదలైనట్లుగా అధికారిక సమాచారం. కార్తి హీరోగా వచ్చిన ఖైదీ సినిమా అప్పట్లో పెద్ద బ్లాక్ బస్టర్ హిట్ అయింది. దానికి సీక్వెల్‌గా ప్లాన్ చేస్తున్నా, ఖైదీ 2 ఎలా ఉండబోతుందా అని ఆసక్తి రేగుతోంది.

# ది గర్ల్ ఫ్రెండ్..అందరికీ కనెక్ట్ అయ్యే కథ

రష్మిక ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలు. అల్లు అరవింద్ సమర్పకులు. ఇందులో రష్మికకు జోడీగా దీక్షిత్‌శెట్టి నటిస్తున్నారు. నవంబర్ 7న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత ధీరజ్ మాట్లాడుతూ.. రష్మిక ఈ సినిమాపై ఎంతో నమ్మకంగా ఉన్నారని.. విడుదలయ్యాక రెమ్యూనరేషన్ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఇటీవల జరిగిన కర్నూలు బస్సు ప్రమాదం తనను తీవ్రంగా కలచివేసిందని రష్మిక విచారం వ్యక్తం చేశారు. జాగ్రత్తగా ఉండండి అని అందరూ చెబుతారని.. కానీ, అలాంటి పరిస్థితుల్లో మన చేతిలో ఏమీ ఉండదన్నారు. ఇక సినిమా గురించి మాట్లాడుతూ ఇది ప్రేమకథే కానీ.. ఇప్పటివరకూ ఇలాంటి కథను ఎవరూ తెరకెక్కించలేదన్నారు. చాలా సున్నితమైన కథతో దీన్ని రూపొందించారు. ఈ సినిమా కచ్చితంగా అందరికీ కనెక్ట్ అవుతుంది. నాకు బాక్సాఫీసు నంబర్లు, సక్సెస్ తెలియవు.. ఆడియన్స్‌కు మంచి కథ చెప్పాలని మాత్రమే ఆలోచిస్తాను అని చెప్పారు. రిలేషన్‌లో ఉన్నవారు ఎవరైనా ఈ సినిమాకు కనెక్ట్ అవుతారు. నిజజీవితాలకు దగ్గరగా ఉంటుందీ చిత్రం. నా టీమ్ సపోర్ట్ వల్లే ఈ సినిమాను రూపొందించగలిగాను. ట్రెండ్‌లో ఉన్న అంశాలతోనే సినిమాలు తెరకెక్కించాలి అనే ఆలోచనను పక్కనపెట్టి ఒక మంచి కథతో మీ ముందుకు వచ్చాం. ప్రేక్షకుల సపోర్ట్ కావాలి. దీక్షిత్, రష్మిక గురించి చాలా చెప్పాలి. ఏ దర్శకులకైనా ఇలాంటి నటీనటులు దొరకడం అదృష్టం. వారి పాత్రలకు జీవం పోశారు. ఈ ఇద్దరూ ఇరగదీశారు. 13 ఏళ్ల నుంచి ఈ కథ గురించి ఆలోచిస్తున్నాను. నేను హాస్టల్‌లో ఉన్నప్పుడు జరిగిన ఓ చిన్న సంఘటన ఈ సినిమాకు పునాది. 5 ఏళ్ల క్రితం దాన్ని స్క్రీన్‌ప్లేగా రాసుకున్నాను. అది ఇన్ని రోజులకు మీ ముందుకు వచ్చిందని రాహుల్ రవీంద్రన్ అన్నారు. దీక్షిత్‌శెట్టి, రష్మిక అద్భుతంగా నటించారు. కచ్చితంగా ఈ చిత్రానికి అవార్డు వస్తుంది. రష్మిక అనడం కంటే ఇండియన్ క్రష్మిక అనాలేమో. ఈ సినిమాకు ప్రేయసితో వెళ్లే అబ్బాయిలు జాగ్రత్తగా ఉండాలి. ÷-లక్లైమాక్స్ అయ్యాక ఆ అమ్మాయి మిమ్మల్ని హగ్ చేసుకుంటే మీరు మంచి బాయ్‌ఫ్రెండ్.. సైలెంట్‌గా వెళ్లిపోతే మాత్రం కొట్టడం ఖాయం అని బన్నీ వాసు సరదాగా చెప్పారు.



# పురుషాధిక్యంలో మౌనమే సమాధానం

## కాజోల్ టాక్ షోలో జాన్వీ ఆసక్తికర విషయాలు

పురుషాధిక్య ప్రపంచంలో నెగ్గుకురావాలంటే కొన్నిసార్లు మౌనంగా ఉండాల్సిందేనని నటి జాన్వీకపూర్ అభిప్రాయపడ్డారు. తాను ఎన్నోసార్లు అలా ఉన్నానని చెప్పారు. పరిశ్రమలో కొన్నిసార్లు ఎదుర్కొంటోన్న సమస్యలపై ఆమె 'టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్' టాక్ షోలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దర్శకనిర్మాత కరణ్‌జోహార్‌తో కలిసి జాన్వీ సందడి చేశారు. సినీ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి ఇండస్ట్రీకి వచ్చాను. అయినప్పటికీ కొన్ని విషయాలు ఇక్కడికి వచ్చాకే నేర్చుకున్నాను. ఇక్కడ కొనసాగాలంటే పురుష అహంకారాన్ని ఎదుర్కోవాలి. నలుగురు మహిళలు ఉన్న ప్రదేశంలో నేను ధైర్యంగా నా అభిప్రాయాన్ని వ్యక్తం చేయగలను.. కానీ, అదే ప్రదేశంలో నలుగురు పురుషులు ఉంటే మాత్రం నేను నా అభిప్రాయాన్ని వ్యక్తంచేయలేను. ఎందుకంటే వారు నొచ్చుకోకుండా వెల్లడించాల్సి ఉంటుంది. దీనికి చాలా నేర్పు ఉండాలి. నేను ఈ విషయంలో ఎన్నో పోరాటాలు చేశాను. ఒక్కోసారి మనల్ని మనం తక్కువ చేసుకోవాలి. ఎంత గొప్పగా నటించే సామర్థ్యం ఉన్నప్పటికీ అవతలి వారి కోసం కొంచెం తగ్గి నటించాల్సి వస్తుంది. అలాగే మరికొన్నిసార్లు మనకు నచ్చని విషయాలను 'ఇది నాకు నచ్చలేదు.. నేను చేయను' అని చెప్పే బదులు.. నాకు అర్థం కావడం లేదు అని చెప్పాల్సిన పరిస్థితులు వచ్చాయి. ఎన్నో రాజకీయాలను ఎదుర్కోవాలని జాన్వీకపూర్ చెప్పారు. ఈ విషయాలన్నీ ఆ షో వ్యాఖ్యాతల్లో ఒకరైన ట్వింకిల్ ఖన్నా అంగీకరించారు. తాను కూడా 1990ల్లో పరిశ్రమలో ఉన్నప్పుడు ఇలాంటి ఇబ్బందులను ఎదుర్కొన్నట్లు తెలిపారు. ఈ విషయం తనకు ఇప్పటికీ అర్థం కాదని పేర్కొన్నారు. ఇటీవల కూడా జాన్వీకపూర్ నెపోటిజం గురించి తన అభిప్రాయాన్ని ధైర్యంగా చెప్పారు. బయట వ్యక్తుల కష్టాలు వినడానికి అందరూ ఆసక్తి చూపుతారు కానీ, ఇండస్ట్రీకి చెందినవారు ఇబ్బందులు పడుతున్నామంటే ఎవరూ వినరని తెలిపారు. స్టార్ కిడ్స్ ఇబ్బందులు చెప్పినా విడ్డూరంగా ఉంటాయన్నారు. ప్రస్తుతం రామ్‌చరణ్-బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న 'పెద్ది'లో నటిస్తున్నారు. ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 27న థియేటర్లలోకి రానుంది.

# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## రాయలసీమ

కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప




## మదర్ తెరిసా ఎంబీఏ కళాశాలలో కృత్రిమ మేదస్సు



**పలమనేరు అక్టోబర్ 26 ( మనసులో మాట ):** పట్టణ సమీపంలోని మదర్ థెరిసా ఎంబీఏ కళాశాలలో శనివారం కృత్రిమ మేధస్సు ద్వారా ఎంబీఏ మార్కెటింగ్ పై ఎలాంటి ప్రభావం కలుగుతుంది. అనే అంశం మీద జాతీయ వర్క్ షాప్ జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా బెంగళూరుకు చెందిన హైపర్ ఫోర్స్ టెక్నాలజీ సీఈవో సుదర్శన్ పాల్గొని కీలక ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో ద్వితీయ ఎంబీఏ విద్యార్థులు పాల్గొన్నారు. మార్కెటింగ్ లో కృత్రిమ మేదస్సు ద్వారా జరగబోయే పరిణామాలు ఎలా ఉంటాయి. దానిని ఎదుర్కొనడానికి సామర్థ్యాన్ని ఎలా పెంచుకోవాలి అనే విషయాలను సుదర్శన్ విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులందరూ ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎం. రవీంద్రబాబు, చైర్మన్ ఎం ఆర్ సునీల్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, ప్లేస్మెంట్ ఇంచార్జ్ శ్రీ రెడ్డి ప్రసాద్, ఎంబీఏ విభాగపు హెచ్ ఓ డి డాక్టర్ వీణ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత తుఫాన్ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి




**అనకాపల్లి రూరల్, అక్టోబర్ 25: ( మనసులో మాట)** :విశాఖపట్నం రేంజ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గోపీనాథ్ జట్టి ఐపీఎస్ విశాఖపట్నం రేంజ్ పరిధిలో గల అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లా ఎస్పీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రేంజ్ పరిధిలో గల వివిధ జిల్లాల ఎస్పీలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీఐజీ పలు కీలక సూచనలు చేశారు:"మంతా" తుఫాన్ ముప్పు నేపథ్యంలో అన్ని అధికారులు అప్రమత్తంగా ఉండి, అందుబాటులో ఉండాలని, ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన పరికరాలు, వనరులు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.తీరప్రాంత గ్రామాలన్నింటినీ సందర్శించి, మత్స్యకారులు గ్రామస్థులకు తగిన హెచ్చరికలు ఇవ్వాలని సూచించారు.ప్రతి జిల్లాలో 24/7 కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి, తగిన సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. ముంపు ప్రాంతాలు, లోతట్టు గ్రామాలు, రోడ్లను ముందుగానే గుర్తించి భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. దొంగతనాలు, చైన్ స్నాచింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, పాతనేరస్తులు అంతర్రాష్ట్ర గ్యాంగుల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. రాత్రిపూట గస్తీ పెంచి, వ్యూహాత్మక ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.సైబర్ క్రైమ్ కేసుల్లో నిందితులను గుర్తించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని, బాధితులకు ఫ్రీజ్ అయిన డబ్బు తిరిగి అందేలా చూడాలని సూచించారు. డిజిటల్ అరెస్ట్, ఫైనాన్షియల్ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్ వంటి మోసాలను అరికట్టేందుకు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.సోషల్ మీడియా దుర్వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని, తరచుగా అభ్యంతరకర పోస్టులు చేసే వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు.గంజాయి అక్రమ రవాణా పూర్తిగా అరికట్టేందుకు రవాణా మార్గాలను క్షుణ్ణంగా పరిశీలించి, చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.గంజాయి కేసుల్లో పట్టుబడి పోలీస్ స్టేషన్లలో ఉన్న వాహనాలను త్వరితగతిన డిస్పోజల్ చేయాలని సూచించారు. రేంజ్ పరిధిలో శాంతి భద్రతలపై చర్చించి, పోలీస్ అనుమతి లేకుండా ర్యాలీలు, ధర్నాలు, మీటింగ్‌లు నిర్వహించరాదని హెచ్చరించారు.

## ఏపీ ఆర్ ఎస్ ఏ అసోసియేషన్ నూతన డివిజన్ కార్యవర్గం ఎంపిక



**ధర్మవరం అక్టోబర్ 25 (మనసులో మాట):** పట్టణములోని ఆర్డిఓ కార్యాలయంలో ఏపీ ఆర్ ఎస్ ఏ అసోసియేషన్ నూతన డివిజనల్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇందులో డివిజనల్ అసోసియేషన్ సురేష్ కుమార్ – తహశీల్దార్, చెన్నేకొత్తపల్లి. డివిజనల్ ప్రెసిడెంట్ గా ఖతిజూన్ కుబ్రా,ఉపాధ్యక్షులుగా-1. రమణ బాబు ధర్మవరం, ఉపాధ్యక్షులు 2 నరసింహమూర్తి చెన్నై కొత్తపల్లి, ఉపాధ్యక్షులు – 3 సాకే సునీత– రామగిరి,అసోసియేట్ ప్రెసిడెంట్ గా షణ్ముఖ్ కుమార్ యాదవ్, సహకార దర్శి 1 గంగా శంకర్ ధర్మవరం, సహకార దర్శి 2 అహమద్ వలి కనగానపల్లి, సహకార దర్శి 3 ఆదినారాయణ ధర్మవరం, కోశాధికారిగా భాస్కర్ రెడ్డి ముదిగుబ్బ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ 1 నరేష్ కుమార్ రెడ్డి ధర్మవరం, ఎగ్జిక్యూటివ్ నెంబర్ 2 హరి ప్రసాద్ తాడిమర్రి లను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ఎన్నికైన వారు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అధికారులకి అందులో బాటులో వుండి రెవిన్యూ ఉద్యోగుల సమస్యలను అంకిత భావంతో పరిష్కరించుటకు అహర్నిషలు శ్రమిస్తామనీ తెలిపారు. నూతన కమిటీకి రెవెన్యూ కార్యాలయ ఉద్యోగులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు గైకొనండి



**ధర్మవరం అక్టోబర్ 25 (మనసులో మాట):** పట్టణములోని కొన్ని ప్రైవేటు పాఠశాలలలో ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నటువంటి యశోద స్కూలు, జీవన జ్యోతి, కాకతీయ స్కూలు, అయితే నిర్మల పాఠశాలలకు ఉన్న గుర్తింపును రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మూర్తి, కార్యదర్శి శేషం మహేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలో గల ఏవో కతిజున్ కుబ్రా కు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ హాస్టళ్లకు అనుమతి లేకుండా నడుపుతున్నారని, అదేవిధంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ మానసిక ఒత్తిడికి విద్యార్థులను గురి చేయడం దారుణమన్నారు. ఆత్మహత్య చేసుకునే విధంగా ప్రేరేపిస్తున్నటువంటి ఇటువంటి పాఠశాలలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. లేని క్రమంలో దశల వారి ఉద్యమాలకు శ్రీకారం చుడుతామని వారు హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్, గణేష్, నంద పాల్గొన్నారు.

## జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిల కం మధుసూదన్ రెడ్డి భద్రత కల్పించండి



**ధర్మవరం అక్టోబర్ 25 (మనసులో మాట):** ఆంధ్రప్రదేశ్ జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డికి భద్రత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వులను అందజేసింది. ఈ సందర్భంగా చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబ నేపథ్యం, రాజకీయ హోదా దృష్టిలో ఉంచుకొని గతంలో నాకు ప్రభుత్వం (1,1) భద్రత కల్పించడం జరిగిందని తెలిపారు. అనంతరం రాజకీయ కక్షతో ఆ భద్రతను కూడా తొలగించడం జరిగిందన్నారు. తదుపరి తాను హైకోర్టును ఆశ్రయించగా ప్రభుత్వం భద్రతను కొనసాగించాలని ఆదేశించడం జరిగిందన్నారు. జస్టిస్ డాక్టర్ వెంకట జ్యోతిర్మయ ప్రతాప ఆధ్వర్యంలోని ఏక సభ్య ధర్మస్థానం చిలకం మధుసూదన్ రెడ్డికి 1,1 వ్యక్తిగత భద్రత అధికారులతో భద్రత కల్పించాలని పోలీసులను ఆదేశించడం జరిగిందన్నారు. ప్రస్తుతం చిలకం మధుసూదన్ రెడ్డి రాయలసీమ, ధర్మవరం నియోజకవర్గ బాధ్యులుగా రాజకీయంగా ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నందున ఈ భద్రత రావడం జరిగింది. అంతేకాకుండా చిలక మధుసూదన్ రెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తూ వందనాదిమందికి ఉచిత వివాహాలు జరిపిన ఘనత కూడా చిలకంకే దక్కింది. దీంతో నేడు ధర్మవరం నియోజకవర్గం లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న రాజకీయ నాయకులలో చిలకం మధుసూదన్ రెడ్డి ఒకరు కావడం సంతోషం.

# పలమనేరులో దంచుకొట్టిన వర్షం



**పలమనేరు అక్టోబర్ 26 ( మనసులో మాట):** పలమనేరు లో కుండ పోతావర్షం వల్ల జనజీవనం స్తంభించిపోయినది. ఇటీవల వర్షాలకు అన్ని చెరువులు కుంటలు నిండి మొరవ వెళుతున్నాయి. అందులో భాగంగా శనివారం కురిసిన వర్షానికి పట్టణంలో ఉన్న జనతా బజార్ లో కీ ఒక అడుగు మేర నీరు నిలిచిపోవడంతో అందులో ఉన్న వస్తువులన్నీ తడిసి ముద్దయినాయి. జనతా బజార్ లో కీ ఇత పెద్ద వర్షం పడటం ఇదే మొట్టమొదటిసారి. నిత్యవసర వస్తువులన్నీ తడిసి ముద్ద అవడం జరిగిందన్నారు. చాలా వరకు నష్టం జరిగి ఉంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఎక్కడ పనిచేస్తున్న సిబ్బంది మొత్తం జనతా బజార్లోకి వచ్చిన నీరును బకెట్లతో తోడి నీటిని బయట వేస్తున్నారు. ఈ సమాచారాన్ని మేనేజర్ బాలాజీ అధ్యక్షులుకు ఫోన్ ద్వారా తెలియజేశారు.

### జాతీయ స్థాయి నిస్సాడు ఐకాన్ అవార్డు అందుకున్న కేశవ చౌదరి



**పెనుమూరు, అక్టోబర్ 25 ( మనసులో మాట):**2025 సంవత్సరానికి గాను స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్, నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్స్ ( నిసా) అసోసియేషన్ ఆధ్వర్యంలో అందించే ఎడు ఐకాన్ 2025 అవార్డును పెనుమూరుకు చెందిన శ్రీ వెంకటేశ్వర విద్యానికేతన్ హై స్కూల్ అధినేత ఏ.కేశవ చౌదరి అందుకున్నారు. శుక్రవారం విశాఖపట్నంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన విశాఖ ఎంపీ మతుకు మిల్లి భరత్, నిషా అధ్యక్షులు కుల భూషణ్ శర్మ, అపస్మా చీఫ్ కృష్ణారెడ్డి, అపస్మా రాష్ట్ర అధ్యక్షులు తులసి విష్ణు ప్రసాద్ చేతుల మీదుగా కేశవ చౌదరి ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విద్యా సంస్థల ద్వారా మూడు దశాబ్దాలకు పైగా ఎంతో మంది విద్యార్థులకు సేవలు అందించడం జరిగిందన్నారు. తమ పాఠశాలలో చదివిన వేలాది మంది విద్యార్థులు వివిధ రంగాలలో ఉన్నత పదవులు పొందడం జరిగిందన్నారు. తన సేవలు గుర్తించి నేడు అవార్డు అందించడం సంతోషంగా ఉందన్నారు. కేశవ చౌదరికి అవార్డు రావడం పట్ల అపస్మా నేతలు, పలు పాఠశాలల నిర్వహకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్ల రాము నాయుడు, మల్ల శ్రీ వాణి పాల్గొన్నారు.

### విజయ్ కుమార్ పదవీ విరమణ శుభాకాంక్షలు



**పలమనేరు అక్టోబర్ 26 ( మనసులో మాట ):**ప్రపంచానికి, సమాజానికి, భావితరాలకు, భవిష్యత్తును దిశా నిర్దేశం చేసేటువంటి ఒక గొప్ప శక్తి గురువు అట్లాంటి గురువులు నేటి సమాజానికి అవసరం అటువంటి దీక్షాపరుడు మన పలమనేరు మండలం మండిపేట కోటూరు గ్రామంలో 1963 అక్టోబర్ 7న విజయ్ కుమార్, మీనాక్షి దేవి మరియు మునస్వామి పుణ్య దంపతులకు జన్మించారు. ఎంఎస్సీ బీడీ అనేక కష్టాలతో విద్యను అభ్యసించి 1988లో ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి 38 సంవత్సరములు అయినది. ఇప్పటికీ పది పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పని చేసి నేడు26-10-2025పెంగ రగుంట ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ చేయబోతున్నారు. వారి పదవీ విరమణకు ఆయన సతీమణి సరస్వతి దేవి కుమారులు,మనోజ్ కుమార్,హర్ష కిరణ్, ఉపాధ్యాయ బృందం,గ్రామ ప్రజలు, స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు.

### ఎక్సైజ్ సురక్ష యాప్న సద్వినియోగం చేసుకోండి



**ధర్మవరం అక్టోబర్ 25 (మనసులో మాట):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చే ప్రవేశపెట్టిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని అనంతపురం జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు ధర్మవరం పట్టణంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను వారు పరిశీలించారు. ఏ ఫోర్ బ్రాందీ షాపు నందుగల మధ్యమును తనిఖీ చేయడంతో పాటు ప్రభుత్వం వారు అందజేసిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ఏ విధంగా పనిచేస్తుందో తెలియజేయడం జరిగింది. మద్యం ప్రియులకు నాణ్యమైన మధ్యమును స్కానింగ్ చేసి విక్రయించవలనని వారు తెలియజేశారు. ఎక్కడైనా కర్ణాటక మద్యం కానీ బెల్ట్ షాపులు కానీ నాటు సారాయి గాని ఉండకూడదని వారు ఆదేశాలను అధికారులకు అందజేశారు. అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ చంద్రమణి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల చవితి పూజలు



**చీడికాడ అక్టోబర్ 25, (మనసులో మాట):**మండలంలో నాగుల చవితి పూజలు శనివారం ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా వృద్దులు పిల్లలు మహిళలు స్నానాలు ఆచరించి సమీపంలో ఉన్న పుట్టల వద్దకు వెళ్లి శుభ్రం చేసారు అనంతరం పుట్టలో చిమ్మిడి తాటి గుజ్జు అరటిపండు పాలు పుట్టలో వేసి పూజలు చేశారు అలాగే మేజర్ పంచాయతీ కేజెపురం గ్రామంలో మాజీ సర్పంచ్ నల్ల రామునాయుడు వారి కళ్ళలు వద్ద నాగుల చవితి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా పిల్లలు వృద్దులు మహిళలు పుట్టలో చిమ్మిడి తాటి గుజ్జు అరటిపండు పాలు పుట్టలో పోసి పుట్ట వద్ద పూజలు చేశారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఆనందాన్ని గడుపుతున్నారు

## ఉద్యోగుల సమస్యల సంజీవని ఏపీఎన్జీజీఓ సంఘం



**పలమనేరు అక్టోబర్ 26 ( మనసులో మాట):**రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సిద్ధాంతపరంగా ధైర్యంగా నిరంతరం పోరాడుతూ ముందుకు వెళ్తున్న ఏకైక సంఘం ఏ.పి.ఎన్.జి.జి.ఓ.ఎస్ అసోసియేషన్ అని పలమనేరు తాలూకా సంఘం అధ్యక్షుడు ఆనందబాబు తెలిపారు.చిత్తూరు ఎన్జీఓ హోమ్ లో జరిగిన జిల్లా స్థాయి ఉద్యోగుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆలపర్తి విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డి.వి.రమణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలమనేరు సంఘం తరపున రాష్ట్ర నాయకులకు ఘన సన్మానం చేశారు.రాష్ట్ర అధ్యక్షుడు ఆలపర్తి విద్యాసాగర్ ప్రసంగం ఆద్యంతం అద్భుతంగా ఉత్తేజభరితంగా సాగి, ఉద్యోగులలో నూతన స్ఫూర్తిని నింపిందని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. పలమనేరు తాలూకా సంఘం ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను రాష్ట్ర నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా వేతన సవరణ కమిషన్ ( పి ఆర్ సి ) అమలు,కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాల పెంపు, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల నోషనల్ ఇంక్రిమెంట్లు, సిపిఎస్ రద్దు,సరెండర్ లీవ్ చెల్లింపులు వంటి అంశాలపై సంఘం రాజీ లేకుండా పోరాడుతుందని తెలిపారు.
సంఘం ఉద్యోగుల ఆత్మాభిమాన రక్షణతో పాటు ఆర్థిక హక్కుల సాధన కోసం కట్టుబడి ఉందని ఆనందబాబు స్పష్టం చేశారు.జిల్లా అధ్యక్షుడు కే.వి. రాఘవులు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి రమేష్, ఉపాధ్యక్షుడు లక్ష్మీపతి యాదవ్, నాయకులు హరి, రమణ,వల్లెమ్మ,బిందు జయకుమార్,రాజు,సురేంద్ర, మోహన్రామ్,సురేష్,బాలాజీ, దామోదరం,గణేష్, జ్ఞానేశ్వర్, జ్యోతి, ఇంతియాజ్, పురుషోత్తం, బాలు తదితరులు పాల్గొన్నారు.

### పత్యాపురం తండా బిటి రోడ్డును మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు

**బత్తలపల్లి మండలంలో పత్యాపురం పత్యాపురం తండా బిటి రోడ్డును మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు.**

**స్వతంత్రం తర్వాత పత్యాపురం తండాకు తొలి రహదారి మంత్రి చేతులమీదుగా ప్రారంభం**

**గ్రామీణాభివృద్ధికి బాటలు వేస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్**

**గ్రామీణాభివృద్ధి మా ధ్యేయం సత్యకుమార్ యాదవ్**

**అభివృద్ధి అనేది హామీ కాదు**

**ఆచరణలో చేసి చూపిస్తున్నాం మంత్రి సత్యకుమార్**



**బత్తలపల్లి, అక్టోబర్ 25 (మనసులో మాట):** డి. చెర్లోపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో పత్యాపురం గ్రామం నుండి పత్యాపురం తండా వరకు నిర్మించిన కొత్త బిటి రోడ్డును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, స్వతంత్రం వచ్చినప్పటినుండి రహదారి లేక ఇబ్బందులు పడుతున్న పత్యాపురం గ్రామం మరియు పత్యాపురం తండా ప్రజల అవసరాల నిమిత్తం ఈ బిటి రహదారి నిర్మించి, ప్రజల వినియోగానికి అందించడం నాకు ఆనందంగా ఉంది. ఈ రహదారి మొత్తం పొడవు 1060 మీటర్లు ఉండగా, ?85.00 లక్షల అంచనా వ్యయంతో పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్మాణం పూర్తి చేయబడింది. పత్యాపురం గ్రామం నుండి పత్యాపురం తండా వరకు ఈ బిటి రహదారి చాలా కాలంగా గ్రామ ప్రజల ఆకాంక్షగా ఉండేది. ఇప్పుడు ఈ రహదారి నిర్మాణం పూర్తికావడంతో తండా ప్రాంత ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయి. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం మా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామానికీ నాణ్యమైన మౌలిక వసతులు అందించేందుకు కట్టుబడి ఉంది, అని మంత్రి తెలిపారు. అదేవిధంగా గ్రామీణాభివృద్ధి అనేది మా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం యొక్క ప్రాధాన్యత. ధర్మవరం నియోజకవర్గంలో ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు పంచాయతీరాజ్ శాఖ, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు సమన్వయంతో కృషి చేస్తున్నారు. ప్రజలకు ఉపయోగకరమైన రహదారులు, తాగునీరు, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలు అందించడం మా ప్రధాన ధ్యేయం, అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, సర్పంచు రమాదేవి, బిజెపి బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, టిడిపి బత్తలపల్లి మండల కన్వీనర్ నారాయణరెడ్డి, డి. చెర్లోపల్లి నారాయణస్వామి, ఉప సర్పంచ్ సత్యం, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, మేడ సారి అశోక్, కూటమి నాయకులు కూటమి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బస్సులో పదిమందిని కాపాడిన హరీష్ కుమార్ రాజు



**ధర్మవరం అక్టోబర్ 25 (మనసులో మాట):** కర్నూలు సమీపంలోని ప్రైవేటు బస్సు దగ్ధమైన ఘటనలో శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన ధర్మవరం పట్టణవాసి హరీష్ కుమార్ రాజు తన సమయస్ఫూర్తితో పదిమందిని కాపాడగలిగాడు. వివరాలకు వెళితే ఈనెల 23వ తేదీ రాత్రి తన స్నేహితులతో కలిసి కారులో బెంగళూరుకు బయలుదేరారు. అర్ధరాత్రి దాటాక చిన్న టేకూరు వద్ద రోడ్డుపై బస్సు దగ్ధం కావడానికి చూసి ధైర్య సాహసంతో రాళ్లతో అద్దాలను పగలగొట్టి, సమయస్ఫూర్తిని అందించి పదిమందిని కాపాడారు. తాను వచ్చే కారును పక్కకు పెట్టి ఈ సాహసం చేశారు. హరీష్ కుమార్ రాజు చేసిన ఈ సహాయానికి కుటుంబ సభ్యులతో పాటు రాష్ట్ర, దేశ ప్రజలు అభినందనలు తెలిపారు. అంతేకాకుండా గాయపడిన వారిని స్వయంగా తానే 108 కు, పోలీసులకు సమాచారం ఇచ్చి మానవతను చాటుకున్నాడు. హరీష్ కుమార్ రాజు బెంగళూరులో సాఫ్ట్వేర్ ఇంజనీరుగా పనిచేస్తున్నారు. బస్సు అధికంగా కాలిపోతున్నందున మరి కొంతమందిని కాపాడలేకపోయానని బాధను వ్యక్తం చేశారు.

## ఎం.వి.ఆర్ డిగ్రీ కళాశాలలో జబర్దస్త్ టీమ్ సందడి



**పలమనేరు అక్టోబర్ 26( మనసులో మాట):** పట్టణ సమీపంలోని సాయి నగర్ లో గల ఎంవిఆర్ డిగ్రీ కళాశాలలో జబర్దస్త్ టీమ్ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కమి డియన్ సద్దాం,ఫోక్ సింగర్ నవదీప్ ఫన్ బకెట్ సినిమా డైరెక్టర్ ప్రభు దుమ్ము ఓ చిత్ర నిర్మాణంలో భాగంగా పలమనేరులో చిత్రీకరణకు రావడం జరిగింది. ఎం వి ఆర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో ఇష్ట గోష్టిచేశారు. విద్యార్థులకు మంచి వినోదాన్ని పంచిపెట్టారు. అలాగే డ్రగ్స్ కి వ్యసనాలకు దూరంగా ఉండాలని చక్కగా చదువుకొని తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. జబర్దస్త్ టీమ్ ని కళాశాల కరస్పాండెంట్ ఎం వి ఆర్ రెడ్డి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో జబర్దస్త్ టీమ్ తో పాటు నేషనల్ హ్యూమన్ రైట్స్ సెక్రటరీ మాదేశ్, కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీ సుధా, అధ్యాపక బృందం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## ప్రభుత్వం కాఫీకు మద్దత్తు ధర తక్షణమే ప్రకటన చేయాలి



**అరకులోయ,అక్టోబర్25(మనసులో మాట):** బెర్రీ బొర్రర్ తెగుళ్లతో నష్టపోయిన కాఫీరైతులకు నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని కాఫీ రైతు సంఘం జాతీయ నాయకులు, గెమ్మెలి చిన్నబాబు,అల్లూరి జిల్లా అధ్యక్షులు పి లక్కు లు మాట్లాడుతూ అరకులోయ మండలం చిన్నలబుడు, చొంపి, పెదలబుడు,మాదల,కొత్తబల్లుగు డ పంచాయతీలలో సుమారు 2వేల ఆరు వందల మంది రైతులకు చెందిన 3వేల ఎకరాల్లో బెర్రి బొర్రర్ తెగుళ్ల వలన కాఫీ నష్టం జరిగిందన్నారు. అందుకు ప్రభుత్వం తెగుళ్ళు చోకిన కాఫీకు కిలో 50 రూపాయలు, ఎకరాకు 5వేల రూపాయలు నష్ట పరిహారం ఇస్తామని ప్రకటన చేసిందని అది కూడా రైతులకు ఏ మాత్రం సరిపోదని కావున బెర్రి బోర్రర్ చోకిన కాఫీకు కిలో2వందలరూపాయలు ఎకరాకు 50వేల రూపాయలునష్ట పరిహారం ఇవ్వాలని పలుమార్లు డిమాండ్ చేయడం చేయడం జరిగిందన్నారు.బెరి బొర్రర్ చోకిన కాయలు తీసిన కూలీలకు ఉపాధి హామీ ద్వారా కాకుండా,ఐ టీ డి ఏ ద్వారా ప్రభుత్వమే నేరుగా చెల్లించాలని చినబాబు డిమాండ్ చేశారు. అంతేకాకుండా2024-25 ఆర్థిక సంవత్సరాంలో జిల్లా వ్యాప్తంగా పాత తోటల పునరుద్ధరణ నిమిత్తం బేగ్ పీలింగ్ చేసి తోటలు పునరుద్ధరణ చేసిన 10 వేల ఎకరాల రైతులకు చెల్లించాల్సిన బకాయి సొమ్ము తక్షణమే చెల్లించాలన్నారు. అరకులోయ పాడేరు, చింతపల్లి కేంద్రాల్లోనే కాఫి ప్రాసెస్ యూనిట్ లు ఏర్పాటు చేసి స్థానిక యువత కు ఉపాధి కల్పించాలన్నారు.ఈ సంవత్సరం కాఫీ పళ్ళు కోత దశకు వచ్చిన ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించక పోవడంతో దళారులు ఇష్టం వచ్చిన రేట్లతో రైతుల నుండి కొనుగోలు చేయడానికి సిద్ధపడుతున్నారన్నారు. కిలో పార్చ్‌మెంట్ కాఫీ 6 వందల రూపాయలు,కాఫీ కిలో 150 రూపాయలు, చెర్రీ కాఫీ కిలో 3 వందల రూపాయలు, మిరియాలు రూపాయలుచేయాలని కాఫీ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మరో వైపు అరకు కాఫీ ని అంతర్జాతీయలో గుర్తింపు ఉందని గొప్పలు చెప్పే ప్రభుత్వం బెర్రి బొర్రర్ వలన నష్ట పోయిన రైతులకు ఇప్పటి వరకు నష్ట పరిహారం కాఫీ రైతులకు చెల్లించాల్సిన బకాయిలు ఇంకా చెల్లించకపోవడంచాలదారుణమన్నారు.మరో వైపు శాసనసభ సభాపతి అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ నర్సీపట్నం మాకవరపాలెంలో దేశంలోనె మొట్ట మొదటి కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్టు అందులో స్థానికులకే సుమారు 8వేల ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు ప్రకటన చేయడం హేయమైన చర్య అన్నారు . ఈ కార్యక్రమంలో కాఫీ రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు పి.సురేష్ పాల్గొన్నారు.

## తాసిల్దార్‌కు గ్రామస్తులు వినతి



**రాంబిల్లి (మనసులో మాట ) అక్టోబరు 25:** మండలంలోని కొండల దేవుని పాలెం గ్రామ దేవత అయిన శ్రీ నల్ల మారమ్మ తల్లి గుడికి వెళ్లే రహదారిని కాపాడాలని గ్రామస్తులు తాసిల్దార్ కు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. పూర్వం నుండి మా గ్రామస్తులము ఈ రహదారి పాదవున కొండ నుండి వచ్చే గడ్డ నీరు కాలువగాను ఆ కాలువలో సుమారు 30 అడుగుల బాటతో కలిగి ఉండేది. దానిని రహదారుగా వాడుతున్నాము. ఈ కాలవలోని ఏపీఐసీసీ అధికారులు, రెవెన్యూ గ్రామ సిబ్బంది మేము రహదారిగా వాడుతున్న గడ్డలోని ట్రంచ్ ను త్రవ్వించి రహదారిని లేకుండా చేశారు. ఈ రహదారి ని పునరుద్ధరించాలని స్పందించిన గ్రామస్తులు గ్రామపంచాయతీ సర్పంచ్ నాయకులతో తాసిల్దారున్ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. పూర్వ నుండి ఉన్న రహదారిని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంబిల్లి మాజీ సర్పంచులు వైఎస్ఆర్పిపి నాయకులు జి శ్రీను బాబు పిన్నమరాజు కిషోర్ రాజు ఆర్ రమణ పి ఆర్ ఎస్ ఎస్ నాయుడు దుంగ అప్పారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వ హయాంలో జీసీసీని నిర్వీర్యం

**కూటమి ప్రభుత్వంలో జీసీసీ ఉద్యోగులను ప్రమోషన్లు: రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**



**పాడేరు, అక్టోబర్ 25( మనసులో మాట):** అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జీసీసీ పై విమర్శించే నైతిక హక్కు వైసీపీ పార్టీకి లేదని 2020 మార్చి 2024వ సంవత్సరంలో ఎం ఎల్ ఎస్ గోడౌన్లు సివిల్ సప్లయ్ కి ఇవ్వాలని వైసీపీ ప్రభుత్వంలోనే నాటి ప్రభుత్వనికి జీసీసీ మేనేజింగ్ డైరెక్టర్ 21-05-2020 అలాగే 04-03-2024వ సంవత్సరములో ప్రభుత్వనికి లేఖ రాసిన మాట వాస్తవం కదాన్నారు. నాటి నుండి నేటి వరకు జీసీసీని బలోపేతానికి కృషి చేసింది తెలుగుదేశం పార్టీయే నని గత ప్రభుత్వంలో కార్పొరేషన్ లో ఉద్యోగం, ప్రమోషన్ గానీ ఇవ్వలేదన్నారు.గత ప్రభుత్వ రాష్ట్ర జీసీసీ చైర్మన్ ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు నాయకులపై ఘాటు విమర్శలు చేయడం తగదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి రెండు పెట్రోల్ బంకులు 1982వ సం లో ఉద్యోగం పొందిన జీసీసీ ఉద్యోగస్తులకు ప్రమోషన్ లు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వనికి దక్కుతుందని త్వరలో సేల్స్ మెన్ లను జూనియర్ అసిస్టెంట్ లుగా ప్రమోషన్ లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని కూటమి ప్రభుత్వంలో గిరిజన ప్రాంత కాఫీ రైతులకు ఎన్నడూ లేని విధంగా కాఫీ రేట్లు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అని తెలిపారు. కాఫీ రైతులకు తీవ్ర ఆన్యాయం చేసింది వైసీపీ నాయకులని ఆత్మ విమర్శన చేసుకోవాలని నిరధార ఆరోపణలు చేయడం మంచిది కాదని ఘాటుగా స్పందించారు. ఈ కార్యక్రమం బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు,దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ముంచంగిపుట్టు మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్రాయ్,మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవ రావు,అరకు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నెగెలా సుందర్ రావు,మాజీ కో ఆపేరేటివ్ డైరెక్టర్ టమికె నూకరాజు, క్లస్టర్ ఇంచార్జి త్రినాథ్,మహిళా ప్రధాన కార్యదర్శి ఎల్ బి కళావతి,గూడ వైస్ సర్పంచ్ రాంబాబు గూడ వార్డు మెంబెర్ కిల్లో రాంబాబు టీడీపీ యువ నాయకులు మురళి, సాగర్, స్వామి,శోభన్ తదితరులు పాల్గొన్నారు

## డీజిల్ కల్తిపై అధికారులు స్పందన కరువాయే



**హుకుంపేట అక్టోబర్ 25(మనసులో మాట) :** హుకుంపేట జీసీసీ పెట్రోల్ బంకులో డీజిల్ కల్తీ జరిగి వారం గడిచినా, అధికారులు స్పందించకపోవడం పట్ల ట్రైబల్ రైట్స్ ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు సతీష్ కుమార్ పొయిభరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం ఆయన హుకుంపేట మండల కేంద్రంలో పర్యటించి, డీజిల్ కల్తీ కారణంగా నిలిచిపోయిన వాహనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, “జీసీసీ పెట్రోల్ బంకు మేనేజ్మెంట్ మరియు అధికారులు ఈ ఘటనను పూర్తిగా నిర్లక్ష్యంగా చూస్తున్నారు. వారం రోజులైనా స్పందించలేదు. ఇది చాలా తీవ్రమైన విషయం” అని అన్నారు.డీజిల్ కల్తీ కారణంగా ఒకేరోజు ఎనిమిది టిప్పర్లు నిలిచిపోయాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా1025,4511 నంబర్ టిప్పర్ ఓపెనింగ్ రోజే ఆగిపోవడం బాధాకరమని పేర్కొన్నారు.“ప్రైవేట్ బంకు అయితే మొదటి రోజే మూసేస్తారు. కానీ ఇది ప్రభుత్వ సంస్థ (జీసీసీ) కాబట్టి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇది తగదు” అని సతీష్ కుమార్ తెలిపారు.బంకు మేనేజ్మెంట్‌ను అడిగితే, “26 వేల లీటర్ల స్టాక్ ఉంది, అది అమ్ముడైన తర్వాతే క్లీనింగ్ చేస్తాం” అని సమాధానం ఇచ్చారని ఆయన వెల్లడించారు. “ఇది అత్యంత బాధ్యతారాహిత్యపు సమాధానం. ఇంతలో ప్రజలు, డ్రైవర్లు నష్టపోతున్నారు. ఈ నిర్లక్ష్యంపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి” అని ఆయన డిమాండ్ చేశారు.జీసీసీ అధికారులు కల్తీపై నిజానిజాలు బహిర్గతం చేసి, నష్టపోయిన వాహనదారులకు తక్షణ పరిహారం మరియు ఆయిల్ చెల్లించాలన్నారు.పెట్రోల్ బంకు క్లీనింగ్ పూర్తి అయ్యేవరకు హుకుంపేట జీసీసీ బంకులో ఎవరు పెట్రోల్ లేదా డీజిల్ కొనకండి. వాహనాలు దెబ్బతినే ప్రమాదం ఉంది” అని ఆయన సూచించారు. జీసీసీ అధికారులు తీరును మార్చకపోతే మోటార్ యూనియన్లు మరియు డ్రైవర్లతో కలిసి తీవ్ర ఆందోళన చేపడతామని సతీష్ కుమార్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మోటార్ యూనియన్ సభ్యులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## మొంతా తుఫాన్ ముప్పు ముంచుకొస్తోంది



**దేవరాపల్లి, అక్టోబర్ 25(మనుసులో మాట):** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ‘మొంతా’ తుఫాన్‌గా రూపాంతరం చెందింది. దీని ప్రభావంతో అక్టోబర్ 26 నుంచి 29 వరకు తెలుగు రాష్ట్రాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ ఆదేశాల మేరకు దేవరాపల్లి మండల తహశీల్దార్ పి.లక్ష్మీదేవి శనివారం అధికారులతో సమీక్ష జరిపారు. తుఫాన్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తహశీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శారదా నదిలో వరదనీరు ఉధృతి కొనసాగుతుండగా, రానున్న రోజుల్లో ప్రవాహం మరింత పెరగవచ్చని ఆమె తెలిపారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకుండా, అవసరమైన నిత్యవసర వస్తువులను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. నదీ తీర గ్రామాల్లో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్

## ఇద్దరు సిబ్బంది గైర్హాజరు ఎంపీడీవో ఆగ్రహం



**కోటవురట్ల(మనసులో మాట) అక్టోబర్ 25:**కోటవురట్ల మండలం బీకె పల్లి సచివాలయాన్ని ఎంపీడీవో చంద్రశేఖర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఏడుగురు సిబ్బంది విధులు నిర్వహించాల్సి ఉండగా ఇద్దరు గైర్హాజరు అయినట్లు గుర్తించారు. వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.ప్రతి సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

అనకాపల్లి శ్రీ రామనగర్

## కాలనీ లో దోమతెరల పంపిణి



**అనకాపల్లి, అక్టోబర్ 25 (మనసు లో మాట):**అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాలతో జీ.వీ.ఎం.సీ మలేరియా డిపార్ట్మెంట్ వారు వర్షాకాలం లో వ్యాధులు రాకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడానికి 82 వ వార్డు లో శ్రీరామ్ నగర్ కాలనీలో దోమతెరలు పంపిణీ చేశారు. జనసేన నాయకులు ఆళ్ల రామచంద్రరావు, తెలుగుదేశం పార్టీ 82 వ వార్డు ఇంచార్జి పోలవరపు త్రినాథ్ మాట్లాడుతూ మురికివాడల్లో వర్షాకాలం లో అంటూ వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందని, ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, ఇంటి ముందు కాలువలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, లేకపోతే మలేరియా వ్యాధి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అందువల్ల దోమల నివారణ కోసం దోమ కాటు వల్ల నిద్ర భంగం కలగకుండా జీవీఎంసీ అధికారులతో అనకాపల్లి శాసనసభ్యులు రామకృష్ణ మాట్లాడి దోమతెర్ల ను ప్రతి కుటుంబానికి అందజేసే విధంగా చర్యలు తీసుకున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తాడి రామకృష్ణ, అప్పికొండ గణేష్, బర్నికాన రాము, నర్సింగ్ యాదవ్, కోయిలాడ గణేష్, కసిరెడ్డి వాసు, ఓరుగంటి నాగమణి, ముప్పిడి మణికంత, మలేరియా డిపార్ట్మెంట్ అధికారి కోదండ రాము, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పోలీసులు వ్యాసరచన పోటీలు



**అరకులోయ అక్టోబర్ 25( మనసులో మాట):**పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పరిష్కరించుకొని శనివారం అరకులోయ మండలంలోని ఏపీ టీ డబ్ల్యూ ఆర్ బాలికల పాఠశాలలో పోలీసులు విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ హిమగిరి నేతృత్వంలో సబ్ ఇన్స్పెక్టర్ జి. గోపాల్ రావు ఆధ్వర్యంలో జరిగిన వ్యాసరచన పోటీల్లో మొదటి మూడు స్థానాలు కైసం చేసుకున్న విద్యార్థులకు పోలీసులు బహుమతులను ప్రధానం

## శ్రీ భోగలింగేశ్వరస్వామి ని దర్శించుకున్న జోనల్ కమిషనర్ చక్రవర్తి దంపతులు



**అనకాపల్లి, అక్టోబర్ 25 (మనసులో మాట):**కార్తీక మాసం లో నాగుల చవితి పర్వదినాన శనివారం శ్రీ భోగలింగేశ్వరస్వామి ని అనకాపల్లి జోనల్ కమిషనర్ చక్రవర్తి దంపతులు దర్శించుకున్నారు. దేవస్థాన చైర్మన్ కాంద్రేగుల సత్యనారాయణ, ధర్మకర్తలు తదితరులు జోనల్ కమిషనర్ చక్రవర్తి దంపతులకు స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థాన చైర్మన్ కాంద్రేగుల సత్యనారాయణ జివిఎంసి జోనల్ కమిషనర్ చక్రవర్తి దంపతులను శాలువాతో సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు మద్దాల నారాయణరావు, పెంటకోట అనూష, గణేష్,రాపేటి లీల, సంతోష్, యలమంచిలి బంగారు రాజు, దూలం సత్యవతి, బాదంపూడి పార్వతి, కె హరి తదితరులు పాల్గొన్నారు.

## రైవాడ జలాశయం వద్ద పర్యాటకుల సందడి



**దేవరాపల్లి, అక్టోబర్ 25(మనుసులో మాట):**నాగులచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని రైవాడ జలాశయం వద్ద శనివారం పర్యాటకుల సందడి కనిపించింది. సమీప గ్రామాల నుంచి యువతీ యువకులు బృందాలుగా విచ్చేసి జలాశయ తీరాన్ని కేరింతలతో ఉత్సాహంగా గడిపారు. జలాశయ నీటి పరవళ్లు, పచ్చని కొండలు, ప్రశాంత వాతావరణం యువ హృదయాలను ఆకట్టుకుంది. పలువురు మొబైల్ ఫోన్లలో అందాలను బంధించగా, మరికొందరు ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు.రైవాడ జలాశయం చుట్టుపక్కల ప్రాంతాలు ఈ సందర్భంగా చిన్నపాటి పిక్నిక్ స్థలాలుగా మారాయి.

## జి కె వీధి మండల అధ్యక్షులు పొత్తూరు కొండలరావుపధాన కార్యదర్శి పసుపులేటి నాగమణి ఖండన



**(చింతపల్లి గూడెం)అక్టోబర్. 25.మనసులో మాట:** జి కె వీధి మండల అధ్యక్షులు పొత్తూరు కొండలరావు. ప్రధాన కార్యదర్శి పసుపులేటి నాగమణి.ఖండన అల్లూరి జిల్లా పాడేరు అసెంబ్లీ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పాడేరు అసెంబ్లీ అధిష్టానం ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి గారు పై నిందించడం ఆషాదయక మణి జి కె వీధి మండల అధ్యక్షులు పొత్తూరు కొండలరావు అన్నారు.తెలుగుదేశం పార్టీ న్యాయ కత్వంలో పార్టీ నీ బలోపేతం చేయడమే లక్ష్యంగా మేడం గారు ఉద్దేశం.రాష్ట్ర పార్టీ అధిష్టానం ఆదేశాలు మేరకు పార్టీప్రతిష్టాత్మకంగానేపనిచేస్తున్నారుమేడం గారు . ఎవ్వరికి వారు నిందలు వేసుకోవద్దని కోరుతున్నాం.విలేకర్లు కూడవస్థవలుతెలుసుకొనివ్రాయాలని కోరుతున్నాం.ఎవ్వరికి పచ్చపథం చూడలేదు అందరికీ నవారు అన్న భావంతో పనిచేస్తుందిఅన్నారు.ఈ వర్గం ఆ వర్గం అని బేధమే లేదు మేడం గారి కి అందరు సమానమే ఎటువంటి బేధాభిప్రాయంలేదు.ఇదివరకు కూడ మేడం తప్పుగా మాట్లాడే టట్టు వినలేదు .లేనిపోని నిందలు నిస్టోరల్ పెట్టుకోవడం క రేట్ కాదని మండల అధ్యక్షులు పొత్తూరు కొండలరావు ఖండించారు.పార్టీ సీనియర్ నాయకులు జూనియర్ నాయకులు కార్యకర్తల సహా కలుపుకొని పోతూ అన్ని ప్రభుత్వ కార్యక్రమాలలోకూడ ముందుండి నడిపించే నాయకురాలు ఉన్నారంటే.గిడ్డి ఈశ్వరి గారు. మా జి కె వీధి మండల మే కాదు మండలములలో కూడ మేడమంటే అభిమాన లేనివారుఎవరున్నారుఅందరుఅభిమానులే.కానీ గిడ్డి ఈశ్వరి గారు వైసీపీ పార్టీ నుండి టిడిపి పార్టీ కి వచ్చాక .టిడిపి ప్రభుత్వం హయంలో నిధులు ఇవ్వడం వల్ల అనేక గ్రామాలకు అభివృద్ధి పనులు చేయడంవల్ల గిడ్డి ఈశ్వరి గారు వైసీపీ నుండి వచ్చినప్పటికీ మంచిపేరు వస్తుందని తెలిచి ఆరోజున ఉన్నా నాయకులందరికి అసూయ పెట్టుకున్నారు. ఆకుట్ర రాజకీయాలుచేస్తూ దూరంగా ఉన్నారు.ఇది మంచిది కాదు మనమందరంకలిసి పార్టీ కి పనిచేద్దాం.ఇప్పుడు కైన విబేధాలు వదిలి పెట్టడి అపోహల్ వల్ల అందుకే గత సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ కి సపోటు చేసి టిడిపి కి ఓడించారుఅన్నా అభిప్రాయాలు ప్రజల్లో వ్యక్తమౌతున్నాయి గనుక ఇదినిజమణి తెలిసింది.గతంలో ఏదో అయిపోయింది. మనందరం టిడిపి కుటుంబసభ్యులంమనకు మనకి గ్రూపు రాజకీయాలువద్దు మనమందరంకలిసిపనిచేదం. రాబోయే స్థానిక సంస్థల పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ లు ఎంపీటీసీ లు జెడ్పీటీసీ లు గెలుపు విజయం కోసం కృషి తో పనిచేయడం విబేధాలు వొద్దు మనకిమనకి పోరాటాలు గొడవలు వొద్దు.సర్పంచ్ లకు అధికార పార్టీ తరపున గెలిపించుకుంటేగ్రామాలు అభివృద్ధి చేసుకోవచ్చునికొండలరావు కోరారు.గత 5. సంవత్సరాలు నష్టపోయే మళ్ళీ 10. సంవత్సరాలు వెనకకి పోవొద్దు రాజకీయ నాయకులు గా ప్రజలను పక్కదారి పట్టించి అభివృద్ధి కి మోసం చేయొద్దని కోరడమైనది.

## గురుకులం ఓఎస్డీ హామీతో పిల్లల తల్లిదండ్రులు నిరసన వాయిదా



**ముంచింగి పుట్టు అక్టోబర్ 25, ( మనసులో మాట)** :జోలాపుట్టు పంచాయితీ, లబ్బూరు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో జరిగిన తల్లితండ్రుల సమావేశంలో నీటి సమస్యపై పేరెంట్స్, పాఠశాల యాజమాన్యం, అధికారుల మధ్య తీవ్ర స్థాయిలో చర్చ కొనసాగాయి. విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు నీటి సమస్యను పరిష్కరించకపోతే పిల్లలను పాఠశాల నుండి తమ తమ గృహాలకు తీసుకెళ్తామని, ఉన్నతాధికారులు నీటి సమస్య పరిష్కరించే వరకు పాఠశాలకు పంపించేది లేదని తేల్చి చెప్పారు. పాఠశాల తరలించి రెండు నెలలు దాటినప్పటికీ పాఠశాల నీటి సమస్యతోపాటు ఇతర సమస్యలు కూడా పరిష్కరించకపోవడం బాధాకరమన్నారు. ఎస్ఎంసి సమావేశంలో మండల వైస్ ఎంపీపీ సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతోనే నీటి సమస్య పరిష్కారం కాలేదని, త్వరలోనే నీటి సమస్య పరిష్కరించకపోతే భారీ ఎత్తున ఉద్యమాలు చేయక తప్పదన్నారు. ఉన్నత అధికారులు పాఠశాల మౌలిక సదుపాయాలు కల్పనలో చొరవ చూపలన్నారు. వైసిపి అల్లూరి జిల్లా కోఆర్డినేటర్ జగబంధు మాట్లాడుతూ.. జిల్లా చైర్ పర్సన్ నిధులనుండి రెండు బోర్లు ఏర్పాటు చేస్తున్నామని, 10 లక్షలు కేటాయించడానికి జెడ్పి చైర్ పర్సన్ దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నీటి సమస్య పరిష్కరించాలని ఆయన అన్నారు. గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్ మాట్లాడుతూ.. పాఠశాల తరలింపు నుండి నేటి వరకు నీటి సమస్య పరిష్కారానికి పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ, సమస్యలపై వివిధ పత్రికలలో ప్రచురితమైనప్పటికీ అధికారులు స్పందించకపోవడం శోచనీయం అన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి నీటి సమస్య పరిష్కరించాలని, లేని పక్షాన విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేయక తప్పదన్నారు. తదనంతరం గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎం ఎం శ్రీను మాట్లాడుతూ.. అధికారుల పర్యవేక్షణతోనే సరి పెట్టడం సరికాదని, సమస్యలు పరిష్కరించాలని, లేని పక్షాన విద్యార్థిని విద్యార్థులతో కలిసి ధర్నా కార్యక్రమం చేపడతామన్నారు. తదనంతరం గురుకులం ఓఎస్ డి మూర్తి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు పాఠశాల విద్యార్థులను తీసుకు వెళ్ళవద్దని, నీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం అయ్యేంతవరకు రోజుకు ఐదు నుంచి ఆరు ట్యాంకర్ ల నీటిని పిల్లలకు సమృద్ధిగా అందిస్తామని హామీ ఇచ్చారు. తమ నివేదికను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతమన్నారు. ఏకలవ్య నీటి సమస్య పరిష్కారానికి 40 లక్షల రూపాయలు కేటాయింపుకు ప్రతిపాదన ఉన్నతాధికారుల దృష్టికి సమర్పించినట్లు ఆయన తెలిపారు. నీటి సమస్య ఉత్పనం అవ్వకుండా బాధ్యత వహించాలని ప్రిన్సిపల్ సుమన్ ఆదేశించారు. ఏకలవ్యలో నీటిని అందించుటకు పాఠశాలలో ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు భాగస్వాములుగా ఉన్నారు. నీటి సమస్య ఇలానే కొనసాగితే తమ దృష్టికి తీసుకురావాలని, నీరు అందించే విషయంలో రాజీపడేది లేదని ఆయన పునరుద్ఘటించారు. శనివారం జరిగిన ఈ పేరెంట్స్ మీటింగ్ లో ప్రతి విషయాన్ని నివేదిక రూపంలో జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ, ప్రాజెక్ట్ అధికారికి సమర్పిస్తామని ఓఎస్డీ మూర్తి తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. సంబంధిత ఉన్నత అధికారులతో త్వరలోనే పాఠశాలను పర్యవేక్షిస్తామని ఆయన పేర్కొన్నారు. గురుకులం ఓ ఎస్ డి మూర్తి ఇచ్చిన హామీతో పిల్లల తల్లిదండ్రులు తీసుకున్న నిరసన కార్యక్రమాన్ని వాయిదా వేశారు. సమావేశానికి ముందర నీటి సమస్య పరిష్కరించాలని పిల్లల తల్లిదండ్రులు అధికారుల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి కమిటీ చైర్మన్ కిముడు రామదాసు, సర్పంచులు దొర నీలకంఠం, గంగాధర్, మాజీ సర్పంచులు రామస్వామి, పరశురాం, సిపిఎం నాయకులు మఠం నరసింగరావు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు



**అనకాపల్లి రూరల్ అక్టోబర్ 25 ( మనసులో మాట):**గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అనకాపల్లి టౌన్ పోలీసులు శనివారం ఉదయం అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితేతమిళనాడు రాష్ట్రానికి చెందిన 1) శంకర్ , 2) ఆర్. అరవిందన్ అను ఇద్దరు వ్యక్తులు కలిసి తేదీ.25.అక్టోబర్. న ఉదయం అనకాపల్లి బెల్లం మార్కెట్ ప్రాంతంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి వద్ద 5 ప్యాకెట్లతో ఉన్న 10 కేజీల గంజాయిను రూ.50,000/- రూపాయలుకు కొనుగోలు చేసి, ఆ ప్యాకెట్లను రెండు కాలేజీ బ్యాగులలో సర్దుకుని అనకాపల్లి నుండి ఆ గంజాయిను తమిళనాడు రాష్ట్రంలో అధిక ధరకు అమ్మడానికి గంజాయిను బ్యాగులలో పెట్టుకుని బెల్లం మార్కెట్ నుండి రైల్వే స్టేషన్ వైపుగా అనుమానాస్పదంగా నడుచుకుంటూ వస్తూ అక్కడే బెల్లం మార్కెట్ ఎదురుగా వున్న రోడ్డుపై ఎస్సై సంతోష్ కుమార్ సిబ్బంది ఉదయం 11 గంటల ప్రాంతంలో వాహన తనిఖీ చేస్తున్నారు. పోలీసులను చూసి గంజాయి రవాణా చేస్తున్న తమిళనాడుకు చెందిన ఇద్దరు కంగారు పడటం చూసి అనుమానంతో వారిని అదుపులోకి తీసుకున్నారు దొరికిన ఇద్దరు ఆసామీల నుండి 2 సెల్ ఫోన్ లను, నగదు రూ. 1050/- ను 2 కాలేజీ బ్యాగులలో ఉన్న 10.960 కేజీల గంజాయిని(5 ప్యాకెట్లు) సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకురాగా జి. ప్రేమ్ కుమార్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఈ కేసును రిజిస్టర్ చేసి దర్యాప్తును ఎస్సై కే. సంతోష్ కుమార్, కి అప్పగించగా సదరు ఇద్దరు వ్యక్తులను ఈ దినం గంజాయి అక్రమ రవాణా కేసులో కోర్టుకు రిమాండ్ నిమిత్తం తరలించారు.

## చట్టాలపై అవగాహన డీఎస్పీ షేక్ సాహబాజ్ అహ్మద్

చట్టాలపై అవగాహన డీఎస్పీ షేక్ సాహబాజ్ అహ్మద్.
ముంచింగి పుట్టు అక్టోబర్ 25, (మనసులో మాట)
విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అల్లూరి జిల్లా డీఎస్పీ షేక్ సాహబాజ్ అహ్మద్ అన్నారు.ముంచింగి పుట్టు పోలీస్ స్టేషన్ తనిఖీ అనంతరం మండలంలోని జోలాపుట్టు పంచాయతీ లబ్బూరు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో శనివారం డిఎస్పి,షేక్ సాహబాజ్ అహ్మద్ సందర్శించి విద్యార్థి విద్యార్థినీల తండ్రి తల్లిదండ్రులతో సమావేశమయ్యా,ఈ సమావేశంలో డిఎస్పి, షేక్ సాహబాజ్ అహ్మద్ మాట్లాడుతూ లైంగిక వేధింపుల నుంచి మహిళలు బాలబాలికల రక్షణ అనే అంశంపై చర్చించి కొంతమంది విద్యార్థులు చెడు మార్గాల వైపు దారి మళ్ళిస్తున్నారని వారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు.వారిపై ఉపాధ్యాయులు తల్లిదండ్రు నిఘా ఉంచి అవగాహన కల్పించాలని యువత గంజాయి పై ఎక్కువ శాతం అరెస్ట్ అయి భవిష్యత్తులు నాశనం చేసుకుంటున్నారని హెచ్చరించారు.అటువంటి చెడు అలవాట్లకి దూరంగా ఉంచాలని చట్టపరిధి దాటి ప్రవర్తిస్తే వారిపై చర్యలు తప్పవని వారిపై పోలీస్ నిఘా ఉంటుందని, ఉపాధ్యాయులు విద్యార్థులపై చక్కటి బోధన అందించి మంచి ఫలితాలు రాబెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై జే రామకృష్ణ, పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థినీ లు తల్లితండ్రులు పాల్గొన్నారు.

### విద్యుత్ లైన్ లకు ఆరు మీటర్ల దూరంలో సరుడు మొక్కలు నాటాలి



**బుచ్చయ్యపేట, (మనసులో మాట) అక్టోబర్ 25:** రైతుల సరుగుడు మొక్కలు నాటేటప్పుడు విద్యుత్ లైనులకు దూరంగా నాటాలని ఏపీ ఈపీడీసీఎల్ వడ్డాది సెక్షన్ ఏఈ రాజు విజ్ఞప్తి చేశారు.శనివారం ఆయన వడ్డాదిలో మాట్లాడుతూ... విద్యుత్ లైనుకు ఆరు మీటర్లు దూరంగా సరుగుడు మొక్కలు నాటాలన్నారు. సరుగుడు మొక్కలు వలనే తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. రైతులు మొక్కలు నాటినప్పటికీ తాము విద్యుత్ సరఫరాకు అడ్డంకిగా ఉన్న మొక్కలను తొలగించాల్సి వస్తుందన్నారు.చింతపాక, పెదపూడి ఏరియాలలో తమకి ఈ సమస్య ఎక్కువగా ఎదురవుతుందన్నారు.

## గ్రంథ చౌర్యంపై ఆర్‌బీఐ ఎస్‌బీఐ.. రచ్చకెక్కిన ఆర్థికవేత్తలు




: దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాస్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాఆర్థికవేత్తల మధ్య వివాదం నెలకొంది. ఆర్‌బీఐ మానిటరీ పాలసీ రిపోర్టులను ఎలాంటి క్రెడిట్ ఇవ్వకుండానే ఎస్‌బీఐ రీసెర్చర్లు గ్రంథ చౌర్యానికి పాల్పడ్డారంటూ ఆర్‌బీఐకి చెందిన రీసెర్చర్ ఆరోపించడంతో ఈ వివాదం ప్రారంభమైంది. దీన్ని ఎస్‌బీఐ రీసెర్చ్ బృందం ఖండించింది. లింక్డిన్ వేదికగా ఈ వ్యవహారం రచ్చకెక్కిందిఆర్‌బీఐకి చెందిన ఎకనమిస్టు సార్థక్ గులాటీ తొలుత ఈ అంశాన్ని తెరపైకి తెచ్చారు. ఆర్‌బీఐ మానిటరీ పాలసీ రీసెర్చ్ రిపోర్టులను ఎస్‌బీఐకి చెందిన ఎకోర్రాప్ రీసెర్చ్ బృందం తస్కరిస్తోందని ఆరోపించారు. తమ నివేదిల్లోని కొన్ని పేరాలు, చార్టులు, ప్రజంటేషన్లు కూడా తమ నుంచి సేకరించినవేనని పేర్కొన్నారు. ఇలా గ్రంథచౌర్యానికి పాల్పడుతూ కనీసం అట్రిబ్యూట్ కూడా ఇవ్వకపోవడాన్ని తప్పుబట్టారు. ఎస్‌బీఐ ఎకోర్రాప్ వెలువరించిన జులై నివేదికలో ఆర్‌బీఐ ఏప్రిల్ నెల వెలువరించిన మానిటరీ పాలసీ రిపోర్టులోని అంశాలే ఉన్నాయని పేర్కొన్నారు. అక్టోబర్‌లోనూ ఇలాంటిదే పునరావృతం అయ్యిందంటూ సంబంధిత స్క్రీన్‌షాట్లను తన లింక్డిన్ పోస్టులో పొందుపరిచారుఈ ఆరోపణలను సౌమ్యకాంతి ఘోష్ నేతృత్వంలోని ఎస్‌బీఐ ఎకోర్రాప్ రీసెర్చ్ బృందం ఖండించింది. సంచలనం కోసం చేసిన ఆరోపణలుగా కొట్టిపారేసింది. ఈ మేరకు రీసెర్చ్ బృందం సభ్యుడు తపస్ పరిడా అదే లింక్డిన్ వేదికగా పోస్టులు పెట్టారు. తమ మెథడాలజీ పూర్తి స్వతంత్రంగా రూపొందిందని చెప్పారు. పరిశోధన నివేదికనల్లో డేటా పాయింట్ల మధ్య సారుప్యతలు ఉండడం సహజమని పేర్కొన్నారు. ఈ డేటా పాయింట్లకు మూలం ఒకటే కావడమే ఇందుక్కారణమని వివరించారు. మినిస్ట్రీ ఆఫ్ స్టాటిస్టిక్స్, ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ నుంచి సేకరించిన డేటానే అక్టోబర్‌లో రెండు సంస్థలూ ఉదహరించాయని పేర్కొన్నారు. తన వాదనకు అవసరమైన నివేదికను కూడా తన పోస్ట్‌కు జత చేశారు. దీనిపై ఎస్‌బీఐ, ఆర్‌బీఐ ప్రతినిధులు ఇంకా స్పందించలేదు.

## రోజుకు 7 కిలోల బంగారం కొనుగోలు

న్యూఢిల్లీ : అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు భగ్గుమంటున్నప్పటికీ.. సెంట్రల్ బ్యాంక్‌లు మాత్రం కొనుగోళ్లను ఆపడం లేదు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) 200 కిలోల బంగారాన్ని కొనుగోలు చేసింది. రోజుకు సగటున 7 కిలోల బంగారాన్ని సొంతం చేసుకున్నట్లయ్యింది. ఈ ఏడాది బంగారం ధర 60 శాతం పైగా పెరిగినప్పటికీ.. ఇంత భారీ కొనుగోళుచేయడం గమనార్హం. దీంతో ఆర్‌బిఐ మొత్తం బంగారు నిల్వలు 880 టన్నుల స్థాయిని దాటింది. వీటి మొత్తం విలువ 95 బిలియన్ (దాదాపు రూ.8.34 లక్షల కోట్లు) డాలర్లుగా ఉంది. సెప్టెంబర్‌తో ముగిసిన ఆరు నెలల కాలంలో రిజర్వ్ బ్యాంక్ ఏకంగా 600 కిలోల బంగారాన్ని కొనుగోలు చేసింది. ఆర్థిక సంవత్సరం 2024-25 చివరి నాటికి 879.58 టన్నులుగా ఉన్న మొత్తం బంగారం నిల్వలు.. సెప్టెంబర్ చివరి నాటికి 880.18 టన్నులకు చేరింది. అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితులు. ప్రపంచ ఆర్థిక, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు పెరుగుతున్న కారణంగా సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారానికి ఇటీవల చాలా డిమాండ్ పెరిగింది. ఈ కారణంగానే అంతర్జాతీయంగా బంగారం ధరలు పెరిగాయి. ఈ కేంద్ర బ్యాంకులు, పెట్టుబడిదారులు ఆర్థిక ఆస్తిగా బంగారాన్ని నిరంతరం కొనుగోలు చేయడం వలన దేశీయ ధరలు కూడా పెరిగాయి. ఈ డిమాండ్ కారణంగానే సెప్టెంబర్ నెలలో బంగారం ధరలు అత్యధిక స్థాయికి చేరుకున్నాయిస్వల్పంగా తగ్గిన పసిడి ధంబంగారం ధరల్లో వరుసగా రెండో రోజూ తగ్గుదల చోటు చేసుకుంది. గుడ్ రిటర్న్స్ ప్రకారం.. గురువారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.10 తగ్గి రూ.1,26,030గా పలికింది. 22 క్యారెట్ల పసిడి ధర రూ.94,570గా నమోదయ్యింది. కిలో వెండిపై రూ.1000 తగ్గి రూ.1,59,000గా చోటు చేసుకుంది.




## క్రెడిట్ లిమిట్ పెంచుకుంటే ప్రయోజనమేనా?




క్రెడిట్ కార్డును వినియోగించేవారికి బ్యాంకులు కార్డు లిమిట్‌ను పెంచుకునే ఆప్షన్ ఇస్తుంటాయి. క్రెడిట్ కార్డును బాధ్యతాయుతంగా వాడుతున్నందుకు గాను బ్యాంకులు ఇచ్చే ప్రశంసలా దీన్ని భావిస్తుంటారు. బ్యాంకు ఆఫర్ చేసే లిమిట్ పెంచుకోవాలా? తిరస్కరించాలా? అనేది కార్డుదారుని ఇష్టం. ఈ లిమిట్‌ను పెంచుకోవడం వల్ల కొన్ని ప్రయోజనాలతో పాటు కొన్ని ఇబ్బందులూ ఉన్నాయి. అవేంటో చూద్దాం.క్రెడిట్ స్కోర్ మెరుగక్రెడిట్ స్కోర్ విషయంలో ప్రధాన పాత్ర పోషించేది క్రెడిట్ యుటిలైజేషన్ రేషియో (సీయూఆర్). అంటే క్రెడిట్ కార్డు పరిమితిలో ఎంత శాతం క్రెడిట్‌ను వాడుకున్నామో దాన్నే సీయూఆర్ అంటారు. ఇది 30 శాతం ఉండేలా చూసుకోవాలని నిపుణులు సూచిస్తారు. ఉదాహరణకు మీ కార్డు లిమిట్ రూ.లక్ష అయితే.. నెలకు రూ.30 వేలు వాడినట్లయితే మీ యుటిలైజేషన్ రేషియో 30 శాతం అన్నమాట. ఒకవేళ మీ బ్యాంకు ఆ లిమిట్‌ను రూ.2 లక్షలకు పెంచితే..

మీరు అదే రూ.30 వేలు వాడినట్లయితే సీయూఆర్ 15 శాతానికి తగ్గుతుంది. ఇది మీ క్రెడిట్ స్కోర్ పెరగడానికి దోహదపడుతుంది. దీని వల్ల హోమ్‌లోన్ లేదా పర్సనల్ లోన్ కోసం దరఖాస్తు చేసే సమయంలో ఈ స్కోరు ఉపయోగపడుతంఅప్పుల ఊబిలోకి.లిమిట్ పెరిగితే క్రెడిట్ స్కోర్‌కు ఎంత ప్రయోజనం ఉంటుందో అంతే ప్రమాదమూ ఉంటుంది. క్రెడిట్ లిమిట్ పెరిగితే ఆ మేర ఖర్చు చేసే వెసులుబాటూ లభిస్తుంది. దీంతో చాలామంది ఖర్చు విషయంలో వెనుకాడరు. ఖర్చులపై నియంత్రణ లేకపోతే బకాయిలు పెరిగిపోవడం, వాటిపై వడ్డీ, బిల్లు చెల్లింపుల కోసం కొత్తగా అప్పులు చేయాల్సి రావడం వంటి పరిస్థితులు తలెత్తొచ్చు. స్థాయికి మించి ఖర్చు చేసినప్పుడు పేమెంట్లు మిస్ అయ్యి క్రెడిట్ స్కోర్ పడిపోవడానికి కారణం అవుతుంది. స్కోరు పెరగాల్సిన చోట మొదటికే మోసం వస్తుందన్నమాఎప్పుడు అంగీకరించాలి?మీరు సమయానికి బిల్లులు చెల్లించే వారైతే, బకాయిలు లేకపోయినట్లయితే లిమిట్‌ను పెంచుకోవచ్చు. ఆ మేర క్రెడిట్ యుటిలైజేషన్ రేషియోను తగ్గించుకోవడంతో పాటు అత్యవసర సమయాల్లోనూ పెరిగిన మొత్తం ఉపయోగపడుతుంది. తరచూగా కనీస పేమెంట్ చెల్లించేవారైతే లిమిట్ పెంపు జోలికెళ్లకపోవడం మంచిది. పెంపును అంగీకరించే ముందు మీ చెల్లింపు అలవాట్లను సరిచేసుకోవాలి.

## పెన్షన్ అందించడంలో అట్టడుగున భారత్.. లోపమెక్కడ?

: ఉద్యోగ జీవితమంతా శ్రమించి, పన్నులు కట్టి దేశ ఆర్థిక ప్రగతిలో భాగస్వాములైన వారికి వాస్తవంగా తగిన ప్రతిఫలం దక్కుతోందా? అంటే లేదనే చెప్పాలి. ఈపీఎఫ్‌ఓ అందించే కనీస పెన్షన్ మొత్తం నేటికీ వెయ్యి రూపాయలు మాత్రమే. మొత్తం 81 లక్షల మంది పింఛనుదారుల్లో కేవలం 0.65 శాతం మందికి మాత్రమే రూ.6 వేలు, అంతకంటే ఎక్కువ మొత్తం అందుతోందని కేంద్రమే ఇటీవల పార్లమెంట్‌లో వెల్లడించింది. తాజాగా వెలువడిన ఓ నివేదిక కూడా భారత పెన్షన్ విధానంలో లోపాలను ఎత్తిచూపింఅట్టడుగు నుంచి మూడో స్థానరిటైర్మెంట్ తర్వాత అందించే పెన్షన్ల వ్యవస్థల్లో భారత్ అట్టడుగు నుంచి మూడో స్థానంలో ఉన్నట్లు మెర్సర్- సీఎఫ్‌ఏ ఇన్‌స్టిట్యూట్ గ్లోబల్ పెన్షన్ ఇండెక్స్ 2025 వెల్లడించింది. 47 దేశాలతో ఈ సంస్థ వెలువరించిన గ్లోబల్ పెన్షన్ ఇండెక్స్‌లో భారత్ 45వ స్థానంలో నిలిచింది. భారత్ తర్వాత తుర్కియే, అర్జెంటీనా, ఫిలిప్పీన్స్ మాత్రమే చివరి స్థానంలో ఉన్నాయి. ఈ జాబితాలో 86 పాయింట్లతో సింగపూర్ నంబర్ 1 స్థానంలో నిలిచింది. నెదర్లాండ్స్ (84.5), ఐస్‌లాండ్ (83.8) తర్వాతి స్థానాల్లో ఉన్నాయిఈ విషయంలో పొరుగుదేశం చైనా 58.5 శాతం స్కోరుతో 30వ స్థానంలో ఉంది. భారత్ 43.8 శాతం స్కోరుతో 45వ స్థానంలో నిలిచింది. గతేడాది కంటే స్కోరు (44) 0.2 శాతం క్షీణించింది. ప్రపంచవ్యాప్తంగా రిటైర్మెంట్ తర్వాత ఆదాయాన్నిచ్చే పెన్షన్ వ్యవస్థలను అధ్యయనం చేసిన సీఎఫ్‌ఏ ఈ నివేదికను రూపొందించింది. దేశంలో 80% కంటే ఎక్కువమంది కార్మికులు అసంఘటిత రంగంలో ఉన్నారని నివేదిక పేర్కొంది. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ (%జూఖీ%), నేషనల్ పెన్షన్ సిస్టమ్ (%చీూ%) వంటివి అసంఘటిత రంగంలో కార్మికులకు కవరేజీ అందించడం లేదని తెలిపింది. అసంఘటిత రంగంలోని ఉద్యోగుల కోసం అటల్ పెన్షన్ యోజన (%ూR%), ప్రధానమంత్రి శ్రమయోగి మాన్‌ధన్ యోజన వంటి పథకాలను ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. అయినా మొత్తం శ్రామికుల్లో 25 శాతం కంటే తక్కువ మందికే పెన్షన్ ప్రయోజనాలు



అందుతున్నాయని నివేదిక పేర్కొంలోపాలివీ.పదవీ విరమణ అనంతరం ఉద్యోగులకు తగినంత ఆదాయం ఇవ్వగల సామర్థ్యం, దీర్ఘకాలం కొనసాగింపు, పెన్షన్ వ్యవస్థ పనితీరు అంశాల ఆధారంగా ఈ నివేదిక రూపొందింది. పెన్షన్ సామర్థ్యం విషయంలో భారత్ 42.6 పాయింట్లు సాధించి..'ఈ' గ్రేడ్ పొందింది. అంటే రిటైర్మెంట్ అనంతరం వ్యక్తుల అవసరాలకు తగిన మొత్తాన్ని మన పెన్షన్ వ్యవస్థలు అందివ్వలేకపోతున్నాయనేది తెలియజేస్తోంది. మిగిలిన రెండు అంశాల్లో డి, సి గ్రేడులు లభించాయి. మొత్తంగా 'డి' గ్రేడ్‌లో నిలిచింపేద వృద్ధులకు కనీసం పెన్షన్‌లో గ్యారెంటీ లేకపోవడం, అసంఘటిత, గిగ్ వర్కర్లకు కవరేజీ లేకపోవడం వంటివి ప్రధాన లోపాలుగా నివేదిక ఎత్తిచూపింది. ఈపీఎఫ్ ఖాతాలో ముందస్తు ఉపసంహరణల వల్ల రిటైర్మెంట్ నిధి హరించుకుపోవడం, పెన్షన్ ఫండ్స్‌లో పెట్టుబడులకు కఠిన నిబంధనలు ఉండడం కూడా ఓ కారణంగా పేర్కొంది. ఈపీఎఫ్‌ఓ, ఎన్‌పీఎస్, ప్రైవేట్ ఫండ్స్ వంటి వాటిల్లో పనితీరులోనూ లోపాలున్నాయని ఎండగట్టింది. పెన్షన్ వ్యవస్థను మెరుగుపరిచేందుకు పేద వృద్ధులకు కనీసం పెన్షన్ ఉండాలని నివేదిక అభిప్రాయపడింది. అసంఘటిత, గిగ్ వర్కర్లకు కూడా పెన్షన్ సదుపాయం కల్పించాలని సూచించింది. పదవీ విరమణకు ఉద్దేశించిన నిధిని తాకకుండా ఉండేందుకు కఠిన నిబంధనలు విధించడంతో పాటు పెన్షన్ మొత్తాన్ని పెంచుకునేందుకు పెట్టుబడులకు అవకాశం కల్పించాలని సూచించింది.

## డాక్టర్ రెడ్డీస్ లాభం రూ.1,437 కోట్లు




, హైదరాబాద్: డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ ఏకీకృత ఖాతాల ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో రూ.8,805 కోట్ల ఆదాయం, రూ.1,437 కోట్ల నికరలాభం ఆర్జించింది. ఈపీఎస్ రూ.17.25 నమోదైంది. 2024-25 ఇదేకాలంలో ఆదాయం రూ.8,016 కోట్లు, నికరలాభం రూ.1,255 కోట్లు ఉన్నాయి. దీంతో పోల్చితే ఈసారి ఆదాయం 9.8%, నికరలాభం 14% పెరిగాయి. బ్రాండెడ్ ఔషధాల మార్కెట్లో అధిక ఆదాయాలు ఆర్జించామని, ఎన్‌ఆర్‌టీ (నికోటిన్ రిప్లేస్‌మెంట్ థెరపీ) మందుల అమ్మకాలు స్థిరంగా ఉన్నట్లు డాక్టర్ రెడ్డీస్ సహఛైర్మన్, ఎండీ జీవీ ప్రసాద్ అన్నారు. అమెరికాలో లెనలిడోమైడ్ మందు అమ్మకాలు తగ్గినట్లు తెలిపారు. కొన్ని కీలక మందుల విషయంలో ప్రగతి సాధించడంపై దృష్టి సారించినట్లు వెల్లడించారు. ఉత్పాదకత పెంపొందించుకోవడానికి, వ్యాపారాభివృద్ధికి స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని అన్నారు.అర్ధ సంవత్సరానికి: ఈ ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలలకు డాక్టర్ రెడ్డీస్ రూ.17,350 కోట్ల ఆదాయంపై రూ.2,854 కోట్ల నికరలాభం నమోదు చేసింది. ఈపీఎస్ రూ.34.26 ఉంది. 2024-25 ఇదేకాలంలో ఆదాయం రూ.15,688 కోట్లు, నికరలాభం రూ.2,647 కోట్లు, ఈపీఎస్ రూ.31.74 ఉన్నాయి.ప్రాంతాల వారీగా: సెప్టెంబరు త్రైమాసికంలో ఉత్తర అమెరికా ఆదాయాలు 13% తగ్గి రూ.3241 కోట్లకు పరిమితమయ్యాయి. ఐరోపా ఆదాయాలు రూ.577 కోట్ల నుంచి రెట్టింపునకు మించి రూ.1376 కోట్లకు పెరిగాయి. మనదేశంలో అమ్మకాలు 13% వృద్ధితో రూ.1578 కోట్లకు చేరాయి. ఇతర వర్ధమాన దేశాల్లో అమ్మకాలు 13% అధికమై రూ.1655 కోట్లకు చేరాయి. లెనలిడోమైడ్ ఔషధ ధర తగ్గడం ఉత్తర అమెరికా ఆదాయాల్లో క్షీణతకు ప్రధాన కారణమని తెలుస్తోంది.సమీక్షా త్రైమాసికంలో 7 కొత్త మందులను డాక్టర్ రెడ్డీస్ విడుదల చేసింది. యూఎస్‌ఎఫ్‌డీఏ వద్ద 5 ఔషధాలకు ఏఎన్‌డీఏ (అబ్రివియేటెడ్ న్యూడ్రగ్ అప్లికేషన్) దరఖాస్తు చేసింది. సెక్షన్ 505(బి)(2) కింద రెండు కొత్త ఔషధాలకు (ఎన్‌డీఏ) దరఖాస్తు చేసినట్లు డాక్టర్ రెడ్డీస్ వెల్లడించింది.

## వెండి పథకాల్లో పెట్టుబడులు పెట్టొచ్చు




దేశీయ విపణిలో వెండి సరఫరా సాధారణ స్థితికి చేరుకోవడంతో, పలు మ్యూచువల్ ఫండ్ సంస్థలు తమ సిల్వర్ ఈటీఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్ల (ఎఫ్‌ఓఎఫ్)లో తిరిగి పెట్టుబడులను అనుమతిస్తున్నాయి. టాటా మ్యూచువల్ ఫండ్, హెచ్‌డీఎఫ్‌సీ, కోటక్, ఆదిత్యబిర్లా సన్‌లైఫ్ సంస్థలు తమ సిల్వర్ ఈటీఎఫ్‌ల్లో కొత్త పెట్టుబడులపై విధించిన తాత్కాలిక ఆంక్షలను తొలగించాయి. అన్ని రకాల కొత్త పెట్టుబడులను తిరిగి అంగీకరిస్తున్నట్లు టాటా తెలిపింది. సరఫరా మెరుగైనందునే: కొన్ని వారాలుగా దేశీయ విపణిలో వెండికి తీవ్ర కొరత ఏర్పడింది. పండగల సీజన్ కావడంతో, బంగారం కొనలేకపోయిన సాధారణ ప్రజలు వెండి ఆభరణాలు, నాణేలు, ఇతర వస్తువులను కొనుగోలు చేసేందుకు మక్కువ చూపారు. ఫలితంగా వెండికి గిరాకీ భారీగా పెరిగింది. దీనికి తోడు సౌర విద్యుత్ ప్యానెళ్లు, విద్యుత్ వాహనాలు, 5జీ సాంకేతికత వంటి పారిశ్రామిక రంగాల నుంచీ వెండికి అనూహ్యంగా గిరాకీ పెరిగింది. ఫలితంగా అంతర్జాతీయ మార్కెట్లతో పోలిస్తే, దేశీయంగా వెండి ధరలకు, ఫ్యూచర్స్ ధరలకు మధ్య వ్యత్యాసం (ప్రీమియం) 5-12% పెరిగింది. ఈటీఎఫ్‌లు భౌతిక వెండి నిల్వలతో అనుసంధానమై ఉంటాయి. వెండికి అధిక ప్రీమియం ఏర్పడటం, వాటి నికర ఆస్తి విలువ (ఎన్‌ఏవీ)పై నేరుగా ప్రభావం చూపింది. ధరల వ్యత్యాసం వల్ల పథకం విలువను సరిగ్గా అంచనా వేయడం కష్టంగా మారింది.


